సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 335

బుధవారం 25-2-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

బ్రూక్ శతకం.. సెమీస్‌లో ఇంగ్లండ్

టి20 ప్రపంచకప్ 'సూపర్–8' మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై 2 వికెట్లతో గెలుపు -14లో

కోబాల్ కోడ్ షాక్

1,069 పాయింట్లు పతనమైన సెన్సెక్స్.. నిఫ్టీకి 288 పాయింట్ల నష్టం -15లో

ఇక 'కేరళం'

కేరళ రాష్ట్రం పేరు ఇకపై 'కేరళం'గా మార్చాలన్న ప్రతిపాదనకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

వివరాలు 6లో ▸



14 ఏళ్ల బాలికలకు 'హెచ్‌పీవీ'

14 ఏళ్లు పైబడిన బాలికలకు త్వరలోనే ఉచితంగా హ్యూమన్ పపిలోమావైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సిన్‌ను అందించనున్నారు.

వివరాలు 6లో ▸

15 కాదు, 10 శాతమే..!

ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 10 శాతం టారిఫ్‌లు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చాయి.

వివరాలు 6లో ▸

గాలి నుంచి నీరు!

స్వచ్ఛమైన నీటిని నేరుగా గాలి నుంచే సులువుగా తయారు చేసే టెక్నాలజీని నోబెల్ గ్రహీత ప్రొ. ఒమర్ యాగీ అభివృద్ధి చేశారు.

వివరాలు 6లో ▸

మహాపచారం మీదే చంద్రబాబూ!

తిరుమల ఏడు కొండలూ టీటీడీవేనని జీవో ఇచ్చింది వైఎస్సార్

హిందూ దేవాలయాల్లో అన్యమత ప్రచారాన్ని నిషేధించిందీ వైఎస్సారే

తాను అధికారంలోకి వస్తే ఆ జీవోలను రద్దు చేస్తానన్నదీ చంద్రబాబే

ఇప్పుడు ఆ జీవోలపై అసెంబ్లీలో నిస్సిగ్గుగా బాబు బుకాయింపు..

వీడియో సాక్ష్యాధారాలతో చంద్రబాబు వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్

నెయ్యి ట్యాంకర్లు రిజెక్టు కావడం.. వాటినే తిరిగి వినియోగించింది చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే

2014-19 మధ్య టీటీడీకి కిలో రూ.278కే ఇందాపూర్ డెయిరీ నెయ్యి సరఫరా.. ఇప్పుడు ఏకంగా కిలో నెయ్యి రూ.658 చొప్పున సరఫరా

కల్తీ నెయ్యి పాపం టీడీపీ ముఠా నిర్వాకమే..

ఆధారాలతో సహా అడ్డంగా దొరికిన చంద్రబాబు బృందం.. బెడిసికొట్టిన చంద్రబాబు కపటనాటకం

2 లో

తిరుమల ఏడు కొండలూ వేంకటేశ్వర స్వామివేనని 2007లో వైఎస్సార్ హయాంలో ఇచ్చిన జీవో



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Tirumala Hills – The Seven Sacred hills constituted as " Tirumala Divya Kshetram" – Special dispensation and change of nomenclature – Orders – Issued.

REVENUE (ENDOWMENTS.III) DEPARTMENT

G.O.Ms.No. 746 Dated: 02.06.2007

G.O.Ms.No.747 Dated: 02.06.2007

ORDER:

The following notification shall be published in the Andhra Pradesh Gazette

NOTIFICATION

The Governor of Andhra Pradesh has promulgated the Andhra Pradesh Propagation of other religion in the places of worship or prayer (Prohibition) Ordinance, 2007 (Andhra Pradesh Ordinance 3 of 2007) on 22nd May, 2007 which was published in The Andhra Pradesh Gazette, Part-IV-B Extraordinary on 24th May, 2007. This ordinance empowers the Government to prohibit propagation of religion in places of worship or prayer other than the religion traditionally practiced at such place and notify such places of worship or prayer from time to time.

ఏడు కొండలూ తిరుమల దివ్య క్షేత్రానివేనని స్పష్టం చేస్తూ.. హిందూ దేవాలయాల్లో అన్యమత ప్రచారాన్ని నిషేధిస్తూ 2007లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జారీ చేసిన జీవోలు

వైఎస్సార్ తెచ్చిన జీవోలను రద్దు చేస్తా : చంద్రబాబు

Naidu promises separate corporation for Christians

క్రైస్తవులకు ప్రత్యేక కార్పొరేషన్

వైఎస్సార్ తెచ్చిన 746, 747 జీవోలను రద్దు చేస్తానంటూ 2009లో చంద్రబాబు చేసిన ప్రకటనలపై ది హిందూతో పాటు చంద్రబాబు గెజిట్ పత్రికైన ఈనాడులో ప్రచురితమైన వార్తలు

'టీడీపీ అధికారంలోకి వస్తే ఆ రెండు జీవోలు 746, 747లను రద్దు చేస్తాం' అని 2009లో ఎన్నికలకు ముందు చంద్రబాబు చెబుతున్న వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

వైఎస్ జగన్ పేరు చెప్పాలని
రఘురామ టార్చర్!

బిహార్ క్యాడర్ ఐపీఎస్ సునీల్ నాయక్ సంచలన ట్వీట్

- లేదంటే నన్ను నిందితుడిగా చేర్చి అక్రమ కేసు పెడతామని బెదిరించారు
- అప్పటి సీఐడీ చీఫ్ పీవీ సునీల్ పేరు కూడా చెప్పాలని తీవ్ర ఒత్తిడి తెచ్చారు
- అవాస్తవాలు చెప్పేందుకు నేను నిరాకరించడం వల్లే నాపై అక్రమ కేసులు
- నేను చెప్పేవాటికి అన్ని ఆధారాలున్నాయ్.. సరైన సమయంలో బయటపెడతా
- ఎస్టీగా పుట్టడమే నా నేరమా..! ఉన్నతస్థానాల్లో ఉంటే జీర్ణించుకోలేరా?
- ఎస్పీ దామోదర్ భూ దందాలు, ఇసుక, మైనింగ్ దందాలపై విచారణ ఏది?
- నా తల్లి పట్ల అసభ్యంగా, అవమానకరంగా వ్యవహరించారు
- అవమానించిన అందరినీ చట్టం ముందు దోషులుగా నిలబెడతా

5 లో

- నలుగురిని మింగేసిన డయేరియా

పాలకుల పా'పానీ'కి బలి

మున్సిపల్ కుళాయి నీరే కాలకూట విషం

స్ట్రెచర్ లేకపోవడంతో దుప్పటిలో బాధితులను తీసుకువెళ్తున్న దృశ్యం

- శ్రీకాకుళం నగరంలో మోగిన మృత్యుఘంటిక
- మరో 68 మందికి తీవ్ర అస్వస్థత
- ఆలస్యంగా స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం
- సగం నగరం డయేరియా బారినే..!

10లో

అమెరికాను వణికిస్తున్న మంచు తుపాను 6 లో

నేటి గుడ్డు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹72		
ఫారం దగ్గర బ్రాయిలర్ లైవ్ బర్డ్	127 కిలో	
డ్రెస్డ్ స్కిన్‌తో	223 కిలో	
రిటైల్ లైవ్ బర్డ్	154 కిలో	
స్కిన్ లెస్	254 కిలో	

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఆగని కల్తీ పాల మరణాలు

విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆరేళ్ల బాలుడి మృతి

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాల విష ప్రభావం రోజు రోజుకూ పెరుగుతోంది. స్వరూప్ నగర్‌కు చెందిన డి.మనోహర్(6) విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మరోవైపు బాధితుల సంఖ్య 21కి చేరింది. ఆరుగురు మరణించగా.. చికిత్స పొందుతున్న 15 మందిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది.

10 లో

వందేళ్లు పట్టొచ్చు

- రాజధాని ప్రాంతం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం
- బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట వాదనలు
- సీఆర్‌డీఏ ఒక ముసాయిదా ప్రణాళికే
- గెజిట్ నోటిఫికేషన్ లేనందున దానికి చట్టబద్ధత లేదు
- కృష్ణా డెల్టా డ్రెయిన్లలో నీరు సాగుకు పనికిరాదని ప్రభుత్వ వాదన

- వివరాలు 5లో

అప్పుల్లో బాబు
సర్కారు రికార్డు

తన రికార్డును తానే అధిగమించిన వైనం 16 లో

చంద్రబాబు ప్రభుత్వం 20 నెలల్లో చేసిన అప్పు
రూ.3,28,321 కోట్లు

సగటున నెలకు చేసిన అప్పు
రూ.16,416 కోట్లు

సగటున రోజుకు చేస్తున్న అప్పు
రూ.547 కోట్లు

ఈ మంగళవారం తెచ్చిన రుణం
రూ.3,100 కోట్లు

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 2125 9899

మహాపచారం మీదే చంద్రబాబూ..!

తిరుమల ఏడు కొండలూ టీటీడీవేనని జీవో ఇచ్చింది వైఎస్సార్ | హిందూ దేవాలయాల్లో అన్యమత ప్రచారాన్ని నిషేధించిందీ వైఎస్సారే

- తాను అధికారంలోకి వస్తే ఆ జీవోలను రద్దు చేస్తానన్నది చంద్రబాబే
- ఇప్పుడు ఆ జీవోలపై అసెంబ్లీలో నిస్సిగ్గుగా బాబు బుకాయింపు
- వీడియో సాక్షాధారాలతో చంద్రబాబు వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్
- నెయ్యి ట్యాంకర్లు రిజెక్టు కావడం.. వాటినే తిరిగి వినియోగించింది చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే

సాక్షి, అమరావతి: ''మోసానికి ఫ్యాంటూ చొక్కా వేస్తే అది చంద్రబాబు...!''

మాజీ సీఎం వైఎస్ జగన్ చెప్పిన మాటలు నిజమేనని శాసనసభ వేదికగా మరోసారి రుజువైంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు చేసిన దుష్ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని సీబీఐ తన చార్జిషీట్‌లో తేల్చేసినా ఆయన ఏమాత్రం పశ్చాత్తాపం చెందలేదు! దారుణమైన అబద్ధాలు మాట్లాడి వెంకన్న భక్తులను క్షోభకు గురిచేసి మోసగించాననే బాధ ఆయన మొహంలో ఏ కోశానా కానరాలేదు. 2014–19 మధ్య టీటీడీకి కిలో రూ.278కే ఇందాపూర్ డెయిరీ నెయ్యి సరఫరా చేసింది. ఇప్పుడు ఏకంగా కిలో నెయ్యి రూ.658 చొప్పున సరఫరా కాంట్రాక్టు అప్పగించడంపైనా సమాధానం లేదు! ఇందాపూర్ డెయిరీని హెరిటేజ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా కొద్ది రోజుల క్రితం వరకు హెరిటేజ్ వెబ్‌సైట్‌లోనే చూపించారు. అనంతరం గుట్టు చప్పుడు కాకుండా కో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా మార్చేయడంపైనా సమాధానం లేదు! టీటీడీకి పంపిన నెయ్యి ట్యాంకర్లు రిజెక్టు కావడం.. వాటినే తిరిగి వినియోగించడం చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే జరిగాయని సీబీఐ దర్యాప్తులో తేల్చేసినా దానికీ సమాధానం లేదు. చంద్రబాబు వీటిలో ఏ ఒక్కదానికీ జవాబు చెప్పకుండా తిరుమల క్షేత్రం, ఏడుకొండల గురించి గతంలో తాను చేసిన వ్యాఖ్యలను కప్పిపుచ్చుకుంటూ చట్ట సభ సాక్షిగా నిస్సిగ్గుగా బుకాయించారు.

''టీడీపీ అధికారంలోకి వస్తే ఆ రెండు జీవోలు 746, 747లను రద్దు చేస్తాం..'' అని స్వయంగా మీరే 2009లో గుంటూరులో టీడీపీ ఎన్నికల ప్రచార సభలో చెప్పారు చంద్రబాబూ..! ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి.. ఆ వీడియోలు సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతున్నాయి. తిరుమల ఏడుకొండలూ టీటీడీవేనని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన 746, 747 జీవోలను మీరు రద్దు చేస్తామన్నారు.. హిందూ దేవాలయాల్లో అన్యమత ప్రచారాన్ని నిషేధిస్తూ మహానేత వైఎస్సార్ ఇచ్చిన జీవోను కూడా రద్దు చేస్తామని కూడా మీరే ప్రకటించారు చంద్రబాబూ..! అంటే.. తిరుమల శ్రీవారి పట్ల, హిందూమతం పట్ల అపచారానికి ఒడిగట్టింది మీరే.. అటువంటి మీరు ఇప్పుడు పరమ భక్తుడి మాదిరిగా కొంగ జపం చేస్తుంటే

a. To approve the L-1 rate of Rs.599.00 Ps per Kg quoted by M/s. SANGAM MILK PRODUCER COMPANY LIMITED, Guntur and to place supply orders on single participant bidder viz., M/s. SANGAM MILK PRODUCER COMPANY LIMITED, Guntur for supply of 5,00,000 Kgs of Cow Ghee through tankers at the L-1 rate of Rs 599.00 Ps per kg for a period of six months inclusive of all taxes and FOR delivery to Tirumala and PAT Tiruchanoor.

సంగం డెయిరీకి 5 లక్షల కిలోల నెయ్యి సరఫరా టెండరు ఖరారు చేస్తూ టీటీడీ పాలక మండలి ఆమోదించిన తీర్మానం

ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నది గుర్తుంచుకోండి చంద్రబాబూ..! ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు అటు కలియుగ దైవం తిరుమల శ్రీవారు అంటే ఏమాత్రం భక్తీ లేదు..! ఇటు ప్రజాస్వామ్య దేవాలయం శాసనసభ పట్ల కనీస గౌరవం లేదని నిస్సిగ్గుగా నిరూపించుకున్నారు! భగవంతుడి గురించి ఏమాత్రం అవాస్తవం చెప్పాలన్నా ఏ ఒక్క భక్తుడూ సాహసించరు. అందుకే 'దేవుడి తోడు.. నిజమే చెబుతున్నా!' అని ప్రమాణం చేస్తారు. ఇక నిండు సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడాలంటే ఏ పాలకుడైనా కాస్త తటపటాయిస్తారు. కానీ తనకు అవేవీ పట్టవని చంద్రబాబు చాటి చెబుతూ, శాసనసభ వేదికగా తిరుమల క్షేత్రం గురించి పచ్చి అవాస్తవాలు వల్లిస్తూ, బుకాయిస్తూ రాజకీయ దురుద్దేశ ఆరోపణలు చేశారు. తిరుమలను రెండు కొండలకే పరిమితం చేస్తూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జీవోలు జారీ చేశారని చంద్రబాబు నిస్సిగ్గుగా అవాస్తవాలు ప్రచారం చేశారు.

ఇక తిరుమల లడ్డూ ప్రసాదం కోసం కల్తీ నెయ్యి సరఫరా మహాపచారం టీడీపీ సిండికేట్ నిర్వాకమేనని బట్టబయలు కావడంతో చంద్రబాబు గొంతులో పచ్చి వెలక్కాయ పడింది. కల్తీ దందా మహాపచారం పచ్చ ముఠా పనేనని ఆధారాలతో సహా నిగ్గు తేలడంతో చంద్రబాబు అసెంబ్లీలో అడ్డంగా బుకాయించి ప్రజల్ని మభ్య పెట్టేందుకు పడరాని పాట్లు పడ్డారు. కానీ దాచేందుకు యత్నిస్తున్న కొద్దీ టీడీపీ కల్తీ నెయ్యి కంపు మరింతగా బయటపడుతోంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారం సాగిందంతా 2024 జూన్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతేనన్నది తేదీలతో సహా వెలుగులోకి వచ్చింది. కల్తీ అని నిర్ధారణ అయినా సరే అదే నెయ్యిని తిరుమల ప్రసాదం కోసం సరఫరా చేసిన మహాపాపం టీడీపీ పాలకులదేనన్నదీ నిగ్గు తేలింది. ఇక కల్తీ నెయ్యి సరఫరాలో నిందితులుగా ఉన్న భోలే బాబా డెయిరీ, వైష్ణవి డెయిరీలతో చంద్రబాబు ముఠా వ్యాపార బంధం బట్టబయలైంది. టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చైర్మన్‌గా ఉన్న సంగం డెయిరీకి వైష్ణవి డెయిరీతో వ్యాపార సంబంధాలు ఉండటం.. అదే సంగం డెయిరీకి 5 లక్షల కిలోల టీటీడీ నెయ్యి సరఫరా కాంట్రాక్టు కట్టబెట్టడం.. మొత్తం పక్కా పన్నాగంతో కల్తీ దందా సాగిస్తున్నారన్నది టీటీడీ పాలక మండలి తీర్మానాల సాక్షిగా వెలుగులోకి వచ్చింది. ఇక చంద్రబాబు బుకాయించేందుకు ఏమీ లేదు.. తిరుమల శ్రీవారి ఆలయం పట్ల... పవిత్ర ప్రసాదం పట్ల మీరు చేసిన మహాపచారం బట్టబయలైంది బాబూ! టీడీపీ అనుకూల పత్రికలు ఎంత భాజాభజంత్రీలు మోగించినా సరే కల్తీ నెయ్యి పాపాన్ని దాచిపెట్టడం సాధ్యం కాదు. ఇకనైనా లెంపలు వేసుకుని తిరుమల శ్రీవారిని క్షమాపణలు వేడుకోండి... యావత్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పండి అని పరిశీలకులు సూచిస్తున్నారు. ఇంకా మొండిగా రాజకీయ కుట్రతో తిరుమల క్షేత్రంపై దుష్ప్రచారం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరిస్తున్నారు. శాసన సభ వేదికగా చంద్రబాబు చేసిన అవాస్తవ ఆరోపణలను వైఎస్సార్‌సీపీ పూర్తి ఆధారాలతో తిప్పికొట్టింది. వైఎస్సార్ సీపీ నేతలు బొత్స సత్యనారాయణ, భూమన కరుణాకర్‌రెడ్డి, పేర్ని నాని వేర్వేరు విలేకరుల సమావేశాల్లో చంద్రబాబు బండారాన్ని ఆధారాలతో సహా బట్టబయలు చేశారు.

వైష్ణవి, సంగం డెయిరీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న అవుట్‌లెట్‌లు

అవును.. ఇందాపూర్ డెయిరీ హెరిటేజ్ 'కో మాన్యుఫ్యాక్చరర్'

అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకున్న సీఎం చంద్రబాబు

- హెరిటేజ్ ఉత్పత్తులు.. ఇందాపూర్‌లోనే తయారీ
- ఏడు కొండలపై జీవోను నేనెప్పుడూ వ్యతిరేకించలేదు
- తిరుమల క్షేత్రంపై మాట మార్చి సభలో చంద్రబాబు పచ్చి అబద్ధాలు
- 2009 ఎన్నికల సభలో జీవోలను వ్యతిరేకించిన బాబు

సాక్షి, అమరావతి: టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తున్న ఇందాపూర్ డెయిరీ తమ కుటుంబ సంస్థ హెరిటేజ్‌కు కో–మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ అని శాసన సభ సాక్షిగా సీఎం చంద్రబాబు ఒప్పుకున్నారు. ఇందాపూర్ డెయిరీలో హెరిటేజ్ ఉత్పత్తులు తయారవుతాయని వెల్లడించారు. తమకు కో–మాన్యుఫ్యాక్చరింగ్ చేస్తున్న ఇందాపూర్‌పై ఆరోపణలు చేస్తున్నారని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. టీటీడీకి నెయ్యి సరఫరా వ్యవహారంలో హెరిటేజ్‌కు ముడిపెడుతున్నారని, దీనిపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించామని చెప్పారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై శాసన సభలో మంగళవారం నిర్వహించిన లఘు చర్చలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. హెరిటేజ్ సంస్థ తన ఉత్పత్తులను ప్రభుత్వానికి ఎన్నడూ సరఫరా చేయలేదని తెలిపారు. తిరుమల క్షేత్రం ఏడు కొండలపై వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జారీ చేసిన 746, 747 జీవోలను తానెప్పుడూ వ్యతిరేకించలేదన్నారు. లడ్డూ ప్రసాదంలో జంతుకొవ్వుతో కల్తీ చేసిన నెయ్యిని వాడారని ఎన్డీడీబీ అనుమానిత నివేదిక ఆధారంగానే ప్రకటన చేశానని చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కల్తీ నెయ్యితో తయారు చేసిన 20.01 కోట్ల లడ్డు ప్రసాదాలను విక్రయించారని ఆరోపించారు. సీబీఐ సిట్ సిఫార్సులు అమలు చేయడం కోసం ఏకసభ్య కమిషన్‌ను నియమించామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక టీటీడీ ప్రక్షాళనకు చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డి సతీమణి బైబిల్ పట్టుకున్నారని, కరుణాకర్‌రెడ్డి కుమార్తె వివాహం క్రైస్తవ సంప్రదాయంలో చేశారని విమర్శించారు. కాగా 2009 ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను అధికారంలోకి వస్తే 746, 747 జీవోలను రద్దు చేస్తామని గుంటూరులో నిర్వహించిన సభలో చంద్రబాబు ప్రకటించడం గమనార్హం. ఆ విషయాన్ని కప్పి పుచ్చి, ఆ జీవోలను తాను వ్యతిరేకించలేదని అసెంబ్లీ వేదికగా తనకు అలవాటైన రీతిలో కళ్లార్పకుండా అబద్ధాలను వల్లె వేశారు.

పెరుమాళ్లకే ఎరుక: పవన్ కళ్యాణ్

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం విషయంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తానెక్కడా అనలేదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని టీటీడీ పాలక మండలి దీనికి బాధ్యత తీసుకోవాలన్నారు. రసాయనాలు కలిపిన నెయ్యితో లడ్డూలు తయారు చేశారని తేలిందన్నారు. ఇందులో లక్ష లడ్డూలు అయోధ్యకు పంపారని, అయితే ఇది రికార్డుల్లో నిరూపితం కావడం లేదన్నారు. రసాయనాల్లో ఏముందో పెరుమాళ్లకే ఎరుక అని వ్యాఖ్యానించారు. నిబంధనలు సవరించి, నచ్చిన సంస్థలకు గత ప్రభుత్వంలో నెయ్యి సరఫరా కాంట్రాక్ట్‌లు ఇచ్చారని విమర్శించారు.

ఇందాపూర్ డెయిరీ రూపంలో బయటపడ్డ చంద్రబాబు కుట్ర

గుట్టు బయటపడకముందు...

10-2-2026న హెరిటేజ్ వెబ్‌సైట్‌లో హెరిటేజ్ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్‌గా ఉన్న ఇందాపూర్ డెయిరీ

గుట్టు బయటపడ్డాక...

15-2-2026న హెరిటేజ్ వెబ్‌సైట్‌లోనే కో-మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్‌గా మారిన ఇందాపూర్ డెయిరీ

ఇందాపూర్ బంధం ఇప్పటిది కాదు..

Item No :136
Page No :77

MARKETING DEPARTMENT (PROCUREMENT WING)
M1/ 026 /MRKT/2015

Sub: TTD - Marketing department - Tirupati – Procurement of **2,25,000 kgs** of **Cow Ghee with Agmark Special Grade through tins** for a period of six months – e-tenders invited – Technical Bid & Financial Bid Opened – Recommendations of Purchase Committee placed before the TTD Board for approval and ratification – Regarding.

Ref: e-Tender dated: 15-05-2015 (Tech. Bid) & 24-06-2015 (Fin. Bid).

1	Indapur Dairy and Milk Products Limited, Indapur, Maharashtra	L1	278-00

చంద్రబాబు అధికారంలో ఉండగా 2015లో టీటీడీకి కిలో రూ.278 చొప్పున నెయ్యి సరఫరా చేసిన ఇందాపూర్ డెయిరీ

2025లో మళ్లీ వచ్చిన ఇందాపూర్

Item No: 590

File No : TTD-34022(31)/218/2025- PROCUREMENT SEC
Dept. : Marketing Department :: Procurement Wing
Sub : Procurement of 10,00,000 Kgs of Cow Ghee through tankers from the National wide Dairies – Financial Bid opened – Supply orders issued on the recommendations of the Purchase Committee – Matter placed before the TTD Board for approval & ratification – Regarding.

1.	M/s Indapur Dairy and Milk Product Limited, Indapur	658.00	L-1

చంద్రబాబు 2024లో అధికారంలోకి రాగానే హెరిటేజ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఇందాపూర్ మళ్లీ రంగంలోకి దిగి, టీటీడీకి కిలో నెయ్యి రూ.658కి సరఫరా చేసేలా 2025 డిసెంబర్ 16న టెండర్ పొందింది. 2018లో కిలో నెయ్యి రూ.321కి సరఫరా చేసిన ఇందాపూర్ ఇప్పుడు రూ.658కి అమ్ముతోంది

హెరిటేజ్ కోసం టీటీడీ పరువు తీస్తారా?

షేర్లను పెంచుకోవడానికే చర్చ పేరుతో అసెంబ్లీలో డ్రామా

- ఇందాపూర్ టెండర్లపై పచ్చి అబద్ధాలు
- కిలో రూ.278 నెయ్యి రూ.658 ఎలా అయ్యింది?
- ఏడుకొండల పవిత్రతను కాపాడింది వైఎస్సారే
- సనాతన ధర్మం ముసుగులో విష ప్రచారం చేస్తున్నది మీరే
- హిందూ సంప్రదాయంలోనే నా బిడ్డ పెళ్లి
- బాబు వియ్యంకుడు బాలకృష్ణ, సోదరుడు రామ్మూర్తి నాయుడులే సాక్ష్యం
- బాబూ.. బైబిల్ పట్టుకున్న మీరు క్రిస్టియనా? నమాజు చేస్తున్న మీరు ముస్లిమా?
- సనాతన ధర్మ పరిరక్షకుడినని చెప్పుకుంటున్న ఆయన మూడో భార్య క్రిస్టియన్
- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మండిపాటు

సాక్షి ప్రతినిధి, తిరుపతి: శాసనసభ వేదికగా తిరుమల లడ్డూ అంశంపై జరిగిన చర్చ కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమేనని, పడిపోతున్న హెరిటేజ్ సంస్థ షేర్ల విలువను పెంచుకోవడానికే చంద్రబాబు ప్రభుత్వం ఈ నాటకానికి తెర లేపిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. మంగళవారం తిరుపతిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. శాసనసభలో తిరుమల లడ్డూ అంశంపై ఏకపక్షంగా వైఎస్సార్ సీపీపై, వైఎస్ జగన్‌పై పనిగట్టుకుని దుష్ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నెయ్యి కల్తీకి సంబంధించి పచ్చి అబద్ధాలతో ఇవాళ అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చ సాగింది. బోలేబాబాకు పూర్వనామమైన హర్ష్ ఫ్రెష్ డెయిరీని తెచ్చిందే చంద్రబాబు ప్రభుత్వం. వారి హయాంలోనే 80 వేల కేజీల నెయ్యిని వాళ్లు సరఫరా చేశారు. చంద్రబాబు టైంలోనే హర్ష్ ఫ్రెష్ డెయిరీకి టెండర్లలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. ఇందాపూర్ డెయిరీని తీసుకొచ్చింది కూడా చంద్రబాబే. ఇది హెరిటేజ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్. అదే ఇందాపూర్ సంస్థ కేజీ నెయ్యి రూ.278తో సరఫరా చేసింది. 20 లక్షల కేజీల నెయ్యి సరఫరా టెండర్‌లో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ మాత్రమే ఏకైక బిడ్డర్. అందులో మరెవ్వరూ పాల్గొనలేదు. కానీ పాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాత్రం అదే టెండరులో ఎల్–2 గా ఉన్న ఇందాపూర్ డెయిరీకి 35 శాతం సరఫరాకు అవకాశం ఇచ్చామని శాసనసభ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారు. ఈ టెండర్లు అయిన మూడో రోజునే కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ డైరెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 50 లక్షల కేజీలు సరఫరా చేశాం.. మరో 20 లక్షల కేజీలు నెయ్యి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని ప్రకటించారు. అయినా కూడా కూటమి ప్రభుత్వంలోని పెద్దలు కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌ను బలవంతంగా ఆపి.. మీరు 10 లక్షల కేజీలకే పరిమితం అవ్వాలని చెప్పారు. ఆ తర్వాత మిగిలిన 10 లక్షలకు టెండర్లు పిలిచి ఇందాపూర్, మదర్ డెయిరీలకు కట్టబెట్టారు. ఈ టెండర్లలో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ ఎల్–3గా పాల్గొంది. అంటే కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ సరఫరా చేయలేమని చెప్పిందన్న వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలని తేలిపోయింది. కిలో రూ.658, రూ.657లకు కోట్ చేసిన ఇందాపూర్, మదర్ డెయిరీలు టెండర్లు దక్కించుకున్నాయి. హెరిటేజ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ అయిన ఇందాపూర్ రూ.278కే ఆ రోజు నెయ్యి సరఫరా చేస్తే.. ఇప్పుడు ఒకేసారి రూ.658కి ఎలా పెరిగిందని ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పడం లేదు' అని తప్పుపట్టారు. ఆర్టీసీ టిక్కెట్ల వెనుక ప్రచార సమాచారం మీ హయాంలో ముద్రిస్తే.. దాన్ని కూడా మాపై వేసి ఆరోపణలు చేస్తూ.. ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా భూమన ఇంకా ఏమన్నారంటే..

ఏడు కొండల జీవో ఇచ్చింది వైఎస్సార్

- సీబీఐ సిట్ తన చార్జిషీట్‌లో ఎక్కడా మా ప్రమేయం ఉందని ప్రస్తావించ లేదు. మేము సుబ్రమణ్యం స్వామి చేత రిట్ పిటిషన్ వేయించినట్లు మాపై ప్రచారం చేయిస్తున్నారు. మీరు భగవంతుడి పట్ల చేస్తున్న అపచారంపై ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లి ఉండొచ్చు. మీరు ఏడాది కాలంగా చెప్పిన మాటలనే మళ్లీ మళ్లీ చెబుతూ ఇవాళ శాసన సభ సాక్షిగా మళ్లీ అవే అబద్ధాలను వల్లె వేశారు. దెయ్యాలు వేద యజ్ఞం చేసినట్లు.. చంద్రబాబు కూటమి నేతలు హిందూ ధర్మం మీద మాట్లాడటం అంత కంటే దారుణం.
- దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండు కొండల జీవో తెచ్చారని ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారు. హిందూ దేవాలయాల్లో అన్యమత ప్రచారం జరగకూడదని 747 జీవోను, 352 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఏడు కొండలన్నీ శ్రీ వేంకటేశ్వరస్వామి క్షేత్రానికి చెందుతాయని జీవో ఇచ్చింది కూడా వైఎస్ రాజశేఖరరెడ్డే. గతంలో 1894 ప్రాంతంలో బ్రిటిష్ వారు తిరుమల 25 కిలోమీటర్ల పరిధిలో ఉందని చెబితే.. దాన్ని సవరించి 352 కిలోమీటర్లకు పెంచి తిరుమల క్షేత్ర మహిమను పెంచింది వైఎస్సార్.
- 2009 ఎన్నికల్లో ప్రచారం చేస్తూ.. టీడీపీ అధికారంలోకి వస్తే వైఎస్సార్ ఇచ్చిన రెండు జీవోలను తీసివేస్తానని ముస్లిం మైనార్టీ సభలో చెప్పిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఇలాంటి ఆయన వైఎస్సార్ గురించి, జీవోల గురించి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు.

చాలెంజ్ చేస్తున్నాం.. నిరూపించండి

- సుప్రీంకోర్టు ప్రకటించిన సిట్ తన నివేదికలో వైఎస్సార్‌సీపీ నేతల ప్రమేయం లేదని, కరుణాకరరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలను దోషులుగా ప్రకటించలేదన్నదే చంద్రబాబు బాధ. నెయ్యి వ్యవహారంలో టీడీడీ అధికారులు, నెయ్యి సరఫరాదారులు, కింది స్థాయి ఉద్యోగులు 36 మందిని దోషులుగా ప్రకటిస్తే దానిపై మీరు ఏకసభ్య కమిషన్ వేశారు. ఇంతలో ఇందాపూర్ డెయిరీకి– హెరిటేజ్‌కు మధ్య ఉన్న సంబంధం బయటపడ్డంతో ఒక్కసారిగా హెరిటేజ్ షేర్ల విలువ అమాంతంగా పాతాళంలోకి పడిపోయింది. దాన్ని పైకి లేపడానికే మీరు శాసనసభలో నెయ్యి వ్యవహారాన్ని చర్చకు తీసుకొచ్చారు.
- మేం ఏ తప్పూ చేయలేదు కాబట్టి ధైర్యంగా ఉన్నాం. ఆవులు తినే ఆహారం కారణంగా అందులో ఒకటి అరా కొవ్వు శాతం ఉంటుందన్న విషయాన్నే ఎన్‌డీడీబీ ప్రకటించింది. అయినా చంద్రబాబు ఇవాళ శాసనసభ సాక్షిగా ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టు ప్రకారమే మాట్లాడానని చెబుతున్నారు. కానీ ఆ రోజు మీరు వైఎస్ జగన్ ప్రభుత్వం లడ్డూలో నెయ్యికి బదులుగా ఆవు కొవ్వు కలిపిందని చెప్పలేదా? డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అయితే తిరుమల నుంచి అయోధ్యకు పంపించిన లక్ష లడ్డూల్లో ఆవుకొవ్వు, పందికొవ్వు, చేపనూనె కలిపారని చెప్పారు. ఇవాళ కూడా అదేమాట చెబుతున్నాడు. బోర్డు సభ్యుడు బోరా మీ పక్కనే ఉన్నాడు. ఆయన్ను అడగండి.

నా కుటుంబ వ్యవహారాలపైనా అబద్ధాలే

- నేను నా కుమార్తెకు క్రిస్టియన్ మ్యారేజ్ చేశానని ఫోటో వేశారు. నా కుమార్తె పెళ్లిని తిరుచానూరు పరిధిలో 30 వేల మంది అతిథుల సమక్షంలో జరిపించా. మీ వియ్యంకుడు, లోకేశ్ మామ బాలకృష్ణ.. నీ తమ్ముడు, నా స్నేహితుడు నారా రామ్మూర్తి, అప్పటి హైకోర్టు న్యాయమూర్తులు పలువురు వచ్చారు. నా కూతురు పెళ్లిని హిందూ సంప్రదాయం ప్రకారం చేశానని ఆ దేవదేవుని సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్నా. తిరుమల ఆలయ ప్రధానార్చకుల దగ్గర నుంచి తిరుమల వేదపారాయణదారులందరూ వచ్చి నా కుమార్తెను ఆశీర్వదించారు.
- మీరు కూడా బైబిల్ పట్టుకుని ఉన్నారు.. మరి మీరు క్రిస్టియనా చంద్రబాబూ? నమాజు చేస్తున్న ఈ ఫోటో చూసి మిమ్మల్ని ముస్లిం అంటే ఎలా ఉంటుంది చంద్రబాబూ? మరోవైపు పవన్ కళ్యాణ్ మూడో భార్య క్రిస్టియన్.. అలాంటప్పుడు సనాతన ధర్మ పరిరక్షకుడు అని చెప్పుకునే ఆయన్ను క్రిస్టియన్ అని ఎందుకు అనడం లేదు? నన్నెలా అంటున్నారు? క్రిస్టియన్ యువతులతో ఉన్న లోకేశ్‌ని క్రిస్టియన్ అని అనాలా? మీరు ఎన్ని రకాల అబద్ధాలు చెప్పినా కల్తీ నెయ్యి మూలాలు మీ హయాంలోనే మొదలయ్యాయి. ఇందాపూర్ డెయిరీ, హర్ష్ ఫ్రెష్ డెయిరీగా ఉండి పేరుమార్చుకున్న బోలేబాబా డెయిరీ కూడా మీ హయాంలోనే వచ్చాయి.

వైఎస్ జగన్‌ను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నేతలు, ప్రజలు

ధైర్యంగా ఉండండి...

సర్కారు బాధితులకు పార్టీ అండగా ఉంటుందని వైఎస్ జగన్ భరోసా

పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలతో మమేకం

అందరి సమస్యలు వింటూ.. నేనున్నానని ధైర్యం చెబుతూ..

పేరు పేరునా పలకరిస్తూ.. కష్టసుఖాలు ఆరా తీస్తూ..

వినతిపత్రాలు స్వీకరించి ధైర్యం చెప్పిన జననేత

భారీగా తరలివచ్చిన యువత, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు

సాక్షి కడప ప్రతినిధి: మంచి రోజులు ముందున్నాయని, అందరూ ధైర్యంగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను కలిసి కష్టాలు చెప్పుకున్న వారికి భరోసా ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వ దుర్మార్గాలతో నష్టపోయిన వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. వైఎస్ జగన్ రాకతో వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల కోలాహలంగా మారింది. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు పులివెందులకు చేరుకున్న ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. నేరుగా తన క్యాంపు కార్యాలయానికి విచ్చేసి మూడు గంటలకు పైగా ప్రజలతో మమేకమై మాట్లాడారు. క్యాంపు కార్యాలయంలో ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలను కలుసుకున్నారు. కార్యకర్తల కష్టసుఖాలు ఆరా తీస్తూ.. టీడీపీ నేతల అరాచకాలతో ఇబ్బందులు పడిన బాధితుల కష్టాన్ని వింటూ.. నేనున్నానని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. తర్వాత ఇంటి వద్ద వేచి ఉన్న నాయకులతోనూ చర్చించారు. క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, సమస్యల పరిష్కారం కోసం వచ్చిన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. ప్రతి ఒక్క కార్యకర్తను పేరు పేరునా పలకరించడమే కాక ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కొంత మంది యువకులు జగన్‌ను దగ్గరి నుంచి చూడాలని, ఆయనతో కరచాలనం చేయాలని అభిమానంతో ముందుకు రాగా, వారి కోరిక మేరకు సెల్ఫీలు దిగుతూ వారితో మాట్లాడారు.

కార్యాలయం వద్ద జన సందోహం

వైఎస్ జగన్ పులివెందులకు వస్తున్నారని తెలుసుకున్న ప్రజలు భారీగా తరలివచ్చారు. వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయం ఆవరణమంతా జన సంద్రంగా మారింది. పార్టీ అభిమానులు, కేడర్‌తోపాటు యువత, దివ్యాంగులు, వృద్ధులు, మహిళలు ఇలా అందరూ తరలి రావడంతో ఆ ప్రాంతం కిక్కిరిసింది. యువకులు వైఎస్ జగన్ నినాదాలతో హోరెత్తించారు. వైఎస్ జగన్ వాహనంపై నుంచి అందరికీ అభివాదం చేస్తూ.. కరచాలనం చేస్తూ.. సెల్ఫీలు దిగుతూ ముందుకు కదిలారు. కాగా, పార్టీనేతలు తదితరులు వైఎస్ జగన్‌ను కలిశారు.

బాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

మతం ముసుగుతో రాజకీయ వ్యాపారం

- అసెంబ్లీ సాక్షిగా అబద్ధాల పర్వం
- చంద్రబాబు ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పేర్నినాని
- ఆలయాల విధ్వంసకారుడు చంద్రబాబు
- వాటిని పునర్నిర్మించింది వైఎస్ జగన్
- కల్తీ నెయ్యి పాపం ముమ్మాటికీ కూటమిదే
- బాబు 'డెయిరీ మాఫియా'కు పాబ్లో ఎస్కోబార్ ఎవరు?
- హెరిటేజ్‌లో వాటాలున్న కంపెనీలకే నెయ్యి టెండర్లు
- కిలో నెయ్యి రూ.273తో కొన్నప్పుడు అది కల్తీ కాదా బాబూ?
- లడ్డూలో జంతు కొవ్వు లేదని సిట్ తేల్చినా విష ప్రచారమేనా?
- మత రాజకీయాల కోసం మంటలు పెడుతున్న బాబు, పవన్ కళ్యాణ్
- ఆర్టీసీ టిక్కెట్లపై అన్యమత ప్రచార జీవో ఇచ్చింది గత చంద్రబాబు సర్కారే
- 2014 నుంచి నెయ్యి కొనుగోళ్లపై సీబీఐ విచారణకు సిద్ధమా?

సాక్షి, అమరావతి : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి అంటే భయం లేకుండా చంద్రబాబు కూటమి ప్రభుత్వం అసెంబ్లీని అబద్ధాలకు వేదికగా మార్చుకుందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మతం ముసుగుతో రాజకీయ వ్యాపారం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. తిరుమల లడ్డూలో నెయ్యి అంశంపై ప్రభుత్వం చేసిన చర్చ అంతా వైఎస్ జగన్‌పై రాజకీయంగా బురదజల్లడానికేనని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. హెరిటేజ్–ఇందాపూర్ డెయిరీల మధ్య ఉన్న అక్రమ సంబంధాలను కప్పిపుచ్చడానికి ఐదు రోజులు తాత్సారం చేసి, ఇవాళ లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని స్పష్టం చేశారు. గతంలో లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్.. ఇవాళ అసెంబ్లీలో మాత్రం 'కల్తీ జరిగింది' అంటూ మాట మార్చడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని మండిపడ్డారు. నిజంగా చంద్రబాబుకు దేవుడిపై భక్తి ఉంటే.. 2014 నుంచి ఇప్పటి వరకు సరఫరా అయిన నెయ్యి కంపెనీల మూలాలపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన సవాల్ విసిరారు. ఈ సమావేశంలో పేర్ని నాని ఇంకా ఏమన్నారంటే..

మతాన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్నారు

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎం నారా చంద్రబాబు ఒక రిపోర్టులోని అంశాలను దురుద్దేశంతో మాజీ సీఎం జగన్‌పై ఆరోపణలు చేశారు. తిరుమల లడ్డూ తయారీ నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారంటూ మాట్లాడారు. పవన్ కళ్యాణ్ కాషాయ బట్టలు కట్టుకుని గుడి మెట్లు కడిగారు. జంతు కొవ్వు, పంది కొవ్వు, చేప నూనె కలిపారని అన్నారు. కానీ ఇవాళ అసెంబ్లీలో మాట్లాడుతూ 'మాజీ సీఎం కలిపారని నేను అనలేదు, టీటీడీ ఉద్యోగులు కలిపారని అన్నాను' అంటూ మాట మార్చారు. ఇప్పుడు కల్తీ జరిగిందని మాట్లాడుతున్నారు. మతాన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్నారు.
- జగన్ సీఎంగా ఉన్నప్పుడు దేవాలయాలపై దాడులు జరిగితే ఆయనకు రాజకీయ లాభం వస్తుందా? పవిత్ర విగ్రహాలు ధ్వంసం అయితే జగన్‌కు లాభం ఏంటి? ఏ రాజకీయ నాయకుడైనా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎందుకు చేస్తాడు? జగన్ హయాంలో ఆలయాలపై దాడులు జరిగితే ఆయనకు లాభమా? ప్రత్యర్థి అయిన చంద్రబాబుకే లాభం కాదా?

ఇదేనా మీ భక్తికి తార్కాణం బాబూ?

- 2014–2019 మధ్య ఎన్ని గుడులను జేసీబీలతో కూల్చారో.. రాజధాని నడిబొడ్డున ఎన్ని ఆలయాలు కూల్చారో వీడియోలు ఉన్నాయి. ఇలా గుడులు కూల్చిన మీకు దేవుడి పట్ల భయం ఉన్నట్టా? ఇదేనా మీ భక్తికి తార్కాణం?
- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాశీనాయన ఆలయంలో కూల్చివేతలు ప్రారంభించింది ఎవరు? సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్ కళ్యాణ్‌కు ఇవి తెలియవా? అటవీ శాఖ ఆదేశాలు లేకుండా కూల్చివేతలు జరిగాయా? ప్రజలు నమ్ముతారా? శ్రీకాకుళంలోని శ్రీకూర్మం మందిరానికి మచ్చ తెచ్చారు. సింహాచలంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందారు. గుడిలో మరణాలు అపచారం కాదా? ఇది ప్రభుత్వ బాధ్యతారాహిత్యం కాదా? అంతకు ముందు తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆత్మపరిశీలన చేసుకున్నారా?
- టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని అనుచరుడు కిశోర్ రెడ్డి ప్రోద్బలంతో అర్ధరాత్రి ఆలయ విధ్వంసం జరిగింది. తిరుచానూరులో వారాహి ఆలయాన్ని కూల్చింది ఎవరు? మీ పార్టీకి చెందిన వారు కాదా? గోదావరి పుష్కరాల్లో చంద్రబాబు మూడు మునకలు వేయడానికి 29 మంది భక్తులు ప్రాణాలు బలిగొన్నారు. తిరుమల తిరుపతిలో వెయ్యి కాళ్ల మండపాన్ని కూల్చింది మీరు కాదా? రామతీర్థంలో స్వామివారి విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తికి సీఎంఆర్ఎఫ్ నిధులు ఎలా ఇచ్చారు?
- చంద్రబాబు ప్రభుత్వంలో కూల్చిన ఆలయాలను జగన్ ప్రభుత్వం పునర్ నిర్మించింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీవాణి ట్రస్ట్‌ను రద్దు చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

కల్తీ నెయ్యి పాపం మీదే

- మీరు సీఎం అయ్యాక పెట్టిన రెండో సంతకంతో టీటీడీ ఈవో శ్యామలరావును నియమించారుగా.. ఇప్పుడు ఆయన ఎందుకు కనిపించట్లేదు? మీరు చెప్పిన డెయిరీల దగ్గర నెయ్యి కొనడం లేదనే ఆయన్ను బదిలీ చేశారా?
- 2024 జూన్‌లో ఆయన్ను నియమిస్తే జూలై 6న నాలుగు శాంపిల్స్, జూలై 12వ తేదీన మరో నాలుగు శాంపిల్స్ తీశారు. జూలై 16న 6వ తేదీన తీసిన శాంపిల్స్ రిపోర్ట్ వచ్చింది. జూలై 12న తీసిన శాంపిల్స్ రిపోర్ట్ జూలై 23న వచ్చింది. ఎన్డీడీబీ ఇచ్చిన రిపోర్టులు జూలై 16, 23న వచ్చాయి. జూలై 25వ తేదీన ట్యాంకర్లు వెనక్కి పంపించారు. ఆ ట్యాంకర్లు ఎక్కడికి వెళ్లాయో సిట్ ఇప్పటికే బయటపెట్టింది.
- ఆ ట్యాంకర్లు వైష్ణవీ డెయిరీకి సమీపంలోని రాఘవేంద్ర క్రషర్ వద్ద పెట్టడం, తిరిగి కొన్నాళ్ల తర్వాత వైష్ణవీ డెయిరీకి తీసుకెళ్లి.. అక్కడి నుంచి టీటీడీకి అప్పగించడం వాస్తవం కాదా? పందికొవ్వు, గొడ్డు కొవ్వు కలిసిన ఆ నెయ్యితోనే లడ్డూలు తయారు చేసి భక్తులకు పంచేశారు కదా. ఈ విషయాన్ని సిట్ తేల్చింది. అప్పుడు సీఎం, డిప్యూటీ సీఎం మీరే కదా.. ఈ పాపం వైఎస్ జగన్‌కు మీరు ఎలా అంటగడుతున్నారు? అసలు పాపం మీదే.

వీళ్లు సరఫరా చేసింది కల్తీ నెయ్యా?

తక్కువ రేటుకు నెయ్యి కొన్నారని ప్రశ్నిస్తున్న మీరు.. మీ హయాంలో 2014–19లో రూ.273, రూ.264కు కేజీ నెయ్యి ఎలా కొన్నారో చెప్పండి. అప్పుడు టీటీడీ లడ్డూ ప్రసాదానికి అవసరమైన నెయ్యిలో 90 శాతం సీఎఫ్టీఆర్ఐ రిపోర్ట్‌లో ఉన్న ప్రీమియర్ ఆగ్రో డెయిరీ సరఫరా చేసింది. 2016 మార్చిలో కేజీ నెయ్యి రూ.332, సెప్టెంబర్ లో రూ.364కు, ఏప్రిల్ 2017లో రూ.411కు, అక్టోబర్ 2017లో రూ.378, జనవరి 2018 రూ.320, జూన్ 2018లో రూ.321కు సరఫరా చేసింది. ఇది కల్తీ నెయ్యా? మీ లాజిక్ ప్రకారమే చెప్పండి. ప్రీమియర్ డెయిరీకి చెందిన ఆశిష్ గుప్తా, రేణూ గుప్తాకు హెరిటేజ్ డెయిరీలో వాటాలుండటం నిజమో కాదో చంద్రబాబే చెప్పాలి. ఆల్ఫా డెయిరీకి కూడా హెరిటేజ్‌లో షేర్లు ఉన్నాయో లేదో చెప్పాలి.

బయటపడ్డ హెరిటేజ్–ఇందాపూర్ డెయిరీ బంధం

- తమ డెయిరీకి బోలేబాబాతో సంబంధం ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారని ఢిల్లీ హైకోర్టులో హెరిటేజ్ పిటిషన్ వేసింది. బోలేబాబా ఆర్గానిక్‌కూ, సీబీఐ చార్జిషీట్‌లో ఉన్న బోలేబాబా ఆర్గోనిక్‌కూ సంబంధం లేదని అందులో చెప్పారు. తమకు ఢిల్లీ, రాజస్థాన్‌లో ఉన్న బోలేబాబా డెయిరీలతో సంబంధం ఉన్నట్లు చెప్పారు. కానీ ఐటీ శాఖ ఉత్తరాదిలో 35 డెయిరీల్లో 131 గంటల పాటు సోదాలు చేసి ఉత్తరాఖండ్, ధోల్‌పూల్, రాజస్థాన్, ఢిల్లీ బోలేబాబా డెయిరీలన్నీ ఒకే గొడుగు కింద ఉన్న సంస్థలని తేల్చింది.
- దీన్నిబట్టి భారత్‌లో పెద్ద డెయిరీ మాఫియా నడుస్తోందని అర్థమవుతోంది. దీనికి వైట్ కాలర్ డాన్ ఎవరు? ఇండియా మాఫియా డెయిరీకి పాబ్లో ఎస్కోబార్ ఎవరు?

మీ హయాంలోనే నెయ్యి కొనుగోళ్లలో అక్రమాలు

- బోలేబాబా డెయిరీకి పామిల్ జైన్, విపుల్ జైన్ ఓనర్లు. వైష్ణవీ డెయిరీ ఓనర్లు కూడా వాళ్లే. టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకు చెందిన సంగం డెయిరీ వైష్ణవీ పార్ట్‌నర్. ఇవాళ అసెంబ్లీలో పెద్ద పెద్దగా రంకెలేసిన ధూళిపాళ్ల నరేంద్ర ఇప్పుడేం చెప్తారు? బోలేబాబా, వైష్ణవీ డెయిరీల ఓనర్లు పామిల్ జైన్, విపుల్ జైన్ ఇద్దరికీ హెరిటేజ్‌లో వాటాలు ఉన్నమాట వాస్తవం కాదా? ఏఆర్ డెయిరీ చంద్రబాబుకు దగ్గరా, జగన్‌కు దగ్గరా? ఏఆర్ డెయిరీ ఓనర్ రాజు రాజశేఖర్ డిండిగల్‌లో హెరిటేజ్ ఫ్యాక్టరీని కట్టించింది నిజమా కాదా?
- నిబంధనలు సడలించి, నాణ్యతా ప్రమాణాలు తగ్గించారని చెబుతున్న చంద్రబాబు.. దాని నేపథ్యం కూడా చెప్పాలి. ఇవాళ్టికీ అవే నిబంధనలు అమల్లో ఉన్నాయి. సీఎఫ్టీఆర్ఐ రిపోర్ట్‌లో ఉన్న ప్రీమియర్ డెయిరీ, ఆల్ఫా డెయిరీ, మాల్ గంగా డెయిరీ, వైష్ణవీ డెయిరీలు 2025 జనవరి వరకు నెయ్యి సరఫరా చేశాయి. ఇప్పుడు మీ నిబద్ధత ఏమైందో చెప్పండి.

బాబూ ఇదేనా మీ భక్తి?

- మీ సొంత తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు 2024 నవంబరు 16 న మరణిస్తే.. ఏడాది తిరక్కుండానే మార్చి 21, 2025న మీ మనవడి పుట్టిన రోజున తిరుమలకు వెళ్లి టీటీడీకి రూ.44 లక్షలు దానం ఇచ్చి పూజలు చేయలేదా?
- చంద్రబాబు హయాంలో 2014 –19 మధ్య పవిత్ర జెరూసలెం యాత్ర, పవిత్ర మక్కా యాత్ర అని ప్రభుత్వం రూపొందిస్తున్న పథకాలను ఆర్టీసీ టిక్కెట్ వెనుక ముద్రించాలని జీవో ఇచ్చింది మీరు కాదా? అవి జగన్ వచ్చే వరకు చలామణీలో ఉన్నాయి. దానికి జగన్‌కు ఏం సంబంధం? ఈ పాపం ఎవరిది?

మన రెడ్‌బుక్కే సార్!
బిహార్‌లో రంగు మారిపోయింది!!

హెరిటేజ్ వెబ్‌సైట్‌ను ఎందుకు ఎడిట్ చేశారు?

శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స నిలదీత

- ఇందాపూర్ ప్లాంట్‌ను తొలుత మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా చూపారు
- ఆ తర్వాత హెరిటేజ్ కో–మ్యాన్యుఫ్యాక్చర్‌గా మార్చేశారు
- అది హెరిటేజ్‌దేనని బట్టబయలు కావడం వల్లే కదా ఈ మార్పు?
- కిలో రూ.వెయ్యి లోపు అయితే అది నకిలీ నెయ్యా?
- రిలయన్స్ మార్ట్‌లో హెరిటేజ్ నెయ్యి 750 ఎంఎల్ రూ.456
- హెరిటేజ్‌లో లీటర్ ఆవు నెయ్యి రూ.608
- ఇలాగైతే మీరు అమ్ముతున్న హెరిటేజ్ నెయ్యి నకిలీదా?
- మంత్రి లోకేశ్ సమాధానం చెప్పాలని డిమాండ్

సాక్షి, అమరావతి: హెరిటేజ్ వెబ్‌సైట్‌లో ఇటీవల ఎందుకు మార్పులు చేశారో మంత్రి నారా లోకేశ్ సమాధానం చెప్పాలని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఇందాపూర్ డెయిరీ హెరిటేజ్‌కు మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ కాదా.. అని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని హెరిటేజ్ తన అఫీషియల్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నది నిజం కాదా.. అని నిలదీశారు. దీనిపై దుమారం రేగడంతో వెబ్‌సైట్‌లో ఎడిట్ చేసి కో–మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ అంటూ మార్చేసిందే కాక.. ప్రజల దృష్టి మళ్లించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం ఆయన శాసన మండలి నుంచి బయటకు వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడారు. 2014–19 మధ్య ఇందాపూర్ డెయిరీ టీటీడీకి కిలో రూ.278తో నెయ్యి సరఫరా చేసింది వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. ఇదే ఇందాపూర్ డెయిరీ ఇప్పుడు టీటీడీ టెండర్లలో ఏకంగా కిలో నెయ్యి రూ.658కి కోట్ చేయడం.. ఆ సంస్థకే టెండర్ కట్టబెట్టడం నిజం కాదా అని నిలదీశారు. నెయ్యి ధర పెంచుకోవడానికి దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం తగదన్నారు. కిలో నెయ్యి రూ.1000 లోపు దొరికితే అది కల్తీ నెయ్యే అని లోకేశ్ అన్నారని, మరి హెరిటేజ్ ఆవు నెయ్యి 750 మిల్లీ లీటర్లు రిలయన్స్ మార్ట్‌లో రూ.456కు దొరుకుతోందని, హెరిటేజ్‌లో లీటర్ ఆవు నెయ్యి రూ.608కి అమ్ముతున్నారని చెప్పారు. మరి ఈ లెక్కన మీరు అమ్మేది కల్తీ నెయ్యా లోకేశ్.. అని బొత్స ప్రశ్నించారు. తనకంటే పెద్దగా ఇంగ్లిష్ రాదని, మంత్రి లోకేశ్ ఫారిన్‌లో చదువుకుని వచ్చారు కాబట్టి ఆయనే స్పష్టంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి సమాధానం చెప్పకుండా కో ప్యాకర్స్‌కి, కో–మ్యాన్యుఫ్యాక్చర్‌కి మధ్య తనకు తేడా తెలియదంటూ లోకేశ్ తప్పు దోవ పట్టించే యత్నం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

ఓబుళాపురం అక్రమ మైనింగ్‌పై విచారణ కమిటీకి గడువు పెంపు

నివేదిక సమర్పణకు మరో ఆరు వారాలు సమయమిచ్చిన సుప్రీంకోర్టు

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్–కర్ణాటక సరిహద్దుల్లోని ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమ మైనింగ్, అటవీ భూముల ఆక్రమణల ఆరోపణలపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుధాన్షు ధులియా కమిటీకి సుప్రీంకోర్టు మరో ఆరు వారాల గడువు మంజూరు చేసింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీ–కర్ణాటక సరిహద్దుల్లోని ఓబుళాపురం అటవీ ప్రాంతంలో ఓఎంసీ అక్రమ మైనింగ్‌కు పాల్పడిందనే ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు 2025 సెప్టెంబర్ 19న సుప్రీంకోర్టు ఈ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం సుప్రీంకోర్టులో జరిగిన విచారణలో... కమిటీ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిందని, నివేదిక సమర్పణకు మరింత సమయం కావాలని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన న్యాయస్థానం నివేదిక సమర్పణకు మరో ఆరు వారాలు గడువు ఇస్తున్నామని తెలిపింది.

సోయాబీన్ మీల్ ధరల పెరుగుదలపై ఆందోళన

సాక్షి, అమరావతి: రొయ్యల సాగులో మేతగా ఉపయోగించే సోయాబీన్ మీల్ ధరల పెరుగుదలపై ఆక్వా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కేంద్రం జోక్యం చేసుకోవాలని ప్రాన్ ఫార్మర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర మత్స్యశాఖమంత్రి, కార్యదర్శులకు లేఖలు రాసినట్టు ఫెడరేషన్ ప్రతినిధుల బృందం మంగళవారం మీడియాకు తెలిపింది. రొయ్యల మొత్తం ఉత్పత్తి ఖర్చులో 55–60 శాతం వరకు ఫీడ్ ఖర్చే ఉంటుందని, ఈ పెరుగుదల వల్ల రైతులపై అదనపు భారం పడుతుందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా సహా విశ్వసనీయ దేశాల నుంచి సోయాబీన్ మీల్ దిగుమతులను అనుమతించడం ద్వారా దేశీయంగా ధరలను నియంత్రించవచ్చన్నారు.

మొదటి బాణం మనం తప్పించుకోలేనిది. దానిపై తీవ్ర ప్రతిస్పందన అయిన రెండో బాణం మనపై మనం సంధించుకునేది.
– బౌద్ధ ధర్మం

సాక్షి
బుధవారం, 25 ఫిబ్రవరి 2026

చిగురాశలపై పిడుగుపాటు

సమాజంలో ఉండే అసమానతలకూ, అంతరాలకూ చట్టాల ద్వారా, మధ్యవర్తిత్వంతో సహా ఇతరేతర మార్గాల ద్వారా సామరస్యపూర్వకమైన పరిష్కారం సాధించటం రాజ్యం చేయాల్సిన పని. అందుకు రాజ్యాంగం, దాని ద్వారా ఏర్పడే భిన్న వ్యవస్థలు పని చేస్తుంటాయి. కుటుంబాల్లో తరాల మధ్య తలెత్తే సమస్యలకు కూడా ఆ పరిధిలోనే పరిష్కారాలుంటాయి. ఇతరత్రా సమస్యల మాటేమో గానీ, పెళ్లి విషయంలో మాత్రం అదేం కుదరదంటున్నది గుజరాత్ ప్రభుత్వం. వివాహం గురించి తల్లిదండ్రులకు చెప్పి, వాళ్ల అనుమతి తీసుకోవాలని ఆంక్షలు విధించటానికి సిద్ధపడుతోంది. ఇందుకోసం 2006 నాటి వివాహ నమోదు చట్టాన్ని సవరించదల్చుకున్నట్టు ప్రకటించింది. పరస్పరం ఇష్టపడి పెళ్లాడాలనుకునే జంటలకు ఇప్పటికే అనేకానేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. కులాలు, మతాలు, ప్రాంతాలు, ఆర్థిక అసమానతలు అందులో కొన్ని. ఈ గోదాలోకి తాను కూడా జొరబడి గుజరాత్ సర్కారు ఏం సాధించదల్చుకున్నదో అనూహ్యం.

ప్రజాస్వామ్యంలో 18 ఏళ్ల వయసు నిండినవారు ఓటేయటానికి, పోటీ చేయటానికి అర్హులు. ప్రభుత్వాలను మార్చవచ్చు. జనం ఆమోదం పొంది ఎన్నికైతే ప్రభుత్వంలో భాగమై విధానాలు రూపొందించవచ్చు. కానీ ఆ వయసువారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకోవటానికి వీల్లేదని, అందుకు మరొకరి ఆమోదముద్ర తప్పనిసరని అనటం ఆశ్చర్యకరం. ఇలాంటి తలకిందుల ఆలోచనలు చేయటం గుజరాత్‌తోనే మొదలు కాలేదు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు ఈ పనే చేశాయి. ఎనిమిదేళ్ల క్రితం కేరళకు చెందిన హదియా అనే యువతి కేసులో... తనకు నచ్చిన జీవితభాగస్వామి ఎవరో నిర్ణయించుకునే స్వేచ్ఛ మైనారిటీ తీరిన ప్రతి ఒక్కరికీ ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ బంధంలో తల్లిదండ్రులు గానీ, కుల మత పెద్దలు గానీ జోక్యం చేసుకోవడం చెల్లదని చెప్పింది. నచ్చిన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవటం రాజ్యాంగం 21వ అధికరణం ద్వారా ప్రసాదించిన జీవించే హక్కులో భాగమని కూడా తెలిపింది. 2021లో అలహాబాద్ హైకోర్టు, కర్ణాటక హైకోర్టులు సైతం ఈ సంగతినే స్పష్టం చేశాయి.

గత వారం గుజరాత్ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి వివాహ నమోదు చట్టాన్ని సవరించాలనుకోవటానికి చూపిన కారణాలు హాస్యాస్పదమైనవి. పెళ్లిళ్ల నమోదు నిబంధనల్ని కఠినతరం చేయాలని వివిధ సామాజిక సంస్థల నాయకుల నుంచి వినతులొచ్చాయట. బాధ్యతాయుతమైన ప్రభుత్వమైతే అది అసాధ్యమని వారికి నచ్చజెప్పాలి. వివాహాల నమోదు చట్టం రాష్ట్రాల పరిధిలోనే ఉంటుంది. దాన్ని సవరించే హక్కు కూడా ఉంటుంది. కానీ అది రాజ్యాంగానికి లోబడి ఉండాలి. అసలు ఇప్పుడు తీసుకురాదల్చుకున్న సవరణల్లో స్పష్టత లేదు. పెళ్లి గురించి తల్లిదండ్రులకు చెప్పారా లేదా అని అడగటం, వారికి చెప్పాలని నిబంధన విధించటం తప్ప వారు అంగీకరించని పక్షంలో చట్టం ఏం చేస్తుందో, పర్యవసానాలెలా ఉంటాయో చెప్పటం లేదు. పెళ్లి నమోదు చేస్తారా లేదా అన్న విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఇది అతి తెలివి. ఏదో రకంగా పెళ్లి సంగతి తల్లిదండ్రుల చెవినబడితే చాలు... ఆ తర్వాత వాళ్లూ వాళ్లూ పడతారని చేతులు దులుపుకోవటం!

ఇలాంటి సందర్భాల్లో మన దేశంలో ఏమవుతున్నదో కనబడుతూనే ఉంది. తమ కులంవాడు కాదని, 'తక్కువ' కులస్థుడని అనుకున్న మరుక్షణం హంతకులుగా మారుతున్న తల్లిదండ్రులు కోకొల్లలు. కనీసం ఇప్పుడైతే కొంత కాలం గడిచాకనో, బిడ్డ పుట్టాకనో ఆవేశం తగ్గించుకుని అక్కున చేర్చుకుంటున్నవారు అక్కడక్కడ కనబడుతున్నారు. ఈ చట్టం కనీసం అందుకు కూడా అవకాశం ఇవ్వదల్చుకున్నట్టు లేదు. కొన్నేళ్ల క్రితం 'లవ్ జిహాద్' మాట తెగ ప్రచారం చేశారు. ప్రేమ పేరిట మతాంతీకరణ జరుగుతున్నదని భూమ్యాకాశాలు ఏకం చేశారు. 'కేరళ ఫైల్స్' చిత్రం దాని ఆధారంగానే నిర్మించారు. కానీ ఆ వంకన మతాంతర వివాహాలను వివాదాస్పదం చేయటం తప్ప సాధించిందేమీ లేదు. రాజకీయపక్షాలు తమ ప్రయోజనాల కోసం ఏమైనా చెబుతాయి. రాజ్యం అలాంటి అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఉన్న సమస్యల్ని పెంచకూడదు. తానే సమస్యగా మారకూడదు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, **తిథి:** శు.నవమి రా.3.00 వరకు, తదుపరి దశమి, **నక్షత్రం:** రోహిణి ప.2.17 వరకు, తదుపరి మృగశిర, **వర్జ్యం:** ఉ.6.50 నుండి 8.19 వరకు, తదుపరి రా.7.30 నుండి 9.00 వరకు, **దుర్ముహూర్తం:** ప.11.52 నుండి 12.36 వరకు, **అమృత ఘడియలు:** ఉ.11.10 నుండి 12.41 వరకు, తదుపరి తె.4.22 నుండి 5.51 వరకు (తెల్లవారితే గురువారం).

సూర్యోదయం : 6.26
సూర్యాస్తమయం : 6.01
రాహుకాలం : ప.12.00 నుండి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుండి 9.00 వరకు

సోషల్ టాక్

చిరునవ్వు



నేనెప్పుడూ ఒత్తిడికి గురి కాలేదు. నువ్వు మంచి బ్యాట్స్‌మన్ అయితే మంచి బ్యాటింగే చేస్తావ్! ఎవరు బౌలింగ్ చేస్తున్నారో ఎందుకు ఆలోచించాలి? ఎవరు బౌలింగ్ చేస్తున్నా ఎందుకు చింతించాలి? బంతి ఉన్నది కొట్టడానికే కదా! చిరునవ్వుతో ఆడండి!

– ఫారూఖ్ ఇంజినీర్, మాజీ క్రికెటర్

నమ్మకం

మీరేమిటన్న దానిని మీ జన్మ నక్షత్రం నిర్వచించదు. జీవితాన్ని మీరెలా మలుచుకున్నారన్నదే మిమ్మల్ని స్టార్‌ని చేయటం, చేయకపోవటం ఉంటుంది. అభద్రతను, భయాన్ని వీడండి. మీరేం చేయదలచారో దాని వైపు నమ్మకంగా ప్రయాణించండి.

– షాహిద్ కపూర్, సినీ నటుడు

తప్పులు

ప్రయోగాలకు వెనకాడకండి. వాటిల్లోని మంచి విషయం ఏమిటంటే... అక్కడ మీరు తప్పులు చేస్తారు. తరచూ ఉత్తమ ఆలోచనల నుంచే తప్పులు జరుగుతాయి. ప్రయోగాలు చేయకుంటే అంతా సాఫీగా ఉంటుంది. కానీ అది బోరింగ్. మీకేం గుర్తింపు ఉండదు.

– అనాయితా ష్రాఫ్ అడాజానియా, ఫ్యాషన్ స్టైలిస్ట్

స్పార్క్

ఏదీ కలిసిరానట్లు, ప్రతి ఆశా కూలిపోతున్నట్లు అనిపించే రోజులు ప్రతి ఒక్కరికీ వస్తాయి. కానీ, మీరు నమ్మే ఒక ఆలోచన, మీలో ఒక స్పార్క్ ఉన్నంత వరకు మీరు ఆగిపోరు. మీరు చేరుకోలేకపోతున్న గమ్యస్థానానికి వేరే మార్గాన్ని మీరే కనుగొంటారు.

– గౌతమ్ వాసుదేవ్ మీనన్, సినీ దర్శకుడు

ఫలితం



సవాళ్లను దాటి చూడటం అంటే కేవలం పరిష్కారాన్ని కనుగొనటం మాత్రమే కాదు. సమస్యను చూడటంలో మీరొక దృక్పథాన్ని ఏర్పచుకోవటం కూడా! జీవితంలో లాగే, పరిశోధనలో కూడా నిస్పృహతో ఇక ఆగిపోవాలని నిర్ణయించుకున్న చోటే ఫలితం దాగి ఉంటుంది.

– మనీషా ఈనామ్‌దార్, జీవశాస్త్రవేత్త

ఆటుపోట్లు

హాకీలో నేను ఎన్నో ఆటుపోట్లను చూశాను. మీరు ఎన్ని ఈవెంట్‌లలో పాల్గొన్నా సరిదిద్దుకోవలసిన లోపాలు ప్రతిసారీ ఉంటాయి. ఎప్పుడూ కూడా మీ ఆత్మవిశ్వాసాన్ని మీపై స్వారీ చేయనివ్వకండి. ఎంత పైకి ఎదిగినా, శిక్షణలో ఉన్నట్లే ఉండండి.

– సుశీలా చాను, హాకీ ప్లేయర్

సుంకాలకు ముకుతాడు పడేనా?

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపు ఒక ప్రహసనంగా పరిణమించింది. భౌగోళిక రాజకీయ సంబంధాలను, ప్రపంచ ఆర్థిక గతిశీలతలను చిందరవందర చేయడానికి ట్రంప్ చూపించిన మొగ్గుదల వినాశకర పర్యవసానాలకు దారితీసింది. అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు దీనికే అద్దం పట్టింది. అనేక దేశాలతో అమెరికా వాణిజ్యంలో భారీ లోటు, అసమతూకం చోటుచేసుకున్నాయి. వాటిని సరిదిద్దాలన్న నిస్పృహే ట్రంప్ సుంకాల బెదిరింపులలో వ్యక్తమవుతూ వచ్చింది.

బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలతో సహా 11 దేశాలతో కూడిన 'బ్రిక్స్' కూటమి అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ట్రంప్ గతంలో వ్యాఖ్యానించారు. కూటమిలోని దేశాలపై అదనపు సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. అమెరికా అధ్యక్షుడి ఆవేశం, మాటల తీవ్రత చూసిన వారికి ఆయన 'అహంకారం'తో వ్యవహరిస్తున్నారని అనిపించడంలో తప్పు లేదు. ప్రపంచ మార్కెట్లపై అమెరికా ఆధిపత్యాన్ని స్థిరపరచాలన్న ప్రయత్నాలే ఆయన ధోరణిలో ప్రస్ఫుటమయ్యాయి. అమెరికా ఆధిపత్యాన్ని చాటడమే నిజంగా ట్రంప్ ఉద్దేశమైతే, ఆయన ఆ ప్రయత్నాన్ని విరమించుకుని, బహుశా ఎవరెస్టు శిఖరారోహణకు యత్నించినా సఫలమై ఉండేవారనిపిస్తుంది.

తీరని వాణిజ్య లోటు

అమెరికాకు, దాని భాగస్వామ్య దేశాలు చాలా వాటితో ఉన్న వాణిజ్య లోటు ఈనాటిది కాదు. కొన్నేళ్ళుగా అది పెరిగిపోతూ వచ్చి, దీర్ఘకాలిక వ్యాధిగా పరిణమించింది. అమెరికా వాణిజ్య లోటు 2024 నాటికి ఏకంగా 1.2 ట్రిలియన్ డాలర్ల మేరకు ఉంది. దాని దిగుమతులు దాదాపు 3.5 ట్రిలియన్ డాలర్ల మేరకు ఉండగా, ఎగుమతులు 2 ట్రిలియన్ డాలర్లకు కొద్ది పైచిలుకు మాత్రమే. ఈ విపరీతమైన వ్యత్యాసం సుంకాల పెంచినంత మాత్రాన తగ్గేది కాదు. దిద్దుబాటు చర్యకు ఉపక్రమించడానికి అధ్యక్షుడు ట్రంప్ బుద్ధి కుశలతతో కూడిన విధానాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించి ఉండాల్సింది. వాణిజ్య సమీకరణాలలో సమతూకానికి అది కొంత దోహదపడి ఉండేది. సుంకాల పెంపుదలలు ప్రతికూల ఫలితాలకే దారితీస్తాయి. ప్రతిగా వాణిజ్య సంబంధాలపై 'అంతకు అంత ప్రభావం–పర్యవసానాలు' ఉంటాయని ట్రంప్‌కు తెలియకుండా ఉంటుందని అనుకోలేం.

◆ అమెరికా వాణిజ్య లోటు 2024 నాటికి ఏకంగా 1.2 ట్రిలియన్ డాలర్లు. దాని దిగుమతులు 3.5 ట్రిలియన్ డాలర్ల మేరకు ఉండగా, ఎగుమతులు 2 ట్రిలియన్ డాలర్లు మాత్రమే. ఇంతటి వ్యత్యాసం సుంకాలు పెంచితే తగ్గదు.

భారత్, చైనాలతో సహా అనేక దేశాలతో అమెరికా వాణిజ్యంలో అసమతూకమే ఉంది. అమెరికా మొత్తం వాణిజ్య లోటులో ఈ రెండు దేశాల వాటాయే దాదాపు 33 శాతం. అమెరికా వాణిజ్య లోటు 2024లో సుమారు 368 బిలియన్ డాలర్లు ఉంటే, అందులో చైనాది సింహ భాగంగా 319 బిలియన్ డాలర్ల మేరకు ఉంది. భారత దేశంతో వాణిజ్య లోటు సుమారుగా 49 బిలియన్ డాలర్లు.

డిమాండ్‌ను బట్టే వ్యాపారం

భారత్ ద్వైపాక్షిక వాణిజ్య దృక్పథం నుంచి చూస్తే, అమెరికాకు మన దేశ మొత్తం ఎగుమతులు 2024లో 91 బిలియన్ డాలర్లకు పైగా ఉన్నాయి. అమెరికా నుంచి మన దిగుమతులు దాదాపు 42 బిలియన్ డాలర్ల మేరకు ఉన్నాయి. భారతదేశ మొత్తం దిగుమతుల విలువ 700 బిలియన్ డాలర్లకు కొద్ది పైచిలుకు ఉంటే, దానిలో అమెరికా వాటా దాదాపు 6 శాతంగా ఉంది.

అమెరికాకు వెళ్ళే భారత్ ఎగుమతులలో సహజ ముత్యాలు, శాస్త్రీయంగా పెంచిన ముత్యాలు, విలువైన రత్నాలు, పాక్షికంగా విలువైన రత్నాలు ఎక్కువ భాగం ఆక్రమిస్తున్నాయి. వాటి విలువ సుమారు 12 బిలియన్ డాలర్ల మేరకు ఉంటుంది. తర్వాతి వాటా ఔషధాలది (సుమారు 9 బిలియన్ డాలర్లు) కాగా, 6 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఎలక్ట్రికల్ మెషినరీ, పరికరాలు కూడా ఎగుమతి అవుతున్నాయి. అమెరికా నుంచి మనం ఖనిజ ఇంధనాలు, ఖనిజ నూనెలు (12 బిలియన్ డాలర్లు), న్యూక్లియర్ రియాక్టర్లు, బాయిలర్లు, యంత్ర పరికరాలు (3.2 బిలియన్ డాలర్లు) దిగుమతి చేసుకుంటున్నాం.

ప్రపంచ దేశాల నుంచి మనం దిగుమతి చేసుకుంటున్న వాటిలో ఖనిజ చమురు (220 బిలియన్ డాలర్లు), శాస్త్రీయంగా పెంచిన ముత్యాలు (83 బిలియన్ డాలర్లు), న్యూక్లియర్ రియాక్టర్లు (61 బిలియన్ డాలర్లు) ఉన్నాయి. వంట నూనెలకు భారత్ పెద్ద దిగుమతిదారుగా ఉంది. భారత్ దిగుమతి చేసుకుంటున్న పశు, వెజిటబుల్ లేదా మైక్రోబయల్ ఫ్యాట్లు, నూనెల విలువ 17 బిలియన్ డాలర్లుగా ఉంది. అందులో అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్నది కేవలం 45 మిలియన్ డాలర్ల విలువైనది మాత్రమే. ఈ ఉత్పత్తికి సంబంధించి అమెరికా మొత్తం ఎగుమతుల విలువ దాదాపు 2 బిలియన్ డాలర్లు. ఈ ఉత్పత్తులలో గణనీయమైన భాగాన్ని మనం అమెరికా నుంచి దిగుమతి చేసుకోవాలని ట్రంప్ ఆశిస్తున్నట్లుగా కనిపిస్తోంది.

కానీ, డిమాండ్, సరఫరా, అవసరాలు, నాణ్యత, ధరలు వంటి ప్రధాన అంశాలు ప్రపంచ మార్కెట్లను నడిపిస్తాయి. ప్రతీకార సుంకాల పెంపు ఎగుమతి చేస్తున్న, దిగుమతి చేసుకుంటున్న రెండు దేశాలకూ పరస్పర వినాశకర ఆయుధంగా పరిణమిస్తుందని ఆయన తెలుసుకుంటే మంచిది. ట్రంప్ అల్టిమేటం (ఒకవేళ సఫలమైతే) అంతిమ ప్రభావం దిగుమతి చేసుకుంటున్న దేశంలోని వినియోగదారులపైనే ఉంటుంది. ప్రస్తుత సందర్భంలో అది అమెరికన్ వినియోగదారులపైనే ఉంటుందని గ్రహించాలి. అమెరికా సుప్రీం కోర్టు ఈ వాస్తవాన్ని విపులీకరించింది. తదనుగుణంగా, నిరంకుశ సుంకాల పెంపుదలలకు వ్యతిరేకంగా ఆదేశాలు జారీ చేసింది. ట్రంప్ స్వయం విధ్వంసకర మీటను నొక్కకుండా అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నిరోధిస్తుందేమో చూడాలి. ట్రంప్ మాత్రం రూటు మార్చి కొత్త ట్యారిఫ్‌లతో ముందుకొచ్చి, తగ్గేదేలే అంటున్నారు.

– సత్యపాల్ మీనన్
సీనియర్ జర్నలిస్ట్, జర్నలిజం అధ్యాపకులు

సంఖ్యల వెనుక దాగిన సంక్షోభం

ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా ఆత్మహత్యల వార్తలు తరచుగా కనిపిస్తున్నాయి. ఒక్కో వార్త ఒక సంఖ్యలా అనిపించినా, ఆ సంఖ్య వెనుక ఒక మనిషి, ఒక కుటుంబం, ఎన్నో చెప్పలేని ఆవేదనలు దాగి ఉంటాయి. ఆత్మహత్యను ఇంకా చాలా మంది 'బలహీనత'గా లేదా 'తప్పుడు నిర్ణయం'గా చూస్తున్నారు. కానీ వైద్యపరంగా చూస్తే సరైన అవగాహన, సమయోచిత గుర్తింపులతో చికిత్స చేసి చాలా సందర్భాల్లో ఆత్మహత్యను నివారించగలం.

జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) విడుదల చేసిన 2023 గణాంకాల ప్రకారం, భారతదేశంలో ఒకే ఏడాదిలో 1,71,418 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యధిక సంఖ్య. జాతీయ స్థాయిలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్ష జనాభాకు సుమారు 12.3గా ఉండటం, దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్య పరిస్థితి ఎంత గంభీరంగా ఉందో సూచిస్తోంది. సమాజపు నిరాకరణ (స్టిగ్మా), చట్టపరమైన భయాలు, బీమా సమస్యలు వంటి కారణాల వల్ల చాలా ఆత్మహత్యలు రికార్డులకు ఎక్కవు.

ఈ గణాంకాలను పరిశీలిస్తే 18–30 సంవత్సరాలు, 30–45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు అత్యధికంగా ప్రభావితమవుతున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సమస్యలు, మానసిక ఆరోగ్య సమస్యలు, అనారోగ్యం వంటి అంశాలు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థుల ఆత్మహత్యలు ఎక్కువ కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం.

◆ భావోద్వేగాల గురించి స్వేచ్ఛగా మాట్లాడగలిగే సురక్షిత వాతావరణాన్ని సమాజంలో సృష్టించాలి. ఓటమి, బాధ కూడా జీవితంలో సహజమైన భాగాలేనన్న విషయాన్ని పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పాల్సిన అవసరం ఉంది.

ఆత్మహత్య భావోద్వేగ బలహీనత కాదు, వైద్య సమస్య. చాలా సందర్భాల్లో ఇది మెదడులో జరిగే న్యూరో కెమికల్ అసమతుల్యతతో నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. డిప్రెషన్, ఆత్మహత్య ఆలోచనలున్న వ్యక్తుల్లో సెరోటోనిన్, డోపమైన్, నోరాడ్రెనలిన్ వంటి రసాయన ద్రవ్యాల స్థాయిలు అసమతుల్యంగా ఉండటం సాధారణంగా కనిపిస్తుంది.

ఆత్మహత్య ఆలోచనలు ఒక్కసారిగా పుట్టవు. ముందుగా వ్యక్తి తన బాధను మాటల్లో లేదా ప్రవర్తనలో సూచిస్తుంటాడు. తీవ్రమైన నిరాశ, నిద్రలేమి లేదా అతిగా నిద్రపోవడం, ఆకలిలో మార్పులు, సమాజం నుంచి దూరంగా ఉండటం, మరణం గురించి మాట్లాడటం వంటి సంకేతాలు కనిపిస్తాయి. కానీ వీటిని మనం చాలాసార్లు సమస్యలాగా పరిగణించకుండా నిర్లక్ష్యం చేస్తుంటాం. వాస్తవానికి ఇవి సహాయం కోసం చేసే నిశ్శబ్ద విన్నపం కావచ్చు. ఇలాంటి సంకేతాలు కనిపించినప్పుడు మన ప్రతిస్పందన అత్యంత కీలకం. వారి భావాలను తక్కువగా చూడకుండా, తీర్పు చెప్పకుండా, వినడమే సమస్య పరిష్కారంలో మొదటి అడుగు.

దురదృష్టవశాత్తు, 'మందులు అలవాటవుతాయి', 'సైకియాట్రిస్ట్ అంటే నిద్ర మాత్రలు ఇచ్చే డాక్టర్' వంటి అపోహలు చాలా మందిని చికిత్స నుంచి దూరం చేస్తుంటాయి. సరైన సమయంలో సరైన చికిత్స ప్రారంభిస్తే కోలుకొని సాధారణ జీవితం గడుపుతారు.

కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, సహోద్యోగులు వంటి ప్రతి ఒక్కరికీ ఈ విషయంలో బాధ్యత ఉంది. భావోద్వేగాల గురించి స్వేచ్ఛగా మాట్లాడగలిగే సురక్షిత వాతావరణాన్ని మన ఇళ్లలో, మన సమాజంలో సృష్టించాలి. ఓటమి, బాధ కూడా జీవితంలో సహజమైన భాగాలేనన్న విషయాన్ని పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పాల్సిన అవసరం ఉంది. ఆత్మహత్యలను నివారించాలంటే చట్టాలు మాత్రమే కాదు, మన దృష్టి కోణం కూడా మారాలి. మానసిక ఆరోగ్యాన్ని శారీరక ఆరోగ్యంతో సమానంగా చూసే రోజున ఆత్మహత్యల సంఖ్య తగ్గడం మొదలవుతుంది. మౌనం ప్రమాదకరం, సంభాషణే నిజమైన ఔషధం!

– డా॥ సనా కౌసర్ | మానసిక వైద్య నిపుణురాలు
sanakausar261998@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

హత్యతో సమానమైన కల్తీ!

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృత్యువాత పడటం, ఇంకో నలుగురు బాలలు తీవ్ర అస్వస్థతలో ఉండటం, మరికొంత మంది అనారోగ్యం బారిన పడే అవ కాశం ఉండటం తీవ్ర బాధాకరం. రసాయనాలు కలిపిన పాలు తీసుకున్న వారిలో వారి మూత్రపిండాలు పాడైనట్టు నిర్ధారణ జరిగింది. ఇలాంటి కల్తీ ద్వారా జరిగిన మరణాలు కేవలం మామూలు మరణాలు కాదు, మానవ హత్యలు. వీటికి అడ్డుకట్ట పడాలంటే దొరికిన నేరస్థుణ్ణి శిక్షించడం ఒక్కటే చాలదు, వ్యవస్థాగత సంస్కరణలు అవసరం.

రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కులో భాగం రక్షిత ఆహారం పొందే హక్కు. ఆ హక్కు రక్షణకు మొదట ప్రభుత్వం పూచీ పడి, తగిన వ్యవస్థల్ని ఏర్పాటు చెయ్యాలి. 2006లో కేంద్ర ప్రభుత్వం 'ఫుడ్ సేఫ్టీ – స్టాండర్డ్స్ చట్టం' తీసుకు వచ్చింది. ఆ చట్టం సరిగ్గా అమలయ్యేలా సరిపడా యంత్రాంగం, నిరంతర పర్యవేక్షణ, మౌలిక సదుపాయాలు, శీఘ్ర విచారణ పూర్తయ్యేలా న్యాయ ప్రక్రియ తయారు కావాలి.

ఇప్పుడు ఆహార పరిశ్రమ పల్లెలు, పట్టణాల తేడా లేకుండా వర్ధిల్లుతోంది. హోటల్స్, కర్రీ పాయింట్స్, చిరుతిళ్ళు, జంక్ ఫుడ్ స్టాల్స్ ఎక్కడికక్కడ వెలుస్తున్నాయి. వీటిపై నిఘా, పర్యవేక్షణ శూన్యం. అడపాదడపా దాడులు, అరకొర పర్యవేక్షణలు... వెరసి ఎవరికీ ఏ భయమూ లేకుండా పోయింది. ప్రతీదీ కల్తీమయం. ఒకప్పుడు కల్తీ కల్లు తాగి ఒకరో, ఇద్దరో మరణించారన్న వార్తలు వస్తుండేవి. ఇప్పుడు కల్తీ పాలు తాగి దుర్మరణాలు సంభవించే స్థితికి సమాజం దిగజారింది.

ఇంక కల్తీ వల్ల అనారోగ్యం పాలయ్యేవాళ్ళు, దీర్ఘకాలిక వ్యాధులకు లోనయ్యేవాళ్ళు ఎన్ని రెట్లు అధికంగా ఉన్నారో ఏ గణాంకాలూ చెప్పలేవు. కాబట్టి ఒక విషాదం జరిగినపుడు ఆ ఒక్క విషయం పైనే ప్రతిక్రియ మిగిలి పోకుండా, దాన్ని పాఠంగా తీసుకుని వ్యవస్థను చక్కదిద్దుకోవాలి. అందులో మొదటిది కల్తీ రాయుళ్ళపై ఉక్కుపాదం మోపడం! అలా మోపగల గాలంటే తగిన యంత్రాంగం సమకూర్చుకోవడం, పర్యవేక్షణ నిరంతరంఉండేలా చూడటం, ఎక్కడికక్కడ తనిఖీ ల్యాబ్‌లు నెలకొల్పడం, నేరస్థులకు కఠిన శిక్షలు సకాలంలో పడేలా చూడటం చెయ్యాలి. ప్రజల్లో అవగాహన కలిగించాలి. నాణ్యమైన ఆహార పదార్థాలు పొందలేనప్పుడు అమ్మకందారుని నిలదీసేలా, వినియోగదారుల రక్షణ చట్టం వినియోగించుకునేలా, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వచ్చేలా చైతన్యం కల్పించాలి. ప్రభుత్వం, పౌర సమాజం, మీడియా దృష్టి పెడితే కల్తీ విషాదాల్ని తగ్గించవచ్చు.

– డా॥ డి.వి.జి.శంకరరావు | పార్వతీపురం మాజీ ఎంపీ

డేటా పాయింట్

తిరిగిరాని బకాయిలు

గతేడాది అక్టోబర్ 31 నాటికి దేశంలో ప్రకటిత ఎఫ్ఈఓలు (ఫ్యుజిటివ్ ఎకనామిక్ అఫెండర్స్) 15 మంది. అందులో 9 మంది భారీ స్థాయి ఆర్థిక నేరానికి పాల్పడినవాళ్లు. దేశం వీడి పారిపోయిన వీరి నుంచి బ్యాంకులకు రావాల్సిన మొత్తం వడ్డీలతో కలిపి 58,082 కోట్ల రూపాయలు. ఇందులో గతేడాది అక్టోబర్ నాటికి కేవలం 19,187 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. వివిధ బ్యాంకులకు రావాల్సిన మొత్తం ఇలా ఉంది...

బ్యాంక్‌ల వారీగా

బ్యాంక్	రావాల్సిన మొత్తం	వసూలైన మొత్తం
ఎస్బీఐ	22,067	11,412
పంజాబ్ నేషనల్ బ్యాంక్	10,928	1619
బ్యాంక్ ఆఫ్ ఇండియా	5589	1450
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	4951	1316
ఇండియన్ బ్యాంక్	3062	453
బ్యాంక్ ఆఫ్ బరోడా	3050	1167
కెనరా బ్యాంక్	2435	47
యూకో బ్యాంక్	2346	882
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్	2219	581

జ్యోతిర్మయం

ఆత్మజ్ఞానం

ప్రాణులు కోరుకొనేది ఆనందం. ఆనందం దుఃఖ నివృత్తి వల్ల కలుగుతుంది. దుఃఖాన్ని కలిగించేవి భయాందోళనలు. వాటికి ముఖ్య కారణం అజ్ఞానం. పిడుగు ఎందుకు పడుతుందో, భూకంపం ఎందుకు వస్తుందో కొంత లోతుగా తెలిసినవాడు పిడుగులంటే, భూకంపాలంటే విపరీతంగా భయపడిపోడు. అలాగే కోరికలూ, జయాపజయాలూ, బంధాలూ, జనన మరణాల తత్త్వం గురించి అవగాహన ఉన్నవాడు వాటి విషయమై ఎక్కువ దుఃఖించడు. నిబ్బరంగా, నిశ్చలంగా ఉంటాడు. అందుకే దుఃఖానికి విరుగుడు జ్ఞానం అంటారు.

లోకంలో రెండు రకాల జ్ఞానాలు. ఒకటి – బాహ్య విషయాల గురించి దీర్ఘంగా బహుకాలం అధ్యయనం చేసి, ఆర్జించు కొనే విజ్ఞానం. ఉదాహరణకు, భూగోళ రహస్యాల గురించో, అణువుల నిర్మాణం గురించో, వ్యవసాయం గురించో, వైద్య చికిత్సల గురించో, భవన నిర్మాణాదుల గురించో సమకూర్చుకొనే అవగాహన. లోకుల మనస్తత్వాలూ, బలహీనతలూ, ప్రవర్తనలూ, మాట తీరులూ నిశితంగా పరిశీలిస్తూ, లౌకిక వ్యవహారాల గురించి సంపాదించుకొనే 'లోక జ్ఞానం' కూడా బాహ్య విషయ జ్ఞానమే. ఆ మాటకొస్తే, శ్రుతి స్మృతి పురాణాలూ, ధర్మశాస్త్రాల గురించిన విశేష జ్ఞానం కూడా బాహ్య విషయ జ్ఞానమే.

రెండో రకమైన జ్ఞానం అంతర్ముఖమైన అధ్యయనం వల్లా, ధ్యానాది సాధనల వల్లా గ్రహించేది. పైన చెప్పిన బాహ్య విషయ జ్ఞానం ఎవరికి కలుగుతున్నదో, అదంతా ఎవరు తెలుసుకొంటున్నారో, ఆ అంతరాత్మ గురించిన తెలివిడి. 'నా ప్రపంచమూ, నా బంధు మిత్రులూ, నా కుటుంబమూ, నా శరీరమూ, నా మనసూ, నా బుద్ధీ, నా భావనలూ అంటాడే, ఆ 'నేను' ఎవరు? దాని తత్త్వమేమిటి? దానికి మొదలూ, తుదీ ఎక్కడ? ఇలాంటి ప్రశ్నలను మథించి, చింతన చేసి, శరీరానికీ మనో బుద్ధ్యహంకారాలకూ భిన్నంగా, అతీతంగా, తటస్థంగా ఉండే యథార్థమైన 'నేను'ను గురించిన జ్ఞానం ఆత్మజ్ఞానం. ఆత్మజ్ఞానం కలిగితే, ఎంతెంతో భిన్నత్వంతో గోచరించే సకల బాహ్య విషయాల స్వరూపమూ, తత్త్వమూ కూడా తెలిసినట్టే అంటారు వేదాంతులు. కారణం – ఆత్మ సర్వ వ్యాపి. అది పరిమితులకూ, పరిచ్ఛిన్నతకూ, భిన్నత్వాలకూ అతీతమైనది. ఆత్మజ్ఞానం సర్వైక్యతా జ్ఞానం. అది కలిగితే అన్ని విధాల భిన్నత్వ భావనలూ, భ్రాంతులూ, మిథ్యలూ అంతరించిపోతాయి. ఆత్మజ్ఞాని సర్వదా, లౌకిక సుఖదుఃఖాలకు అతీతమైన సచ్చిదానంద స్థితిలో ఉంటాడు.

– ఎం. మారుతి శాస్త్రి

ముప్పిడి బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ : మద్యం అక్రమ కేసులో నిందితుడు ముప్పిడి అవినాశ్ రెడ్డిని ఈ నెల 26లోగా విచారణాధికారి ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కోసం కింది కోర్టును ఆశ్రయించాలని సూచించింది. కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో అవినాశ్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ ఆయనకు నిరాశే ఎదురైంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే కేసు తీవ్రత దృష్ట్యా విచారణకు సహకరించాల్సిందేనని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను మార్చి 12కి వాయిదా వేసింది.

9 నుంచి ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

గుంటూరు వెస్ట్: ఏపీ, తెలంగాణ మహిళ, పురుష అభ్యర్థులకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ మార్చి 9 నుంచి ప్రారంభమవుతుందని గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. మంగళవారం గుంటూరు కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఆసక్తి గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ డైరెక్టర్ వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ మాట్లాడుతూ.. మార్చి 9, 10 తేదీలలో ఏపీ, తెలంగాణ యువతులకు, 12, 13 తేదీలలో ఏపీ పురుష అభ్యర్థులకు, 15, 16 తేదీలలో తెలంగాణ పురుష అభ్యర్థులకు ఓపెన్ ర్యాలీ జరుగుతుందన్నారు. గుంటూరులోని నాగార్జున వర్సిటీలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. 2005 జూలై 2 నుంచి 2009 జనవరి 2 మధ్య జన్మించిన, ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులు ఈ రిక్రూట్‌మెంట్‌కు అర్హులన్నారు.

50 మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 50 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసి పోస్టింగ్‌లు ఇచ్చింది. వీరిలో ఎక్కువ మంది ఇటీవలే డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి పొందిన వారున్నారు. మధుసూదన, జి.సుజాత, ఎలిషా, రత్నకుమార్, పత్రుని మధుసూదనరావు, ఆనందరావు తదితరులకు సీఆర్‌డీఏలో పోస్టింగ్ ఇచ్చారు. పలువురిని ఆర్డీఓలుగా నియమించారు. వై.నరేంద్రనాథ్‌రెడ్డి బనగానపల్లె, కె.సాంబశివరావు మచిలీపట్నం, రాచర్ల అప్పలరాజు పలాస, పెంచల ప్రభాకర్ మార్కాపురం, ఎం.అనుపమ నగరి ఆర్‌డీఓలుగా నియమితులయ్యారు. శ్రీకాళహస్తి ఈఓగా ఉన్న బాపిరెడ్డిని సీఆర్‌డీఏకు బదిలీ చేసి బీకే వెంకటేశులును శ్రీకాళహస్తి ఈఓగా నియమించారు.

వైఎస్ జగన్ పేరు చెప్పాలని
రఘురామ టార్చర్..!

బిహార్ క్యాడర్ ఐపీఎస్ సునీల్ నాయక్ సంచలన ట్వీట్

సాక్షి, అమరావతి: డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు తనపై బనాయించిన అక్రమ కేసులో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, సీఐడీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ పేర్లు చెప్పాలని తనపై తీవ్ర ఒత్తిళ్లు వచ్చినట్లు బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ సంచలన వాస్తవాలను బహిర్గతం చేశారు. రఘురామకృష్ణరాజు తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని.. ఆయన ఫోన్ చేస్తే స్పందించకపోవడంతో ఫోన్‌కు మెస్సేజ్ చేశారని వెల్లడించారు. 'వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, పీవీ సునీల్ కుమార్ పేర్లు చెప్పకపోతే నిన్ను నిందితుడిగా చేరుస్తాం..' అని ఆ మెస్సేజ్‌లో బెదిరించారని పేర్కొన్నారు. అవాస్తవాలను చెప్పేందుకు సమ్మతించకపోవడం వల్లే తనపై అక్రమ కేసు నమోదు చేశారని స్పష్టం చేశారు. రఘురామకృష్ణరాజు కాల్ డేటా తీస్తే అవన్నీ బయటపడతాయని, చాలామందిని ఈ కేసులో అక్రమంగా ఇరికించారన్నది వెల్లడవుతుందన్నారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని ఆధారాలు చూపిస్తానని ప్రకటించారు. ఈ కేసులో విచారణ అధికారిగా ఉన్న ఎస్పీ దామోదర్ తన తల్లి పట్ల అసభ్యంగా, అవమానకరంగా వ్యవహరించారని సునీల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. 'ఎస్టీగా పుట్టడమే నేను చేసిన నేరమా..? చిన్న కులాల వారు కష్టపడి చదివి ఐపీఎస్ లాంటి ఉన్నత స్థానాలకు చేరితే జీర్ణించుకోలేరా?..' అని సునీల్ నాయక్ చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

- ప్రస్తుతం బిహార్‌లో అగ్నిమాపక శాఖ, హోం గార్డ్స్ విభాగం ఐజీగా ఉన్న సునీల్ నాయక్‌ను అక్రమంగా అరెస్టు చేసేందుకు ఏపీ పోలీసులు పట్నాలో సోమవారం హల్‌చల్ చేసిన విషయం విదితమే. గతంలో డిప్యూటేషన్‌పై ఏపీలో పనిచేసిన సునీల్ నాయక్‌పై అక్రమంగా బనాయించిన కేసులో కనీసం అరెస్టు వారెంట్, కేసు డైరీ లేకుండా అరెస్టు చేసేందుకు ఏపీ పోలీసులు యత్నించారు. అయితే ఎస్పీ దామోదర్ నేతృత్వంలో ఏపీ పోలీసుల అరాచకాన్ని బిహార్ పోలీసులు మూకుమ్మడిగా అడ్డుకున్నారు. ఏపీ పోలీసుల తీరుపై పట్నా కోర్టు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దాంతో ఏపీ పోలీసులు అవమానభారంతో తిరుగుముఖం పట్టారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం తనపట్ల వ్యవహరించిన తీరుపై సునీల్ నాయక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తన ఎక్స్ ఖాతాలో మంగళవారం సంచలన పోస్టు పెట్టారు. అందులో ఏమన్నారంటే..
- ఎస్టీగా పుట్టడమే నేను చేసిన నేరమా..? గిరిజన లంబాడి కుటుంబంలో పుట్టి చెన్నై ఐఐటీలో గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత ఐపీఎస్‌కు సెలెక్ట్ అయ్యా. చిన్న కులాల వాళ్లు ఉన్నత స్థానంలో ఉంటే జీర్ణించుకోలేరా..? రఘురామకృష్ణరాజు కేసులో నన్ను అక్రమంగా ఇరికించారు. 2021లో జరిగినట్లు చెబుతున్న సంఘటనపై 2024లో కేసు నమోదు చేశారు. అందులో నా పాత్ర ఏమాత్రం లేకపోయినా ఇరికించారు.
- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మహిళా మేనేజర్‌ను అడ్డుపెట్టుకుని ఆయన (ఎస్పీ దామోదర్) ఎన్నో భూదందాలకు పాల్పడితే ఇప్పటికీ విచారణ లేదు. ఇసుక, గ్రానైట్, మైనింగ్ దందాలకు పాల్పడితే విచారణ లేదు. ధోతీ కార్యక్రమం నిర్వహించి రూ.4 కోట్లు విలువైన బంగారం, బహుమతులు పొందితే నేటికీ విచారణ లేదు. కానీ లంబాడీ కులంలో పుట్టిన నేను ఐపీఎస్ అధికారిని కావడమే నేను చేసిన నేరమా..? అందుకే నాపై అక్రమ కేసు పెట్టారా? అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్, సీఐడీ చీఫ్ పీవీ సునీల్‌కుమార్ పేర్లు చెప్పమని ఎంతోమంది నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. నాతో మాట్లాడిన ఫోన్ కాల్ రికార్డులు, ఇతర ఆధారాలన్నీ నా వద్ద ఉన్నాయి. ప్రస్తుతం ఆ కేసు న్యాయస్థానం పరిధిలో ఉంది. తగిన సమయంలో ఆ ఆధారాలన్నీ బయటపెడతా. లంబాడీ కులంలో పుట్టిన నాకు మాట్లాడే హక్కు ఉండదనే అహంకారంతో వారు అలా వ్యవహరించారు.
- పట్నాలో నా నివాసంలోకి అక్రమంగా ప్రవేశించిన ఏపీ పోలీసు అధికారి (ఎస్పీ దామోదర్) నిబంధనలకు విరుద్ధంగా, దురుసుగా వ్యవహరించారు. తన దగ్గర బాడీ కెమెరా ఉందంటూ మా ఇంట్లో అల్లరి చేశారు. ఆయనతో వచ్చిన పోలీసు అధికారులు నా తల్లి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ అవమానపరిచారు. నా తల్లిని అవమానించిన అందరినీ చట్టం ముందు దోషులుగా నిలబెడతా.



బిహార్ క్యాడర్ ఐపీఎస్ సునీల్ నాయక్ ఎక్స్ ఖాతా లో పెట్టిన పోస్టు

భద్రత తొలగింపు కక్ష సాధింపే

సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణలో వైఎస్సార్‌సీపీ నేత కాటసాని తరఫు న్యాయవాది

- ఎన్నికల సమయంలో ప్రాణాపాయం ఉందని హౌస్ అరెస్టు చేసి ఇప్పుడు ముప్పు లేదంటారా?
- భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టీకరణ
- పరిస్థితిని సమీక్షించి తగిన రక్షణ కల్పించాలని సుప్రీం ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నేతలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సాగిస్తున్న కక్షసాధింపు రాజకీయాలు మరోసారి సుప్రీంకోర్టు మెట్లెక్కాయి. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కాటసాని రాంభూపాల్ రెడ్డికి ఉన్న భద్రతను (2+2 పీఎస్‌వో) రాష్ట్ర ప్రభుత్వం ఉన్నపళంగా తొలగించడంపై దాఖలైన పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు విచారించింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ), జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఎదుట కాటసాని తరఫు న్యాయవాది రాష్ట్ర ప్రభుత్వ తీరును, ఇంటెలిజెన్స్ నివేదికల డొల్లతను ఎండగట్టారు. భద్రత తొలగింపు ముమ్మాటికీ కక్షసాధింపేనని స్పష్టం చేశారు. కాటసాని కుటుంబంలో గతంలో ఆయన తండ్రితో పాటు మరో ఆరుగురు దారుణ హత్యకు గురయ్యారని, ఆయనకు భద్రత అవసరమని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. 2024 ఎన్నికల సమయంలో కాటసానికి ప్రాణాపాయం ఉందని ఆయనను పోలీసులు హౌస్ అరెస్టు చేశారని, కానీ తీరా ఎన్నికలు అయిపోయి, ప్రభుత్వం మారాక ఇప్పుడు ఆయనకు ఎలాంటి ముప్పూ లేదని రివ్యూ కమిటీ చెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. కాటసానిపై కక్షగట్టిన అదే ప్రాంతానికి చెందిన అధికారపార్టీ నేతలకు మాత్రం ఏకంగా 'ప్లస్ 7' భద్రతను కల్పించారని కోర్టుకు విన్నవించారు. తగిన భద్రత కల్పిస్తే ఖర్చు భరించేందుకు కాటసాని సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికే ఆ మొత్తాన్ని డిపాజిట్ చేశారని వివరించారు. ఈ సందర్భంగా ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ప్రైవేటు ఏజెన్సీల ద్వారా భద్రత కల్పించుకోవచ్చు కదా అని అడగ్గా, పౌరుల ప్రాణాలకు, స్వేచ్ఛకు రక్షణ కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వానిదేనని న్యాయవాది విన్నవించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. పౌరుల ప్రాణాలకు రక్షణ కల్పించడం లా అండ్ ఆర్డర్ పోలీసుల బాధ్యతని స్పష్టం చేసింది. కాటసానికి ఉన్న ప్రాణముప్పుపై సమీక్షించి తగిన భద్రత కల్పించాలని ఆదేశిస్తూ కేసును ముగించింది.

మాజీ శాసనసభ్యుల మృతికి సంతాపం

సాక్షి, అమరావతి: ఇటీవల దివంగతులైన మాజీ శాసనసభ్యుల మృతికి శాసనసభ ప్రగాఢ సంతాపం ప్రకటించింది. మంగళవారం శాసనసభలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాజీ శాసన సభ్యుల మృతిపై సంతాపం ప్రతిపాదన చేశారు. మాజీ ఎమ్మెల్యేలు పిడతల రాంభూపాల్ రెడ్డి, అసీఫ్ బాషా, వెంకటేశ్వరప్రసాద్, జి.సుమన, అప్పల సూరి నారాయణ, ఈలి వరలక్ష్మీ, రత్నాబాయి మృతికి సంతాపాన్ని ప్రకటించారు. వారి మృతికి గౌరవ సూచనగా సభ మౌనం పాటించింది. ప్రజా ప్రతినిధులుగా మాజీ సభ్యులు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.

కోర్టు ముందు అసత్యాలు ఉంచడం సరికాదు

- ఇలాంటి చర్యలను డీవోపీటీకి నివేదిస్తాం
- 12 ఏళ్ల సర్వీసు ఉన్నందున ఆ పని చేయడం లేదు
- వాస్తవాలతో అఫిడవిట్ వేయండి
- సర్వశిక్షాభియాన్ పీడీ శ్రీనివాసరావుపై ఆగ్రహం
- విచారణ మూడు వారాలకు వాయిదా
- కేజీబీవీల్లో బోధనా సిబ్బంది నియామకంపై ముగిసిన వాదనలు
- తీర్పు రిజర్వ్ చేసిన ధర్మాసనం



సాక్షి, అమరావతి: సర్వశిక్షాభియాన్ పీడీ శ్రీనివాసరావుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ముందు అసత్యాలు ఉంచడం సరికాదని ఆక్షేపించింది. క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) బోధనా సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమించే వ్యవహారంపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేజీబీవీల్లో పార్ట్‌టైం పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ)గా పనిచేస్తున్న తమను అర్ధాంతరంగా తొలగించడాన్ని సవాలు చేస్తూ పలువురు పీజీటీలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన సింగిల్‌జడ్జి అధికారుల తీరును తప్పుపట్టారు. వారి సేవలను కొనసాగించాలని ఆదేశించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ అధికారులు ధర్మాసనం ముందు ఈ ఏడాది జనవరిలో అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై జస్టిస్ బట్టు దేవానంద్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరుపుతూ వస్తోంది. సింగిల్ జడ్జి తీర్పును అమలు చేస్తామంటూ కోర్టుకిచ్చిన హామీని ఉల్లంఘించినందుకు సర్వశిక్షాభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) శ్రీనివాసరావుపై సుమోటోగా కోర్టు ధిక్కార చర్యలు చేపట్టింది. తాజాగా ధర్మాసనం ఈ సుమోటో కోర్టు ధిక్కార వ్యాజ్యంతో పాటు సింగిల్ జడ్జి తీర్పుపై అధికారులు దాఖలు చేసిన అప్పీళ్లపై కూడా విచారణ జరిపింది. శ్రీనివాసరావు ఈ విచారణకు సైతం వ్యక్తిగతంగా హాజరయ్యారు.

కోర్టు ఆదేశాలను గౌరవించి అమలు చేయండి చాలు...

ఈ సందర్భంగా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టుకు అసత్యాలు చెప్పొద్దని తేల్చి చెప్పింది. క్రిమినల్ కోర్టు ధిక్కార చర్యలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ కేసులో మీ చర్యలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీవోపీటీ)కి నివేదించాల్సి ఉంటుందని హెచ్చరించింది. అయితే 12 ఏళ్ల సుదీర్ఘ సర్వీసు ఉన్న నేపథ్యంలో ఆ పని చేయడం లేదని స్పష్టం చేసింది. కోర్టు ముందు ఎందుకు అసత్యాలు చెప్పాల్సి వచ్చిందని ధర్మాసనం ప్రశ్నించగా, కోర్టు అంటే భయమని శ్రీనివాసరావు చెప్పారు. కోర్టు అంటే భయమంటూ మళ్లీ అబద్ధం చెబుతున్నారని ధర్మాసనం నవ్వుతూ వ్యాఖ్యానించింది. మరోసారి ఇలాంటి వాటిని పునరావృత్తం చేయవద్దని స్పష్టం చేసింది. పూర్తి వాస్తవాలతో మరో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆయన్ను ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

అసాధారణ పత్రం
పార్ట్–II- సెక్షన్ 3–సబ్–సెక్షన్ (ii)
రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, 12 ఫిబ్రవరి, 2026

PUB/2019

S.O.793 (E)- రైల్వే చట్టం 1989 (24 ఆఫ్ 1989)లోని సెక్షన్ 20Aలోని సబ్–సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో నిడుబ్రోలు–చుండూరు స్టేషన్ల మధ్య కి.మీ. 386/10–12 వద్ద లెవల్ క్రాసింగ్ (LC) నం. 278 స్థానంలో రోడ్డు ఓవర్ బ్రిడ్జ నిర్మాణం" ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ అవసరార్థం కోసం దీనికి జత చేసిన షెడ్యూలులో ఇచ్చిన సంక్షిప్త వివరణ గల భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందిన తరువాత సదరు అవసరానికి సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమిలో ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి ముప్పై (30) రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 20Dలోని సబ్–సెక్షన్ (1) క్రింద, పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి ఉపయోగానికి మరియు సేకరణకు ఆక్షేపణలు తెలియచేయవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణ సమర్థ ప్రాధికారికి అంటే రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, రేపల్లె, బాపట్ల జిల్లా వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలతో తెలియచేయవలెను మరియు సమర్థ ప్రాధికారి అంటే రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, రేపల్లె, బాపట్ల జిల్లా వారు ఆక్షేపణదారుకు స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా విచారణ జరిపేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి ఆక్షేపణలన్నీ విచారించిన మీదట మరియు భూసేకరణ కొరకు సమర్థ ప్రాధికారి (CALA) అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత ఆక్షేపణలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీచేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 20(D)లోని సబ్–సెక్షన్ (ii) క్రింద భూసేకరణ కొరకు సమర్థ ప్రాధికారిచే చేయబడిన ఏ ఉత్తర్వు అయినా తుదిగా ఉంటుంది. ఈ ప్రకటన క్రింద కవరయ్యే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి (CALA) యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ప్రయోజనంగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

సేకరణలో గల భూముల వివరణ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో నిడుబ్రోలు–చుండూరు స్టేషన్ల మధ్య కి.మీ. 386/10–12 వద్ద లెవల్ క్రాసింగ్ నం. 278 స్థానంలో రోడ్డు ఓవర్ బ్రిడ్జ నిర్మాణం"

క్ర. సం.	మండలం పేరు	గ్రామం పేరు	LPM No	RS No	భూ. సే.లోని ప్రతిపాదిత విస్తీర్ణం ఎకరాలలో	భూ. సే.లోని ప్రతిపాదిత విస్తీర్ణం హెక్టార్లలో	భూమి రకం (ప్రభుత్వ లేదా GW లేదా GD లేదా GP)	భూమి స్వభావం
1	2	3	4	5	6	7	8	9
1	చుండూరు	చుండూరు	319	133-1A, 131B-1C, 805	0.315	0.127476	GP	రైల్ రోడ్డు
2			352	806, 134A-2A2	0.113	0.04573	GP	చుండూరు రైల్ బ్రాంచ్ కాలువ
3			355	131a1	0.073	0.029542	GW	పట్టా
4			356	134b/2a	0.097	0.039255	GD	పట్టా
5			357	806, 134A-2A2	0.003	0.001214	GP	చుండూరు రైల్ బ్రాంచ్ కాలువ
6			358	134b/2a	0.025	0.010117	GD	పట్టా
7			359	131a1	0.008	0.003237	GW	పట్టా
8			361	131A-1B	0.358	0.144878	GP	రైల్వే భూమి
9			376	134A-2F	0.048	0.019425	GD	పట్టా
10			377	135-3A, 134A-2G1	0.053	0.021448	GP	PHC
11			378	134A-2D	0.009	0.003642	GD	పట్టా
12			379	134A-2D	0.053	0.021448	GD	పట్టా
13			380	134/A2	0.057	0.023067	GD	పట్టా
14			381	134A-2D1	0.007	0.002833	GD	పట్టా
15			382	135-2B	0.048	0.019425	GD	పట్టా
16			383	135-2B	0.058	0.023472	GD	పట్టా
17			384	135-2B, 134A-2	0.002	0.000809	GD	పట్టా
18			387	135/2a	0.277	0.112098	GD	పట్టా
19			388	138/1	0.072	0.029137	GD	పట్టా
20			389	138/1	0.043	0.017402	GD	పట్టా
21			390	138/1B2	0.006	0.002428	GD	పట్టా
22			399	138/1	0.062	0.025091	GD	పట్టా
23			400	138/1A	0.28	0.113312	GD	పట్టా
24			401	138-1	0.181	0.073248	GD	పట్టా
25			405	136/1	0.1	0.040469	GD	పట్టా
26			406	136-1	0.038	0.015378	GD	పట్టా
27			407	121-1,122-1,137	1.552	0.628073	దేవాదాయ భూమి	దేవాదాయ భూమి
28			412	124A	0.025	0.010117	GP	డొంక
29			414	122-2	0.026	0.010522	GP	డ్రైనేజ్ కాలువ
30			436	125	0.367	0.14852	GP	డొంక
31			437	130C-6	0.02	0.008094	GW	పట్టా
32			439	130-C5	0.167	0.067583	GW	పట్టా
33			440	131-b5, 131-B7, 131-b4	0.407	0.164707	GW	పట్టా
34			441	131-b5, 131-b4	0.154	0.062322	GW	పట్టా
35			442	131B-3B	0.021	0.008498	GW	పట్టా
36			445	131/B1	0.058	0.023472	GW	పట్టా
37			448	133-4B,131B-1B, 133/4	0.32	0.1295	GW	పట్టా
38			449	131/B1, 131-B2	0.295	0.119382	GW	పట్టా
39			450	131/B6,131-B3A	0.35	0.14164	GW	పట్టా
40			468	258/1	0.043	0.017402	GW	పట్టా
41			471	259A	0.03	0.012141	GP	డొంక
42			759	277-a1, 277A-3A, 260-1, 260-2, 260-3, 260-3, 260-3	0.002	0.000809	GW	పట్టా
43			765	104-2	0.005	0.002023	GP	స్మశానం
44			2626	132	0.02	0.008094	GP	కాలువ
మొత్తం					6.248	2.52848		

[F. No. RSP/Gazette/20A/LC.No.278/GDR-BZA/BZA]

మనోజ్ కుమార్, CE/C/RSP

A2561

భారత్-బాల్టిక్ దేశాల మిత్రబృందం చైర్మన్‌గా మిథున్‌రెడ్డి

అరుదైన గౌరవం దక్కించుకున్న వైఎస్సార్‌సీపీ లోక్‌సభాపక్ష నేత

సాక్షి, న్యూఢిల్లీ/మదనపల్లె: భారత్–బాల్టిక్ దేశాల పార్లమెంటరీ స్నేహితుల గ్రూప్ (మిత్రబృందం) చైర్మన్‌గా రాజంపేట ఎంపీ, వైఎస్సార్‌సీపీ లోక్‌సభాపక్ష నాయకుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రపంచ దేశాలతో భారత్ సత్సంబంధాలను మెరుగుపరిచేందుకు, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా 60కి పైగా దేశాలతో మిత్రబృందాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. బాల్టిక్ దేశాల (ఎస్టోనియా, లాట్వియా, లిథువేనియా) మిత్రబృందానికి అధ్యక్షుడిగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని లోక్‌సభ స్పీకర్ నియమించారు. ఈ మేరకు నియామకపత్రం, ఉత్తర్వులను లోక్‌సభ కాన్ఫరెన్స్ అండ్ ప్రొటోకాల్‌శాఖ డైరెక్టర్ ఎల్.వి.రమణ మంగళవారం జారీచేశారు. ఈ అరుదైన గౌరవం దక్కించుకున్న తొలి రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డి రికార్డు సృష్టించారు. ఇప్పటికే ఎన్నికల్లో మెజార్టీపరంగా సత్తా చాటుకున్న ఆయన.. గత అక్టోబర్ 27 నుంచి జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 80వ సమావేశానికి హాజరయ్యారు. యూఎన్‌వో 6వ కమిటీ (లీగల్) సమావేశంలో అంతర్జాతీయ న్యాయకమిషన్ నివేదికపై చర్చలో మనదేశం తరఫున ఆయన చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. ఇప్పుడు భారత్–బాల్టిక్ దేశాల మిత్రబృందం చైర్మన్‌గా ఆయా దేశాల చట్టసభల సభ్యులతో నేరుగా మాట్లాడి అనుభవాలను పంచుకుంటారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, పరస్పర అవగాహనను ప్రోత్సహించడం, దేశాల మధ్య వాణిజ్యం, సాంకేతికత, సంస్కృతి, సంప్రదాయ అంశాలతోపాటు ప్రధానంగా ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లపై దేశాల మధ్య పరస్పర చర్చలకు కీలకపాత్ర పోషించనున్నారు.

వాసుదేవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

- సత్యప్రసాద్ పిటిషన్‌పై విచారణ మార్చి 2కి వాయిదా
- ఉత్తర్వులు జారీచేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప

సాక్షి, అమరావతి: మద్యం అక్రమ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీబీసీఎల్) పూర్వ ఎండీ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డిని సీఐడీ సిట్ గత వారం అరెస్ట్ చేసిన నేపథ్యంలో.. ముందస్తు బెయిల్ కోసం ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను నిరర్థకంగా హైకోర్టు ప్రకటించింది. ఆయన పిటిషన్‌ను కొట్టేస్తున్నట్లు తెలిపింది. ఇదే సమయంలో మరో నిందితుడు, ఎక్సైజ్‌శాఖ మాజీ అసిస్టెంట్ కమిషనర్ దొడ్డా వెంకటసత్యప్రసాద్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను మార్చి 2కి వాయిదా వేసింది. వాసుదేవరెడ్డిని అరెస్ట్ చేసినట్లే సత్యప్రసాద్‌ను సైతం అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందువల్ల అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని ఆయన తరఫు న్యాయవాది ఆదిత్య హర్షవర్ధన్ కోరారు. సిట్ తరఫు సీనియర్ న్యాయవాది మనుశర్మ స్పందిస్తూ.. అలాంటి ఆందోళన ఏదీ అవసరం లేదని కోర్టుకు చెప్పారు. ఇదే సమయంలో వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌ల ముందస్తు బెయిల్ పిటిషన్లను వ్యతిరేకిస్తూ మద్యం అక్రమ కేసులో సహ నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నేత సువర్ణరాజు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకటజ్యోతిర్మయి ప్రతాప మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు.

వందేళ్లు పట్టొచ్చు

- రాజధాని ప్రాంతం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి
- బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట వాదనలు

సాక్షి, అమరావతి: రాజధాని ప్రాంతం అభివృద్ధికి వందేళ్లు పట్టవచ్చునని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (ఏపీసీఆర్‌డీఏ) చట్టం–2014 ప్రకారం.. సీఆర్‌డీఏ అనేది ఒక ముసాయిదా ప్రణాళిక మాత్రమేనని.. దానిపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయకపోవడం వల్ల దానికి చట్టబద్ధత లేదని వివరించింది. రాజధాని నగరం, రాజధాని ప్రాంతం మధ్య వ్యత్యాసం ఉందని పేర్కొంది. రాజధాని ప్రాంతం అభివృద్ధి వల్ల పట్టణీకరణ కారణంగా పంటల సాగు నిలిచిపోతుందని.. దీని వల్ల 15.78 టీఎంసీలు ఆదా అవుతాయని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసిన లెక్కలు నిరాధారమని స్పష్టం చేసింది.. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఎదుట ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా మంగళవారం తుది వాదనలు కొనసాగించారు. రాజధాని ప్రాంతంలోని 53,600 ఎకరాల్లో ఒక్క ఎకరా కూడా కృష్ణా డెల్టా ఆయకట్టు భూమి లేదన్నారు. వైకుంఠపురం ఎత్తిపోతల కింద 891 ఎకరాల ఆయకట్టు మాత్రమే రాజధాని ప్రాంతంలో ఉందని.. ఆ ఎత్తిపోతల ఇప్పుడు పనిచేయడం లేదని వివరించారు. రాజధాని ప్రాంతం అభివృద్ధి వల్ల.. పట్టణీకరణ జరుగుతుందని.. దీని వల్ల పంటల సాగు విస్తీర్ణం తగ్గుతుందని, తద్వారా 15.78 టీఎంసీలు ఆదా అవుతాయని రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ ద్వారా తెలంగాణ సర్కార్ అంచనా వేసిన లెక్కలు పూర్తిగా తప్పంటూ జైదీప్ గుప్తా స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే వరకు గోదావరి వరద నీటిని కృష్ణా డెల్టాకు మళ్లించేందుకే పట్టిసీమ ఒక తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తయ్యాక పట్టిసీమ ఎత్తిపోతల అవసరం ఉండదని స్పష్టం చేశారు.. గోదావరి ట్రిబ్యునల్ అనుమతించిన 80 టీఎంసీల కంటే కృష్ణా డెల్టాకు ఎక్కువగా గోదావరి నీళ్లను మళ్లిస్తున్నారంటూ తెలంగాణ చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. పోలవరం కుడి కాలువ ద్వారా కృష్ణా డెల్టాకు మళ్లించే 80 టీఎంసీల గోదావరి జలాలకుగానూ.. నాగార్జునసాగర్ ఎగువన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా దక్కే 45 టీఎంసీల కృష్ణా జలాల కేటాయింపు అంశంపై గోదావరి ట్రిబ్యునల్ పరిధిలోకి వస్తుందని.. ఈ ట్రిబ్యునల్ పరిధిలోకి రాదని వాదించారు. కృష్ణా డెల్టాకు 152.2 టీఎంసీలు అవసరమని.. పోలవరం నుంచి 80 టీఎంసీల కంటే తక్కువ వస్తే.. మిగిలిన నీటిని కృష్ణా నది నుంచే సరఫరా చేయాలని.. ఇది కేవలం నిర్వహణకు సంబంధించిన అంశం మాత్రమేనని జైదీప్ గుప్తా స్పష్టం చేశారు. పులిచింతల ప్రాజెక్టు దిగువన అందుబాటులో ఉన్న 53 టీఎంసీలను కేవలం కృష్ణా డెల్టాకే వాడాలని ఆయన వాదించారు. ఇక కృష్ణా డెల్టాలో డ్రెయిన్లలో నీరు ఉప్పుగా ఉంటుందని.. మురుగు, పురుగుమందుల అవశేషాలతో నిండి ఉంటుందని, ఇది సాగుకు పనికిరాదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో డ్రెయిన్లలో లభ్యతగా ఉండే 42.53 టీఎంసీలను కృష్ణా డెల్టాలో పంటల సాగుకు వాడుకోవడం లేదంటూ పలు నివేదికలను ఉటంకించారు.

విచారణ మార్చి 23కు వాయిదా: ఏపీ, తెలంగాణలకు కృష్ణా జలాల పంపిణీకి 2023, అక్టోబర్ 6న కేంద్రం అదనంగా నిర్దేశించిన మార్గదర్శకాలను సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్ సుప్రీం కోర్టులో విచారణలో ఉన్న నేపథ్యంలో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ విచారణను మంగళవారం ముగించింది. తదుపరి విచారణను మార్చి 23కు వాయిదా వేసింది. వచ్చే నెలలో చేపట్టే విచారణలో కూడా ఏపీ ప్రభుత్వం తరఫున తుది వాదనలను సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా కొనసాగించనున్నారు.

గాలి నుంచి నీరు!

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ప్రొఫెసర్ యాగీ

- అద్భుత యంత్రం రూపొందించిన నోబెల్ గ్రహీత
- రోజుకు 1,000 లీటర్ల నీటిని అందిస్తుంది
- భారీ ప్లాంట్లు, పరికరాల అవసరమే లేదు
- ఎడారి ప్రాంతాల్లో కూడా పని చేస్తుంది
- ప్రపంచ దాహార్తికి చెక్ పెట్టగల పరిణామం

నీరు. సకల జీవరాశులకు ప్రాణాధారం. అలాంటి నీటి లభ్యత ప్రపంచవ్యాప్తంగా నానాటికీ ప్రమాదకర స్థాయికి పడిపోతోంది. ముఖ్యంగా స్వచ్ఛమైన తాగునీటికి దేశాలన్నీ కటకటలాడే రోజు ఎంతో దూరంలో లేదని పలు సర్వేలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అత్యంత స్వచ్ఛమైన నీటిని నేరుగా గాలి నుంచే సులువుగా తయారు చేసుకునే టెక్నాలజీని నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ ఒమర్ యాగీ అభివృద్ధి చేశారు. భారీ ప్లాంట్లు, పరికరాల అవసరం లేకపోవడం దీని ప్రత్యేకత. ఇందుకోసం కేవలం ఒక షిప్పింగ్ కంటైనర్ పరిమాణంలో ఉండే యంత్రాన్ని యాగీ రూపొందించారు. ఒక్క యంత్రం సాయంతో రోజుకు కనీసం 1,000 లీటర్ల నీటిని నేరుగా గాలి నుంచే ఒడిసిపట్టవచ్చు! అంతేకాదు, అత్యంత పొడి వాతావరణంతో కూడిన ఎడారి ప్రాంతాల్లో కూడా ఈ పరిజ్ఞానం భేషుగ్గా పని చేస్తున్నట్టు తేలింది! దీన్ని ప్రపంచవ్యాప్త దాహార్తి తీర్చగల కీలక పరిణామంగా భావిస్తున్నారు.

రెటిక్యులర్ కెమిస్ట్రీతో...

గాలి నుంచి నీటిని సేకరించడంపై చేసిన పరిశోధనలకు ప్రొఫెసర్ యాగీకి 2025లో రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. కాలిఫోర్నియాకు చెందిన ఆయన సొంత టెక్ కంపెనీ అటోకో గాలి నుంచి నీటిని సేకరించే టెక్నాలజీపై చాలా కాలంగా పరిశోధనలు చేస్తోంది. ఎడారుల వంటి అత్యంత పొడి వాతావరణంలో కూడా గాలి నుంచి అతి సులువుగా నీటిని సేకరించి చేయగల పోర్టబుల్ మిక యంత్రాన్ని అటోకో తాజాగా రూపొందించింది. రెటిక్యులర్ కెమిస్ట్రీగా పిలిచే సాంకేతిక సాయంతో ఈ అద్భుతాన్ని సాధించింది. ఇందుకోసం అత్యంత శ్రమించవలసిన మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ (ఎంఓఎఫ్)లను రూపొందించింది. నానో టెక్నాలజీ సాయంతో రూపొందించిన ఈ ఎంఓఎఫ్‌లు జలరకంగా నీటిని పీల్చుకునే స్పాంజీలతో పోల్చవచ్చు. కాకపోతే ఇవి అత్యధిక అణు స్పాంజీలన్నమాట. గాలిలోని తేమను, కనిపించని వాయువులను ఇవి శోషించుకుంటాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంప్రదాయిక అట్మాస్ఫియరిక్ వాటర్ జనరేటర్ల (ఏడబ్ల్యూజీ) ద్వారా గాలి నుంచి నీటిని సేకరించే ప్రక్రియ అత్యంత వ్యయ ప్రయాసలతో కూడినది. అందులో గాలిలోని తేమను నీటి బిందువులుగా మార్చే శీతలీకరణ స్థాయిని రాబట్టేందుకు సమీప వాతావరణం మొత్తాన్నీ కూలింగ్ ప్రక్రియ సాయంతో చల్లబరచాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆ యంత్రాలు భారీగా విద్యుత్తును వాడుకుంటాయి. కానీ ఎంఓఎఫ్‌లకు ఇలాంటివేమీ అవసరముండవు. అధిశోషణంగా పిలిచే సహజ ప్రక్రియ ద్వారా గాలిలోని నీటి అణువులను అవి నేరుగా ఆకర్షిస్తాయి. గాలిని బలవంతంగా చల్లబరిచే అవసరం లేకుండా గాలిలోని నీటి అణువులను ఎంఓఎఫ్‌లు నేరుగా తమకేసి ఆకర్షించుకుంటాయి. మరోలా చెప్పాలంటే అవి రసాయనిక అయస్కాంతాల్లా పని చేస్తాయి. దాంతో నీటి అణువులు వాటి ఉపరితలాలపైకి వచ్చి అతుక్కుపోతాయి. యాగీ సరికొత్త రెటిక్యులర్ కెమిస్ట్రీ టెక్నాలజీకి మొత్తానికి ఇదే అత్యంత కీలకం. అలా అతుక్కున్న నీటి అణువులను కొద్దిపాటి వేడి సాయంతో వాటిని ఎప్పుడు కావాలిస్తే అప్పుడు కంటైనర్‌లోకి ఒడిసిపట్టుకోవచ్చు. అలా ఎలాంటి కాలుష్యమూ లేని అత్యంత స్వచ్ఛమైన నీరు సమకూరుతుంది. అంతేకాదు, ఈ ప్రక్రియంతా భారీ యంత్రాల బాదరబందీ లేకుండా అత్యంత సులువుగా, సహజంగా జరిగిపోతుంది. పైగా సూర్యుని నుంచి వచ్చే వేడి సాయంతోనే పని పూర్తవుతుంది. కనుక విద్యుత్తు గ్రాలు, భారీ పైపుల వంటివాటి అవసరమే ఉండదు! నీటికొరత ఉన్న ప్రాంతాల్లో షిప్పింగ్ కంటైనర్ పరిమాణంలో ఉండే ఎంఓఎఫ్ యంత్రం బిగించుకుంటే చాలన్నమాట.

ఎడారి నేలల్లోనూ...

సాంప్రదాయిక పద్ధతుల్లో గాలి నుంచి నీటిని తయారు చేయాలంటే తేమ శాతం కనీసం 45కు మించి ఉండాల్సిందే. లేదంటే అవి చేతులెత్తేస్తాయి. కనుక ఎడారుల వంటి అత్యంత పొడి ప్రదేశాలకు అవి పనికిరావు. కానీ గాల్లో తేమ 20 శాతం కంటే తక్కువగా ఉన్నా యాగీ టెక్నాలజీ భేషుగ్గా పని చేస్తుందని తేలింది. ఏకంగా ఎడారి వడగాడ్పుల్లోనూ, అత్యంత వేడి గాలులతో కూడిన ప్రాంతాల్లో కూడా దాని సాయంతో నీటిని తయారు చేసుకోవచ్చన్న మాట. ఎడారుల్లో గాలిలో నీటి అణువులు చాలా తక్కువగా ఉంటాయి. అటోకో రూపొందించిన ఎంవోఎఫ్‌లు రసాయన అయస్కాంతాలు తేమ 10 శాతం మాత్రమే ఉండే అత్యంత పొడి వాతావరణంలో కూడా నీటి అణువులను తమకేసి ఇట్టే ఆకర్షిస్తాయి.

భారత్‌లోనూ...

భారత్‌లో కూడా గాలి నుంచి నీటి తయారీకి అక్వో అనే దేశీయ కంపెనీ అట్మాస్ఫియరిక్ వాటర్ జనరేటర్ల (ఏడబ్ల్యూజీ)ను తయారు చేసింది. ఇవి అధునాతన సంక్షేపణ పరిజ్ఞానం సాయంతో పని చేస్తాయి. అవి గాలిని లోనికి పీల్చుకుంటాయి. అందులోని దుమ్ము, ధూళి వంటివాటిని తొలగించి శీతలీకరణ స్థాయికి చల్లబరిచి నీటిని సేకరిస్తాయి. దాన్ని కార్బన్ ఫిల్టరేషన్, యూవీ స్టెరిలైజేషన్ వంటి పలు దశల్లో శుభ్రపరిచి వినియోగానికి అనువుగా మారుస్తారు. అక్వో ఇప్పటికే మధ్యప్రదేశ్‌లోని హర్దువా మంగ్రా ప్రాంతంలో 1,500 మంది దాహార్తిని తీరుస్తోంది. హల్దియా రిఫైనరీకి ఈ పద్ధతిలో నీటిని సరఫరా చేస్తోంది. కాకపోతే ఈ విధానంలో నీటి ఉత్పత్తి ఉష్ణోగ్రత, గాల్లో తేమపై ఆధారపడి ఉంటుందని అక్వో వ్యవస్థాపకుడు, సీఈఓ నవ్‌కరణ్ సింగ్ బగ్గా వివరించారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

ప్రొఫెసర్ యాగీ

..ఆ నేపథ్యమే ప్రేరణ

ప్రొఫెసర్ యాగీది అత్యంత దయనీయమైన నేపథ్యం. ఆయన జోర్డాన్‌లోని శరణార్థి శిబిరాల్లో పెరిగారు. నీటికి తీవ్ర కటకట అక్కడ అత్యంత సాధారణ దృశ్యం. దాంతో పెరిగి పెద్దవాడయ్యే క్రమంలో యాగీ నిత్యం దాహార్తినే చవిచూస్తూ వచ్చారు. తర్వాతి తరాలు తనలా గొంతెండి అల్లాడకుండా ఏదో చేయాలని అప్పుడే నిర్ణయించుకున్నానని చెబుతారాయన. ఆ తపనతోనే రసాయన శాస్త్రంలో విశేషమైన కృషి చేస్తూ వచ్చారు. తన కెరీర్‌ను దానికే అంకితం చేశారు.

ఎన్నెన్ని ఉపయోగాలో...!

యాగీ రూపొందించిన వినూత్న ఎంఓఎఫ్ యంత్రాన్ని ప్రపంచానికి నీటి కొరతను సమూలంగా తీర్చగల వరదాయినిగా చెప్పవచ్చు...

- నీటికొరత ఇప్పటికే అతి పెద్ద ప్రపంచ సమస్యల్లో ప్రధానమైనదిగా మారుతోంది.
- ప్రపంచవ్యాప్తంగా 220 కోట్ల మంది సురక్షిత తాగునీటి సౌకర్యానికి దూరమైనట్టు ఐరాస చెబుతోంది.
- ఇలాంటి పరిస్థితుల్లో ఎంఓఎఫ్ యంత్రాలు గేమ్‌చేంజర్లు కాగలవు. ఎందుకంటే గాలిలోని నీటి పరిమాణం ప్రపంచంలోని అన్ని నదుల్లోని నీటి కంటే ఏకంగా ఆరు రెట్లు అధికమని పలు అధ్యయనాలు తేల్చాయి. కనుక గాలి నుంచే నేరుగా నీటిని ఒడిసిపట్టగలిగితే దాహార్తి సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టవచ్చు.
- పైగా ఈ పద్ధతి ద్వారా అత్యంత స్వచ్ఛమైన నీరు అందుబాటులోకి వస్తుంది.
- పాతాళాన్ని తాకిన భూగర్భ జలాలపై, వాటర్ ట్యాంకులపై ఆధారపడటం తగ్గిపోతుంది.

15 కాదు, 10 శాతమే!

అమల్లోకి ట్రంప్ టారిఫ్‌లు

వాషింగ్టన్: ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 10 శాతం టారిఫ్‌లు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చాయి. అత్యవసర ఆర్థికాధికారాల చట్టం (ఐఈఈపీఏ) కింద ఏడాది కాలంగా పలు దేశాలపై ఆయన ఎడాపెడా విధించిన భారీ టారిఫ్‌లను అమెరికా సుప్రీంకోర్టు గత శుక్రవారం కొట్టేయడం తెలిసిందే. దాంతో చిర్రెత్తుకొచ్చిన ట్రంప్ అన్ని దేశాలపైనా కొత్తగా 10 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్టు అప్పటికప్పుడు ప్రకటించారు. ఆ మర్నాడే దాన్ని 15 శాతానికి పెంచుతున్నట్టు చెప్పుకొచ్చారు. కానీ యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం మాత్రం ప్రపంచ దేశాల నుంచి 10 శాతం టారిఫ్‌లు వసూలు చేయనున్నట్టు మంగళవారం ప్రకటించింది. సుప్రీంకోర్టు కొట్టేసిన టారిఫ్‌ల వసూళ్లను మంగళవారం నుంచే నిలిపేస్తున్నట్టు కూడా వెల్లడించింది. 1974 నాటి వర్తక చట్టంలోని సెక్షన్ 122 ప్రకారం ట్రంప్ విధించిన తాజా టారిఫ్‌లు గరిష్టంగా 150 రోజుల పాటు కొనసాగుతాయి. ఆలోపు కాంగ్రెస్ అనుమతి లభించని పక్షంలో అంతటితో వాటికి కాలదోషం పడుతుంది. ఈలోపే వాటిని ట్రంప్ ప్రకటించినట్టుగా 15 శాతానికి పెంచుతారా అన్నదానిపై ప్రస్తుతానికైతే స్పష్టత లేదు. మరోవైపు, ఐఈఈపీఏ కింద వసూలు చేసిన అధిక టారిఫ్‌లను తిరిగి చెల్లించాలంటూ ఫెడెక్స్‌తో పాటు పలు అమెరికా కంపెనీలు ఇప్పటికే ట్రంప్ సర్కారుపై కోర్టుకెక్కాయి. ఆ చట్టం కింద అమెరికా ఏకంగా 130 బిలియన్ డాలర్ల దాకా వసూలు చేసినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. కానీ ఆ మొత్తాలను తిరిగివ్వబోమని, అవసరమైతే అందుకోసం న్యాయపోరాటం చేస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. అంతేగాక వాణిజ్య ఒప్పందాల పేరిట అమెరికాతో ఆటలాడుతున్న పలు దేశాలపై హెచ్చు టారిఫ్‌లు తప్పవని సోమవారం ఆయన హెచ్చరించారు. ఈ అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో భారత్, అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చలు కూడా వాయిదా పడటం తెలిసిందే.

సివిల్స్ దరఖాస్తుకు గడువు మూడ్రోజులు పెంపు

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ ద్వారా సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌కు దరఖాస్తు పంపడానికి గడువు తేదీని ఫిబ్రవరి 27వ తేదీదాకా పొడిగిస్తున్నట్లు యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్(యూపీఎస్‌సీ) మంగళవారం ప్రకటించింది. యూపీఎస్‌సీ దరఖాస్తుల పోర్టల్‌లో సాంకేతిక సమస్యల కారణంగా అప్లికేషన్‌ను సమర్పించే పరిస్థితి లేదన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమస్యను పరిష్కరించినట్టు యూపీఎస్‌సీ చైర్మన్ అజయ్ కుమార్ వెల్లడించారు. ''గడువు పొడిగింపు తర్వాత 27వ తేదీ సాయంత్రం ఆరులోపు వరకు సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, 2026, ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ ఎగ్జామినేషన్,2026 కోసం https://upsconline. nic. in పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు'' అని యూపీఎస్‌సీ ఒక ప్రకటనలో స్పష్టంచేసింది. ఈ ఏడాది ప్రిలిమ్స్ పరీక్ష మే 24వ తేదీన నిర్వహించనున్నారు. తర్వాత మెయిన్ ఆ తర్వాత ఇంటర్వ్యూ దశలు ఉంటాయి.

14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు అడ్డుకట్ట
- త్వరలో దేశవ్యాప్తంగా టీకా కార్యక్రమం

న్యూఢిల్లీ: భారత్‌లో 14 ఏళ్ల వయసు పైబడిన బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక వ్యాక్సిన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. త్వరలోనే ఉచితంగా హ్యూమన్ పపిలోమావైరస్(హెచ్‌పీవీ) వ్యాక్సిన్‌ను దేశవ్యాప్తంగా 14 ఏళ్లు పైబడిన బాలికలకు అందజేయనున్నట్లు మంగళవారం అధికార వర్గాలు ప్రకటించాయి. క్వాడ్రీవాలెంట్ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉన్న గార్డాసిల్ టీకాను ఒక డోసులో అందించనున్నారు. ఇది సర్వైకల్ క్యాన్సర్‌కు దారితీసే హెచ్‌పీవీ టైప్ 16, టైప్ 18 రకాల నుంచి పూర్తి రక్షణ కల్పిస్తుంది. దీంతోపాటు టైప్ 6, టైప్ 11ల నుంచీ రక్షణ కల్పిస్తుంది. యూనివర్సిటీ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్ కిందకాకుండా విడిగా ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం కింద ఈ గార్డాసిల్ టీకాలను వేయనున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)సహా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకాను వేస్తారు. సర్వైకల్ క్యాన్సర్‌ను రూపుమాపే అంతర్జాతీయ వ్యూహంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ది కీలకపాత్ర అని ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సూచనల మేరకు మోదీ సర్కార్ ఈ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించబోతోందని తెలుస్తోంది. అయితే సొంతంగా కొనుగోలుచేయాలనుకునే వాళ్లకు ఇప్పటికే భారతీయ మార్కెట్లో గార్డాసిల్-4 టీకా అందుబాటులో ఉంది. కానీ దాని ఒక్క డోస్ ధర ఏకంగా రూ.3,927. దీనిని 15 ఏళ్లలోపు బాలికలకు ఇవ్వవచ్చు. వీళ్లు రెండు డోస్‌లు తీసుకోవాల్సి ఉంటుంది. అదే 15 ఏళ్ల పైబడిన వాళ్లకయితే మూడు డోస్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. గార్డాసిల్-4ను ఎంఎస్‌డీ ఇండియా సంస్థ తయారుచేస్తోంది. ''దేశవ్యాప్త వ్యాక్సినేషన్‌లో బాలికలు టీకా తీసుకోవడం అనేది స్వచ్ఛందమే. బలవంతం ఏమీ లేదు. దీనిని ఉచితంగా ఇస్తారు. సరైన వయసులో టీకా తీసుకుంటే భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారినపడే ప్రమాదం నుంచి బయటపడొచ్చు''అని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ టీకా 2006 ఏడాదిలో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. గత పదేళ్లలో 160 ప్రపంచదేశాల్లో 50 కోట్ల డోస్‌ల టీకాలను వేశారు. సింగిల్ డోస్ విధానంలో టీకా కార్యక్రమం 90 దేశాల్లో అమల్లో ఉంది. వ్యాక్సిన్ వేసుకుంటే టైప్ 6, 11, 16, 18 వైరస్‌ల నుంచి దాదాపు 93-100 శాతం రక్షణ ఉంటుందని అంతర్జాతీయంగా పలు పరిశోధనలు, అధ్యయనాల్లో తేలింది. భారతీయ మహిళలకు సోకుతున్న రెండో అతిపెద్ద క్యాన్సర్‌గా సర్వైకల్ క్యాన్సర్ పరిణమించింది. ఏటా భారత్‌లో 80,000 కొత్త కేసులు బయటపడుతున్నాయి. ఏటా 42,000 మంది చనిపోతున్నారు.

వీఎస్‌ఆర్ వెంచర్స్‌పై చర్యలు

4 విమానాలపై నిషేధం • డీజీసీఏ నిర్ణయం

న్యూఢిల్లీ: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతికి దారి తీసిన విమానం సొంతదారు వీఎస్‌ఆర్ వెంచర్స్‌పై డీజీసీఏ కఠిన చర్యలు తీసుకుంది. ఆ సంస్థకు చెందిన నాలుగు లియర్‌జెట్ 40/45 శ్రేణి విమానాలను వెంటనే విధుల నుంచి తప్పించాలని మంగళవారం ఆదేశించింది. నిర్వహణపరమైన లోపాలు, తప్పిదాల కారణంగా నిర్ణయం తీసుకుంది. పవార్ విమాన ప్ర మాదం నేపథ్యంలో వీఎస్‌ఆర్ వెంచర్స్‌పై ప్రత్యేక సేఫ్టీ ఆడిట్‌కు జనవరి 28న డీజీసీఏ ఆదేశించడం తెలిసిందే. వైమానిక భద్రత, కార్యకలాపాలతో పాటు పలు విషయాల్లో సంస్థ పనితీరులో లోపాలు చోటుచేసుకున్నట్టు ఆడిట్ బృందం నిర్ధారించింది.

నిబంధనలు కఠినతరం

నాన్ షెడ్యూల్డ్ ఆపరేటర్ల (ఎన్ఎస్ఓపీ) విమానాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో వాటికి సంబంధించి నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నట్టు డీజీసీఏ ప్రకటించింది. ఆయా సంస్థలతో డీజీసీఏ మంగళవారం ప్రత్యేకంగా భేటీ అయింది. విమాన ప్రమాదాలు జరిగినప్పుడల్లా తప్పిదాలను పైలట్లపైకి నెట్టడం చెల్లబోదని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. వ్యవస్థాగత లోపాలకు ఇకపై ఆయా సంస్థల మేనేజర్లు, ఇతర సీనియర్లను వ్యక్తిగత హోదాల్లో బాధ్యులను చేస్తామని హెచ్చరించింది. విమానాల వయసు, నిర్వహణ చరిత్ర, పైలట్ అనుభవం తదితర వివరాలను ఇకపై సంస్థల వెబ్‌సైట్లలో విధిగా అందుబాటులో ఉంచాల్సిందేనని పేర్కొంది. ఇకనుంచి ఆ సంస్థలకు క్రమం తప్పకుండా సేఫ్టీ ర్యాంకింగ్‌లు కేటాయిస్తామని ప్రకటించింది.

ఇక కేరళం

- కేరళ పేరు మార్పుకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రాష్ట్ర అసెంబ్లీ అభిప్రాయం కోరనున్న రాష్ట్రపతి
- తర్వాత పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఆమోదం

సాక్షి, న్యూఢిల్లీ: కేరళ రాష్ట్రం పేరు ఇకపై 'కేరళం'గా మారబోతోంది. ఆ రాష్ట్రం పేరును మలయాళ ఉచ్చారణకు, స్థానిక మనోభావాలకు అనుగుణంగా మార్చాలన్న ప్రతిపాదనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం మంగళవారం లాంఛనంగా ఆమోదముద్ర వేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 నిబంధనల ప్రకారం పేరు మార్పు సంబంధించిన ముసాయిదా బిల్లుకు కేంద్ర హోం, న్యాయ శాఖలు పచ్చజెండా ఊపడంతో కేబినెట్ ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. 'కేరళ (పేరు మార్పు) బిల్లు-2026'ను రాష్ట్రపతి త్వరలో కేరళ శాసనసభ అభిప్రాయం కోసం పంపనున్నారు. కేబినెట్ నిర్ణయాన్ని మోదీ ఎక్స్‌లో పోస్టులో అభినందించారు. ఈ నిర్ణయం కేరళ ప్రజల మనోగతాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. కేరళలో అతి త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. ఆ రాష్ట్రంలో బలంగా ఉనికి చాటుకోవాలని బీజేపీ విశ్వప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ నిర్ణయానికి ఎన్నికలతో సంబంధం లేదని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలిపారు. కేరళకు కొత్త రైల్ కారిడార్లు, వందేభారత్ రైళ్ల వంటి నిర్ణయాలను అక్కడ ఎన్నికలు లేనప్పుడే కేంద్రం తీసుకుందని గుర్తుచేశారు.

ఇదీ రాజ్యాంగ ప్రక్రియ...

కేంద్ర కేబినెట్ ఆమోదం నేపథ్యంలో కేరళ పేరు మార్పుకు సంబంధించిన తదుపరి ప్రక్రియ వేగవంతం కానుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రాల పేర్లు, సరిహద్దులు మార్చే అధికారం పార్లమెంటుదే. అయితే సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు రాష్ట్రపతి సిఫార్సు తప్పనిసరి. అలాగే సంబంధిత రాష్ట్ర అసెంబ్లీ అభిప్రాయాన్ని కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పేరు మార్పు బిల్లును రాష్ట్రపతి ముందుగా కేరళ అసెంబ్లీకి పంపుతారు. అసెంబ్లీ నివేదిక అందాక రాష్ట్రపతి సిఫార్సుతో బిల్లును కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెడుతుంది. ఉభయ సభల ఆమోదం అనంతరం కేరళ పేరును కేరళంగా పేర్కొంటూ రాజ్యాంగంలోని ఒకటో షెడ్యూల్‌లో మార్పు జరుగుతుంది.

కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానాలు

మలయాళం మాట్లాడే వారికి 'ఐక్య కేరళ' కావాలని స్వాతంత్ర్య సమర కాలం నుంచే ఉన్న బలమైన ఆకాంక్షలుండేవి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా 1956 నవంబర్ 1న కేరళ రాష్ట్రం ఏర్పడింది. ఆ రోజును 'కేరళ పిరవి డే' (కేరళ అవతరణ దినోత్సవం)గా జరుపుకుంటారు. మలయాళంలో ఆ రాష్ట్రాన్ని కేరళం అనే పిలుస్తారు. ఆ మేరకు పేరును మార్చాలన్న డిమాండ్ చిరకాలంగా ఉంది. ప్రజల మనోభావాలను, మలయాళ ప్రాశస్త్యాన్ని పరిగణనలోకి తీసుకుని రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళ అసెంబ్లీ రెండుసార్లు ఏకగ్రీవ తీర్మానాలు చేసింది. తొలుత 2023 ఆగస్టులో, అనంతరం 2024 జూన్ 24న తీర్మానాలను ఆమోదించింది. ఈ దిశగా చర్యలు తీసుకోవాల్సిందిగా కేరళ ప్రభుత్వం కేంద్రాన్ని పలుమార్లు అభ్యర్థించింది.

సేవా తీర్థ్‌లో తొలి భేటీ

కొత్తగా నిర్మించిన సేవా తీర్థ్ భవన సముదాయంలో కేంద్ర కేబినెట్‌కు ఇదే తొలి భేటీ కావడం విశేషం! ప్రధాని కార్యాలయ ప్రాంగణాన్ని చారిత్రక సౌత్ బ్లాక్ నుంచి ఇటీవలే ఈ నూతన ప్రాంగణంలోకి మార్చడం తెలిసిందే. సేవా తీర్థ్ అధికార కేంద్రం కాదని, ప్రతి పౌరునికీ సాధికారత కల్పించే కేంద్రమని ఈ సందర్భంగా కేబినెట్ పేర్కొంది. ''ఇక్కడ తీసుకునే ప్రతి నిర్ణయమూ దేశంలో ప్రతి పౌరుని జీవితాన్నీ సరళతరం చేయడమే లక్ష్యంగా ఉంటుంది. పౌరుడే దేవుడన్నది మా ప్రభుత్వ విధానం. ఈ మేరకు 'సేవా సంకల్ప' తీర్మానాన్ని ఆమోదించింది.

కేబినెట్ ఇతర నిర్ణయాలు

- పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పవర్‌గ్రిడ్) తన అనుబంధ సంస్థల్లో పెట్టే ఈక్విటీ పెట్టుబడుల పరిమితి రూ.5 వేల కోట్ల నుంచి రూ.7,500 కోట్లకు పెంపు.
- 2026-27 ఆర్థిక సంవత్సరానికి ముడి జనపనారకు మద్దతు ధర క్వింటాలుకు రూ.5,925గా నిర్ధారణ. గత సీజన్‌తో పోలిస్తే రూ.275 పెంపు.
- గిఫ్ట్ సిటీ నుంచి షాపూర్ దాకా 3.33 కి.మీ. మేరకు రూ.1,067.35 కోట్లతో గుజరాత్ మెట్రో విస్తరణ.
- శ్రీనగర్ విమానాశ్రయంలో రూ.1,677 కోట్లతో సివిల్ ఎన్‌క్లేవ్ విస్తరణ.
- మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో రూ.9,072 కోట్ల విలువైన మూడు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం.

తహవ్వుర్ రాణా కెనడా పౌరసత్వం రద్దు!

టొరంటో: ముంబై 26/11 ఉగ్రదాడుల ఉదంతంలో సూత్రధారుల్లో ఒకడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకిస్తాన్ మూలాలున్న కెనడా వ్యాపారి తహవ్వుర్ రాణాకు ఉన్న తమ దేశ పౌరసత్వాన్ని రద్దుచేసేందుకు కెనడా ప్రభుత్వం సిద్ధమైంది. మరో రెండ్రోజుల్లో కెనడా ప్రధాని మార్క్ కార్నీ భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో రాణా పౌరసత్వ రద్దు అంశం తాజాగా తెరమీదకొచ్చింది. 64 ఏళ్ల రాణా పాకిస్తాన్‌లో పుట్టి అక్కడ సైన్యంలో వైద్యునిగా పనిచేశాడు. తర్వాత వీసా కన్సల్టెన్సీ వ్యాపారంచేశాడు. 1997లో కెనడాలో స్థిరపడ్డాడు. 2001లో కెనడా పౌరసత్వం సంపాదించాడు. అయితే ఉగ్రవాద ఆరోపణలపై కాకుండా దరఖాస్తు ఫారమ్‌లో తప్పుడు అంశాలను ప్రస్తావించినందుకే పౌరసత్వాన్ని రద్దుచేయాలని ఇమిగ్రేషన్, రెఫ్యూజీస్, సిటిజెన్‌షిప్ కెనడా(ఐఆర్‌సీసీ) తాజాగా నిర్ణయించింది. 2000 సంవత్సరంలో తాను కెనడాలోని ఒట్టావా, టొరంటోలో ఉన్నట్లు దరఖాస్తులో రాణా పేర్కొన్నాడు. కానీ ఆకాలంలో అతను అమెరికాలోని షికాగోలో నివసించాడు. అక్కడే అతనికి సొంత ఇమిగ్రేషన్ సేవల సంస్థ, ఒక సరుకుల దుకాణం ఉన్నట్లు దర్యాప్తులో తేలడంతో తాజాగా పౌరసత్వాన్ని రద్దుచేయాలని ఐఆర్‌సీసీ నిర్ణయించింది. 2008లో ముంబై దాడులకు కుట్ర పన్నిన అమెరికా-పాక్ జాతీయుడు డేవిడ్ కోల్మన్ హెడ్లీ అలియాస్ దావూద్ గిలానీకి రాణా సాయపడినట్లు ఆరోపణలున్నాయి. గతంలో అమెరికాలో జైలుశిక్ష అనుభవించిన రాణాను గత ఏడాది ఏప్రిల్‌లో భారత్‌కు అప్పగించడం తెల్సిందే.

నేటి నుంచి మోదీ ఇజ్రాయెల్ పర్యటన

- వ్యూహాత్మక బంధం బలోపేతమే లక్ష్యం
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో ద్వైపాక్షిక చర్చలు



న్యూఢిల్లీ: ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా భారత ప్రధాని మోదీ బుధవారం నుంచి రెండ్రోజులపాటు ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ద్వైపాక్షిక రక్షణ, వాణిజ్య సహకారాన్ని పెంపొందించుకోవడంపై ప్రధాని మోదీ, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూలు దృష్టిసారించనున్నారు. ఇరాన్‌పై యుద్ధానికి అమెరికా కాలుదువ్వుతూ పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణాన్ని ఎగదోస్తున్న వేళ ఇజ్రాయెల్‌లో మోదీ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. పర్యటనలో భాగంగా మోదీ అక్కడి పార్లమెంట్‌లో ప్రసంగించనున్నారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్, ప్రధాని నెతన్యాహూతో విడివిడిగా భేటీకానున్నారు. '' పరస్పర ప్రజాస్వామ్య దేశాల మధ్య బలమైన భాగస్వామ్యం, సమష్టి దార్శనికతల సుసాధ్యమే లక్ష్యంగా, ఉమ్మడి సవాళ్ల పరిష్కారమే ధ్యేయంగా, ఇరుదేశాలు సుదృఢ, సుదీర్ఘకాల వ్యూహాత్మక సంబంధాలను సమున్నత స్థాయికి తీసుకుపోయే ఉద్దేశంతో మోదీ, నెతన్యాహూలు చర్చలు జరుపుతారు'' అని భారత విదేశాంగ శాఖ మంగళవారం విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. మొత్తంగా రక్షణ, భద్రత సహకారంలో అంశాలే గురువారం నాటి చర్చల్లో కీలకం కానున్నాయని విదేశాంగ శాఖ వెల్లడించింది. యుద్ధమయ గాజా అంశం సైతం చర్చకు రానుంది. బుధవారం రాత్రి మోదీ కోసం నెతన్యాహూ ప్రత్యేక ప్రైవేట్ విందు ఇవ్వనున్నారు. గత తొమ్మిదేళ్లలో మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించడం ఇది రెండోసారి. 2017 జూలైలో పర్యటించినప్పుడే ఇరుదేశాల మధ్య బంధాన్ని 'వ్యూహాత్మక' స్థాయికి చేర్చారు. ఆ తర్వాతి ఏడాది జనవరిలో నెతన్యాహూ భారత్‌లో పర్యటించారు. సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలు, రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, వ్యవసాయం, ఇరుదేశాల ప్రజల మధ్య సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి ఇరుదేశాలు కృషిచేస్తున్నాయి. సైనిక, ఆయుధ వ్యవస్థలను భారత్‌కు సరఫరా చేస్తూ ఇజ్రాయెల్ కీలక మిత్రదేశంగా మారిన విషయం విదితమే.

ఈశాన్య అమెరికాను వణికిస్తున్న మంచు తుపాను

- 11వేలకుపైగా విమానసర్వీసులు రద్దు
- విద్యుత్ అంతరాయంతో 5లక్షల ఇళ్లలో అంధకారం

న్యూయార్క్: అమెరికా ఈశాన్య రాష్ట్రాల ప్రజలను మంచు తుపాను గజగజా వణికిస్తోంది. అంతటా అరమీటర్ మందంతో మంచు పేరుకుపోవడంతో రైలు, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్లపై వాహనాల రాకపోకలపై నిషేధం కొనసాగింది. మంచుతుపాను దెబ్బకు ఇప్పటిదాకా 11,055 విమానసర్వీసులను రద్దుచేశారు. పాత రికార్డులను బద్దలుకొడుతూ ఎనిమిది రాష్ట్రాల్లో మంచు తుపాను జనజీవనాన్ని స్తంభింపజేసింది. మేరీల్యాండ్‌లో చాలా చోట్ల అరమీటర్ మందంతో మంచు కురిసింది. ఇక రోడ్ ఐలాండ్‌లోని ప్రొవిడెన్స్ ప్రాంతంలో ఏకంగా 96.26 సెంటీమీటర్ల మందంలో మంచు కురిసింది. 1978 ఏడాది తర్వాత ఇక్కడ ఇంతటి స్థాయిలో మంచు కురవడం ఇదే తొలిసారి అని అమెరికా జాతీయ వాతావరణ సేవల విభాగం ప్రకటించింది. విద్యుత్‌స్తంభాలు, సబ్‌స్టేషన్లపై మంచు భారీగా పడటంతో విద్యుత్ అంతరాయం ఏర్పడి దాదాపు 5,00,000 ఇళ్లకు కరెంట్ సరఫరా ఆగిపోయింది. వర్జీనియా నుంచి మసాచుసెట్స్ దాకా చాలా ప్రాంతాల్లో విద్యుత్‌లైన్లు తెగిపోయాయి. న్యూయార్క్‌లో చాలా వరకు పాఠశాలలు, వ్యాపారాలు మూతబడ్డాయి.

యూత్ కాంగ్రెస్ చీఫ్ అరెస్టు

- నాలుగు రోజుల పోలీస్ కస్టడీ
- 'ఏఐ'నిరసనకు మాస్టర్ మైండ్
- ఢిల్లీ కోర్టుకు తెలిపిన పోలీసులు
- త్వరలో మరిన్ని అరెస్టులు!



ఉదయ్ భాను చిబ్

న్యూఢిల్లీ: ఏఐ ఇండియా ఇంపాక్ట్ సదస్సు వేదిక వద్ద అర్ధ నగ్న నిరసన ప్రదర్శన కేసులో భారత యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. దాంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య ఎనిమిదికి చేరింది. చిబ్‌ను ఉదయం 4:30 గంటల ప్రాంతంలో అదుపులోకి తీసుకుని ఉదయం 10 గంటలకు పాటియాలా హౌస్ కోర్టు ముందు హాజరుపరిచారు. ఆయనపై నేరపూరిత కుట్ర, ప్రభుత్వోద్యోగికి హాని కలిగించడం, విధి నిర్వహణను అడ్డుకోవడం, ఉద్దేశపూర్వక అవిధేయత వంటి పలు అభియోగాలు నమోదు చేశారు. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ నిరసన ప్రదర్శనకు ప్రధాన సూత్రధారి, కుట్రదారు ఆయనేనని పోలీసులు పేర్కొన్నారు. ''ఇది నేపాల్‌లో జెన్-జీ నిరసనల నుంచి ప్రేరణ పొందిన పెద్ద కుట్ర. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన వ్యక్తులు అందులో పాల్గొన్నారు. ఈ దర్యాప్తు చాలా ముఖ్యమైనది''అని పోలీసులు కోర్టుకు తెలిపారు. అయితే చిబ్ నిరసన స్థలంలో లేరని, నిరసనకు సంబంధించి ఎలాంటి సూచనలూ చేయలేదని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. అంతర్జాతీయ కార్యక్రమాల సందర్భంగా నిరసనలు పరిపాటేనని వాదించారు. భారత్ ప్రజాస్వామ్య దేశమని అంతా అభినందిస్తుంటే నిరసనలకు నిరాకరించడం ఏమిటని ప్రశ్నించారు. వాదనల అనంతరం చిబ్‌కు జడ్జి నాలుగు రోజుల పోలీసు రిమాండ్ విధించారు. గత శుక్రవారం ఢిల్లీలో ఏఐ సదస్సు వేదికైన భారత మండపం ముందు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు టీ షర్టులు విప్పి అర్ధనగ్న నిరసనలకు దిగడం తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన వారిలో తెలంగాణకు చెందిన నరసింహ యాదవ్ కూడా ఉన్నారు. వేదిక వద్దకు ప్రవేశం కోసం వారంతా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. త్వరలో మరిన్ని అరెస్టులు ఉంటాయని వెల్లడించారు. ఏఐ సదస్సు నిరసన కేసును క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. తదుపరి దర్యాప్తును క్రైమ్ బ్రాంచ్ తాలూకు ఇంటర్ స్టేట్ సెల్ (ఐఎస్‌సీ) నిర్వహిస్తుంది.

నియంతృత్వం: రాహుల్

దేశంలో ప్రజాస్వామ్యాన్ని మోదీ సర్కారు ఖూనీ చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. చిబ్, ఇతర యువజన కాంగ్రెస్ నేతల అరెస్టులను ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇది మోదీ సర్కారు నియంతృత్వ ధోరణులకు, పిరికితనానికి నిదర్శనమంటూ దుయ్యబట్టారు. దేశ ప్రయోజనాల కోసం నిర్భయంగా గొంతెత్తిన యువజన కాంగ్రెస్ సభ్యులను చూస్తే గర్వంగా ఉందన్నారు.

భయపడేది లేదు: ఖర్గే

అరెస్టులకు కాంగ్రెస్ భయపడబోదని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ''మమ్మల్ని భయపెట్టాలని మోదీ ప్రయత్నిస్తున్నారు. అదెన్నటికీ జరగదు. ఆయన సర్కారు ట్రంప్‌కు లొంగిపోయింది. ఆయన షరతులన్నింటికీ తలూపింది. ఉపాధి లేక దేశ యువత తీవ్ర నిరాశలో కూరుకుపోతోంది. మోదీ సర్కారుపై వారిలో ఆగ్రహావేశాలు రగులుతున్నాయి''అని ఆయన పేర్కొన్నారు.

సాక్షి గుంటూరు

బుధవారం । 25 । ఫిబ్రవరి । 2026



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ మట్టం మంగళవారం 539.20 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 28,514 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.5800, గరిష్ట ధర రూ.7200, మోడల్ ధర రూ.6500 వరకు పలికింది.

తృతీయ వార్షికోత్సవాలు ప్రారంభం

దుగ్గిరాల: దుగ్గిరాల పసుపు యార్డు సమీపంలోని రైలుపేట నందు వేంచేసి ఉన్న కల్యాణ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు మంగళవారం తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (బుధ)	సహరి (గురు)
గుంటూరు	6.19	5.11
నరసరావుపేట	6.21	5.13
బాపట్ల	6.19	5.11

న్యూస్‌రీల్

ఏప్రిల్ 7న కొండపాటూరు పోలేరమ్మ తిరునాళ్ల

ప్రత్తిపాడు/గుంటూరు రూరల్: కాకుమాను మండలం కొండపాటూరులో కొలువుదీరిన పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాన్ని ఏప్రిల్ 7వ తేదీన వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు తెలిపారు. కొండపాటూరులోని పోలేరమ్మ తల్లి ఆలయంలో మంగళవారం తిరునాళ్ల ఏర్పాట్లుపై తహసీల్దార్ వెంకటస్వామి అధ్యక్షతన తొలి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మార్చి 31వ తేదీన మల్లెపూల పూజ, ఏప్రిల్ 3న కుంకుమ పూజ, ఏప్రిల్ 7వ తేదీన తిరునాళ్లతో పాటు సిడిమాను ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవదాయ శాఖ, రెవెన్యూ, పంచాయతీ, విద్యుత్, పోలీస్, వైద్య, ఆరోగ్య శాఖలతో పాటు ఆయా శాఖల అధికారులతో ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్, రెవెన్యూ అధికారులు చర్చించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఎదురువనున్న రోడ్డు, విద్యుత్, ట్రాఫిక్ సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. తిరునాళ్లకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో ప్రత్తిపాడు సీఐ జి.శ్రీనివాసరావు తదితరులుపాల్గొన్నారు.

వైభవంగా గోపుర కలశ స్థాపన

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై ప్రతిష్ఠా మహోత్సవాలు మంగళవారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ త్రిదండి చిన్నజీయర్‌స్వామి స్వీయ పర్యవేక్షణలో లక్ష్మీ నరసింహస్వామి, భూనీళా సమేత వైకుంఠ నాథ పెరుమాళ్, లక్ష్మీ హయగ్రీవస్వామివారు,యోగాంజేయస్వామి వార్ల ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయని తెలిపారు. మంగళవారం ఉదయం మృత్తికా స్నపనం, నయనోన్మీలనం, మన్యుసూక్త హవనం, శయ్యాధివాసం, త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి వార్ల వారి చేతుల మీదుగా గోపురం కలశ స్థాపన, అనంతం పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ముఖ్య అతిథిగా మంత్రి కొల్లు రవీంద్ర విచ్చేసి ప్రతిష్ఠా మహోత్సవాల్లో పాల్గొని పెరుమాళ్ల అనుగ్రహాన్ని పొందారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.

ఈలపాట రఘురామయ్యకు ఘన నివాళి

సుద్దపల్లి(చేబ్రోలు): ఈలపాట ద్వారా ప్రజల మన్ననలు పొందిన రఘురామయ్య అందరికి ఆదర్శనీయమని ఈలపాట రఘురామయ్య కమిటీ అధ్యక్షులు కల్యాణం సత్యనారాయణ అన్నారు. చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామంలో మంగళవారం ఈలపాట రఘురామయ్య వర్ధంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణ మండపం సమీపంలోని ఆయన విగ్రహానికి గ్రామస్తులు, పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుద్దపల్లి గ్రామానికి చెందిన కల్యాణం రఘురామయ్య ఈలపాటనే ఇంటిపేరుగా చేసుకున్న గొప్ప కళాకారుడని, వెండితెర నటుడుగా కూడా ఖ్యాతి గాంచారని నేతలు తెలిపారు. పద్మశ్రీ అవార్డుతో మరింత గౌరవం పొందారన్నారు. గోవాడ మోహనరావు, మట్టుపల్లి పోతురాజు పాల్గొన్నారు.

మేలుకో.. రిజిస్ట్రేషన్ చేసుకో!

- ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తోనే రైతు సేవలు
- జిల్లాలో ఇంకా పూర్తి చేయాల్సిన రైతులు 20,193 మంది
- నెలాఖరుతో ముగియనున్న గడువు

కొరిటెపాడు(గుంటూరు): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల చివరి నాటికి ముగియనుంది. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారుల గణాంకాల ప్రకారం 1,37,143 మంది రైతులు ఉండగా, ఇప్పటి వరకు 1,16,950 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. మిగిలిన 20,193 మంది తక్షణమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. తద్వారా జరిగే ఉపయోగాలను వెల్లడిస్తున్నారు.

రిజిస్ట్రేషన్ తప్పనిసరి..

- ఇప్పటి వరకు రైతులకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, బీమా వంటి సేవలు వివిధ జాబితాల ఆధారంగా అమలయ్యాయి.
- రాబోయే రోజుల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఉన్న రైతులకే అన్ని రైతు సేవలు అమలు చేయనున్నట్లు వ్యవసాయశాఖ స్పష్టం చేసింది.
- ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఆధార్ తరహాలో 11 అంకెల విశిష్ట సంఖ్యను అందజేయనున్నారు. నమోదు లేకపోతే పథకాల లబ్ధి పొందే అవకాశం ఉండదని చెబుతున్నారు.
- ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా రైతుల భూ వివరాలు, పంటల సమాచారం, ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు ఒకే డేటాబేస్‌లో నమోదవుతాయి. దీనివల్ల నిజమైన రైతులకు మాత్రమే లబ్ధి, నకిలీ లబ్ధిదారులకు అడ్డుకట్ట, పథకాల అమలులో పారదర్శకత సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు.

ఇంకా 20,193 మంది..

- గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1,37,143 మందికి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1,16,950 మందికి నమోదు పూర్తి చేశారు. ఇంకా 20,193 మందికి పూర్తి చేయాల్సి ఉంది.
- డోర్‌లాక్, డెత్ కేసులతో ఈ నమోదు ప్రక్రియ తడబాటు ఎదురవుతోందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. దీనికి తోడు ఈ-పంట నమోదు, అదనపు సర్వేలు సైతం వేధిస్తున్నాయని వాపోతున్నారు.

ఫిరంగిపురం మండలం, అమీనాబాద్ గ్రామంలో రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ చేస్తున్న జేడీఏ ఎం.పద్మావతి(ఫైల్)

అందుబాటులో లేక..

- చాలా మంది రైతులు సొంతూళ్లు వదిలి వ్యాపారం, పిల్లల సంరక్షణ, చదువుల కోసం పట్టణాలు, నగరాలకు వెళ్లిపోయారు. వారంతా స్థానికంగా అందుబాటులో ఉండటం లేదు.
- మరణించిన భూ యజమానుల వారసులు భూములను తమ పేరిట మార్చుకోకపోవడం, ఆధార్‌తో ఫోన్ నంబర్ అనుసంధానం చేయించుకోకపోవడం తదితర సమస్యలతో ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

నాలుగు రోజులే గడువు..

ఇంకో నాలుగు రోజుల్లో గడువు ముగియనుండటంతో.. సిబ్బంది హడావుడి చేస్తున్నారు. రైతులకు ఫోన్ చేసి రైతు సేవా కేంద్రాలకు రావాలని.. లేకుంటే ఆధార్, ఓటీపీలు చెబితే నమోదు చేస్తామని చెబుతున్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ కీలకం..

రాబోయే రోజుల్లో పంటల బీమా, నష్ట పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీలు, రైతు సేవా కేంద్రాల సేవలు వంటి అన్ని అంశాలు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఆధారంగానే అమలు చేయనున్నారు. ఇప్పుడు నమోదు చేసుకోకపోతే భవిష్యత్‌లో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతుల భవిష్యత్తుకు కీలకం. ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.

–ఎం.పద్మావతి, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు

ముగిసిన రబీ

86,015 హెక్టార్లలో పంటలు



కొరిటెపాడు(గుంటూరు): అక్టోబర్ మాసంలో మొదలైన రబీ సీజన్ ఫిబ్రవరి ఆఖరుకు దాదాపుగా ముగిసింది. ఈ సారి 65,295 హెక్టార్లలో పంటలు సాగులోకి వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయగా, చివరకు 131.73 శాతంతో 86,015 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు వేసినట్టు వ్యవసాయ శాఖ తాజాగా నివేదిక విడుదల చేసింది.

- జనవరి నెలాఖరు వరకు 96.94 శాతంతో 63,298 హెక్టార్లలో సాగైనట్లు చెప్పిన అధికారులు ఫిబ్రవరి నెలలో ఏకంగా 22,717 హెక్టార్లు పెరిగినట్లు చూపించడం విశేషం.
- ఉన్నఫలంగా అంత విస్తీర్ణంలో పంటలు ఎలా పెరిగాయో స్పష్టత ఇవ్వడం లేదు.
- మొత్తంగా చూస్తే రబీలో ప్రధాన పంటలైన పప్పు శనగ సాధారణ విస్తీర్ణం 8,121 హెక్టార్లకు గానూ 219 శాతంతో 17,850 హెక్టార్లలో సాగుచేశారు.
- మొక్కజొన్న 20,334 హెక్టార్లకు గానూ 144 శాతంతో 29,298 హెక్టార్లలో, జొన్న 16,893 హెక్టార్లకు గానూ 102 శాతంతో 17,328 హెక్టార్లలో, పెసర 10,759 హెక్టార్లకు గానూ 113 శాతంతో 12,147 హెక్టార్లలో, మినుము 6,529 హెక్టార్లకు గానూ 115 శాతంతో 7,515 హెక్టార్లలో సాగు చేశారు.
- అంచనాలకు మించి సాగు చేసినట్టు నివేదిక చెబుతోంది.
- అలాగే వరి సాధారణ విస్తీర్ణం 868 హెక్టార్లకు గానూ 966 హెక్టార్లు, కంది 94 హెక్టార్లకు గానూ 246 హెక్టార్లు, పొగాకు 1,615 హెక్టార్లకు గానూ 613 హెక్టార్లు, వేరు శనగ 3 హెక్టార్లకు గానూ 25 హెక్టార్లు, నువ్వులు 39 హెక్టార్లకు గానూ 20 హెక్టార్లలో పంటలు సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.
- ఈ-పంట(డిజిటల్ క్రాప్ సర్వే) పూర్తయితే పంటల వారీగా ఖచ్చితమైన గణాంకాలు వెల్లడికానున్నట్లు పేర్కొన్నారు.

సీనియర్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- జిల్లాలో 87 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షకు 31,777 మంది విద్యార్థులు హాజరు
- గుంటూరులో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా మంగళవారం సీనియర్ ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 87 కేంద్రాలలో 32,287 మంది విద్యార్థుల్లో 31,777 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల్లో ఆర్‌ఐవో జి.సునీతతోపాటు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాయి.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గుంటూరు సాంబశివపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరుతోపాటు తాగునీరు, వైద్య శిబిరం ఏర్పాట్లు పరిశీలించారు. విద్యుత్ సరఫరా, విద్యార్థులు సకాలంలో చేరుకునేందుకు బస్సు సదుపాయం వంటి అంశాలపై ఆరా తీశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను పటిష్టంగా అమలు చేయాలని, సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేయించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో తప్పుడు వదంతులకు పాల్పడే వారిపై దృష్టి సారించాలని, సామాజిక మాధ్యమాలపై నిఘా ఉంచాలని సూచించారు. ఆర్‌ఐవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లోని సీసీ కెమెరాల ద్వారా లైవ్ స్ట్రీమింగ్ జరుగుతున్న తీరు, తెన్నులను పరిశీలించారు. ఆర్‌ఐవో జి.సునీత ఉన్నారు.

జనాభా లెక్కల శిక్షణ అత్యంత కీలకం

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

గుంటూరువెస్ట్: జన గణనలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లను పర్యవేక్షించే చార్జ్ ఆఫీసర్లు, అడిషనల్ చార్జ్ ఆఫీసర్ల బాధ్యతలు చాలా కీలకమైనవని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జనగణనలో పట్టణం, మండలాలను యూనిట్‌గా తీసుకొని పట్టణాల్లో డిప్యూటీ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా, టౌన్ ప్లానింగ్ అధికారులు అడిషనల్ చార్జ్ ఆఫీసర్లుగా, మండలాల్లో తహసీల్దార్‌లు చార్జ్ ఆఫీసర్లుగా, ఎంపీడీవోలు అడిషనల్ చార్జ్ ఆఫీసర్లుగా నియమించారన్నారు. వీరికి మొదటి విడత శిక్షణను మూడు రోజులు అందిస్తున్నామన్నారు. జేసీ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు.

- 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్య్రం వచ్చాక 8వది, ప్రపంచంలోనే పురాతనమైన జనాభా లెక్కల సేకరణ అని పేర్కొన్నారు.
- రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సస్(హెచ్‌ఎల్ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని తెలిపారు.
- ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు.
- జన గణన మన రాష్ట్రంలో రెండు దశల్లో నిర్వహిస్తారని, మొదటి దశలో మొదటగా ఏప్రిల్ 16 నుంచి 30వ తేదీ వరకు గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఆస్తుల డేటాను తీసుకోవడం జరుగుతుందన్నారు. మే1 నుంచి 30వ తేదీ వరకు ఇంటింటిని సందర్శించడం జరుగుతుందన్నారు.
- రెండవ దశ 2027 ఫిబ్రవరిలో ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వ్యక్తుల వలస, సంతానోత్పత్తి, సామాజిక-సాంస్కృతిక, ఆర్థిక అంశాలపై డేటా సేకరణ చేస్తారన్నారు.
- జన గణన సమాచారాన్ని అనధికారికంగా బహిర్గతం చేయరాదని, రికార్డులను ట్యాంపర్ చేయడం, పత్రాలను తొలగించడం, దాచడం, దెబ్బతీయడం లేదా నాశనం చేయడం చట్ట రీత్యా నేరమని అన్నారు.
- జీఎంసీ కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ డేటా సేకరణ కోసం నియమించే ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థ శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.
- జనాభా లెక్కల కార్యనిర్వహణ అధికారి, జాయింట్ డైరెక్టర్ జి.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్, వెబ్‌పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

హనుమంత వాహనంపై నృసింహుడు

హనుమంత వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత నృసింహుడు

మంగళాద్రిలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం రాత్రి స్వామివారిని హనుమంత వాహనంపై గ్రామోత్సం నిర్వహించారు. అభయ ప్రదాత అయిన హనుమంతుని భుజ స్కందాలపై లక్ష్మీ నరసింహస్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో మహిళల కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఈ ఉత్సవానికి తిలకించి, సేవించిన వారందరికీ సత్‌బుద్ధిని, అభయాన్ని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. ఆలయ ఈవో కె.సునీల్‌కుమార్ ఉత్సవాన్ని పర్యవేక్షించగా దుగ్గిరాల మండలం పెదపాలెం గ్రామానికి చెందిన వాసిరెడ్డి మల్లేశ్వరరావు (రాజేష్) కై ంకర్యపరులుగా వ్యవహరించారు.

– మంగళగిరి టౌన్

నేడు రాజాధిరాజ వాహనంపై....

బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి 7 గంటలకు శ్రీవారు రాజాధిరాజ వాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

పచ్చమూకల పైశాచికం

- వైఎస్సార్ సీపీ నేత బీరవల్లి రామిరెడ్డిపై హత్యాయత్నం
- ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడి.. విరిగిన కాళ్లు, ఎడం చేయి
- పల్నాడు జిల్లా జూలకల్లులో ఘటన

పిడుగురాళ్ల రూరల్/పిడుగురాళ్ల: అధికారం అండతో పచ్చమూకలు రెచ్చిపోతున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకులను టార్గెట్ చేసి.. విచ్చలవిడిగా హత్యాయత్నాలు, హత్యలకు పాల్పడుతూ రక్త దాహం తీర్చుకుంటున్నాయి. తాజాగా పల్నాడు జిల్లా జూలకల్లులో ఓ వైఎస్సార్‌సీపీ నాయకుడిపై టీడీపీ గూండాలు హత్యాయత్నం చేశారు. ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేయడంతో.. ఆయన తీవ్రంగా గాయపడ్డారు. బాధితులు తెలిపిన వివరాలు.. జూలకల్లు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బీరవల్లి రామిరెడ్డి వర్షం పడేలా ఉండటంతో సోమవారం అర్ధరాత్రి పొలానికి వెళ్లాడు. మొక్కజొన్న కండెలపై పట్టాలు కప్పి ఇంటికి బయల్దేరాడు. అప్పటికే ఆయనపై నిఘా పెట్టిన టీడీపీ గూండాలు ఇనుముక్కల సామేలు, షేక్ దాదాసాహెబ్, చల్లా మోజెస్, సింహాద్రి మరికొందరు ఒక్కసారిగా రామిరెడ్డిపై విరుచుకుపడ్డారు. ఇనుప రాడ్లు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారు. రామిరెడ్డి స్పృహ కోల్పోవడంతో.. వారంతా వెళ్లిపోయారు. అనంతరం కొద్దిసేపటికి అటుగా వెళ్లిన కొందరు.. రామిరెడ్డిని చూసి కుటుంబసభ్యులకు, బంధువులకు సమాచారమిచ్చారు. కుటుంబసభ్యులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని రామిరెడ్డిని పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు.. రామిరెడ్డి కాళ్లు, ఎడం చేయి విరిగినట్లు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, బీరవల్లి రామిరెడ్డిని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత కాసు మహేష్‌రెడ్డి పరామర్శించారు. గురజాల నియోజకవర్గంలో గూండా రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు. జూలకల్లులో ఇప్పటికే ఆరుగురిపై టీడీపీ గూండాలు దాడి చేశారని చెప్పారు. ఇంకా మూడేళ్లు మాత్రమే ఉందని.. దాడులు చేసే వారు, చేయించే వాళ్లు ఇంతకింతా అనుభవించే రోజులు వస్తాయన్నారు. చట్టపరంగా శిక్షలు పడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

ఆస్పత్రిలో రక్తపు గాయాలతో బీరవల్లి రామిరెడ్డి

గురజాలలో రౌడీ రాజ్యం

పిడుగురాళ్ల: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలో రౌడీ రాజ్యం నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. టీడీపీ గూండాల దాడిలో గాయపడి పట్టణంలోని పల్నాడు హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న బీరవల్లి రామిరెడ్డిని ఆయన పరామర్శించారు. మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పాపం పండే రోజు త్వరలోనే వస్తుందన్నారు. జూలకల్లు గ్రామంలో ఇప్పటికే ఆరుగురిపై విచక్షణా రహితంగా దాడి చేశారని, ఏ కారణం లేకపోయినా కేవలం బెదిరించటానికి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. చేసిన వాళ్లు, చేయించిన వాళ్లు గుర్తు పెట్టుకోవాలని, ఇంకా మూడేళ్లు మాత్రమే ఉందని ఆ తర్వాత ఇంతకంతకు అనుభవించే రోజులు వస్తాయని, చట్టపరంగా శిక్షలు పడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

మిర్చి యార్డు సమాచారం
(మంగళవారం ధరలు)

వచ్చిన బస్తాలు	1,00,860
అమ్మకాలు	98,920
నిల్వ	26,333
నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)	
334	13,500–20,000
నంబరు-5	13,500–20,000
341	14,000–20,500
ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)	
334	13,000–19,000
నంబరు-5	13,000–19,500
341	14,000–20,000
నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)	
తేజ	13,000 - 18,000
బాడిగ–355	14,000 – 20,500
దేవనూరు డీలక్స్	15,500 – 21,000
ఆర్మూర్	13,000 – 16,500
తాలుకాయలు	8,000 – 11,000
ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)	
తేజ	13,000–17,000
బాడిగ - 355	14,000–20,500
తాలు	8,500 - 10,000

-కొరిటెపాడు (గుంటూరు)

పసుపు ధరలు
మంగళవారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 335

కొమ్ములు : 275 బస్తాలు	(ధర రూ॥ల్లో)	
కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
11,125	12,500	12,000

కాయలు : 60 బస్తాలు		
కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
12,000	12,500	12,000

మొత్తం అమ్మకాలు : 206.70 క్వింటాళ్లు

-దుగ్గిరాల

అనైతిక రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు

మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్

మాజీ మంత్రి అంబటి రాంబాబును పరామర్శిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్) : మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబును మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మేరుగు సమన్వయకర్త, రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్‌బాబు, ఒంగోలు సమన్వయకర్త చుండూరి రవిబాబు, అద్దంకి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్, పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డిలు మంగళవారం గుంటూరు సిద్ధార్థనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించి మీడియాతో మాట్లాడారు.

■ మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అనైతిక రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజలు సైతం నివ్వెరపోయే విధంగా దాడి చేశారని, చంద్రబాబు, నారా లోకేష్ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ సీపీలోని నాయకులకు స్ఫూర్తిగా అంబటి రాంబాబు నిలిచారన్నారు. ఆయన కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందన్నారు.

ఈ దాడులు చూస్తుంటే రక్తం మరుగుతోంది...

■ టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ గూండాలు చేస్తున్న దాడులు చూస్తుంటే రక్తం మరుగుతోందన్నారు. అంబటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావు లేదన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంకేతం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. అంబటిపై దాడి కాపు కులంపై దాడేనన్నారు.

■ మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ నివాసాలపై వరుసగా దాడులు జరిగాయని, నందిగం సురేష్‌ను 14 నెలలు జైలులో పెట్టారన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకాక, వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి దాడులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

■ టీడీపీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ వందనాదేవి మాట్లాడిన భాషను ఆ పార్టీ సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. జరిగిన ప్రతి దాడిని గుర్తుపెట్టుకుంటామని, పోలీసులు దగ్గరుండి దాడి చేయించడం దుర్మార్గమన్నారు.

అంబటిలో నాకొక హీరో కనపడ్డారు

■ వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ, వేల మంది వచ్చి దాడులు చేస్తున్నా.. కత్తులు, కర్రలతో హతమార్చేందుకు ప్రయత్నిస్తున్నా.. ఒక్క అడుగు కూడా వెనక్కి వేయకుండా, కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిన మాజీ మంత్రి అంబటి రాంబాబులో తనకొక హీరో కనపడుతున్నారని చెప్పారు.

■ పక్కా ప్లాన్ ప్రకారం టీడీపీ గుండాలు దాడి చేశారని, ఇంటిపై, కార్యాలయంపై నిర్విరామంగా ఏడు గంటలకు పైగా విధ్వంసం సృష్టించటం దుర్మార్గమన్నారు. పోలీసులు దగ్గరుండి రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్‌తో దాడులు చేయించారని ఆరోపించారు.

గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్న టీడీపీ

- 15వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వకుండా కక్షగట్టిన చంద్రబాబు సర్కార్
- వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి

పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి తదితరులు

తాడేపల్లి రూరల్: టీడీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి జరగకుండా, పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం తాడేపల్లిలోని పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యాలయంలో పంచాయతీ కమిషనర్‌కు సర్పంచ్‌ల సమస్యలపై ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. 'గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అడుగులు వేస్తూ పరిపాలన సాగించారు. కానీ టీడీపీ ప్రభుత్వం సర్పంచ్‌లపై మీద కక్షకట్టి గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటోంది. స్థానిక ప్రజాప్రతినిధులు అధిక శాతం వైఎస్సార్‌సీపీకి చెందిన వారు ఉండటంతో టీడీపీ ప్రభుత్వం వివక్ష చూపుతోంది' అని విమర్శించారు. ఏప్రిల్ 2న సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుందని, గ్రామాల్లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని, కేంద్రం ఇచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో గ్రామ పంచాయతీలు చేసిన తీర్మానాల మేరకు చేసిన ఎంబుక్‌లో రికార్డు అయిన బిల్లులను కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం కక్ష సాధిస్తూ వేధిస్తోందని ఆయన మండిపడ్డారు. సర్పంచుల పదవీ కాలం తర్వాత స్పెషల్ ఆఫీసర్ల నియామకం పేరుతో ఆ నిధులను దోచుకోవాలని కుట్ర జరుగుతుందని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శులు ఫిరోజ్‌ఖాన్, నామా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఆరుగురు అరెస్టు

- ఈనెల 16న పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్ర తల్లి ఇంట్లో దొంగతనానికి పాల్పడిన దుండగులు
- సుమారు రూ.69.25 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులు సీజ్

వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: ఎమ్మెల్యే తల్లి ఇంట్లో చోరీకి పాల్పడిన వారిలో ఆరుగురిని అరెస్ట్ చేసి, సుమారు రూ.69.25 లక్షల ఖరీదైన బంగారం/ వెండి వస్తువులు, రూ.లక్ష నగదు, కారు, మోటారుసైకిల్‌ను పొన్నూరు గ్రామీణ పీఎస్ పోలీసులు సీజ్ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తల్లి ధూళిపాళ్ల ప్రమీలాదేవి చింతలపూడి గ్రామంలో నివసించేది. గత మూడు వారాలుగా ఆమె గుంటూరులోని కుమారుని ఇంట్లో ఉంటోంది. ఈనెల 16న తాళం వేసిన ఇంట్లోకి చొరబడిన దొంగలు బీరువా తాళం పగులకొట్టి 42 సవర్ల బంగారం, 10.5 కిలోల వెండి, రూ.లక్ష నగదు దొంగలించారు. దీనిపై ప్రమీలాదేవి పొన్నూరు రూరల్ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ శ్రీహరి కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా పొన్నూరు రూరల్ పీఎస్ సీఐ పి.కృష్ణయ్య ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాలు పరిశీలించారు. వేలిముద్రల ఆధారాల మేరకు కారులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఆరుగుర్ని అదుపులోకి తీసుకుని విచారించారు. ఏలూరు జిల్లా పడపాడు వాసి సత్తెనపల్లి రాకేష్, ప్రకాశం జిల్లా కొత్తపట్నం ఈతముక్కలపాలెం గ్రామవాసి కె.ఆశీర్వాదం, ఏలూరు కండ్రిపాడుకి చెందిన జేడీ కుమార్, ఏలూరు మొండికొడు గ్రామ వాసి నక్క దుర్గప్రసాద్, ఏలూరు చాటపర్రుకి చెందిన జి.రఘు, దగ్గుమల్లి చినబాబు, పి.కృపసామ్యేలను గుర్తించారు. వీరంతా రాత్రిళ్లు తాళాలు వేసిన ఇళ్లల్లో ఖరీదైన వస్తువులను దొంగిలించి, విక్రయించిన సొమ్ముతో జల్సాలు చేసే వారని గుర్తించారు. దీంతో ఆరుగుర్ని అరెస్ట్ చేయగా, చిన్నబాబు, పి.కృప సామ్యేల్‌ను త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు.

చోరీ చేసిన కారులోనే చోరీకొచ్చారు..

35 ఏళ్ల సత్తెనపల్లి రాకేష్‌పై పలు జిల్లాల్లో 34 చోరీ కేసులున్నాయి. అతనికి ప్రకాశం జిల్లాకు చెందిన విక్కీ ద్వారా ఆశీర్వాదం పరిచయమయ్యారు. వీరిద్దరు తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలను ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఈనెల 16న చింతలపూడి గ్రామంలో రాకేష్, ఆశిష్, ఆశీర్వాదం రెక్కీ చేశారు. చీరాలలో దొంగలించిన కారులో వచ్చి, అర్ధరాత్రి 1.30 నుంచి 2.30 మధ్యలో చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ.69.25 లక్షల ఖరీదైన 42 సవర్ల బంగారం, కరిగించిన వెండి వస్తువులు, రూ.లక్ష నగదు, కారు, మోటారుసైకిల్‌ను సీజ్ చేశారు. ఏడు రోజుల్లో కేసుని చేధించిన తెనాలి డీఎస్పీ జనార్ధన్‌రావు, పొన్నూరు రూరల్ పీఎస్ సీఐ కృష్ణయ్య, ఎస్ఐలు శ్రీహరి (పొన్నూరు రూరల్ పీఎస్), ఎస్ఐ వీరనారాయణ (చేబ్రోలు పీఎస్), ఏఎస్ఐ శ్రీనివాసరావు, హెచ్‌సీ నరేష్, కానిస్టేబుళ్లు రవి, శివయ్య, సుధీర్, గోవిందరాజు, హోంగార్డు రాజేష్‌లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు.

గర్భిణిని ఢీకొన్న ద్విచక్రవాహనం

- గర్భంలో శిశువు మృతి
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

మంగళగిరి టౌన్: ఎప్పుడెప్పుడు తన బొజ్జలోని బుజ్జాయిని తన చేతుల్లోకి తీసుకుని ముద్దాడదామని ఏడు నెలలుగా ఎదురుచూస్తున్న ఆ తల్లి కలలు క్షణాల్లో కల్లలైపోయాయి. ద్విచక్రవాహన రూపంలో ఎదురైన మృత్యువు ఆమె గర్భంలోని శిశువును బలితీసుకుంది. మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్‌పై జరిగిన ఈ ప్రమాదం కుటుంబ సభ్యులనే కాకుండా పలువురి హృదయాలను కలచివేసింది. వివరాల్లోకి వెళితే.... తాడేపల్లి రూరల్ మెల్లెంపూడికి చెందిన మహమ్మద్ రజియా తెలంగాణ రాష్ట్రానికి చెందిన తర్నూజు శివకుమార్‌లు గత ఏడాదిలో ప్రేమించుకుని కుటుంబ సభ్యుల అంగీకారంతో వివాహం చేసుకున్నారు. రజియా గర్భిణి కావడంతో స్వగ్రామమైన మెల్లెంపూడిలోని తల్లిదండ్రులు వద్దకు వచ్చింది. మంగళగిరిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి గత కొన్నిరోజులుగా చెకప్ కోసం వెళుతోంది. ఈక్రమంలో మంగళవారం ఉదయం ఇంటివద్ద నుంచి రజియా అమ్మ, మేనత్తతో కలసి మంగళగిరి ఆసుపత్రికి చెకప్ కోసం వచ్చారు. డాక్టర్ లేకపోవడంతో ఆసుపత్రి ఎదురుగా ఉన్న జ్యూస్ షాపుకు వెళ్లారు. జ్యూస్ తాగిన అనంతరం ఆసుపత్రికి వెళ్లే క్రమంలో డివైడర్‌ను దాటి వస్తుండగా మంగళగిరి నుంచి విజయవాడ వైపు అతివేగంగా వెళుతున్న ద్విచక్రవాహనం రజియాను ఢీకొట్టింది. బైక్ ఢీకొనడంతో బోర్లా పడిన రజియాను ద్విచక్రవాహనం ఈడ్చుకు వెళ్లింది. శరీరంపై పలు గాయాలతో పైకి కనబడని విధంగా పొట్టకు గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు ప్రమాదం కారణంగా గర్భంలో వున్న శిశువు మృతిచెందినట్లు నిర్ధారించారు. జరిగిన ఘటనపై రజియా తండ్రి మహమ్మద్ గాలిబ్ మంగళగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఘటనపై కుటుంబంలో విషాదంచోటుచేసుకుంది. మరో రెండు నెలల్లో తమ ఇంటికి బుజ్జాయి వస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూసిన క్రమంలో ఈ ఘటనతో వారి గుండెలు బద్దలయ్యాయి. ఈ ఘటన ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేయడమే కాకుండా కళ్లు చెమర్చేలా చేసింది.

■ ఇదిలాఉండగా.. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తూ ఘటనకు కారణమైన యువకులు పట్టణ పరిధిలోని టిడ్కో గృహసముదాయానికి చెందిన వారని, వారు ఇద్దరు మైనర్లు అని సమాచారం. ఫిర్యాదు మేరకు మంగళగిరి పట్టణ పోలీసులు ప్రమాదానికి కారణమైన మైనర్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

క్లుప్తంగా

పటిష్ట ఎన్నికల వ్యవస్థలో భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంతో ముఖ్యమైన ప్రక్రియ అని వాటిని సక్రమంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ మినీ సమావేశ మందిరంలో రాజకీయపార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ , డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్, క్లైయిమ్స్ పరిష్కారం నియోజకవర్గాల వారీగా వివరాలను తెలిపారు, బూత్ లెవల్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు ఓటరు జాబితాలకు సంబంధించిన వివరాలు అందించేలా అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో షేక్ ఖాజావలి, ఈఆర్వోలు డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, తెనాలి ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ లక్ష్మీకుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు చల్లా ఓబులేసు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

శాప్ లీగ్ సైక్లింగ్ పోటీలు



గుంటూరు వెస్ట్ (క్రీడలు): శాప్ లీగ్ పోటీల్లో భాగంగా సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బీఆర్ స్టేడియం వద్ద జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను కార్పొరేటర్ షేక్ మీరావలి, ఏఎస్ఐ షేక్ నజీర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ప్రతిభకనబరచిన వారిని గుర్తించి ఈ నెల 28 నుంచి విజయవాడలో జరగనున్న రాష్ట్ర పోటీలకు పంపిస్తామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నాయకులు లింగినేని శ్రీనివాసరావు, భాను ప్రసాద్, కోచ్ వి.కనకారావు పాల్గొన్నారు.

ఐసీఏఐ గుంటూరు శాఖ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

గుంటూరు ఎడ్యుకేషన్ : ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) గుంటూరు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మంగళవారం అమరావతిరోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీఏఐ గుంటూరు శాఖ చైర్మన్‌గా రుద్రవరపు భరద్వాజ్, వైస్ చైర్మన్‌గా వనిమిరెడ్డి వెంకట నరేష్, కార్యదర్శిగా కన్నెగంటి మృత్యుంజయరావు, కోశాధికారిగా నాగబీరు రాజశేఖర్, సికాసా చైర్మన్‌గా షేక్ బాజీతో పాటు కమిటీ సభ్యులు దేసు సంపత్, చింతా రఘు నందన్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో దక్షిణ భారత చాప్టర్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, ఐసీఏఐ, ఎస్ఐఆర్‌సీ ప్రతినిధులు డి.ప్రసన్నకుమార్, మండవ సునీల్ కుమార్, దీపక్ లడ్డా, ఎర్ర తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రేడియాలజీ విభాగం ప్రదర్శనలు

గుంటూరు మెడికల్: గుంటూరు మెడికల్ కాలేజీలో జరుగుతున్న మెడికల్ ఎగ్జిబిషన్‌లో రేడియాలజీ విభాగం ఏర్పాటు చేసిన ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆధునిక వైద్య రంగంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న సీటీ స్కాన్, ఎమ్మారై స్కాన్, పీఈటీ–సీటీ వంటి చిత్రీకరణ పద్ధతుల గురించి విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. రేడియాలజీ విభాగం వైద్యులు, వైద్య విద్యార్థులు కలిసి ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులకు యంత్రం ఎలా పని చేస్తుందో, శరీరంలో బయటికి కనిపించని సమస్యలను ఎలా గుర్తిస్తారో సులభంగా అర్థమయ్యేలా వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా వింటూ పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రత్యేకంగా సీటీ స్కాన్ ద్వారా ఎముక విరుగుడు, మెదడు గాయాలు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి వ్యాధులను ఎలా గుర్తిస్తారో ప్రత్యక్ష చిత్రాలతో చూపించారు. ఆధునిక సాంకేతికత వైద్య నిర్ధారణలో ఎంత ముఖ్యమో విద్యార్థులు అవగాహన కల్పించారు. గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి రేడియాలజీ విభాగం ప్రదర్శనలను పరిశీలించి, విజ్ఞానాన్ని ప్రజలకు సులభంగా అందించే విధంగా ఏర్పాటు చేసినందుకు అభినందించారు.

27న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ధర్నా

గుంటూరు ఎడ్యుకేషన్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతన బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న విజయవాడలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.భాస్కర్, ఐ.రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం అరండల్‌పేటలో ధర్నా పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు ఉపకార వేతనాల రూపంలో రూ.7,600 కోట్ల బకాయిలు పేరుకుపోగా, అసెంబ్లీ సమావేశాలకు ముందుగా ప్రభుత్వం కేవలం రూ.1,200 కోట్ల విడుదల చేసిందన్నారు. తక్షణమే పెండింగ్‌లో రూ.6400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని, అసెంబ్లీ సమావేశాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రస్తావనే లేదన్నారు. ఉన్నత విద్యను అభివృద్ధి చేస్తానని చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర బడ్జెట్‌లో ఉన్నత విద్యకు కేవలం 0.77 శాతం నిధులు కేటాయించడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 4,200 పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యువగళం పాదయాత్రలో మంగళగిరి సొంత నియోజకవర్గంలో పీజీ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీఓ నెంబర్ 77 రద్దు చేస్తానని చెప్పిన లోకేష్, ఇప్పటి వరకు దానిని ఆచరణలో పెట్టలేదన్నారు. విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న విజయవాడలో జరిగే ధర్నాకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు పవన్, ధీరజ్, చిన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజధానిలో దక్షిణ కొరియా బృందం పర్యటన



తాడికొండ: తెలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న నామి ఐలాండ్, సియోల్ జాతీయ యూనివర్సిటీ(దక్షిణ కొరియా) బృందం సోమవారం రాజధాని అమరావతిలో పర్యటించింది. పర్యటనలో భాగంగా రాయపూడిలోని సీఆర్డీయే కార్యాలయాన్ని బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అమరావతి అభివృద్ధి గురించి సీఆర్డీయే అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం సీఆర్డీయే కమిషనర్ కె.కన్నబాబుతో బృందం భేటీ అయ్యింది. రాజధాని అమరావతి ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రతిబింబించే వివిధ వస్తువులు కలిగిన గిఫ్ట్ బ్యాగ్‌ను కమిషనర్ బృందంలోని సభ్యులకు అందజేశారు. అమరావతిలో పర్యాటక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలను కమిషనర్ చర్చించారు. దక్షిణ కొరియా బృందంలో నామి ఐలాండ్ (విద్య – కళలు విభాగం) బృందంలోని సభ్యులు సీఈఓ కయాంగ్ వూ మిన్ సీనియర్ ప్రొడ్యూసర్ జిన్‌వూక్ వోన్, కల్చరల్ ప్రాజెక్టు విభాగం ప్రొడ్యూసర్ జాలాది చిరాగ్ శేషు, సియోల్ జాతీయ యూనివర్సిటీ (ఆసియా సెంటర్) బృందంలోని సభ్యులు డైరెక్టర్ సెంటర్ ఫర్ సౌత్ ఏషియన్ స్టడీస్ సంగ్ యాంగ్ కాంగ్, సౌత్ ఏషియన్ స్టడీస్ సెంటర్ సీనియర్ రీసెర్చర్ సియాంగో చోయ్ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి కేసులో 20 ఏళ్లు జైలు

గుంటూరు లీగల్: బాలికను మోసగించి, బలవంతంగా పెళ్లి చేసుకుని, లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.49 వేలు జరిమానా విధిస్తూ మంగళవారం న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పోలకంపాడు గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన ఆరోగ్యస్వామి అజయ్ లైంగిక దాడి, వేధింపులు, బెదిరింపులు, బాల్య వివాహానికి పాల్పడ్డాడు. అజయ్ 2021 సంవత్సరంలో మార్చి 24న కనకదుర్గమ్మ ఆలయానికి బాలికను తీసుకెళ్లి బలవంతంగా ఆమె మెడలో తాళి కట్టాడు. అనంతరం బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధిత బాలిక భయంతో మౌనంగా ఉంటూ, ఒంటరిగా ఉండటం చూసిన తల్లిదండ్రులు ఆమెను నిలదీసి అడగగా జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడంతో 2021 జూన్ 2న పోలీలసుకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ శ్రీనివాసరెడ్డి కేసును లోతుగా దర్యాప్తు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మరిన్ని సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు. కేసు పూర్వ పరాలను పరిశీలించిన న్యాయమూర్తి మహమ్మద్ పర్వీన్ సుల్తానా బేగం నిందితుడి ప్రతివాదనలు విన్న తరువాత దోషిగా గుర్తించి తీర్పు చెప్పారు. బాధితురాలు తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.దుర్గాప్రసాద్ వాదనలు వినిపించారు. దర్యాప్తు అధికారి కె.రవికుమార్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ప్రభాకర్, కానిస్టేబుల్ ఎం.ఖాజామొహిద్దీన్, హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్ తదితరులు కేసు దర్యాప్తులో కృషి చేశారు.

బకింగ్‌హామ్ కెనాల్‌లో గుర్తుతెలియని మృతదేహం

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని బకింగ్‌హామ్ కెనాల్ పశువుల హాస్పిటల్ బ్రిడ్జి వద్ద తాడేపల్లి పోలీసులు మంగళవారం గుర్తుతెలియని మృతదేహాన్ని కాలువలో నుంచి వెలికితీశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక మత్స్యకారులు కాలువలో చేపల వేట వేస్తున్న సమయంలో ఓ చెట్టు కొమ్మకు మృతదేహం ఉందని సమాచారం అందించారు. వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి నీటిలో తేలియాడుతున్న మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించామన్నారు. మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. మృతిచెందిన వ్యక్తి 5.5 ఎత్తు ఉంటాయని, వయస్సు 55–60 ఉండవచ్చని, మృతుడు సిమెంట్ కలర్, నలుపురంగు లుంగీ ధరించి ఉన్నాడని, లేత ఆకుపచ్చ ఫుల్ హ్యాండ్స్ చొక్కా ధరించి ఉన్నాడని తెలిపారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తిస్తే తాడేపల్లి పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ వెంకటసాయి కోరారు.

భవనం పైనుంచి పడి నిర్మాణ కార్మికుడు మృతి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే సర్వీస్ రోడ్డులో నిర్మాణంలో వున్న ఓ బహుళ అంతస్తు నుంచి నిర్మాణ కార్మికుడు పైనుంచి పడి మంగళవారం మృతి చెందాడు. సీఐ వీరేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన ఎ.రమేష్ (46) విజయవాడలోని రాజరాజేశ్వరి పేటలో తల్లిదండ్రుల వద్ద ఉంటూ కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. తాడేపల్లిలో కొత్తగా నిర్మించే ఓ భవనంలో పైపులు లాగే పనికి వచ్చాడు. పైపులు లాగే సమయంలో ప్రమాదవశాత్తు పై నుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. రమేష్‌కు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమేష్ భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వీరేంద్రబాబు తెలిపారు.

విద్యార్థికి రిమాండ్

విద్యార్థిని ఆత్మహత్య కేసులో పురోగతి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణం పోలకంపాడులో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని మరో విద్యార్థి అసభ్య వీడియోలు చూపించి బెదిరించిన సంఘటనలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసిన తాడేపల్లి ఎస్ఐ వెంకటసాయి విద్యార్థిని మృతికి కారణమైన డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రహీమ్‌ను మంగళవారం అరెస్ట్‌చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట సాయి మాట్లాడుతూ కేసు నమోదు చేసిన అనంతరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ మురళీకృష్ణ, ఆదేశాల మేరకు తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు దర్యాప్తు చేపట్టారన్నారు. యర్రబాలెంలోని మంచాల హోటల్ వద్ద సంచరిస్తున్న విద్యార్థి రహీమ్‌ను అదుపులోకి తీసుకుని విచారించి కోర్టుకు హాజరుపరిచామన్నారు. కోర్టు 14 రోజులు రిమాండ్ విధించిందని తెలిపారు. అనంతరం రహీమ్‌ను జిల్లా సబ్‌జైలుకు తరలించినట్లు వివరించారు.

ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగులు

పోలీసుల అదుపులో బెట్టింగ్ రాయుళ్లు

తాడేపల్లి రూరల్ : ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని గుంటూరు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించి పెనుమాకకు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని మంగళవారం తాడేపల్లి పోలీసులకు అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం. పెనుమాకకు చెందిన ఆ వ్యక్తితోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. దీనిపై కొంతమంది రాజకీయ నాయకులు కేసులు లేకుండా పోలీసులతో రాజీ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ NH-16 చిలకలూరిపేట దగ్గర DTCP ప్లాట్స్ (ఆఫర్) బ్యాంక్ లోను సౌకర్యం కలదు. బుకింగ్స్ జరుగుతున్నవి. సంప్ర॥ 8801545629, 9398873045

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED

■ ప్రముఖ పేరేవర్ల కంపెనీలో 10 Tyre Lorry కి లోకల్లో తిరుగుటకు డ్రైవర్స్ కావలెను. నల్లచెరువులో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అ: 5th - 10th, మంచిజీతం. ✆ 7386743664, 7386585946

■ స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పని చేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలి (వసతి కలదు) ఆయమ్మలు కావలెను. ✆ 81214 00100

■ మందాడి, మాచర్ల, నాగార్జునసాగర్ ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 14000/- సంప్ర: ✆ 7569673994

■ Wanted B.Com or MBA Candidates to work as an Accountant in Medical distribution firm in Guntur City. Contact : 6300975241

■ Wanted B or D Pharmacy Candidates to work in a Pharmacy in Guntur City. PCI Registration mandatory. 6300975241

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం:17K.Ph:9640648899, 9848999184

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు, ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని కొవ్వొత్తులు, పెన్సిల్స్ తయారు చేసి మాకు ఇవ్వండి. వీక్లీ పేమెంట్. 9640729906.

■ Wanted Lady Telecallers,Age:25+, Salary: 10k,Timing 10:00 a.m - 6:00 p.m. and recovery executives part time or full time Guntur Locals only Cont: 9480419685, 8121502699

■ St. Ann's School, Ponnur needs Qualified Teachers for Various Subjects and Non Teaching Staff. Submit Resume at School Office.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు
7075167663
7075167541

గమనిక

క్లుప్తంగా

ఈవీఎంల పరిశీలన

ఫిరంగిపురం: మండలంలోని రేపూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్రపరిచిన ఈవీఎంలు, వీవీప్యాట్స్‌ను గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. గోడౌన్‌లో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ జె.ప్రసాదరావు, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నేటి చలో విజయవాడను జయప్రదం చేయాలి

దుగ్గిరాల: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు ఎన్నికల మేనిఫెస్టో సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఎస్టీయూ నాయకుల చలో విజయవాడకు పిలుపునిచ్చారు. మంగళవారం దుగ్గిరాల బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. గురువారం విజయవాడలోని ధర్నాచౌక్ నందు జరుగనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఉన్నం ప్రసాద్ తెలిపారు. దుగ్గిరాల మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.నాగేశ్వరరావు, నూరల్ హుదా అన్సారీ, శ్రీధర్, మరియ దాసు, బ్రహ్మయ్య, దేవకుమార్‌పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల దీక్షలు

తాడేపల్లి రూరల్: బ్రహ్మానందపురం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలు మంగళవారంతో 447వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, సుభాని, వై.సాంబశివరావు, ఇమాంబి, శారమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. కార్మికుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతున్నామన్నారు. సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కార్మికులు కోరుతున్నారని అన్నారు. దీక్షల్లో పిచ్చయ్య, హగ్గయ్య, నవనీతం, రిబ్కా, సువర్ణకుమారి కూర్చొన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, ఇశ్రాయిల్, గురవయ్య, మాణిక్యరావు, బాషా, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్‌వో మృతి

దుగ్గిరాల: పేరుకలపూడి గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కొలకలూరి జాన్సన్ రాజు(45) అనారోగ్యంతో ఆయన స్వగృహం తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో మంగళవారం మృతిచెందారు. కొలకలూరు గ్రామానికి చెందిన పెద్దలు చలమయ్య, ప్రభాకర్, ఆనంద్ బాబు, బుజ్జి, అంకుల్, సత్యం జాన్సన్ రాజు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను రెవెన్యూ సిబ్బంది పరామర్శించారు. జాన్సన్ రాజుకు భార్య రమాదేవి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

తాగునీరు సక్రమంగా సరఫరా చేయాలి

తాడికొండ: రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మందడం దళితవాడ లైబ్రరీ సెంటర్ వీధిలో పైపులైన్‌ల ద్వారా తాగునీరు సక్రమంగా రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వేసవి వస్తున్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన తాగునీటి పైపులను రిపేర్లు చేయించి సక్రమంగా దళితవాడ ప్రజలకు నీళ్లు అందేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించిన నాయకులు మాట్లాడుతూ మందడంలో వేసిన కొత్త పైపులైన్‌ల ద్వారా నీటి సరఫరా ఇప్పటివరకు ప్రారంభించలేదన్నారు. వెంటనే కొత్త పైప్‌లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతనం కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం రాజధాని డివిజన్ నాయకులు కుంభ ఆంజనేయులు, గడ్డం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, నాయకులు

ఫిరంగిపురంలో నిర్వహిస్తున్న దీక్షలో కూర్చున్న అంగన్‌వాడీలు

మంగళగిరి టౌన్: అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి సీఐటీయూ మంగళగిరి పట్టణ కన్వీనర్ బాలాజీ డిమాండ్ చేశారు. మంగళగిరి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలు 42 రోజులు సమ్మె చేశారని, ఆ సమయంలో కూటమి నాయకులు అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు. ఐసీడీఎస్ బడ్జెట్ పెంచాలని, అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు 2024 మార్చిలో గ్రాడ్యుటీ అమలు చేస్తామని జీవో ఇచ్చారని.. నేటికీ అమలు జరగలేదని అన్నారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి మార్చి 2వ తేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి హేమలత, నాయకులు సరళ, సుజాత, కోటేశ్వర్మ, అపర్ణ, మంజూష తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి..

ఫిరంగిపురం: అంగన్‌వాడీల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న దీక్షలు మంగళవారంతో రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు మే నెల సెలవులు ఇవ్వాలని కోరారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.నాయకులు విజయ, అన్నామణి, రజని, జ్యోతి, సీతారాఘవ, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

కామ్రేడ్ శివారెడ్డికి నివాళులు

ఉండవల్లి కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

తాడేపల్లి రూరల్: కామ్రేడ్ శివారెడ్డి 9వ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఎం నాయకులు మంగళవారం ఉండవల్లి కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు రామారావు, వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ.. గుంటూరు జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన సింహాద్రి శివారెడ్డి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మంగళగిరి ప్రాంతంలో సీపీఎం నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో శివారెడ్డి పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. బలహీన వర్గాలపై పెత్తందారులు దాడులకు తెగబడితే వాటిని ఎదుర్కొని పేద, బలహీనవర్గాలకు శివారెడ్డి అండగా నిలచారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తుపాకీ చేతబట్టి ఆయన పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం రాజధాని డివిజన్ యాకులు ఎస్.ఇమ్మానియేలు, రాజు, సీహెచ్ సుందరరావు, ఎస్కే ఎర్రపీరు, ఆర్‌వీ రాఘవయ్య, వి.పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ సింహాద్రి శివారెడ్డి వర్ధంతిని దుగ్గిరాల శివాలయం సెంటర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. శివారెడ్డి మంగళగిరి ప్రాంతంలో పార్టీ నిర్మించడంలో ఎనలేని కృషి చేశారని మండల కార్యదర్శి జెట్టి బాలరాజు తెలిపారు. కార్యక్రమంలో యోగేశ్వరరావు, ఆంజనేయులు, చిరంజీవి, వెంకన్న, రాధా, ఏడుకొండలు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

తూళ్లూరులో జాబ్‌మేళా రేపు

తాడికొండ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి–శిక్షణ శాఖ, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(సీఆర్డీఏ) సమన్వయంతో తుళ్లూరులోని స్కిల్ హబ్ కార్యాలయంలో గురువారం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు సీఆర్డీఏ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి తుళ్లూరులోని సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయం స్కిల్ హబ్ ప్రాంగణంలో మేళా జరుగనుందన్నారు. పలు సంస్థల్లో 500లకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి ఆపై చదివిన వారు అర్హులను.. ఆసక్తి గల అభ్యర్థులు httpr://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని.. వివరాలకు శ్రీకర్ 99634 25999 నంబరును సంప్రదించాలని కోరారు.

అభిరుచిని వృత్తిగా ఎంచుకోవాలి

తాడేపల్లి రూరల్: విద్యార్థులు తమ అభిరుచినే వృత్తిగా ఎంచుకోవాలని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అద్వితి దేవగుప్త సూచించారు. మంగళవారం కుంచనపల్లి అరవింద్ స్కూల్‌లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అద్వితి దేవగుప్తను పాఠశాల డైరెక్టర్ ఇంద్రాణి పరిచయం చేశారు. అనంతరం అద్వితి దేవగుప్త మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బీటెక్ చేయాల్సిన అవసరం లేదని, ఆసక్తి లేకుండా, కేవలం ఇతరులను చూసి కోర్సులను ఎంచుకోవద్దని సూచించారు. విద్యార్థులు తమ ఆసక్తి, శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా సరైన కెరీర్‌ను ఎంచుకోవాలని పేర్కొన్నారు. అభిరుచికి అనుగుణంగా వృత్తిని ఎంచుకుంటే ఆత్మ సంతృప్తి, ఆనందం లభిస్తాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ పద్మ, హెడ్మాస్టర్ రవిశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశోధన కోర్సులపై అవగాహన ఒప్పందం

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఆర్ఐ అధ్యాపకులు

మేడికొండూరు: పేరేచర్ల సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో పరిశోధన రంగాలలో పరస్పర సహకారాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఎస్ఆర్ యూనివర్సిటీ, వరంగల్.. గుంటూరులోని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య పీహెచ్‌డీ కోర్సులకు సంబంధించిన అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎన్ఆర్ఐ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు మంగళవారం తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకులు, విద్యార్థులు, అర్హులైన అభ్యర్థులు ఎస్ఆర్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ కార్యక్రమాల్లో చేరేందుకు అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పరిశోధన కార్యకలాపాలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, గైడెన్స్, ల్యాబ్ సదుపాయాల వినియోగం, సెమినార్లు, వర్క్‌షాపులు నిర్వహణ వంటి అంశాలలో రెండు సంస్థలు పరస్పరం సహకరించనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో అధ్యాపకుల అకాడమిక్ అభివద్ధి, విద్యార్థులకు ఉన్నత స్థాయి మార్గదర్శకత్వం అందుతుందని సంస్థల ప్రతినిధులు డాక్టర్ శరత్‌చంద్ర డీన్ పరిశోధనా విభాగం తెలిపారు. కార్యక్రమంలో రెండు సంస్థల ఉన్నతాధికారులు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సంజయ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మంగళగిరి టౌన్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని మంగళగిరి పట్టణ ఎస్ఐ శ్రీహరిబాబు, కేఎల్‌యూ విద్యార్థి విభాగం ఇన్‌చార్జి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్‌లు సూచించారు. పట్టణంలో కేఎల్‌యూ సెంటర్ ఫర్ ఎక్స్టెన్షన్ ఆక్టివిటీస్, సీఎస్ఐటీ విభాగం ఆధ్వర్యంలో మంగళగిరి పోలీసుల సహకారంతో మంగళవారం రోడ్డు భద్రతల పట్ల అవగాహన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ గాలిగోపురం నుంచి మార్కెట్ మీదుగా మిద్దె సెంటర్, గౌతమ బుద్ధ రోడ్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ వరకు సాగింది. కొత్త బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీహరిబాబు, ప్రసాద్‌లు మాట్లాడుతూ.. వాహనాలు నడుపుతున్న సమయంలో హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని పేర్కొన్నారు. అజాగ్రత్త, నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదాలకు కారణమై ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు భద్రతా నియామాలు కచ్చితంగా పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఎస్ఐటీ విభాగ అధిపతి డాక్టర్ ప్రవీణ్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ చక్రవర్తి, ప్రొఫెసర్ ఇన్‌చార్జి శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు సర్టిఫికెట్లు అందజేత

సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

తాడికొండ: మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలలో సెంట్రల్ ఇన్నోవేషన్, ఏఐ విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న రోబోటిక్స్ వర్క్‌షాప్–రోబో రేస్ మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇలాంటి సాంకేతిక వర్క్‌షాప్‌లు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో హ్యాకాట్స్ సంస్థ సీఈవో మోనికా, సుహాన్, సీఎస్ఈ, ఏఐ విభాగాధిపతి సుంకర శాంతిప్రియ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలో వరుస దొంగతనాలు!

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలో ఒకేరోజు దొంగతనాలు జరిగిన ఘటన ఆలస్యంగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల ప్రకారం.. మెయిన్ బజారులోని పలు దుకాణాల్లో గుర్తుతెలియని దుండగుడు ఆదివారం అర్ధరాత్రి 12 గంటల తరువాత చోరీకి పాల్పడ్డాడు. వారాహి కిడ్స్‌వేర్ దుకాణంలో వెనుక నుంచి షాపు తలుపులు పగులగొట్టి క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ.లక్ష నగదును అపహరించారని షాపు నిర్వాహకులు తెలిపారు. పక్కనే ఉన్న తులసి సిల్క్స్ బట్టల షాపులో సుమారు రూ.20 వేలు విలువ చేసే చీరలు అపహరణకు గురయ్యాయని షాపు యజమాని పేర్కొన్నారు. నూతనంగా పని జరుగుతున్న మరో షాపులో దొంగతనం చేయడానికి యత్నించిన దుండగుడు ఆ షాపులో ఏమీ లేకపోవడంతో అక్కడ పని చేసే వర్కర్ల షర్టును వేసుకుని అతను వేసుకున్న షర్ట్ అక్కడ పడవేసి వెళ్లినట్లు సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా షాపు యజమానులు గుర్తించారు. మరుసటి రోజు గుర్తించిన ఆయా షాపుల యజమానులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

నాటక రంగానికి మోహనరావు చేసిన కృషి మరువరానిది

పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షురాలు బుర్రా జయలక్ష్మి

తెనాలిఅర్బన్: నాటక రంగానికి రంగస్థల కళాకారులు బడుగు మోహనరావు చేసిన కృషి మరువరానిదని పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షురాలు బుర్రా జయలక్ష్మి కొనియాడారు. బీసీ కాలనీలోని పట్టణ రంగస్థల కళాకారుల సంఘ భవనంలో బడుగు మోహనరావు సంతాప సభను మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోహనరావు ఎన్నో అనేక నాటికలు ప్రదర్శించి అవార్డులు, రివార్డులు పొందారని గుర్తు చేశారు. నాటక రంగానికి ఆయన లేని లోటు తీర్చలేనిదని చెప్పారు. కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఇటీవల మరణించిన సంఘ సభ్యులు దార్ల సుబ్బారావు, కొండమూది ప్రసాద్, గరికపాటి కోటేశ్వరరావులకు సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆరాధ్యుల ఆదినారాయణ, గౌరవ సలహాదారుడు ఆరాధ్యుల కోటేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు గరికపాటి సుబ్బా రావు, నాయకులు కనపర్తి మధుకర్, అయినాల మల్లేశ్వరరావు, సుద్దపల్లి శరత్ వెంకయ్య, టీఎస్ఆర్ బ్రహ్మాచార్యులు, దేవరపల్లి భవానీ, మేరుగ సంజీవరావు పాల్గొన్నారు.

తుళ్లూరు లైబ్రరీ సందర్శన

తాడికొండ: తుళ్లూరు లైబ్రరీని మంగళవారం ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనా దేవి సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసిన ఆమె పాఠకులకు అవసరమైన మ్యాగజైన్స్, పత్రికలు, కాంపిటీటివ్ బుక్స్‌లను పరిశీలించారు. అనంతరం భవనం మరమ్మతులు, ఫ్లాట్ రెఫర్, తాగునీటి సౌకర్యం వంటి పలు అంశాలపై గ్రంథాలయాధికారిణి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

వడ్డెర అభివృద్ధి సంక్షేమానికి నిధులు పెంచాలి

మాట్లాడుతున్న సంఘ అధ్యక్ష, కార్యదర్శులు

మంగళగిరి టౌన్: వడ్డెర అభివృద్ధి సంక్షేమం కోసం ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్ల నిధులను కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళగిరి పట్టణ పరిధిలోని అంబేడ్కర్ సెంటర్‌లో మంగళవారం సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. అనంతరం సంఘ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్, కార్యదర్శి శ్రీరాములు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వడ్డెరలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. గతంలో రిజిష్టర్ అయిన సొసైటీలను పునరుద్ధరించి 90 శాతం సబ్సిడీతో ఒక్కొక్క సొసైటీకి రూ.30 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహాలను ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరించి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వడ్డెర సమస్యల పరిష్కారానికి ఈనెల 27వ తేదీన మంగళగిరి అంబేడ్కర్ సెంటర్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాకు వడ్డెరలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

నిరంతర పోరాట యోధుడు శివారెడ్డి

శివారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మంగళగిరి టౌన్: ప్రజల సమస్యల పరిష్కారాలకు నిరంతరం పోరాటం చేసిన మహనీయుడు సింహాద్రి శివారెడ్డి అని సీపీఎం నాయకులు కొనియాడారు. మంగళగిరి పట్టణ, మండల ప్రాంతాల్లో మంగళవారం శివారెడ్డి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో శివారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. అనంతనం నాయకులు మాట్లాడుతూ.. శివారెడ్డి మంగళగిరి ప్రాంతంలో అనేక ఉద్యమాలు చేసి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజా సంఘాలు ఏర్పాటు చేయడంలో ఆయన చూపిన చొరవ మరువలేనిదని కొనియాడారు. నేడు పాలకవర్గాలు చేస్తున్న దోపిడీపై పోరాటాలను ఉధృతం చేయడమే శివారెడ్డికి నిజమైన నివాళి అని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు జేవీ రాఘవులు, జవహర్‌లాల్, ఎస్ఎస్ చెంగయ్య, పిల్లలమర్రి బాలకృష్ణ, నరసింహారావు, ఈమని అప్పారావు, పాశం రామారావు, బాలరాజు, ముసలి పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పునర్విక‌కు పునర్జన్మ ఇవ్వండి

ర్యాలీ నిర్వహిస్తున్న నాయీ బ్రాహ్మణ కమిటీ ప్రతినిధులు

తాడేపల్లి రూరల్: అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్వికకు పునర్జన్మ ఇవ్వాలని పలువురు నాయీ బ్రాహ్మణ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం చిన్నారి పునర్వికకు పునర్జన్మ ప్రసాదించాలని తాడేపల్లి మండల నాయీ బ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో ఉండవల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ.. ఎస్ఎంఏ టైప్–1 అనే అరుదైన వ్యాధితో చిన్నారి పునర్విక బాధపడుతోందని, వైద్యం అత్యంత ఖరీదైనదని, ఒక్క ఇంజక్షన్ ధర రూ.16 కోట్లు పేర్కొన్నారు. చిన్నారి జీవితాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ అనిల్‌కుమార్, లింగం శెట్టి కిషోర్‌కుమార్, తాడేపల్లి మండల నాయీ బ్రాహ్మణ మండల అధ్యక్షులు తెంపల్లి దుర్గారావు, యాదాల అంకమరావు, రాజు, నాని, శ్రీను, చెన్నై, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ మహిళా సమ్మిట్

సదస్సులో ప్రసంగిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

తాడేపల్లి రూరల్: వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా సమ్మిట్ మంగళవారంతో ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా కమిషనర్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ హాజరయ్యారు. మహిళల సమస్యలు, సాధికారత, సమాన హక్కుల కోసం తీసుకోవాల్సిన అడుగులపై ఆమె ప్రసంగించారు. ప్రత్యేకంగా యువ మహిళల ముందడుగు కోసం అవకాశాలు, గ్లోబల్ నెట్‌వర్కింగ్ అవకాశాలు, సమ్మిట్‌లో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల నుంచి మహిళల ప్రగతికి సంబంధించిన ప్రయోజనకరమైన సూచనలను పంచుకున్నారు. మహిళల ఆరోగ్యం, విద్య, వ్యాపారం, సాంకేతికత, యువ నాయకత్వం, స్కిల్‌ను అభివృద్ధి పరచడానికి ప్రత్యేక శిక్షణ గురించి చర్చించారు. కార్యక్రమంలో వర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ, కార్యదర్శి కోనేరు శివకాంచనలత, కోనేరు నిఖిల, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, చైర్ పర్సన్‌లు డాక్టర్ కె.రూతు రమ్య, డాక్టర్ కేసీహెచ్ కావ్య, డాక్టర్ గోవర్ధిని, కన్వీనర్‌లు హరిత, ప్రియ, దీప్తి నందమూరి, శైలజ ప్రియదర్శిని, డాక్టర్ నార్సీ జునేజా, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, న్యాయవాది ఉషాశ్రీ, జయశ్రీ, నివేదితా తివారి, డాక్టర్ కె.సోని, డాక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా విటోపియా–2026

ప్రో–షోలో ప్రదర్శిస్తున్న కళాకారులు

తాడికొండ: వీఐటీ–ఏపీ విశ్వవిద్యాలయంలో గత 4 రోజులుగా కొనసాగుతున్న వార్షిక క్రీడా, సాంస్కృతిక మహోత్సవం 'విటోపియా–2026' మంగళవారం ఘనంగా ముగిసింది. నాలుగు రోజుల పాటు ఉత్సాహభరితమైన పోటీలు, ఉల్లాసకరమైన ప్రదర్శనలతో కొనసాగిన కార్యక్రమం ఆనందంగా ముగింపునకు చేరుకుంది. ప్రతిభ, సృజనాత్మకతకు ప్రతీకగా నిలచిన వేడుకల్లో చివరి రోజు వివిధ సాంస్కృతిక పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సాయంత్రం నిర్వహించిన ప్రో–షోలో ప్రముఖ కళాకారులు దర్శన్ రావల్, మక్కా బ్యాండ్, డీజే తేరిమీకో సంగీత ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. శాస్త్రీయ సంగీత త్రయం మోహన సిస్టర్స్, పినాపిల్ ఎక్ట్రెస్‌స, డీజే పృథ్వీ సాయి, బ్యాండ్ సర్కిల్స్ ప్రదర్శనలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.అరుల్మొళివర్మన్, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, విటోపియా కన్వీనర్ డాక్టర్ ఎస్.గోపీకృష్ణన్, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్ పాషా, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రరావు తదితర అధ్యాపకులు, విద్యార్థులు, విశిష్ట అతిథులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, సత్తెనపల్లి

ఇ.పి. 27/2024 ఇన్ ఓ.యస్.127/ 2022

పిటీషన్:
రెంటాల శ్రీనివాసరావు ... డిక్రీ హోల్డర్
మరియు
వెల్లంకొండ లక్ష్మీ తులసి మరియు 2 వ్యక్తులు ... జడ్జిమెంట్ డెటార్స్
2వ జడ్జిమెంట్ డెటార్
టు :
[illegible]
(కోర్టు వారు ఉత్తర్వుల మేరకు)
వాయిదా: 06.03.2026
సత్తెనపల్లి గుజ్జర్లపూడి మార్కురావు
[illegible]
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

క్లుప్తంగా...

డయేరియా ఘటనపై వైఎస్ జగన్ ఆందోళన

సాక్షి, అమరావతి: శ్రీకాకుళంలో డయేరియా వ్యాప్తి చెంది పలువురు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ఘటనపై మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం ఆటలాడుతోందని ఆయన మండిపడ్డారు. రోడ్డు మరమ్మతు పనులు సక్రమంగా నిర్వహించకపోవడం, తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని స్పష్టం చేశారు. ప్రజారోగ్య రక్షణలో వైఫల్యం ప్రభుత్వ పరిపాలనా లోపాలను బయటపెడుతోందన్నారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న బాధితుల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య బృందాలు పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే ఉన్నతస్థాయి నిపుణులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి వనరుల పరిశుభ్రత, క్లోరినేషన్, మురుగునీటి నిర్వహణలో తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వైఎస్ జగన్ హెచ్చరించారు. మృతుల కుటుంబాలకు, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం

జిల్లా అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

సాక్షి, అమరావతి: శ్రీకాకుళంలో డయేరియా విజృంభణపై సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్షించారు. జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి క్షేత్ర స్థాయిలో అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. శ్రీకాకుళం నగరంలో రోడ్ మరమ్మతు పనుల వల్ల నీరు కలుషితమై డయేరియా వ్యాపించిందని అధికారులు సీఎంకు తెలిపారు. 68 మంది వివిధ ఆస్పత్రుల్లో చేరగా ఎనిమిది మంది ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని వివరించారు. జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వీరితో పాటు మరో 79 మంది బాధితులను గుర్తించామని వివరించారు. అందరికీ మెరుగైన వైద్యం అందేలా చూడాలని, పరిస్థితి విషమంగా ఉన్న వారిపై శ్రద్ధ తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

కల్తీ పాల ఘటనలో ఏడుగురి పరిస్థితి విషమం

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్

సాక్షి, అమరావతి: రాజమండ్రి కల్తీ పాల ఘటనలో ఇప్పటివరకూ నలుగురు మరణించగా.. 15 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. వీరిలో ఏడుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. ఐపీఎం డైరెక్టర్ నీలకంఠరెడ్డితో కలిసి మంగళగిరిలోని వైద్య శాఖ కార్యాలయంలో వీరపాండియన్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. పాల శీతలీకరణ చేసే మెషిన్‌లో ఇథలిన్ గ్లైకాల్ లీక్ అయినట్లు పోలీసుల విచారణలో గుర్తించామన్నారు. బాధితుల ఇళ్లలో మిగిలిన పెరుగు, నెయ్యి, వెనిగర్, పాలకు సంబంధించిన 10 నమూనాలను పరీక్షల నిమిత్తం హైదరాబాద్, కాకినాడలోని జాతీయ ఆహార భద్రత సంస్థ గుర్తించిన ప్రయోగశాలలకు పంపించినట్టు వివరించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని సీనియర్ నెఫ్రాలజిస్ట్ రవిరాజ్ పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు.

సునీల్ నాయక్ హక్కులను కాలరాస్తున్న చంద్రబాబు

మాజీ హోం మంత్రి తానేటి వనిత మండిపాటు

సాక్షి, అమరావతి: గిరిజన ఐపీఎస్ సునీల్ నాయక్‌పై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా.. ఆయనకు గల రాజ్యాంగబద్ధ హక్కులను చంద్రబాబు ప్రభుత్వం కాలరాస్తోందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ హోం మంత్రి తానేటి వనిత మండిపడ్డారు. అందుకోసం సీఎం చంద్రబాబు ఏకంగా బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌తో మాట్లాడి మరీ ఒత్తిడి తేవడం పట్ల మంగళవారం ఓ ప్రకటనలో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా గోడదూకి సునీల్‌కుమార్ ఇంట్లోకి ప్రవేశించి ఆయనను కిడ్నాప్ చేసేందుకు యత్నించిన ఎస్పీ దామోదర్‌తోపాటు ఇతర ఏపీ పోలీసులపై బిహార్ పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో ఆయన చేసిన ఫిర్యాదుపై బిహార్ పోలీసులు కేసు నమోదుకు సిద్ధమవుతున్నారని తెలిసి చంద్రబాబు రంగంలోకి దిగారని ఆమె చెప్పారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌తో మాట్లాడి ఏపీ పోలీసులపై కేసు నమోదు కాకుండా ఒత్తిడి చేశారని విమర్శించారు. అందుకే సునీల్‌నాయక్ ఫిర్యాదుపై బిహార్ పోలీసులు ఇంకా కేసు నమోదు చేయకుండా జాప్యం చేస్తున్నారన్నారు. చంద్రబాబు సామాజి కవర్గానికి చెందిన ఎస్పీ దామోదర్, ఆయన బృందం గిరిజన ఐపీఎస్ సునీల్‌నాయక్‌పై అత్యంత అగౌరవంగా, అవమానకరంగా వ్యవహరించిందని మండిపడ్డారు.

నలుగురిని మింగేసిన డయేరియా

పాలకుల పాపానికి బలి

శ్రీకాకుళంలో మృత్యుఘంటిక..

నలుగురు మృతి.. 68 మందికి తీవ్ర అస్వస్థత ● మున్సిపల్ కుళాయి నీరే కాలకూట విషం

చంద్రబాబు సర్కారు కల్తీ, కలుషిత పాపానికి ప్రజల ప్రాణాలు బలైపోతున్నాయి. ఇప్పటికే నకిలీ మద్యం, కల్తీ పాలు అమాయకులను పొట్టనబెట్టుకున్నాయి. తాజాగా శ్రీకాకుళంలో కలుషిత నీరే కాలకూటమై కబళిస్తోంది. డయేరియా రూపంలో పంజా విసురుతోంది. ఇప్పటికే నలుగురిని మింగేసింది. మరో 68 మందిని తీవ్ర అస్వస్థత పాలుజేసింది. మంగళవారం ఒక్క రోజునే ఇద్దరు మృత్యువాత పడడం తీవ్ర కలకలం రేపింది. అయినా సర్కారులో చలనం లేదు. డయేరియా విజృంభణకు కారణాలు అన్వేషించి నియంత్రణ చర్యలు చేపట్టకుండా మరణాలకు వేరే కారణాలు ఉన్నాయని సాకులు వెతుక్కుంటోంది. దీంతో ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది.

ఆస్పత్రికి తీసుకువస్తుండగా దారిలో వాంతులు చేసుకుంటున్న డయేరియా బాధిత మహిళ

సదాశివుని నర్సింగరావు

మోణింగి సంతోష్



మండల సురేష్

మద్దు లక్ష్మణ

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం : ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల నిర్లిప్తత వల్ల గత నాలుగు రోజుల నుంచి శ్రీకాకుళంలో డయేరియా విజృంభిస్తోంది. కలుషిత నీరు తాగి ప్రజలు వ్యాధి బారిన పడుతున్నారు. ఇప్పటివరకు అతిసారంతో నలుగురు దుర్మరణం పాలయ్యారు. వీరిలో ఇద్దరు మంగళవారం ఒక్కరోజునే మరణించడం వ్యాధి తీవ్రతకు అద్దంపడుతోంది. మరో 68 మంది తీవ్ర అస్వస్థతకు గురై వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇవన్నీ అధికారిక లెక్కలే. వాస్తవానికి డయేరియా బాధితుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందని, నగరంలో సగం డయేరియా విషకోరల్లో చిక్కుకుందని సమాచారం.

నిలువెత్తు నిర్లక్ష్యం

నాలుగు రోజులుగా డయేరియా ప్రబలుతున్నా.. ప్రజలు మరణిస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోలేదు. సోమవారం మధ్యాహ్నం వరకు కేసుల వివరాలు బయట పెట్టలేదు. అయితే దమ్మల వీధికి చెందిన మద్దు లక్ష్మణ(61) వాంతులు, విరేచనాలతో బాధపడుతూ ఆదివారం చనిపోయాడు. మోణింగి సంతోష్(41) కూడా వాంతులు, విరేచనాలతో సోమవారం ఉదయం మరణించాడు. ఆస్పత్రికి వెళ్లే వరకైనా వీరి ప్రాణాలు నిలబడలేదు. ఆ తర్వాత ఒక్కసారిగా కేసులు పెరగడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మంగళవారం దమ్మల వీధికి చెందిన ఆటో డ్రైవర్ మండల సురేష్ (41) రిమ్స్‌లో చికిత్స పొందుతూ చనిపోగా, సదాశివుని నర్సింగరావు(62) ఆస్పత్రికి తీసుకెళ్లే లోపే మార్గం మధ్యలో చనిపోయాడు. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అంతవరకు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించిన యంత్రాంగం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మరణాలకు డయేరియా ఒక్కటే కారణం కాదని, వేరే కారణాలు ఉన్నాయని చెబుతోంది. శ్రీకాకుళం నగరంలోని మేదరవీధి మెయిన్‌రోడ్డులో కాలువలను పునర్నిర్మిస్తుండడంతో పైప్‌లైన్‌లోకి మురుగునీరు చేరి మంచినీరు కలుషితమవుతోందని తెలుస్తోంది. డయేరియాకు ఇదే కారణమని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్టు సమాచారం. ముఖ్యంగా కార్పొరేషన్ కార్యాలయం సర్వీసు ట్యాంక్ నుంచి ఏయే ప్రాంతాలకైతే కుళాయిల ద్వారా నీరు సరఫరా అవుతోందో ఆ ప్రాంతాల ప్రజలు ఎక్కువగా డయేరియా బారిన పడ్డారు.



శ్రీకాకుళం నగరంలో కాలువల్లోనే ఉన్న మంచినీటి పైపులు

ఆస్పత్రులు కిటకిట

శ్రీకాకుళం నగరంలో సగానికిపైగా ప్రాంతాలు డయేరియా బారిన పడ్డాయి. దమ్మల వీధి, కుమ్మరి వీధి, మేదరవీధి, కాకి వీధి, గుడి వీధి, మంగువారి తోట, గోల్కొండ రేవు, మొండేటి వీధి, వాంబే కాలనీ, అరసవల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎల్‌బీఎస్ కాలనీల్లో అధికంగా కేసులు నమోదయ్యాయి. ఫలితంగా శ్రీకాకుళం రిమ్స్, పట్టణ ఆరోగ్య కేంద్రాలతో పాటు జెమ్స్, కిమ్స్, మెడికవర్, సిందూర, అప్సర ఆస్పత్రులు బాధితులతో కిటకిటలాడుతున్నాయి. కొందరు ఇంటి వద్దే చికిత్స తీసుకుంటున్నారు. వ్యాధి తీవ్రత దృష్ట్యా ఆరు యూపీహెచ్‌సీలు, జెమ్స్, కిమ్స్, మెడికవర్ ఆస్పత్రులతో పాటు శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రుల్లో అధికారులు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశారు. డయేరియా ప్రబలడానికి గల పూర్తి కారణాలను తెలుసుకునేందుకు విశాఖపట్నం, శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రి నుంచి నలుగురితో కూడిన వైద్య బృందం నమూనాలు సేకరిస్తోంది. నగరంలో డయేరియాతో ప్రజలు చనిపోతుంటే అధికార పార్టీ నాయకులు పత్తా లేకుండాపోవడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

ఆగని కల్తీ పాల మరణాలు

కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆరేళ్ల బాలుడి మృతి

ఆరుకు చేరిన మరణాలు

పెరుగుతున్న కేసులు.. ఆస్పత్రిలో చేరిన మరో మహిళ.. 21కి చేరిన బాధితుల సంఖ్య

చికిత్స పొందుతున్న 15 మందిలో ఏడుగురి పరిస్థితి విషమం..

వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్న వైద్యులు

సాక్షి, రాజమహేంద్రవరం/కంబాలచెరువు (రాజమహేంద్రవరం)/మహారాణిపేట (విశాఖ): తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాలకూట విష ప్రభావం రోజు రోజుకూ మరింతగా పెరుగుతోంది. తాజాగా స్వరూప్ నగర్‌కు చెందిన చిన్నారి డి.మనోహర్ (6) విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఆ బాలుడిని మూత్రపిండాల సమస్యతో తొలుత రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేశారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అక్కడి నుంచి ఆదివారం మధ్యాహ్నం విశాఖకు తరలించారు. పరీక్షించిన వైద్యులు మనోహర్ కిడ్నీ ఫెయిలైందని వెల్లడించారు. డయాలసిస్ చేశారు. కల్తీ పాలు తాగడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆ బాలుడి కుటుంబ సభ్యులకు చెప్పారు. అక్కడ చికిత్స పొందుతూ మనోహర్ మంగళవారం మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రస్తుతం అక్కడి మార్చురీలోనే ఉంచారు.

ఆస్పత్రిలో చేరిన మరో బాధితురాలు

ఇప్పటికే కల్తీ పాలు తాగి 19 మంది అస్వస్థతకు గురవగా.. మంగళవారం మరో కేసు నమోదైంది. రాజమహేంద్రవరం నగరానికి చెందిన రెడ్డి అనంతలక్ష్మి (55) మూత్రపిండాల వ్యాధితో డెల్టా ఆస్పత్రిలో చేరారు. ఆమెను తొలుత కిమ్స్ ఆస్పత్రిలో చేర్చేందుకు సర్వం సిద్ధం చేశారు. అయితే ఆ ఆస్పత్రిలో ఇప్పటికే ఇదే కేసు బాధితులు ఎక్కువ మంది ఉండటంతో డెల్టా ఆస్పత్రికి మార్చారు. ప్రస్తుతం ఆమెకు డయాలసిస్ చేస్తున్నారు. దీంతో బాధితుల సంఖ్య 21కి చేరింది. వీరిలో ఆరుగురు ఇప్పటికే మృతి చెందగా.. మిగిలిన 15 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. రెయిన్‌బో ఆస్పత్రిలో మూడేళ్లలోపు చిన్నారులు ముగ్గురు చికిత్స పొందుతున్నారు. వారికి రోజుకు రెండుసార్లు డయాలసిస్ చేస్తున్నారు. ఈ దృశ్యాలు చూపరులను కలచివేస్తున్నాయి.

హెల్త్ బులెటిన్ విడుదల

కల్తీ పాల ఘటనపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మంగళవారం నివేదిక విడుదల చేసింది. లాలాచెరువు పరిధిలోని చౌడేశ్వర నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాలకు చెందిన పలువురు వృద్ధులు అనూరియా, వాంతులు, పొత్తి కడుపు నొప్పి, తీవ్ర మూత్రపిండ వైఫల్యంతో ఆసుపత్రిలో చేరినట్టు గుర్తించారు. రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయిలు అధికంగా ఉండటంతో విషపూరిత ప్రభావం ఉన్నట్టు వైద్యులు నిర్ధారించారు. పాల వినియోగమే దీనికి ప్రధాన కారణమని తేలింది. నెఫ్రాలజిస్టులతో కూడిన 14 ఫీల్డ్ సర్వేలెన్స్ బృందాలు 679 ఇళ్లను సందర్శించి 957 కుటుంబాలను స్క్రీనింగ్ చేశాయి. 110 కుటుంబాల్లో 293 మందిని గుర్తించి 315 రక్త నమూనాలు సేకరించారు. వాటిలో 313 సాధారణంగా ఉండగా ఇద్దరిలో యూరియా, క్రియాటినిన్ స్థాయిలు పెరిగినట్లు వెల్లడైంది.

గణేష్‌ను కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

సెంట్రల్ జైలుకు పాల వ్యాపారి తరలింపు

కల్తీ పాల వ్యాపారి అడ్డాల గణేష్ అరెస్టుపై హైడ్రామా నడిచింది. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో గణేష్‌ను అరెస్టు చేసిన పోలీసులు జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. పోలీసుల అదుపులో ఉన్న అతడికి కడుపు నొప్పి రావడంతో మంగళవారం కిమ్స్ బొల్లినేని ఆస్పత్రిలో చేర్పించారు. మంగళవారం మధ్యాహ్నం అతడిని రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అతడు కోలుకోవడంతో కోర్టులో హాజరుపర్చగా.. మార్చి 10 వరకూ రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

వీడని కల్తీ గుట్టు

కల్తీ పాల గుట్టు ఇంకా వీడలేదు. కల్తీపై స్పష్టత రావాలంటే రక్తం, పాల నమూనాల నివేదికలు రావాల్సి ఉంది. ఇవి మంగళవారం వచ్చే అవకాశముందని అధికారులు వెల్లడించినా.. మరికొంత సమయం పట్టవచ్చని భావిస్తున్నారు. ల్యాబ్ రిపోర్టులు వస్తేగాని.. మరణాలు ఎలా సంభవించాయి.. పాలు పూర్తిస్థాయిలో కల్తీ జరిగాయా.. లేక వేరే ఏమైనా కలుషితం జరిగాయా అనే విషయం స్పష్టమవుతుంది. కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం అత్యుత్సాహంతో కూలెంట్ లీకేజీ సంభవించి 'ఇథలీన్ గ్లైకాల్' కలవడంతో పాల కల్తీ జరిగి ఈ మరణాలు సంభవించాయనే వాదన వినిపిస్తున్నారు. ల్యాబ్ రిపోర్టులు అందకుండానే దీనిపై ఎలా నిర్ధారిస్తున్నారనే ప్రశ్నలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా.. పాల వ్యాపారి అడ్డాల గణేష్ డెయిరీ వద్ద పాల కల్తీకి ఉపయోగించే అనుమానిత పౌడర్ ప్యాకెట్లు లభ్యమయ్యాయి. ఆ పౌడర్ ఏమిటనేదానిపై ల్యాబ్ నివేదికలు రావాల్సి ఉంది. అప్పుడే కల్తీ గుట్టు వీడుతుంది.

మెలమైన్ కూడా కలిసే అవకాశం

పాలల్లో ఇథలీన్ గ్లైకాల్‌తోపాటు యూరియా, మెలమైన్ కలిసే అవకాశం ఉందని ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ రవిరాజు, విశాఖపట్నం కేజీహెచ్‌కు చెందిన డాక్టర్ గుళ్లపల్లి ప్రసాద్, డాక్టర్ సుధాకర్ వెంచురి, పి.శశాంక పాకలపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్తీ పాల కేసులను వీరే సమన్వయం చేస్తున్నారు. బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాలకు పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ల్యాబ్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నామని, ఫలితాలు 2 నుంచి 4 రోజుల్లో వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

63 సార్లు డయాలసిస్ చేసినా..

రాజమహేంద్రవరంలోని స్వరూప్ నగర్‌కు చెందిన ఆరేళ్ల బాలుడు డి.మనోహర్‌కు కేజీహెచ్‌లో ఆరు రోజుల్లో ఏకంగా 63 సార్లు డయాలసిస్ చేయాల్సి వచ్చింది. అయినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో ఆ బాలుడు మంగళవారం ప్రాణం వదిలాడు. ఈ నెల 18న అతడిని కేజీహెచ్‌కు తీసుకొచ్చారు. అతడికి పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో వైద్యులు కిడ్నీ సమస్య ఉందని వైద్యులు గుర్తించి, అప్పుడే వైద్యం ప్రారంభించారు. చివరకు కిడ్నీ ఫెయిల్యూర్ కారణంగా బాలుడు మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.

అసలు ఊహించలేదు

కల్తీ పాలు తాగటం వల్లే మా అబ్బాయి చనిపోయాడు. మూడేళ్లుగా గణేష్ వద్దే పాలు తీసుకుంటున్నాం. ఇంట్లో మా బాబు ఒక్కడే పాలు తాగుతున్నాడు. మహా శివరాత్రి నుంచి మా అబ్బాయికి ఆరోగ్యం బాగోలేదు. ఆ రోజు నుంచే యూరిన్ ఆగిపోయింది. రాజమండ్రి ఆస్పత్రి నుంచి కాకినాడ పంపారు. అక్కడి నుంచి 18న వైజాగ్ తీసుకొచ్చాం. మంగళవారం మధ్యాహ్నం చనిపోయాడని తెలిపారు. మనోహర్‌ను నమ్ముకునే బతుకుతున్నాం. ఇలా జరుగుతుందని ఊహించలేదు. – **అర్చన, బాలుడి తల్లి, రాజమహేంద్రవరం**

రెండింటి వల్ల కిడ్నీ పాడవుతుంది

పాలు కల్తీ ఎలా జరిగాయనేది ల్యాబ్ రిపోర్టులు వస్తేనే కానీ చెప్పలేం. ఫ్రిజ్ నుంచి ఇథలీన్ గ్లైకాల్ లీకై పాలలో కలిసినా కిడ్నీ సమస్యలు వస్తాయి. అలా కాకుండా పాలలో యూరియా వంటి రసాయనాలు కలిపినా కిడ్నీ ఫెయిలయ్యే అవకాశం ఉంటుంది. గణేష్ వద్ద పాలు తీసుకున్న వారంతా కిడ్నీ పనితీరును నిర్ధారించే క్రియాటినిన్ పరీక్షలు తప్పక చేయించుకోండి. తేడా వస్తే ఆలస్యం చేయకుండా వెంటనే చికిత్సలు పొందండి.

– **డాక్టర్ శశాంక్, నెఫ్రాలజిస్ట్, రాజమహేంద్రవరం**

బాధ్యులపై చర్యలేవీ?

మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం

సాక్షి, అమరావతి: చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో జనం చచ్చిపోతున్నారని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా చూస్తూ కూర్చుందని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ప్రజలు చనిపోవడానికి ప్రభుత్వ అవినీతి, పర్యవేక్షణ లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. 'ఓ వ్యక్తిపై చర్య తీసుకుని చేతులు దులుపుకుంటారా.. బాధ్యులైన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. కొన్ని నెలలుగానో, అంతకు ముందు నుంచో కల్తీ జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు. జనం చచ్చిపోతుంటే పట్టించుకోకుండా, ప్రశ్నించే వారిపై మాత్రం కక్ష సాధింపు చర్యలపై మాత్రమే ఈ ప్రభుత్వం దృష్టి సారించింది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి భారీగా పెరిగిపోయిందని, ఇదేంటని ఎవరినైనా అడిగితే పెదబాబు, చినబాబులకు ముడుపులు ఇస్తున్నామని చెబుతున్నారని చెప్పారు. 'దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఏవో తప్పులు జరిగినట్లు సభలో మాట్లాడుతున్నారు. అలా మాట్లాడటం సరికాదు. తన తండ్రిని ప్రత్యర్థులు పొట్టన పెట్టుకున్నా, ఆ బాధను దిగమింగుకుని వైఎస్సార్ పరిపాలన చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల సమయంలో ప్రధాని పర్యటనలను పట్టించుకోలేదని మాట్లాడుతున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ప్రధాని పర్యటనలను చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే కదా.. మహిళలు ఉన్నారని కూడా చూడకుండా సత్యదూరమైన మాటలను సభలో మాట్లాడుతున్నారు. సోము వీర్రాజుకు వయసొచ్చిందే గానీ దానికి తగ్గట్టు మాట్లాడటం లేదు. మేం ఏం అడిగినా ప్రభుత్వం బాధ్యతగా సమాధానం చెప్పడం లేదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఘోరంగా క్షీణించాయి. దానికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చేశాం. సభలో ఏ అంశంపై అయినా చర్చించడానికి ఎంత సమయం అయినా ఎన్ని గంటలైనా మేం సిద్ధంగా ఉన్నాం' అని తెలిపారు.

ఈ ప్రభుత్వమే కల్తీ

పాలు, నీళ్లు, ఆహారం, మద్యం సహా అన్నీ కల్తీయే

- 20 నెలల పాలనలో 36 కల్తీ ఘటనలు
- 900 మందికి పైగా బాధితులు
- 40 మంది చిన్నారుల మృతి
- సర్కారు నిర్లక్ష్యంపై వైఎస్సార్‌సీపీ నేతల ఆగ్రహం
- కల్తీ పాల బాధితులకు పరామర్శ

సాక్షి, రాజమహేంద్రవరం:టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కల్తీ సర్వసాధారణంగా మారిందని, ఈ ప్రభుత్వమే కల్తీదని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. పాలు, నీళ్లు, ఆహారం, మద్యం.. ఇలా అన్నింటా కల్తీ విలయ తాండవం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరంలోని వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న కల్తీ పాల బాధితులను మంగళవారం వారు పరామర్శించారు. అనంతరం కిమ్స్ బొల్లినేని ఆస్పత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూ.. పాలనపై సీఎం చంద్రబాబు పట్టు కోల్పోయారన్నారు. 20 నెలల పాలనలో మొత్తం 36 కల్తీ ఘటనలు జరిగితే.. 900 మందికి పైగా ఆస్పత్రి పాలయ్యారని, 40 మంది చిన్నారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి సంపాదనపై దృష్టిపెట్టిన చంద్రబాబు పాలనను పూర్తిగా గాలికొదిలేశారని, ఫలితంగానే కల్తీలతో నేరగాళ్లు రెచ్చిపోతున్నారని అన్నారు. మాజీ మంత్రులు విడదల రజిని, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, సీదిరి అప్పలరాజు, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, పార్టీ నేత డాక్టర్ గూడూరు శ్రీనివాస్ ఏమన్నారంటే..

20 నెలల్లో 36 ఘటనలు

'కల్తీ పాల వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోంది. 2024 జూలైలో తొలిసారి శ్రీకాకుళం కేజీబీవీ హాస్టల్‌లో డయేరియా ప్రబలినప్పుడే ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి ఉంటే ఇన్ని దారుణాలు జరిగేవి కావు. 20 నెలల్లో 36 ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యానికి పేదలే బలైపోతున్నారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో సింథటిక్ మిల్క్ తయారీ యూనిట్ వెలుగులోకి వచ్చినా కనీసం పట్టించుకోలేదు. కల్తీ పాల ఘటనను డైవర్ట్ చేసి, ప్రభుత్వ వైఫల్యాలను పక్కదారి పట్టించడానికి ఎల్లో మీడియా రంగంలోకి దిగింది. ఇష్యూను డైవర్ట్ చేసేందుకు కూలెంట్ లీకేజీ అయిందంటూ కథనాలు అల్లుతోంది. రక్తం, పాల నివేదికలు రాక ముందే ఇలా ఎలా ప్రకటిస్తారు? మీరేమైనా సీసీ కెమెరాలో చూశారా? రాష్ట్రంలో 200 లక్షల లీటర్ల పాలు అనధికారంగా సరఫరా అవుతున్నాయి. వైఎస్సార్‌సీపీ హయాంలో మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ యాక్ట్ తీసుకొచ్చారు. కానీ, ఆ నిబంధనలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడం లేదు. కూటమి ప్రభుత్వం కల్తీ మాటలతో అధికారంలోకి వచ్చింది. అందుకే పాలు, తిండి, నీరు, ఆఖరికి కల్తీ మద్యం.. ఇలా ప్రతిదాన్నీ కల్తీ చేస్తూ దోపిడీ చేసేవారి ఆగడాలు ఎక్కువైపోయాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా డయేరియాతో 900 మంది ఆస్పత్రుల్లో చేరారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే ఎంతోమంది విద్యార్థులు చనిపోయారు. కల్తీ పాలతో అస్వస్థతకు గురైన బాధితులు రాజమహేంద్రవరం, కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రులకు వెళితే వైద్యం నిరాకరిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు రూ.లక్షల ఫీజులతో దోపిడీ చేస్తున్నాయి. రితిక్ అనే బాలుడిని కాపాడుకునేందుకు తల్లిదండ్రులు ఆస్పత్రిలో రూ.8.50 లక్షల బిల్లు కట్టాల్సి వచ్చింది. ఫిబ్రవరి 16 నుంచి కల్తీ పాల దారుణాలు వెలుగు చూసినా స్పందించాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది. బాధితులకు ఏకంగా డయాలసిస్ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందంటే పరిస్థితి ఘోరంగా ఉందని అర్థమవుతోంది. రాజమహేంద్రవరం చరిత్రలో ఎప్పుడూ జరగని ఘోరం ఇది. ఏమవుతుందో తెలుసుకునే లోపే ఐదుగురు చనిపోయారు. ఎంతోమంది వెంటిలేటర్ల మీద చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం అందించాలి. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా నిందితులను కఠినంగా శిక్షించాలి. బాధితులందరికీ ఉచితంగా వైద్యం అందించాలి. ఇప్పటికే ఆస్పత్రులు తీసుకున్న ఫీజులు వెనక్కివ్వాలి' అని వైఎస్సార్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు.

ఆస్పత్రిలో కల్తీ పాల బాధితులను పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

Tenth Class Biology Model Paper

BIOLOGICAL SCIENCE

Time : 2 Hours **Max. Marks : 50**

Instructions:

1. Question paper consists of 4 Sections and 17 Questions.
2. Internal choice is available only for Q.No.12 and all questions in Section - IV.
3. 15 minutes are allotted to read the question paper.
4. All answers should be written in the answer booklet only.
5. Answers should be written neatly and legibly.

SECTION-I

Note: 1) Answer all the Questions.
2) Each question carries 1 mark.

(6×1 = 6 M)

1. Expand DNA.

2. Identify the part 'A' labelled in the diagram.



3. Example for bacterial STD.

4. The gap between two neurons is called.

5. Slogan on female foeticide.

6. Which of the following is not a bisexual flower?
a) Mustard b) Hibiscus
c) Bottle gourd
d) Beans

SECTION-II

Note: 1. Each question carry two marks.
2. Answer all the questions

(4 × 2 = 8 M)

7. What will happen if these are no decomposers in an ecosystem.

8. Study the table:

S. No	Digestive Gland	Enzyme	Acts on
1	Salivary glands	Salivary amylase	Carbohydrates
2	Gastric glands	Pepsin	Proteins
3	Liver	No enzymes (Bile)	Fats
4	Pancreas	Trypsin	Proteins/Fats

a) Name the digestive gland secretion, that has no enzymes.
b) Which enzyme acts on proteins?

9. Write the precautions to limit ozone depletion?

10. Write the function of the following hormones?
a) Insulin.
b) Adrenalin.

SECTION-III

Note: 1) Answer all the Questions.
2) Each question carries 4 marks.
3) There is an internal choice in only the question number 12.

(5 × 4 = 20 M)

11. How are the alveoli designed to maximize the exchange of gases.

12. a) Draw and label the structural and functional unit of nervous system (Neuron).
OR
b) Draw the neat labelled diagram of fertilization in a flower.

13. Suggest any environmentally friendly practices to reduce plastic waste.

14. How do plants respond to stimuli. Justify the statement with suitable example

15. Write any 4 slogans on waste management?

SECTION-IV

Note: 1) Each question carries 8 marks.
2) Internal choice for question 16 & 17

(2 × 8 = 16 M)

16. a) Demonstration that exhaled air contains more CO_2 than inhaled air using lime water experiment
OR
b) Observation of spores in bread mould (Rhizopus) using moist bread experiment.

17. a) Dihybrid Cross - Phenotypic ratio in F_2 generation: 9:3:3:1 (Include checker board).
OR
b) Write the differences between Stimulus and Response (tabular form).

ANSWERS

SECTION- I

1. Deoxyribo Nucleic Acid.
2. Bud.
3. Syphilis / Gonorrhoea.
4. Synapse.
5. No girl, No World - Protect the girl child!
6. c) Bottle gourd

SECTION - II

7. If there are no decomposers in an ecosystem, dead plants and animals would accumulate everywhere.

8. a) Secretion with no enzymes - bile
b) Enzyme acting on proteins - Pepsin / Trypsin

9. Precautions to limit ozone depletion:
» Reduce CFC usage.
» Support renewable energy.
» Use eco-friendly products.
» Minimize vehicle usage.

10. Hormones:
a) Insulin - Regulates blood sugar and converts glucose into glycogen.
b) Adrenalin - Increases heartbeat, respiration rate and prepares body for emergencies.

SECTION - III

11. 1. Alveoli are numerous, thin-walled, balloon-like structures with rich blood supply for efficient gas exchange.
2. Alveoli in the lungs are numerous and only one cell thick.
3. The balloon like structure of alveoli increase their surface area.
4. The walls of alveoli are richly supplied with a network of blood vessels which help to maximise the exchange of gases.
5. Ultra- thin and unilayered membrane surrounding the alveoli enables the efficient gaseous exchange

12. A) structural and functional unit of nervous system Neuron



B) process of fertilization in a flower



13. Avoid single-use plastics such as plastic bags, straws, cups, and plates; use reusable cloth bags and steel bottles instead.
Follow the 3R principle - Reduce, Reuse, Recycle to minimize plastic consumption and properly recycle plastic materials.
Choose eco-friendly alternatives like paper, glass, metal, or biodegradable products instead of plastic items.
Segregate waste at source by separating biodegradable and non-biodegradable waste to ensure proper recycling and waste management

14. Mimosa pudica (touch me not plant) leaves have pad like swellings at the base called pulvini. Here cells contain lot of water and large intercellular spaces. Due to water pressure, pulvini hold the leaf erect. Touch me not plant shows nastic movement by touch. This is called thigmonasty. When we touch the

Continued on next page..

leaves, an electrical impulse is generated. This impulse acts on plant hormones. Because of this hormone water in the pulvini cells which are closer to the leaf vein migrate to other side of the cells. Then pulvini loss its firmness hence, leaves become fold.
After 20 to 30 minutes water comes back pulvini get firm and leaves become erect. This shows plants responding to a certain stimulus.

15. Slogans on waste management:
» Clean is cool - don't act a fool.
» Green minds - clean schools.
» Recycle today for a better tomorrow.
» Clean today for a greener tomorrow.

SECTION - IV

16. A) demonstrate that the amount of carbon dioxide is more in the air that we breathe out than we breathe in.
a) Aim: To prove that exhaled air contains more carbon dioxide than atmospheric air
b) Materials required: Test tubes, Lime water, Pichkari
c) Procedure: Take some freshly prepared lime water in a test tube. Blow air through this lime water.
Use a syringe or pichkari to pass air through some fresh lime water taken in another test tube.
d) Observation: If we blow air into the lime water it immediately turns into Milky White. Blowing through Pichkari will take much time to turn the lime water milky
e) Result: Exhaled air contains more carbon dioxide (4.4%) than atmospheric air(0.4%)



B) How do you observe bread mould at your school?
Aim:To observe bread mould or Rhizopus
Materials required: Bread slice, microscope, slide, magnifying glass, water, toothpick
Procedure:
» Wet a slice of bread, and keep it in a cool, moist and dark place.
» Observe the surface of the slice with a magnifying glass. Record your observations for a week.
» By using toothpick scrape the material developed on the bread slice and put it on a slide containing a drop of water on it.
» Observe it under a microscope
Observation
» A layer of white mass is seen on the slice. It is a mould called Rhizopus.
» Area of white mass with black colour balls increases on subsequent days.
Result
» The thread like structures that developed on the bread are the Hyphae of the bread mould.
» The ball like structures is called sporangium which contains spores



17. A)
dihybrid cross with the help of a checker board.
Dihybrid cross: A cross between two pairs of contrasting characters is called Dihybrid cross.
E.g.: Shape (Round and wrinkled) and colour (Yellow and Green) of seeds.
i. Mendel performed dihybrid cross considering shape and colour of seeds.
ii. He crossed a pea plant having round seeds and green colour with a plant having wrinkled seeds and yellow colour.
iii. In F_1 generation, he observed all plants with round seeds and yellow seed coats.
iv. When they are self- pollinated in F_2 generation, he got 9 round yellow, 3 round green,3Wrinkled yellow and 1 Wrinkled green i.e., 9:3:3:1.



The phenotypic Ratio of F_2 generation is 9:3:3:1
9 are Round and yellow RR YY, RR Yy, Rr YY, RrYy, RRYy, RrYY, Rr Yy, RrYy, Rr Hy
3 are Round and Green RRyy, Rr yy, Rryy
3 are Wrinkled and Yellow rrYY, rrYy, rrYy
1 is Wrinkled and green rryy
From the above example it can be concluded that the factors for each character remains seperate and maintain it's identity and are inherited to the offspring

B)

Stimulus	Response
1. Stimulus is the change detected in the internal or external/internal environment of the organism.	1. Response is an organism's reaction to an internal or external stimulus.
2. Received by the sense organs.	2. Shown by effector organs.
3. Afferent or sensory nerves in animals carry the signal for a stimulus.	3. The signal for response is carried by efferent or motor nerves.
4. Signals are carried to the Nervous system.	4. Signals are carried from the nervous system.
5. Shows effect on the organism.	5. Saves an organism.
6. Sensing a hot object is an example.	6. Drawing the hand back is an example.
7. Leads to the afferent passage of signals.	7. Causes by the efferent passage of nerve signals.
8. Stimulus causes a response.	8. Response is caused by the stimulus

P. Neelakantaiah
ZPHS Karakambadi,
Tirupati Dist.

Daily Quiz

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. Which process is responsible for the release of energy from food in cells?
A) Photosynthesis B) Respiration
C) Transpiration D) Digestion

2. Which part of the brain controls balance and coordination?
A) Cerebrum B) Medulla
C) Cerebellum D) Spinal cord

3. Which blood cells are responsible for clotting?
A) Red blood cells B) White blood cells
C) Platelets D) Plasma

4. What is the role of stomata in plants?
A) Absorb water
B) Exchange gases
C) Transport food
D) Store nutrients

5. Which of the following is a hereditary trait?
A) Learning a language
B) Muscle strength
C) Eye colour
D) Body weight

బ్రిటిష్ అకాడెమీ అవార్డు గెలుచుకున్న తొలి భారతీయ చిత్రం 'బూంగ్' తెర వెనుక కథ మానవత్వాన్ని చాటుతోంది.
ఈ సినిమా దర్శకురాలు లక్ష్మీ ప్రియాదేవి మణిపూర్‌లో మెయితి తెగకు చెందినామె.
ముఖ్యపాత్ర పోషించిన బాలనటుడు గుగున్ కుకీ తెగకు చెందినవాడు.
అయితే సినిమాలో అతను మెయితీ తెగకు చెందిన పిల్లాడిగా నటించాడు.
సినిమా షూట్ ముగిశాక మొదలైన మణిపూర్ అల్లర్లలో మెయితీల దాడి నుంచి గుగున్ కుటుంబాన్ని లక్ష్మీ ప్రియాదేవి కాపాడింది.
ఢిల్లీకి వలస వచ్చిన గుగున్ ప్రస్తుతం ఆరవ తరగతి పరీక్షలకు కూచుంటున్నాడు.
2023కు ముందు మతం, జాతీ తేడా లేకుండా ఉన్న తాము ఇప్పుడెందుకు ఇలా ఉన్నామని ప్రశ్నిస్తున్నారు వారు.

• న్యూస్‌మేకర్

'బూంగ్'లో ఓ దృశ్యం

బాలనటుడు గుగున్

జాతీ మతం కంటే మనిషి ముఖ్యం

మణిపురి భాషలో తీసిన 'బూంగ్' సినిమా ట్రైలర్‌ను చూసినా అది మనల్ని ఆకట్టుకుంటుంది. అందులో కనిపించే తల్లీకొడుకులు మనకు ఏదో లోతైన కథ చెప్తున్నారనిపిస్తుంది. ఆ సినిమాలో తండ్రి ఆ కుటుంబాన్ని విడిచిపెట్టి వెళ్లి ఉంటాడు. స్కూల్ చదువులో ఉన్న కుమారుడు తండ్రి కోసం బయల్దేరడమే 'బూంగ్' సినిమా. మణిపురి దర్శకురాలు లక్ష్మీ ప్రియాదేవి దర్శకత్వం వహించిన ఈ సినిమా 'బ్రిటిష్ అకాడెమీ' అవార్డ్స్‌లో మొదటిసారి మన దేశానికి అవార్డు సంపాదించిపెట్టింది. ఇది రికార్డు.

ఈ కథ ఇక్కడ ముగిసినా ఈ సినిమా వెనుక ఉన్న కథ మాత్రం మనసుల్ని కదిలించేలా ఉంది.

మెయితీ-కుకీ

మణిపూర్‌లో రెండు బలమైన జాతులు ఉన్నాయి. మెయితీ- కుకీ. ఇంఫాల్ లోయలో మెయితీలది పై చేయి అయితే కొండ ప్రాంతాలలో కుకీలది పై చేయి. లక్ష్మీ ప్రియాదేవి తీసిన 'బూంగ్' సినిమాలో కథ మెయితీ కుటుంబానిది. అయితే అందుకు కావలసిన బాల నటుడు కుకీ కుటుంబం నుంచి దొరికాడు. అతని పేరే గుగున్ కిప్జెన్. 2023లో షూటింగ్ జరుగుతున్నప్పుడు కిప్జెన్‌కు 11 ఏళ్లు. సినిమా షూటింగ్ ముగిశాక మే 3, 2023న హటాత్తుగా మణిపూర్‌లో అల్లర్లు మొదలయ్యాయి. మెయితీలు పైచేయిగా ఉండే ఇంఫాల్‌లో కుకీల మీద దాడులు జరుగుతున్నాయి. అప్పుడు కిప్జెన్ కుటుంబం ఇంఫాల్‌లోని కానన్ వెంగ్ అనే ప్రాంతంలో

దర్శకురాలు లక్ష్మీ ప్రియాదేవి

ఉంది. మే4న మెయితీలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఆ సమయంలో స్వయంగా మెయితీ తెగకు చెందిన లక్ష్మీ ప్రియాదేవి రంగంలో దిగి కిప్జెన్ కుటుంబాన్ని ఆ ప్రాంతం నుంచి దాటించింది. కిప్జెన్ కుటుంబం పొట్ట చేత్తో పట్టుకుని అస్సాం రైఫిల్స్ శిబిరానికి చేరి తల దాచుకుంది. అక్కడ కొన్నాళ్లు ఉన్నాక కుకీలు ఎక్కువ ఉండే కాంగ్‌పోక్పి జిల్లాకు తరలి వెళ్లింది. ఇంఫాల్‌లో ఉన్న సొంత ఇంటిని కిప్జెన్ వదిలి పెట్టేశాడు. అతని స్కూల్‌లో అతను తిరిగి చదవలేడు. ఏ మెయితీ పిల్లాడి పాత్ర తాను పోషించాడు ఆ మెయితీల వల్లే కష్టాల్లోకి వెళ్లిపోయాడు. ఇతనిలాగే కుకీల వల్ల మెయితీ కుటుంబాలు, పిల్లలు అవస్థ పడ్డాయి. ఇరు వర్గాల ఘర్షణల్లో పై పై లెక్కల ప్రకారం 260 మంది చనిపోతే 50 వేల మంది నిరాశ్రయులు అయ్యారు.

ఢిల్లీకి చేరి...

కొండ ప్రాంతానికి చేరినా కిప్జెన్ కుటుంబం సురక్షితంగా లేదు. అల్లర్లు కొనసాగుతూనే వచ్చాయి. దాంతో కిప్జెన్ చదువు కోసం కుటుంబం ఢిల్లీకి వలస వెళ్లాలనుకుంది. అదీ అంత సులభంగా జరగలేదు. మిలటరీ కాన్వాయ్‌లో ఒక బస్సులో కొన్ని కుటుంబాలతో పాటు ప్రాణాలు అరచేత పెట్టుకుని ఢిల్లీకి చేరారు. 2025 జనవరి నుంచి కిప్జెన్ కుటుంబం ఢిల్లీలోనే ఉంది. మణిపూర్‌లో అల్లర్లు పూర్తిగా తగ్గితే తప్ప వెనక్కు వెళ్లమని చెబుతోంది. కొత్త వాతావరణంలో కిప్జెన్ బడి బాట పట్టాడు. ప్రస్తుతం 6వ తరగతి పరీక్షకు కూచుంటున్నాడు. అతడు నటించిన సినిమా దేశ దేశాల్లో ఎంతో పేరు సంపాదిస్తున్నా ఆ సంతోషం అంతా అనుభవించలేకపోతున్నాడు. వలస జీవితం ఎంత దుర్భరమో అనుభవించినవారికే తెలుసు.

దివ్యశక్తి ప్రతిఒక్కరిలో...

బ్రిటిష్ అకాడెమీ అవార్డు పొందాక లక్ష్మీ ప్రియా దేవి తన ఉపన్యాసం ఇలా చేసింది– 'మేమంతా ఎంతో బాగుండేవాళ్లం. ఆ మునుపటి శాంతి మణిపూర్‌కి తిరిగి రావాలి. చెదిరిపోయిన పిల్లలంతా తిరిగి తమ గూళ్లకు చేరుకుని ఆనందంగా గడపాలి. ఎన్ని ఘర్షణలు జరిగినా మనిషిలో క్షమ అనే దివ్యశక్తి మనిషికి మాత్రమే సొంతం. ఆ క్షమతో మానవత్వాన్ని నిలబెట్టాలి' అందామె.

దేశంలో అందరికీ గౌరవంగా, సమానంగా బతికే హక్కు ఉంది. ఎవరికంటే ఎవరూ ఎక్కువ కాదు... తక్కువ కాదు. దాడులు, ప్రతి దాడులు, ద్వేషాలు పిల్లల భవిష్యత్తుకు ఎంతమాత్రం మంచివి కావు. మానవత్వమే మనిషి ప్రథమ గుణం కావాలి... ఇదే ఇప్పుడు 'బూంగ్' సినిమా విజేతలు లోకానికి ఇస్తున్న సందేశం.

• ఆహా

జ్ఞాపకాల పల్లకీలో ఊరేగారు!

పదిహేను సంవత్సరాల క్రితం...

కాలేజీ ఫంక్షన్‌లో 'యూ ఆర్ మై సోనియా' పాటకు అద్భుతంగా డ్యాన్స్ చేశారు యశ్, గరీమా.

తాజా విషయానికి వస్తే... స్నేహితులు కాస్తా వధూవరులు అయ్యారు.

హైలెట్ ఏమిటంటే ఆనాటి డ్యాన్స్ వీడియోను పెళ్లివేడుకలో ప్రదర్శించడం. పెళ్లికి వచ్చిన అతిథులు మాత్రమే కాదు నెట్‌వాసులు కూడా 'బ్రహ్మాండమైన ఐడియా' అంటున్నారు.

'ఎన్నో జ్ఞాపకాలను మోసుకొచ్చి మనసును ఉల్లాసపరిచిన వీడియో ఇది' అని ఇన్‌స్టాగ్రామ్‌లో రాసింది గరీమ. ''కాలేజీ డ్యాన్స్‌ను రీక్రియేట్ చేయాలనే ఐడియా అనుకోకుండా వచ్చింది. ఇంత స్పందన వస్తుందనుకోలేదు' అన్నాడు యశ్. 'చిన్ననాటి స్నేహితులు, కాలేజీ రోజుల నాటి స్నేహితులు పెళ్లి చేసుకుంటే వారి పాత వీడియోలు, ఫొటోలను పెళ్లి వేడుకలో ప్రదర్శిస్తే చాలా అద్భుతంగా ఉంటుంది' అని సూచించాడు ఒక నెటిజనుడు.

పెళ్లివేడుకలో మరో హైలైట్ ఏమిటంటే 'యూ ఆర్ మై సోనియా' పాటకు వధూవరులు స్టేజీపై డ్యాన్స్ చేశారు.

'అప్పటికి ఇప్పటికీ పెద్ద తేడా లేదు!' అంటారా?

ప్రేమకు ఉన్న పవర్ అదే కదా!

• పేరెంటింగ్

ఇదిగో వచ్చేసింది... ఇ-మ్యాజిక్ బాక్స్

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) పిల్లల కోసం ఏఐ-ఆధారిత ఇ-మ్యాజిక్ బాక్స్ అనే డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించింది. మూడు నుండి ఎనిమిది సంవత్సరాల వయస్సు పిల్లలు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను దృష్టిలో పెట్టుకొని ఈ యాప్‌ను రూపొందించారు. నేర్చుకునే ప్రక్రియను సులభతరం చేసే ప్రక్రియ ఇది.

పిల్లల సృజనాత్మకతను పెంపొందించే, ఇంట్లో, పాఠశాలలో మెరుగైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంగా రూపొందించిన ఈ యాప్ 24 గంటలూ ప్రశ్నలకు సమాధానం ఇచ్చే మూడు ఏఐ బాట్‌లను ఏకీకృతం చేసింది.

ఇ-మ్యాజిక్ బాక్స్ విద్యా కంటెంట్‌తో పాటు ఇంటరాక్టివ్ ఏఐ బాట్‌లను కలిగి ఉంటుంది. యూజర్‌లు టైప్ చేసి తక్షణం జవాబులు తెలుసుకోవచ్చు. యాప్‌లో ఉన్న మూడు వేర్వేరు ఏఐ చాట్‌బాట్‌ల విషయానికి వస్తే... పిల్లల కోసం ఆసక్తికరమైన కథలు, సృజనాత్మకమైన కంటెంట్‌ను రూపొందిస్తుంది. ఊహా, ఆలోచనా సామర్థ్యాలను పెంచుతుంది.

తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేస్తూ, పిల్లల పెంపకానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానం ఇస్తుంది. 'టీచర్ తారా' ఉపాధ్యాయులకు తరగతి గదిలో కొత్త బోధనా పద్ధతులను పరిచయం చేస్తుంది.

ఇ-మ్యాజిక్ బాక్స్ మొబైల్ యాప్‌తో పాటు వాట్సాప్, టెలిగ్రామ్‌లలో అందుబాటులో ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ లేని వారు టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా స్టోరీ ఆఫ్ ది డే. సాంగ్ ఆఫ్ ది డే... మొదలైన ఫీచర్‌ల గురించి తెలుసుకోవచ్చు.

ఐరన్ లేడీ అవుదాం

భారతదేశంలో చాపకింది నీరులా ముంచుకొస్తున్న అతిపెద్ద ఆరోగ్య సమస్య రక్తహీనత. ముఖ్యంగా ప్రతి నలుగురు మహిళల్లో ముగ్గురు ఐరన్ లోపంతో ఉన్నారనే గణాంకాలు దేశంలో అనీమియా తీవ్రతను రుజువు చేస్తున్నాయి. ఇది నివారించదగినది, చికిత్స చేయదగినది అయినప్పటికీ విద్య, ఆదాయం, ప్రాంతం అనే వాటితో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారు అనీమియాతో పోరాడవలసి రావడం దురదృష్టకరం.

70%

దేశవ్యాప్తంగా 70% మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు.

15-49 ఏళ్ల మధ్య వయస్సు గల మహిళల్లో 68.4% మంది రక్తహీనతతో బాధపడుతున్నారు.

67.1%

దేశంలోని 67.1% మంది చిన్న పిల్లలు రక్తహీనతతో పోరాడుతున్నారు. కౌమారదశలో ఉన్న అంటే 5-19 ఏళ్లు వయసులో ఉన్న బాలికల్లో 59.1% మంది రక్తహీనత బారిన పడ్డారు.

- గ్రామీణ మహిళల్లో రక్తహీనత 70.4% ఉండగా, పట్టణ మహిళల్లో 64.7% గా ఉంది.
- 50% పైగా గర్భిణులు రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్నారు.
- గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత 80% (అత్యధికంగా) ఉంది.
- ప్రతి నలుగురు భారతీయ మహిళల్లో ముగ్గురు అంటే 75% మంది తక్కువ ఐరన్ ఉన్న ఆహారాన్ని తీసుకుంటున్నారు.
- రక్తహీనత 20 శాతం మంది ప్రసూతి మరణాలకు కారణమవుతోంది.
- అనీమియా అధికంగా ఉన్న రాష్ట్రాల్లో జార్ఖండ్ 65.2%, హర్యానా 62.7%, పశ్చిమ బెంగాల్ 62.5% ఉన్నాయి. రక్తహీనత తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో కేరళ ప్రథమ స్థానంలో ఉంది.

ప్రపంచవ్యాప్త గణాంకాలు

- ప్రపంచవ్యాప్తంగా రక్తహీనత ఒక పెను సవాలుగా మారింది. 15-49 ఏళ్ల మధ్య వయసున్న 500 మిలియన్ల మంది మహిళలు దీని బారిన పడ్డారు.
- 5 ఏళ్లలోపు పిల్లల్లో 269 మిలియన్ల మంది రక్తహీనతతో బాధపడుతున్నారు.
- గర్భిణులలో సుమారు 37% మంది దీని ప్రభావానికి గురవుతున్నారు.

ఏమిటీ సమస్య?

రక్తహీనత అంటే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గడం. దీనివల్ల శరీరానికి ఆక్సిజన్ సరఫరా తగ్గి నీరసం, అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వస్తాయి. పిల్లల్లో ఇది మెదడు ఎదుగుదలను దెబ్బ తీస్తే, గర్భిణులలో అకాల ప్రసవం, శిశు మరణాలకు దారితీసే ప్రమాదం ఉంది.

రక్తహీనతతో ప్రభావితమవుతున్నవారు

- 5 ఏళ్లలోపు పిల్లల్లో, ముఖ్యంగా 2 ఏళ్లలోపు ఉన్న చిన్నారుల్లో ఇది చాలా ఎక్కువగా ఉంది.
- కౌమార బాలికలు, మహిళలు నెలసరి కారణంగా ఎక్కువగా ప్రభావితమవుతున్నారు.
- గర్భిణులు, బాలింతలకు ఐరన్ అవసరాలు ఎక్కువగా ఉంటాయి.

ఆహారమే ఔషధం

- ఐరన్ అధికంగా ఉండే ఆహారం పాలకూర, తోటకూర, బెల్లం, వేరుశనగలు, మాంసం వంటివి తీసుకోవాలి
- ఐరన్ గ్రహించడానికి శరీరానికి ఫోలేట్, విటమిన్ బి 12, విటమిన్ ఏ కూడా చాలా అవసరం.
- అన్ని రకాల పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి.
- వైద్యుల సూచనతో ఐరన్ టాబ్లెట్లు, సిరప్‌లు వాడవచ్చు.

రక్తహీనత అనేది కేవలం ఒక పోషకాహార లోపం మాత్రమే కాదు, అది ఒక దేశ భవిష్యత్తు ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అంశం. దీని నివారణకు ప్రభుత్వ కృషి, ప్రజల అవగాహన అవసరం.

• లీగల్

టెర్రస్.. కామన్ ఏరియానే! అందరికీ హక్కు ఉంటుంది!

ఐదు సంవత్సరాల క్రితం మేము ఒక అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొన్నాము. మొత్తం తొమ్మిది ఫ్లాట్లు ఉంటాయి. నాలుగు అంతస్తులు, 8 ఫ్లాట్లు + పెంట్ హౌస్. భూమి యజమాని బిల్డర్‌తో ఒప్పందం చేసుకొని రెండు ఫ్లాట్లు – పెంట్‌హౌస్‌ని తనకోసం కేటాయించుకున్నారు. మేడ పైకి మాకు ఎవరికీ ప్రవేశం లేకపోయినప్పటికీ, కొంతమంది సోలార్ ప్యానల్స్, డిష్ టీవీ యాంటినాలు, ఇంటర్నెట్ కేబుల్ బాక్స్ వగైరా ఉండటం వల్ల అవసరమైనప్పుడు మేడ పైకి రావడానికి అనుమతి ఇస్తుంటారు. ఇప్పుడు కొన్ని ఫ్లాట్ ఓనర్లతో విభేదాలు రావడంతో సోలార్ ప్యానల్ తో సహా సామాగ్రి అంతా తీసేయమంటున్నారు. అదేమని అడిగితే పెంట్‌హౌస్‌తో పాటు ఐదవ అంతస్తు మొత్తం అతనిదే అని, అలాగే డెవలప్‌మెంట్ అగ్రిమెంట్‌లో కూడా రాసి ఉందని అంటున్నాడు. మేము మా సామాగ్రి తీసేయవలసినదే అంటారా?

– రమేష్ రెడ్డి, హైదరాబాదు

బాల్కనీలు, మెట్లు, వరండా, మేడ/టెర్రస్ వంటివి కామన్ ఏరియా అంటే అందరికీ హక్కు ఉన్న సాధారణ ప్రదేశం కిందకి వస్తాయి. టెర్రస్ అనేది ఇంటిని/బిల్డింగును కాపాడుతుంది కాబట్టి అది ఏ ఒక్కరి సొంతము కాకూడదు. రెరా చట్టం, 2016లో కూడా టెర్రస్ (మిద్దెపై ఖాళీ ప్రదేశం) ను కామన్ ఏరియాగా మాత్రమే పరిగణిస్తారు. కామన్ ఏరియాను అందరికీ ఉపయోగపడేలాగా ఉంచాలి తప్ప ఏ ఒక్కరికి ప్రత్యేకంగా ఇవ్వడానికి వీల్లేదు అని చాలా సందర్భాలలో పలు కోర్టులు తేల్చి చెప్పాయి. కాబట్టి పెంట్‌హౌస్ ఉంది అన్న నెపంతో మిమ్మల్ని మేడపైకి రానివ్వను – మీ సోలార్ ప్యానల్స్, డిష్ టీవీ బాక్సులు ఉండనివ్వను అనటం కుదరదు. ఒకవేళ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్‌లో ఇలాంటి నిబంధన ఏదైనా ఉన్నప్పటికీ అది చట్టరీత్యా చెల్లదు: ఎందుకంటే చట్టంలో కామన్ ఏరియాను చట్టంలో చెప్పిన విధంగానే వాడవలసి ఉంటుంది కాబట్టి. అయితే మంచో చెడో, అగ్రిమెంట్ పత్రాలలో ఇలాంటి చట్ట వ్యతిరేకమైన నిబంధనలు ఉన్నాయి అంటున్నారు కాబట్టి –ఎవరైనా చట్టం తెలిసిన మధ్యవర్తులను నియమించుకుని ఆ టెర్రస్‌లో ఉండే వారితో సంధి కుదుర్చుకుని వారికి అర్థమయ్యేలాగా చెప్పి చూడండి. పరిస్థితి తీవ్రం అవుతోందని అనుకుంటే సివిల్ కోర్టు నుంచి తగిన రక్షణ కోరవచ్చు. అయితే మధ్యవర్తిత్వం ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవడం ఉత్తమం. అలాంటి ప్రయత్నాలు విఫలమైతే కోర్టు ఉండనే ఉంది!

– శ్రీకాంత్ చింతల, హైకోర్టు న్యాయవాది

మీకున్న న్యాయపరమైన సమస్యలు, సందేహాల కోసం sakshifamily3@gmail.comకు మెయిల్ చేయవచ్చు.

కార్పొరేట్ వరల్డ్ టు తోలుబొమ్మలాట

కార్పొరేట్ ప్రపంచంలో పెద్ద స్థాయిలో వెలిగిన మహిళ... లక్షలాది రూపాయలు వచ్చే ఉద్యోగాన్ని వదిలి తోలుబొమ్మలాటనే కెరీర్‌గా ఎంచుకుంటుందా? మహానగరాలను కాదనుకొని మారుమూల పల్లెల్లోకి వెళుతుందా? 'అవును' అని చెప్పడానికి కచ్చితమైన సమాధానం... కలిత

అస్సోంలోని హాజో అనే చిన్న పట్టణంలో పుట్టి పెరిగిన ద్రిషన కలిత చిన్నప్పటి నుంచి తోలుబొమ్మలాటను చూస్తూ పెరిగింది. అస్సోంలో 'పుటోల నాస్' అని పిలవబడే తోలుబొమ్మలాట తరతరాలుగా మగవాళ్లకే పరిమితం అయింది. 'తోలుబొమ్మలాట మగవాళ్లు మాత్రమే ఆడాలి' అనే సంప్రదాయాన్ని కలిత బ్రేక్ చేసింది.

'తోలుబొమ్మలాట నేర్చుకోవడం కష్టమే. అయితే నాకు ఉన్న ఆసక్తి కారణంగా కష్టమైనా సరే....ప్రతి అంశం గురించి వివరంగా నేర్చుకున్నాను' అంటుంది కలిత.

ఆరేళ్ల వయసు నుంచే అస్సామీ, బెంగాలీ, హిందీ, ఇంగ్లీష్ భాషలు మాట్లాడే కలిత దిల్లీలో కార్పొరేట్ రంగంలో ఏడు సంవత్సరాలు పనిచేసింది. అయితే ఆమెకు ఆ ఉద్యోగం అంతగా సంతృప్తి ఇవ్వలేదు.

తన మాతృరాష్ట్రం కోసం ఏదైనా చేయాలనిపించి సామాజిక మార్పు కోసం తోలుబొమ్మలాటను ఉపయోగించుకోవాలి' అనే లక్ష్యాన్ని ఏర్పర్చుకుంది.

దిల్లీ నుంచి గౌహతికి తిరిగి వచ్చిన కలిత తన లాంటి తోలుబొమ్మలాట అభిమానులతో ఒక గ్రూప్ ఏర్పాటు చేసింది. 'ఎన్నో కుటుంబాల్లో భార్యాభర్తలు తగాదా పడుతుంటారు. అయితే ఆ ప్రభావం పిల్లలపై ఎంత ప్రతికూలంగా పడుతుందో వారు తెలుసుకోలేకపోతున్నారు' అంటున్న కలిత తోలుబొమ్మలాట ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కలిగించడం మొదలు పెట్టింది. మరోవైపు అసోం అపురూప జానపద కథలను ఈతరం పిల్లలకి తోలుబొమ్మలాట ద్వారా పరిచయం చేయడం ప్రారంభించింది. జానపదానికి సామాజిక అంశం జోడించింది.

కలిత బలం... మహిళలు. ఎన్నో గ్రామాల్లోని మహిళలు కలితకు అభిమానులుగా మారారు. తమ గ్రామాలలో ప్రదర్శన ఇవ్వాల్సిందిగా ఆహ్వానించారు.

ఒక గ్రామానికి చేరుకోగానే కలిత బృందం చేసే పని....ఆ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు. స్థానికంగా ఉన్న మూఢనమ్మకాల గురించి తెలుసుకోవడం. వీటిని దృష్టిలో పెట్టుకొని, అందుకు అనుగుణంగా తోలుబొమ్మలాటను మార్చేది కలిత.

మద్యపానం వల్ల జరిగే నష్టం నుంచి అక్షరాస్యత వల్ల కలిగే ప్రయోజనాల వరకు ఎన్నో అంశాలపై మారుమూల పల్లెల్లో సైతం తోలుబొమ్మలాట ద్వారా ప్రచారం చేస్తోంది కలిత. తేయాకు తోటల్లో పనిచేసే మహిళా కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారు. పనిచేస్తున్న చోట ఎన్నో అసౌకర్యాలు ఉన్నాయి. వారి సమస్యలను తోలుబొమ్మలాట ద్వారా వెలుగులోకి తీసుకువచ్చింది.

కేవలం తోలుబొమ్మలాట మాత్రమే కాకుండా తన థియేటర్ గ్రూప్ ద్వారా రకరకాల సామాజిక అంశాలపై స్ట్రీట్ ప్లేలు, స్కిట్స్ ప్రదర్శిస్తోంది. యువత కోసం వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ అందరి చేతా శభాష్ అని అనిపించుకుంటోంది.

• వైరల్

ఇది మన ఇల్లు కాదు కన్నా..!

పిల్లలను క్రమశిక్షణలో ఉంచేందుకు తల్లిదండ్రులందరూ ఒకేలా ప్రవర్తించరు. కొందరు గదిమి చెబుతారు. ఇంకొందరు ఒక దెబ్బ వేసి చెబుతారు. చాలా కొద్దిమంది మాత్రమే వారి మనసుకు ఎక్కేలా చెబుతారు. సరిగ్గా అలాంటి పనే చేసిన ఓ తండ్రి అందరికీ నచ్చిన వాడయ్యాడు. అందరూ మెచ్చిన వాడయ్యాడు. ఆ తండ్రే దీపక్ సమల్ అనే వ్లాగర్. నెట్టింటిలో తెగ వైరల్ అయిన ఆ వీడియో విషయానికొస్తే...

ఇటీవల ఓ రోజు రైల్లో వెళుతుండగా రెండేళ్ల వయసున్న తన కొడుకు చిప్స్‌ను రైల్లో చెల్లాచెదురుగా పడేయడం చూసిన దీపక్ ముందు తానే వాటిని ఎత్తి శుభ్రం చేద్దామనుకున్నాడు. అయితే అంతలోనే మనసు మార్చుకుని తన బిడ్డకు క్రమశిక్షణ నేర్పించే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా తన బిడ్డకు జరిగిన తప్పు గురించి అర్థమయ్యేలా వివరించారు. అది మన ఇల్లు కాదనీ, అక్కడ ఎవరూ శుభ్రం చేయరనీ, ఈ ట్రెయిన్ అందరిదీ కాబట్టి నువ్వే వాటిని ఎత్తి మళ్లీ కవర్‌లో పెట్టాలని చెప్పారు. తండ్రి మాటలకు వాడు కాసేపు తికమకపడ్డాడు. అరక్షణం ఆలోచించాడు. ఆపై కిందున్న చిప్స్‌ను జాగ్రత్తగా తీసి కవర్‌లో పెట్టాడు.

ఆ పసివాడిపై ఒక్క దెబ్బకూడా వేయలేదు. కనీసం అరవలేదు. వాడికి అర్థం అయేలా చక్కగా నచ్చచెప్పాడా తండ్రి. ఈ చిన్న గుణపాఠం వాడి మనసులో తప్పకుండా నాటుకుపోతుంది. పరిశుభ్రత, పౌర స్పృహ అనేది మాటల ద్వారా కంటే చేతల ద్వారా నేర్పిస్తేనే దానికి మరింత ఎక్కువ ప్రభావం ఉంటుందనడానికి జనాలందరూ మెచ్చిన ఈ వీడియోనే ఉదాహరణ. దేశానికి ప్రస్తుతం కావాల్సింది ఇదేనని కొంత మంది కామెంట్ చేస్తే, సమల్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని అనేకమంది అభినందించారు.

బులియన్ (బంగారం 10 గ్రా.: వెండి కిలో) ఫిబ్రవరి 24న ముగింపు రూ.లలో

హైదరాబాద్		విజయవాడ		విశాఖపట్నం		రాజమండ్రి		ప్రొద్దుటూరు		చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	1,59,120	బంగారం (24 క్యారెట్లు)	1,64,000	బంగారం (24 క్యారెట్లు)	1,61,780	బంగారం (24 క్యారెట్లు)	1,64,000	బంగారం (24 క్యారెట్లు)	1,57,600	బంగారం (24 క్యారెట్లు)	1,62,430
బంగారం (22 క్యారెట్లు)	1,46,890	బంగారం (22 క్యారెట్లు)	1,49,300	బంగారం (22 క్యారెట్లు)	1,48,300	బంగారం (22 క్యారెట్లు)	1,52,750	బంగారం (22 క్యారెట్లు)	1,44,990	బంగారం (22 క్యారెట్లు)	1,48,900
వెండి	2,72,000	వెండి	2,75,000	వెండి	2,90,000	వెండి	2,75,000	వెండి	2,73,200	వెండి	2,90,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

భారత్ మహిళల తొలిపోరు పాకిస్తాన్‌తో... టి20 వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల

దుబాయ్: పురుషుల టి20 ప్రపంచకప్ ముగిసిన నెలల వ్యవధిలోనే ఇంగ్లండ్‌లో మహిళల టి20 ప్రపంచకప్ మొదలవుతుంది. ఈ మెగా ఈవెంట్‌లో భారత అమ్మాయిలు తమ తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో తలపడతారు. జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్‌లో దాయాదుల పోరు జరుగుతుంది. దీనికి రెండు రోజుల ముందే జూన్ 12న ఇదే వేదికపై ఆతిథ్య ఇంగ్లండ్, శ్రీలంకల మధ్య జరిగే మ్యాచ్‌తో మెగా ఈవెంట్ ప్రారంభమవుతుంది. బరిలోకి దిగే 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్–1లో భారత్, పాక్‌లతో పాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లున్నాయి. గ్రూప్–2లో ఇంగ్లండ్, శ్రీలంక, వెస్టిండీస్, న్యూజిలాండ్, ఐర్లాండ్, స్కాట్లాండ్ జట్లు పోటీ పడతాయి. ఈ రెండు గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచిన రెండేసి జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సంపాదిస్తాయి. ఓవల్ వేదికపై జూన్ 30న తొలి సెమీస్, జూలై 2న రెండో సెమీస్ జరుగుతాయి. విఖ్యాత లార్డ్స్ స్టేడియంలో జూలై 5న టైటిల్ పోరు నిర్వహిస్తారు. ఈ మెగా ఈవెంట్‌లో భారత మహిళల జట్టు 17న హెడింగ్లీలో నెదర్లాండ్స్‌తో, ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికపై 21న దక్షిణాఫ్రికాతో, 25న బంగ్లాదేశ్‌తో, 28న లార్డ్స్‌లో ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

స్మృతి

తొలి వన్డేలో భారత మహిళల జట్టు ఓటమి

బ్రిస్బేన్: ఆస్ట్రేలియా పర్యటనలో టి20 సిరీస్ చేజిక్కించుకున్న భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే సిరీస్‌ను ఓటమితో ప్రారంభించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మంగళవారం జరిగిన తొలి పోరులో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా 6 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 48.3 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌటైంది. స్టార్ ప్లేయర్లు స్మృతి మంధాన (68 బంతుల్లో 58; 7 ఫోర్లు), హర్మన్‌ప్రీత్ కౌర్ (84 బంతుల్లో 53; 3 ఫోర్లు) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆఖర్లో కాశ్వీ గౌతమ్ (44 బంతుల్లో 43; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధాటిగా ఆడింది. ప్రతీక రావల్ (0), షఫాలీ వర్మ (4), జెమీమా రోడ్రిగ్స్ (8), దీప్తి శర్మ (2), రిచా ఘోష్ (23) పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. కెప్టెన్ హర్మన్, వైస్ కెప్టెన్ స్మృతి రాణించడంతో టీమిండియా ఆ మాత్రం స్కోరు చేయగలిగింది. ఆసీస్ బౌలర్లలో యాష్లీ గార్డ్‌నర్ 3 వికెట్లు దక్కాయి. అనంతరం లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా 38.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 217పరుగులు చేసి గెలిచింది. బ్రిస్బేన్ వేదికపై తమ అజేయ రికార్డును ఆసీస్ కొనసాగించింది. ఈ మైదానంలో ఇప్పటి వరకు ఆసీస్ మహిళల జట్టు 21 మ్యాచ్‌ల్లో ఆడి అన్నింటా గెలిచింది. కెప్టెన్ అలీసా హీలీ (70 బంతుల్లో 50; 4 ఫోర్లు), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' బెత్ మూనీ (79 బంతుల్లో 76; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధశతకాలతో రాణించారు. సదర్లాండ్ (48 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్), లిచ్‌ఫీల్డ్ (32; 6 ఫోర్లు) కూడా మెరవడంతో ఆసీస్ ఆడతూ పాడుతూ లక్ష్యాన్ని ఛేదించింది. మన బౌలర్లలో తెలుగమ్మాయి శ్రీచరణి 2 వికెట్లు పడగొట్టింది. ఇరు జట్ల మధ్య శుక్రవారం హోబర్ట్‌లో రెండో వన్డే జరగనుంది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

బ్రూక్ శతకంతో ఇంగ్లండ్ సెమీస్‌కు

51 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 100 పరుగులు చేసిన ఇంగ్లండ్ కెప్టెన్

3 ఇంగ్లండ్ తరఫున మూడు ఫార్మాట్‌లలో (టెస్టు, వన్డే, టి20) సెంచరీ చేసిన మూడో ఆటగాడిగా హ్యారీ బ్రూక్ నిలిచాడు. గతంలో జోస్ బట్లర్, డేవిడ్ మలాన్ మాత్రమే ఈ ఘనత నమోదు చేశారు. ఓవరాల్‌గా ఏ జట్టు తరఫునైనా టి20 ప్రపంచకప్‌లో సెంచరీ చేసిన తొలి కెప్టెన్‌గా కూడా బ్రూక్ గుర్తింపు పొందాడు.

హ్యారీ బ్రూక్ సెంచరీ అభివాదం

- 2 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌పై విజయం
- పాక్ సెమీస్ అవకాశాలు సంక్లిష్టం!

టి20 వరల్డ్ కప్‌లో 'సూపర్ ఎయిట్స్'లోకి అడుగు పెట్టినా ఇంగ్లండ్ జట్టు బ్యాటింగ్‌లో ఇంకా తడబాటు... వరుసగా నాలుగు మ్యాచ్‌లలో తానూ విఫలం కావడంతో విమర్శల ఒత్తిడి... ఇలాంటి స్థితిలో కెప్టెన్ హ్యారీ బ్రూక్ అదనపు బాధ్యత తీసుకున్నాడు... 61 మ్యాచ్‌ల కెరీర్‌లో తొలిసారి మూడో స్థానంలోకి దిగి జట్టును గెలిపించే భారాన్ని భుజాన వేసుకున్నాడు. 165 పరుగుల లక్ష్య ఛేదనలో తనొక్కడే 100 పరుగులు చేసి ఒంటిచేత్తో టీమ్‌ను సెమీఫైనల్‌కు చేర్చాడు. బ్యాటింగ్‌లో సాధారణ స్కోరుకే పరిమితమైన పాకిస్తాన్... బౌలింగ్‌లో ఇతర బ్యాటర్లను నిలువరించగలిగింది గానీ బ్రూక్‌ను ఆపలేక మ్యాచ్‌ను అప్పగించింది. ఫలితంగా ఆ జట్టు సెమీస్ చేరే అవకాశాలు సంక్లిష్టంగా మారిపోయాయి!

పల్లెకెలె: టి20 ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్ వరుసగా ఐదోసారి సెమీ ఫైనల్లోకి ప్రవేశించింది. 'సూపర్–8'లో భాగంగా మంగళవారం జరిగిన గ్రూప్–2 మ్యాచ్‌లో ఇంగ్లండ్ 2 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌పై నెగ్గింది. ముందుగా పాకిస్తాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఫర్హాన్ (45 బంతుల్లో 63; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించాడు. అనంతరం ఇంగ్లండ్ 19.2 ఓవర్లలో 8 వికెట్లకు 166 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హ్యారీ బ్రూక్ (51 బంతుల్లో 100; 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) కెరీర్‌లో తొలి టి20 సెంచరీతో జట్టును గెలిపించాడు. మొదటి మ్యాచ్‌లో శ్రీలంకను ఓడించిన ఇంగ్లండ్ ఇప్పుడు పాక్‌పై గెలిచి ముందంజ వేసింది. మరోవైపు పాక్ సెమీస్ చేరే అవకాశాలకు గండిపడింది. చివరి మ్యాచ్‌లో శ్రీలంకపై తప్పనిసరిగా గెలవడంతో పాటు ఇతర సమీకరణాలు, రన్‌రేట్‌లపై ఆ జట్టు ఆధారపడాల్సి ఉంటుంది.

దక్కని శుభారంభం

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాక్‌కు శుభారంభం లభించలేదు. సయీమ్ అయూబ్ (7), కెప్టెన్ సల్మాన్ ఆగా (5) తమ వైఫల్యాలను కొనసాగించారు. ఈ దశలో ఫర్హాన్, బాబర్ ఆజమ్ (24

తారిఖ్, షాహిన్ అఫ్రిది

బంతుల్లో 25; 2 ఫోర్లు) కలిసి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. పవర్‌ప్లేలో ఒక్క సిక్సర్ కూడా లేకుండా పాక్ 46 పరుగులు చేసింది. ఆ తర్వాతా ఇంగ్లండ్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో జట్టు ఒకదశలో వరుసగా 25 బంతుల పాటు బౌండరీనే కొట్టలేకపోయింది! ఈ క్రమంలో బాబర్ వెనుదిరగ్గా, ఫఖర్ జమాన్ (16 బంతుల్లో 25; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మాత్రం కాస్త దూకుడుగా ఆడాడు. మరోవైపు 37 బంతుల్లో ఫర్హాన్ అర్ధసెంచరీ పూర్తయింది. 16 ఓవర్లలో స్కోరు 126/4. అయితే చివరి 4 ఓవర్లలో 38 పరుగులు మాత్రమే చేసిన టీమ్ 5 వికెట్లు కోల్పోయింది. షాదాబ్ (11 బంతుల్లో 23; 4 ఫోర్లు) కాస్త ధాటిని ప్రదర్శించడంతో స్కోరు 160 పరుగులు దాటింది.

హడలెత్తించిన అఫ్రిది

ఛేదనలో ఇంగ్లండ్‌ను ఆరంభంలోనే షాహిన్ షా అఫ్రిది దెబ్బ తీశాడు. తన తొలి బంతికే ఫిల్ సాల్ట్ (0)ను అవుట్ చేసిన అతను... తన రెండో ఓవర్లో జోస్ బట్లర్ (2)ను, మూడో ఓవర్లో బెతెల్ (8)ను వెనక్కి పంపించాడు. అయితే ఈ స్థితిలో బ్రూక్ ఎదురుదాడితో పరుగులు రాబట్టాడు. నవాజ్ ఓవర్లో అతను 2 ఫోర్లు, సిక్స్ కొట్టడంతో పవర్‌ప్లేలో టీమ్ స్కోరు 53 పరుగులకు చేరింది. తక్కువ వ్యవధిలో బాంటన్ (2), స్యామ్ కరన్ (16) అవుటైనా...

మరోవైపు బ్రూక్ 28 బంతుల్లో హాఫ్ సెంచరీని అందుకున్నాడు. ఆ తర్వాతా అతను అదే ధాటిని కొనసాగించగా, విల్ జాక్స్ (23 బంతుల్లో 28; 1 ఫోర్, 2 సిక్స్‌లు) నుంచి చక్కటి సహకారం లభించింది. అలవోకగా షాట్లు ఆడిన బ్రూక్... అఫ్రిది బౌలింగ్‌లో మిడాఫ్ మీదుగా భారీ సిక్స్‌తో శతకం పూర్తి చేసుకున్నాడు. విజయానికి చేరువైన దశలో 6 పరుగుల వ్యవధిలో 3 వికెట్లు కోల్పోయి కొంత తడబడినా... చివరకు ఐదు బంతుల ముందే ఇంగ్లండ్ గట్టెక్కింది.

'సూపర్–8' గ్రూప్–2 పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	రద్దు	పా	నె.ర.రే
ఇంగ్లండ్	2	2	0	0	4	1.491
పాకిస్తాన్	2	0	1	1	1	-0.461
న్యూజిలాండ్	1	0	0	1	1	0.000
శ్రీలంక	1	0	1	0	0	-2.550

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

టి20 ప్రపంచకప్‌లో నేడు
శ్రీలంక X న్యూజిలాండ్
వేదిక: కొలంబో రాత్రి 7 గంటల నుంచి
స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

స్కోరు వివరాలు

పాకిస్తాన్ ఇన్నింగ్స్: ఫర్హాన్ (ఎల్బీ) (బి) ఒవర్టన్ 63; అయూబ్ (సి) బెతెల్ (బి) ఆర్చర్ 7; సల్మాన్ (సి) ఒవర్టన్ (బి) డాసన్ 5; బాబర్ (బి) ఒవర్టన్ 25; ఫఖర్ (సి) డాసన్ (బి) రషీద్ 25; షాదాబ్ (రనౌట్) 23; ఉస్మాన్ (సి) ఒవర్టన్ (బి) డాసన్ 8; నవాజ్ (ఎల్బీ) (బి) డాసన్ 0; అఫ్రిది (సి) స్యామ్ కరన్ (బి) ఆర్చర్ 2; సల్మాన్ మీర్జా (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 164. వికెట్ల పతనం:** 1–14, 2–27, 3–73, 4–122, 5–132, 6–146, 7–146, 8–149, 9–164. **బౌలింగ్:** ఆర్చర్ 4–0–32–2, ఒవర్టన్ 3–0–26–2, డాసన్ 4–0–24–3, స్యామ్ కరన్ 3–0–24–0, రషీద్ 4–0– 31–1, జాక్స్ 2–0–27–0.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి) ఉస్మాన్ (బి) షాహిన్ అఫ్రిది 0; బట్లర్ (సి) ఉస్మాన్ (బి) షాహిన్ అఫ్రిది 2; బ్రూక్ (బి) షాహిన్ అఫ్రిది 100; బెతెల్ (సి) ఫర్హాన్ (బి) షాహిన్ అఫ్రిది 8; బాంటన్ (సి) ఉస్మాన్ (బి) తారిఖ్ 2; స్యామ్ కరన్ (సి) నవాజ్ (బి) తారిఖ్ 16; జాక్స్ (బి) నవాజ్ 28; ఒవర్టన్ (స్టంప్డ్) ఉస్మాన్ (బి) నవాజ్ 0; డాసన్ (నాటౌట్) 1; ఆర్చర్ (నాటౌట్) 5; **మొత్తం (19.1 ఓవర్లలో 8 వికెట్లకు) 166. వికెట్ల పతనం:** 1–0, 2–17, 3–35, 4–58, 5–103, 6–155, 7–160, 8–161. **బౌలింగ్:** షాహిన్ అఫ్రిది 4–0–30–4, సల్మాన్ మీర్జా 3.1–0–26–0, సయీమ్ అయూబ్ 2–0–21–0, నవాజ్ 3–0–26–2, షాదాబ్ ఖాన్ 3–0–31–0, ఉస్మాన్ తారిఖ్ 4–0–31–2.

సాక్షి సినిమా

అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్

నలభై ఏళ్ల తర్వాత...

బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్, వెర్సటైల్ యాక్టర్ కమల్‌హాసన్ నలభై ఏళ్ల తర్వాత స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. 'కల్కి 2898 ఏడీ 2' మూవీ కోసం వీరిద్దరూ దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత కలిసి పని చేస్తున్నారు. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ కీలక పాత్రలు పోషించారు. వైజయంతీ మూవీస్‌పై సి. అశ్వినీదత్ నిర్మించిన ఈ సినిమా 2024 జూన్ 27న విడుదలై హిట్‌గా నిలిచింది. ఈ మూవీకి సీక్వెల్‌గా 'కల్కి 2898 ఏడీ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ సమీపంలోని శంకర్‌పల్లిలో జరుగుతోంది. 'కల్కి 2898 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అమితాబ్ బచ్చన్, సుప్రీమ్ యాస్కిన్ పాత్రలో కమల్‌హాసన్ నటించారు. అయితే తొలి భాగంలో అమితాబ్, కమల్‌కి ఎలాంటి కాంబినేషన్ సీన్స్ లేవు. కానీ, 'కల్కి 2898 ఏడీ 2'లో మాత్రం వీరిద్దరి కాంబినేషన్‌లో సన్నివేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. శంకర్‌పల్లిలో వేసిన ప్రత్యేకమైన సెట్‌లో ప్రస్తుతం అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ కలయికలో వచ్చే సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారట నాగ్ అశ్విన్. ఈ షూటింగ్‌లో అమితాబ్–కమల్ ఆప్యాయంగా మాట్లాడుకుంటున్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలని అమితాబ్ బచ్చన్ కూడా తన బ్లాగ్‌లో పోస్ట్ చేసి, ''నేను, కమల్‌హాసన్ 1985లో 'గిరఫ్తార్' మూవీలో కలిసి నటించాం. దాదాపు 40 ఏళ్ల తర్వాత మళ్లీ కమల్‌తో కలిసి పని చేయడం గొప్ప అనుభూతినిస్తోంది'' అని రాసుకొచ్చారు అమితాబ్. ఇదిలా ఉంటే... ఈ షూటింగ్‌లో ప్రస్తుతం ప్రభాస్ పాల్గొనడం లేదు. మార్చిలో ఆయన ఈ చిత్రీకరణలో పాల్గొంటారట.

మహేశ్ బాబు

చలో జార్జియా

హీరో మహేశ్‌బాబు జార్జియాకి ప్రయాణం అయ్యారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'వారణాసి'. ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ ఈ మూవీ నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న 'వారణాసి' తాజా షెడ్యూల్ కోసమే మహేశ్‌బాబు విదేశీ బాటపట్టారు. మంగళవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఆయన జార్జియాకి బయలుదేరారు. అక్కడ జరగనున్న కీలక షెడ్యూల్ కోసం మహేశ్ వెళ్లారు. ఆయనకి సెండాఫ్ ఇచ్చేందుకు భార్య నమ్రత, కుమార్తె సితార ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లారు. మహేశ్‌కి వారు సెండాఫ్ ఇస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, సన్‌గ్లాసెస్, టోపీ... ఇలా స్టైలిష్‌గా ఉన్న మహేశ్‌ని చూసి అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇక మహేశ్‌బాబు–రాజమౌళి కాంబోలో రానున్న 'వారణాసి' మూవీపై అంతర్జాతీయ స్థాయిలో ఫుల్ బజ్ నెలకొంది. ఈ సినిమా 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది.



నాని

ఆయా షేర్

నాని హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాలో మోహన్‌బాబు, రాఘవ్ జుయల్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నాని పుట్టినరోజుని పురస్కరించుకుని ఈ మూవీ నుంచి 'ఆయా షేర్...' అంటూ సాగే పాటని రిలీజ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటని కాసర్ల శ్యామ్ రాశారు. తెలంగాణ జానపద గాయకులు అడ్డుల జంగిరెడ్డి, అకునూరి దేవయ్య పాడగా, సుధన్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. 'ది ప్యారడైజ్' చిత్రం ఆగస్టు 21న రిలీజ్ కానుంది.

బ్లడీ రోమియో: నాని హీరోగా సుజీత్ దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్మెంట్, యునానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై వెంకట్ బోయనపల్లి ఓ సినిమా నిర్మించనున్న సంగతి తెలిసిందే. నాని నటించనున్న ఈ 34వ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్‌ని ఖరారు చేసి, టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'వెన్నెల' కిశోర్ వాయిస్ ఓవర్‌తో ఈ గ్లింప్స్ కొనసాగుతుంది. ''భారీ యాక్షన్‌తో పాటు డార్క్ కామెడీ టచ్ ఉన్న క్యారెక్టర్‌కి కథను మిళితం చేసి, అద్భుతంగా చూపించబోతున్నారు సుజీత్'' అని యూనిట్ ప్రకటించింది.

ప్రియాంక

రాజమౌళిగారి సినిమాలో చేయడం నా కల

- నయన్ సారిక

''నటనకు స్కోప్ ఉన్న పాత్రలే చేయాలనుకుంటున్నాను. 'గం గం గణేశా, ఆయ్, క' వంటి చిత్రాల్లో డిఫరెంట్ క్యారెక్టరైజేషన్స్ చేశాను. నయన్... నటించిందంటే ఆ సినిమా బాగుంటుందని ప్రేక్షకులు అనుకోవాలన్నదే నా లక్ష్యం. దర్శకుడు రాజమౌళిగారి సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా చేయాలన్నది నా డ్రీమ్'' అని చెప్పారు హీరోయిన్ నయన్ సారిక. శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా నటించిన సినిమా 'విష్ణు విన్యాసం'. యదునాథ్ మారుతీరావు దర్శకత్వంలో సుమంత్ నాయుడు .జి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో నయన్ సారిక మాట్లాడుతూ– ''నా స్వస్థలం మహారాష్ట్ర. నాకు చిన్నప్పట్నుంచి నటి కావాలని ఉండేది. గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత యాక్టర్ అయ్యాను. ఒకవేళ నేను యాక్టర్‌ను కాకపోయి ఉంటే లాయర్‌ని అయ్యేదాన్ని. ఇక 'విష్ణు విన్యాసం' సినిమా విషయానికొస్తే... ఇందులో డిఫరెంట్ వేరియేషన్స్ ఉన్న మనీషా క్యారెక్టర్‌లో నటించాను. ఇద్దరు లెక్చరర్స్ మధ్య జరిగే ప్రేమకథతో ఈ సినిమా మొదలవుతుంది. మనీషా తన జీవితంలో ఎన్నో బాధలు ఎదుర్కొన్న అమ్మాయి.. హాయిగా బతకాలని ఆశపడే అమ్మాయి. మరి... మనీషా సమస్యలు ఏంటి? ఆమె కోరుకున్నది ఆమెకు లభించిందా? లేదా అనేది మాత్రం థియేటర్స్‌లో చూడాల్సిందే. రెయిన్ సీక్వెన్స్‌లో నటించడం సవాలుగా అనిపించింది. ఈ చిత్రదర్శకుడు మంచి క్లారిటీ ఉన్న ఫిల్మ్‌మేకర్. సినిమాకు కావాల్సిన ప్రతిదీ నిర్మాత సమకూర్చారు. నేను నటించిన 'రాకాస' చిత్రం ఏప్రిల్ 3న రిలీజ్ కానుంది. కన్నడ యాక్టర్ గణేష్‌తో ఓ సినిమా చేస్తున్నాను'' అని తెలిపారు.

క్లయిమాక్స్ ప్రేక్షకుల్ని కట్టి పడేస్తుంది

- కోన వెంకట్

''గుండెలో నుంచి వచ్చే ప్రేమకథకు ఎలాంటి ఆదరణ దక్కుతుందని 'నిన్ను కోరి' సినిమాతో తెలిసింది. నాని ఫిల్మోగ్రఫీలో 'నిన్ను కోరి' మరచిపోలేని చిత్రంగా నిలిచింది. శివ నిర్వాణ ఈ కథను గుండెతో చెప్పాడు. సతీష్ 'బ్యాండ్ మేళం' కథను చెప్పినప్పుడు నాకు అదే అనుభూతి కలిగింది. ఈ మూవీ క్లయిమాక్స్ ప్రేక్షకుల్ని కట్టి పడేస్తుంది'' అని రచయిత, నిర్మాత కోన వెంకట్ తెలిపారు. 'కోర్ట్' మూవీ ఫేమ్ హర్ష్ రోషన్, శ్రీదేవీ అపల్లా జంటగా నటించిన చిత్రం 'బ్యాండ్ మేళం'. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన

కోన వెంకట్, సతీష్, శ్రీదేవి, హర్ష్ రోషన్

ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్య నిర్మించారు. మార్చి 13న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌కి సంగీత దర్శకుడు తమన్, దర్శకులు నందినీ రెడ్డి, శివ నిర్వాణ, వేణు ఊడుగుల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తమన్ మాట్లాడుతూ– ''కోనగారి వల్లే నేనీ స్థాయిలో ఉన్నాను. 'దూకుడు'తో నా కెరీర్ ఇంకా కొనసాగుతూనే వెళ్తోంది'' అని చెప్పారు. ''ఈ మూవీ మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను'' అన్నారు నందినీ రెడ్డి. ''కోనగారి వల్ల ఎంతో మంది దర్శకులు, రచయితలు ఇండస్ట్రీకి వచ్చారు. ఆయన నాకు గాడ్ ఫాదర్'' అని శివ నిర్వాణ పేర్కొన్నారు. ''తెలంగాణ జీవితం ఉన్న తెలుగు సినిమా ఇది'' అన్నారు వేణు ఊడుగుల. ''మా సినిమాని అందరూ చూసి, ఆదరించాలని కోరుకుంటున్నాం'' అని సతీష్ జవ్వాజీ, హర్ష్ రోషన్, శ్రీదేవి చెప్పారు.

ప్రపంచ శాంతి కోసం...

సత్యా రెడ్డి

ప్రపంచ శాంతి కోసం థాయ్‌లాండ్‌కి చెందిన 60 మంది బౌద్ధ భిక్షువులు (మాంక్స్) కర్ణాటక రాష్ట్రం స్వర్ణభూమి నుంచి తెలంగాణ రాష్ట్రం నాగార్జున సాగర్ బుద్ధ భూమి వరకు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నారు. వారి పాదయాత్ర మంగళవారం హైదరాబాద్ నుంచి తుర్కయాంజిల్ వరకు 17 కిలోమీటర్లు కొనసాగింది. ఈ పాదయాత్రలో 'కింగ్ బుద్ధ' మూవీ డైరెక్టర్ సత్యారెడ్డి, యూనిట్ పాల్గొంది. ఈ సందర్భంగా సత్యారెడ్డి మాట్లాడుతూ– ''ఉక్కు సత్యాగ్రహం' చిత్రం సమయంలో విప్లవకవి గద్దర్‌గారు నాకు బౌద్ధిజం నేర్పించారు. ఆయన స్ఫూర్తితో గౌతమ బుద్ధునిపై హాలీవుడ్ చిత్రం 'కింగ్ బుద్ధ'ని నిర్మించడం నాకో సవాల్. బుద్ధుని జీవితం, పంచశీల సిద్ధాంతాలు లక్ష్యంగా ఈ మూవీ రూపొందుతోంది. ఈ చిత్రంలో హాలీవుడ్, బాలీవుడ్, సౌత్ ఇండియా నటీనటులు నటిస్తున్నారు. ప్రపంచంలోని 100కి పైగా భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలనుకుంటున్నాం'' అన్నారు.

కలల ప్రయాణం

తమిళనాడులోని ఒక చిన్న పట్టణానికి చెందిన శెన్బాకి దక్షిణ కొరియాకు వెళ్లాలన్నది పెద్ద కల. ఆ కల నిజమవుతున్న ప్రయాణాన్ని చూపించే 'మేడ్ ఇన్ కొరియా' చిత్రం మార్చి 12న నెట్ ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. 'స్క్విడ్ గేమ్' ఫేమ్ దక్షిణ కొరియా నటుడు పార్క్ హ్యే–జిన్,నో హో–జిన్ ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించారు. ఆర్‌ఏ కార్తీక్ దర్శకత్వంలో రైజ్ ఈస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించింది. ఈ చిత్రవిశేషాల గురించి ప్రియాంక చెబుతూ– ''మేడ్ ఇన్ కొరియా' కథ విన్నప్పుడే శెన్బా పాత్రతో నాకు బలమైన అనుబంధం ఏర్పడింది. ఇంత అద్భుతమైన పాత్ర చేసే అవకాశం రావడం ఆనందంగా ఉంది'' అని చెప్పారు. ''కొరియన్, తమిళ సంస్కృతుల మధ్య ఉన్న చారిత్రక అనుబంధాలు నాకు ఎంతో ఆసక్తిని కలిగించాయి. ఆ స్ఫూర్తితోనే ఈ కథ తయారు చేశాను. మనసుల్ని హత్తుకునే స్లైస్ ఆఫ్ లైఫ్ చిత్రం ఇది. భాషల్ని దాటి ప్రపంచ సంస్కృతులను కలుపుతున్న కథలను ప్రోత్సహించిన నెట్‌ఫ్లిక్స్‌కు థ్యాంక్స్'' అని పేర్కొన్నారు ఆర్‌ఏ కార్తీక్. ''దక్షిణాది కథలపై మా దృష్టిని బలోపేతం చేస్తూ, స్థానిక సంస్కృతిలో పాతుకుపోయిన కథలను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడమే మా లక్ష్యం'' అని పేర్కొన్నారు నెట్‌ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనికా షెర్గిల్.

సాక్షి బిజినెస్
బుధవారం
25-2-2026

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
1,069	288
82,226	25,425

విదేశీ సూచీలు

నాస్‌డాక్	22,803	▲	176
డోజోన్స్	49,101	▲	297
ఎఫ్‌టీఎస్ఈ 100	10,688	▲	3
డాక్స్	25,062	▽	70
షాంఘై	4,117	▲	35
నికాయ్	57,321	▲	123

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	90.53	91.55
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	121.33	124.36
€	యూరో	ఎస్‌బీఐ	105.80	108.67
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	47.00	60.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	61.57	65.51
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	69.41	73.51
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.36	24.86
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.87	25.14
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.33	14.16

కోబాల్ షాక్

- ఐటీ షేర్లలో అమ్మకాల సునామీ
- 1069 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- నిఫ్టీకి 288 పాయింట్ల నష్టం
- రూ. 2.85 లక్షల కోట్ల సంపద ఆవిరి

ముంబై: అమెరికా ఏఐ స్టార్టప్ ఆంథ్రోపిక్ కొత్త అప్‌డేట్ తీసుకొచ్చినప్పుడల్లా 'ఐటీ మార్కెట్' వణికిపోతోంది. తాజాగా కోబాల్ వంటి పాత ప్రోగ్రామింగ్ భాషలతో పనిచేస్తున్న సిస్టమ్‌లు కొత్త టెక్నాలజీకి అనుగుణంగా మార్చేందుకు తమ 'క్లాడ్ కోడ్' టూల్ ఉపయోగపడుతుందని ప్రకటించింది. ఈ కోడింగ్ టూల్స్‌తో ఐటీ రంగంలో సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులపై వ్యయాలు తగ్గి, కంపెనీల ఆదాయాల పరిమితం కావొచ్చని పరిశ్రమ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో ఐటీ షేర్లలో వెల్లువెత్తిన విక్రయాలతో దేశీయ స్టాక్ మార్కెట్ మంగళవారం ఒకశాతానికి పైగా పతనమైంది. అంతర్జాతీయ వాణిజ్య సంబంధిత అనిశ్చితులు, క్రూడాయిల్ ధరలు, అమెరికా–ఇరాన్ యుద్ధ ఉద్రిక్తతలు సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీశాయి. ఫలితంగా సెన్సెక్స్ 1069 పాయింట్లు పతనమై 82,226 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 288 పాయింట్లు నష్టపోయి 25,425 వద్ద నిలిచింది. ఒక్కరోజే రూ.2.85 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద తుడిచిపెట్టుకుపోయింది. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.466 లక్షల కోట్లకు దిగివచ్చింది. అంతర్జాతీయంగా డాలర్ పుంజుకోవడం, క్రూడాయిల్ ధరలు పెరగడంతో డాలర్ మారకంలో రూపాయి విలువ 6 పైసలు బలహీనపడి 90.95 వద్ద స్థిరపడింది.

బలహీనంగా మొదలై.. భారీ నష్టాల్లోకి..

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు అందుకున్న సూచీలు ఉదయమే బలహీనంగా మొదలయ్యాయి. ట్రేడింగ్ గడిచే కొద్దీ మరింత అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ముఖ్యంగా ఏఐ భయాలు ఇన్వెస్టర్లను ఆందోళనలకు గురిచేయటంతో ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో చిత్తు అయ్యాయి. రియల్టీ, మీడియా స్టాక్స్ కూడా భారీగానే నష్టపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 1,360 పాయింట్లు క్షీణించి 82 వేల స్థాయి దిగువన 81,934 వద్ద, నిఫ్టీ 385 పాయింట్లు పతనమై 25,328 వద్ద ఇంట్రాడే కనిష్టాలు నమోదు చేశాయి. అలాగే మంగళవారం నిఫ్టీ డెరివేటివ్స్ కాంట్రాక్టుల వీక్లీ ఎక్స్‌పైరీ కావడంతో ట్రేడర్లు తమ పొజిషన్లను మార్పు, చేర్పులు చేసుకోవడంతో ఇంట్రాడేలో సూచీలు భారీ ఊగిసలాటలకు లోనయ్యాయి.

- ఆంథ్రోపిక్ తాజా అప్‌డేట్ ప్రకటనతో భారత ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి లోనయ్యాయి. ఎల్టీఐఎం 6.50%, టెక్ మహీంద్రా 6.17%, పెర్సిస్టెంట్ 6%, హెచ్‌సీఎల్ టెక్ 5.83%, కోఫోర్జ్ 5.24% క్షీణించాయి. ఎంఫసిస్ 3.67%, టీసీఎస్ 3.56%, ఇన్ఫోసిస్ 3.56%, విప్రో 3% పతనమయ్యాయి. ఎన్ఎస్ఈలో ఈ రంగ షేర్లకు ప్రాతినిధ్యం వహించే నిఫ్టీ ఐటీ ఇండెక్సు 4.8% నష్టపోయింది. కృత్రిమ మేధ ఆందోళనలతో నిఫ్టీ ఐటీ ఇండెక్సు ఈ ఫిబ్రవరిలో ఏకంగా 21% కుప్పకూలింది. ప్రపంచ ఆర్థిక సంక్షోభం(2008) తర్వాత ఈ సూచీ ఒక నెలలో ఆ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి.
- బీఎస్ఈలో రంగాల వారీ ఇండెక్సుల్లో ఐటీ 5%, రియల్టీ 2.61%, టెలికమ్యూనికేషన్ 1.79%, కన్జూమర్ డిస్క్రేషనరీ 1.12%, ఇండస్ట్రియల్స్ 0.91%, క్షీణించాయి. స్మాల్, మిడ్ క్యాప్ సూచీలు 0.68%, 0.54% చొప్పున క్షీణించాయి.
- ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు చెల్లవంటూ యూఎస్ సుప్రీం కోర్టు తీర్పు తర్వాత కూడా ఇతర చట్టాల ద్వారా టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి. ఆసియా మార్కెట్లలో ఇండోనేషియా 1.4%, హాంగ్‌కాంగ్ 1.85%, సింగపూర్ 0.4% పతనమయ్యాయి. యూరప్‌లో ఫ్రాన్స్, జర్మనీ సూచీలు అరశాతం వరకు పతనమయ్యాయి. అమెరికా స్టాక్ సూచీలు ఆరంభంలో భారీగా పడి, వెంటనే కోలుకుని లాభాలతో ట్రేడవుతున్నాయి.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..

సవాళ్లున్నా సాఫ్ట్‌వేర్‌దే హవా: నాస్కామ్	చంద్రశేఖరన్ ఎంపిక వాయిదా

ఐబీఎంకు ఆంథ్రోపిక్ భయం

ఐబీఎం సిస్టమ్స్‌లో ఉపయోగించే ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ కోబాల్‌ను తమ 'క్లాడ్ కోడ్' టూల్ ఆధునికీకరించగలదంటూ ఆంథ్రోపిక్ చేసిన ప్రకటనతో ఐబీఎం షేరు కుప్పకూలింది. సోమవారం ఏకంగా 13.2% క్షీణించి 223.35 డాలర్ల వద్ద ముగిసింది. 2000 అక్టోబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. షేరు భారీ పతనంతో కంపెనీ మార్కెట్ విలువకు ఒక్కరోజే 40 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. టెక్ నిపుణులు నెలల పాటు శ్రమించి రూపొందించే కోడ్ లాంగ్వేజీని స్వల్ప వ్యవధిలో పూర్తి చేసే కోబాల్ క్లాడ్ కోడ్ టూల్ ఆవిష్కరణతో ఐబీఎంతో పాటు అంతర్జాతీయంగా సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ యాస్ ఏ సర్వీస్ (సాస్) రంగంలోని దిగ్గజ కంపెనీల షేర్లు భారీ నష్టపోయాయి. ఈ ప్రభావమూ దేశీయ ఐటీ సంస్థల షేర్లపై పడింది. సోమవారం భారీ నష్టం నుంచి తేరుకున్న ఐబీఎం షేరు మంగళవారం ఇంట్రాడేలో 4.27% లాభంతో 232.88 డాలర్లను తాకింది.

ఏఐతో ఐటీకి ఇబ్బందే...

- మార్పు ప్రక్రియ బాధాకరమే
- కానీ కంపెనీలు రూపాంతరం చెందక తప్పదు
- హెచ్‌సీఎల్ టెక్ సీఈవో విజయకుమార్

ముంబై: పెద్ద సంఖ్యలో ఉద్యోగులతో ముడిపడి ఉన్నందున కృత్రిమ మేధకు (ఏఐ) మారడం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమకు బాధాకరమైన ప్రక్రియగానే ఉంటుందని హెచ్‌సీఎల్ టెక్ సీఈవో విజయకుమార్ చెప్పారు. అయితే, గతంలో వై2కే సవాళ్లు వచ్చినప్పుడు దీటుగా ఎదుర్కొన్నట్లుగానే, పరిశ్రమ తిరిగి తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇందుకు కావాల్సిన సామర్థ్యాలు పరిశ్రమకు ఉన్నాయని పేర్కొన్నారు. ఐటీ షేర్ల విషయంలో ఇన్వెస్టర్లు మరీ ఎక్కువగా ఆందోళన చెందుతున్నారన్నారు. ఐటీ సంస్థల సమాఖ్య నాస్కామ్ నిర్వహించిన టెక్నాలజీ అండ్ లీడర్‌షిప్ ఫోరం సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ విషయాలు తెలిపారు. ఏఐ మోడల్స్ రాకతో భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు టెక్ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్న నేపథ్యంలో కుమార్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం దేశీ ఐటీ రంగం కీలక దశలో ఉందని, వచ్చే 5–10 ఏళ్లలో పరిశ్రమ సరికొత్తగా రూపాంతరం చెందే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. కోడింగ్ విషయంలో ఆంథ్రోపిక్ క్లాడ్ అత్యద్భుతంగా పని చేసినప్పటికీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో కోడింగ్ వాటా 30 శాతమే ఉంటుంది కాబట్టి పరిశ్రమలో అవకాశాలు మెరుగ్గానే ఉండొచ్చన్నారు.

ప్రత్యేక నైపుణ్యాలకు డిమాండ్

రాబోయే రోజుల్లో ప్రత్యేక నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుందని, దానికి తగ్గట్లుగా ఉద్యోగులు, ఉద్యోగార్థులు సామర్థ్యాలను పెంచుకోవాల్సి ఉంటుందని కుమార్ చెప్పారు.

క్లయింట్లకు భారీగా బిల్లింగ్ వేస్తూ, గణనీయంగా వృద్ధి చెందిన సాస్ (సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్) కంపెనీలకు, ఇకపై అదే స్థాయిలో చార్జీలు విధించడం సాధ్యపడదు కాబట్టి అవి సవాళ్లు ఎదుర్కొనాల్సి రావొచ్చని పేర్కొన్నారు. పెట్టుబడులకు తగ్గ స్థాయిలో ఆదాయాలు వచ్చే అవకాశాలు లేనందున విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంపై భారీగా ఇన్వెస్ట్ చేసిన సంస్థలకు సమస్యలు ఎదురుకావొచ్చన్నారు.



ఐటీలో పెను మార్పులు

- బిజినెస్ మిక్స్‌పై ఏఐ తీవ్ర ప్రభావం
- జెఫరీస్ తాజా నివేదికలో అంచనాలు

న్యూఢిల్లీ: ప్రస్తుతం ప్రపంచ ఐటీ రంగాన్ని కుదిపేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ).. సాఫ్ట్‌వేర్ సర్వీసులలో పెను మార్పులకు తెరతీస్తున్నట్లు బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ తాజా నివేదిక పేర్కొంది. వెరసి ఐటీ రంగం వ్యవస్థాగతంగా తీవ్ర మార్పులకు లోనుకానున్నట్లు అభిప్రాయపడింది. ఐటీ రంగానికి కీలకమైన బిజినెస్ మిక్స్‌ను ఏఐ పునర్‌నిర్వచించనున్నట్లు తెలిపింది. తద్వారా కాలానుగుణ మార్పులు (సైక్లికాలిటీ) పెరగడంతోపాటు.. నిర్వహణా పద్ధతులు, నైపుణ్యాలు పునఃసమీక్షించుకోవలసి ఉన్నట్లు వివరించింది. ఏఐ సవాళ్లు ముగియలేదని, కన్సల్టింగ్, ఇంప్లిమెంటేషన్ పెరుగుతున్నప్పటికీ ఏఐ ఆధారిత మార్పులు సంప్రదాయ మేనేజ్‌డ్ సర్వీసులకు చెక్ పెట్టే అవకాశమున్నదని పేర్కొంది.

డౌన్‌గ్రేడ్ బాటలో

ఇప్పటికే ఐటీ దిగ్గజ కౌంటర్లు గరిష్టాల నుంచి 20–25 శాతం మధ్య పతనమైనప్పటికీ మరింత క్షీణతకు వీలున్నట్లు నివేదికలో జెఫరీస్ అంచనా వేసింది. ఈ బాటలో ఐటీ పరిశ్రమ లీడర్స్ టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లను సైతం డౌన్‌గ్రేడ్ చేసింది. తద్వారా షేర్ల ధరల టార్గెట్‌ను 33 శాతంమేర కుదించింది. ఐటీ వల ఆంత్రోపిక్ క్లాడ్ తదితరాలు అసిస్టెంట్ల స్థాయి నుంచి క్లిష్టమైన టాస్క్‌లను సైతం పూర్తి చేయగల టూల్స్‌ను రూపొందిస్తూ ఏఐ సవాళ్లు విసురుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో కొద్ది వారాలుగా సంప్రదాయ ఐటీ సర్వీసులు సహా.. సాఫ్ట్‌వేర్ విభాగ సేవలకు చెక్ పడే వీలున్నదని ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నట్లు నివేదిక వివరించింది. ఆదాయాల్లో 22–45% వరకూ ఆక్రమిస్తున్న అప్లికేషన్ మేనేజ్‌డ్ సర్వీసుల నుంచి ఐటీ కంపెనీలు అడ్వయిజరీ, ఇంప్లిమెంటేషన్‌వైపు వ్యవస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టవలసి ఉంటుందని సూచించింది. కాగా.. ఈ ప్రభావంతో దేశీయంగా ఫిబ్రవరి తొలి 3 వారాల్లోనే నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 20% పతనంకావడం గమనార్హం!

'ఇందాపూర్' కోసం నిబంధనలు మార్చాం..

అసెంబ్లీలో టీటీడీ పాలక వర్గ సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

సాక్షి, అమరావతి: నిబంధనల్లో చిన్న మార్పు చేయడం వలన ఇందాపూర్ డెయిరీకి టీటీడీకి నెయ్యి కాంట్రాక్టు ఇచ్చినట్లు టీటీడీ బోర్డు సభ్యుడు, జగ్గంపేట టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చెప్పారు. టీటీడీ పర్చేజింగ్ కమిటీకి నేతృత్వం వహిస్తున్నానని, తన అధ్యక్షతన జరిగిన ఈ కమిటీ సమావేశంలోనే ఇందాపూర్‌కు నెయ్యి కాంట్రాక్టు ఇప్పించామన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై మంగళవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ నెయ్యి కాంట్రాక్టు ఇప్పించే వరకు ఇందాపూర్ సంస్థ, హెరిటేజ్ కో మాన్యుఫ్యాక్చర్ కంపెనీ అన్న విషయం తమకు తెలియదన్నారు. లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించేందుకు 6.50లక్షల కేజీల నెయ్యి సరఫరా కాంట్రాక్టు ఈ సంస్థ దక్కించుకుందన్నారు. ఇందులో పర్చేజింగ్ కమిటీ ప్రమేయం లేదన్నారు. నిబంధనల మేరకే తాము నడుచుకున్నామని చెప్పారు. ఈ విషయంలో తప్పు జరిగినట్టు నిరూపిస్తే అందుకు పూర్తి బాధ్యత మాదేనన్నారు. హెరిటేజ్–ఇందాపూర్–టీటీడీ లింకు పెట్టి చంద్రబాబు కుటుంబాన్ని కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో లాగాలని వైఎస్సార్‌సీపీ చూస్తుందని టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. ఇందాపూర్ కి కాంట్రాక్ట్ వచ్చినంత మాత్రాన హెరిటేజ్ కు వచ్చిందని ఎలా చెబుతారని ప్రశ్నించారు. సంగం డెయిరీ కూడా ఏటా టీటీడీ కి నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ కోసం ప్రయత్నిస్తోందని, ఏటా టెండర్లలో పాల్గొంటున్నా, కానీ మా డెయిరీకి కాంట్రాక్టు రాలేదన్నారు. తొలుత ఈ అంశంపై లఘుచర్చను ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేష్‌కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసిందన్నారు.

పశు వైద్యశాలల్లో సిబ్బంది కొరత

మంత్రి అచ్చెన్నాయుడు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని పశు వైద్యశాలల్లో వైద్య సిబ్బంది, పరికరాల కొరత ఉందని వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అంగీకరించారు. ఎమ్మెల్యేలు అడిగిన ఓ ప్రశ్నకు మంగళవారం ఆయన సభలో బదులిస్తూ తొలుత పశువైద్యశాలల్లో ఎటువంటి సమస్యలు లేవని చెప్పారు. అయితే, వెంటనే పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ప్రస్తావించడంతో పశు వైద్యశాలల్లో వైద్య సిబ్బంది, పరికరాల కొరత నిజమేనని మంత్రి అంగీకరించారు.

'అన్నదాత సుఖీభవ'లో కోత

- చంద్రబాబు ప్రభుత్వంలో 'అన్నదాత సుఖీభవ' కింద 46.86 లక్షల మందికే సాయం
- వైఎస్ జగన్ పాలనలో 2023-24లో 53.18 లక్షల మందికి 'వైఎస్సార్ రైతు భరోసా' జమ
- శాసనసభ సాక్షిగా వెల్లడించిన ప్రభుత్వం
- చంద్రబాబు సర్కారు వచ్చాక తొలి ఏడాది 'అన్నదాత సుఖీభవ'కు ఎగనామం
- రెండో ఏడాది రెండు విడతల్లో రూ.5 వేల చొప్పన రూ.4,685.84 కోట్లు మాత్రమే చెల్లింపు
- కానీ, రూ.8,862.89 కోట్లు విడుదల చేసినట్టు అసెంబ్లీలో అడ్డగోలుగా ప్రభుత్వం ప్రకటన
- 'అన్నదాత సుఖీభవ'పై వైఎస్సార్‌సీపీ సభ్యుల ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చిన ప్రభుత్వం
- మొత్తంగా రెండేళ్లలో ఒక్కో రైతుకు రూ.30 వేలు ఎగ్గొట్టిన బాబు సర్కారు

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం అమలులో రైతులను నిలువునా మోసంచేస్తోంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం హయాంలో 'వైఎస్సార్ రైతు భరోసా' కింద లబ్ధిపొందిన రైతులతో పోలిస్తే భారీగా కోత పెట్టింది. ఈ విషయం శాసనసభ సాక్షిగా ప్రభుత్వం ఇచ్చిన సమాధానంతో బట్టబయలైంది. పైగా తొలి ఏడాది 'అన్నదాత సుఖీభవ'ను ఎగ్గొట్టడమే కాకుండా... రెండో ఏడాది రెండు విడతల్లో రూ.5వేల చొప్పున మాత్రమే చెల్లించింది. మూడో విడత అసలు ఇవ్వకుండానే నిధులు విడుదల చేసినట్టు ప్రకటించడం విస్మయాన్ని కలిగిస్తోంది. వాస్తవానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చివరి ఏడాది 2023–24లో 'వైఎస్సార్ రైతు భరోసా' కింద 53.58 లక్షల మందికి పెట్టుబడి సాయం అందించిందని ఈ ప్రభుత్వం ప్రకటించింది. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ సంఖ్య 46.86 లక్షలకు తగ్గినట్టు ప్రభుత్వం లిఖిత పూర్వక సమాధానంతో తేటతెల్లమైంది. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్‌సీపీ సభ్యులు బి.విరూపాక్షి, ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ 'అన్నదాత సుఖీభవ' పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఇందులో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రెండు దఫాల్లో రూ.4,685.84 కోట్లు మాత్రమే చెల్లించగా, శాసనసభకు ఇచ్చిన సమాధానంలో మాత్రం రూ.8,862.89 కోట్లు ఇచ్చినట్లు పేర్కొనడం గమనార్హం.

ఒక్కో రైతుకు రూ.30వేలు ఎగనామం

ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా 'అన్నదాత సుఖీభవ' కింద ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది అన్నదాత సుఖీభవ ఊసే ఎత్తలేదు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయాలని నిలదీయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రెండో ఏడాది అన్నదాత సుఖీభవను అమలు చేశారు. అది కూడా రాష్ట్ర వాటా రూ.14 వేలు, పీఎం కిసాన్ కింద మరో రూ.6 వేలు కలిపి రూ.20 వేలు.. అంటూ చంద్రబాబు మాట మార్చారు. అయితే, గత ప్రభుత్వం హయాంలో లబ్ధి పొందిన రైతుల సంఖ్యతో పోలిస్తే 6.32 లక్షల మందికిపైగా రైతులను తగ్గించి అరకొరగా రెండు విడతల్లో రూ.5వేలు చొప్పున కేవలం రూ.4,685.84 కోట్లు మాత్రమే ఇచ్చింది. మొత్తంగా రెండేళ్లలో ఒక్కో రైతుకు రూ.30 వేలు చొప్పున చంద్రబాబు సర్కారు ఎగనామం పెట్టింది. మూడో విడత ఎప్పుడు జమ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం మాత్రం రాష్ట్రం వాటా రూ.4,685.84 కోట్లు, కేంద్రం వాటా రూ.4,177.05 కోట్లు కలిపి రూ.8,862.89 కోట్లు విడుదల చేసినట్టు అసెంబ్లీలో సమాధానం ఇవ్వడం విస్తుగొలుపుతోంది.

రోజుకు 4 అత్యాచారాలు.. 50 లైంగిక వేధింపులు

శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ మండిపాటు

- సీఎం సొంత జిల్లాలో 10 శాతం పెరిగిన లైంగిక వేధింపులు
- హోం మంత్రి అనిత, మంత్రి లోకేశ్ నియోజకవర్గాల్లో సైతం మహిళలపై పెరిగిన నేరాలు
- రాష్ట్రంలో గంజాయి లేదని హోం మంత్రి చెప్పడం సరికాదు
- మదనపల్లిలో మైనర్ బాలిక హత్యాచార ఘటనే ఇందుకు నిదర్శనం
- చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వంలో రాష్ట్రంలో రోజుకు నాలుగైదుగురు మహిళలపై అత్యాచారాలు.. 50–60 మందిపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండిపడింది. ఈ ప్రభుత్వం వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని ధ్వజమెత్తింది. శాసన మండలిలో మంగళవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా 'మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు'అంశంపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. పోలీసులు అధికారికంగా చెప్పిన లెక్కల మేరకే రాష్ట్రంలో మహిళల భద్రత ఎంత ఘోరంగా ఉందో అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలో 16,288 మంది వేధింపులకు గురయ్యారని, పది జిల్లాల్లో మహిళలపై నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని చెప్పారు. సీఎం చంద్రబాబు సొంత జిల్లాలోనే మహిళలపై నేరాలు 10 శాతం పెరిగాయన్నారు. హోంమంత్రి ఇన్‌చార్జిగా ఉన్న విజయనగరం జిల్లాలో, లోకేశ్ నియోజకవర్గం మంగళగిరిలోనూ మహిళలపై నేరాలు పెరిగాయన్నారు. హోం మంత్రి అనిత మాత్రం రాష్ట్రంలో గంజాయి లేదని చెబుతున్నారని, గంజాయి బ్యాచ్ పేట్రేగిపోయి సాగిస్తున్న అకృత్యాలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మదనపల్లిలో గంజాయి మత్తులో ఓ క్రూరమృగం ఏడేళ్ల బాలికపై అత్యాచారం చేసి, హత్య చేసి డ్రమ్ములో కుక్కడం రాష్ట్రంలో దారుణ పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. రాష్ట్రంలో ఎవరైనా ఆడపిల్లలు ఆపదలో ఉన్నామని కాల్ చేస్తే పోలీసులు వెంటనే స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అరవ శ్రీధర్ అనే ఎమ్మెల్యే ఒక ఆడపిల్లను గర్భవతిని చేసి అబార్షన్లు చేయించినా ఎవరూ పట్టించుకోలేదని.. సీఎంకు, డిప్యూటీ సీఎంకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని మండిపడ్డారు.

వరుదు కళ్యాణి మాటలు రికార్డులోకి వెళ్లాలి



వరుదు కళ్యాణి మాట్లాడుతుండగానే మైక్ కట్ కావడంపై మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వరుదు కళ్యాణి మాట్లాడిన అంశాలు రికార్డుల్లోకి వెళ్లేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై చైర్మన్ మోషేన్‌రాజు స్పందిస్తూ.. సంబంధిత అధికారులు మైక్ లోపాన్ని సరిచేసి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో గంజాయి సాగును నిర్మూలించామని తెలిపారు.

డెల్టాలో ఒక్క పంట కూడా దక్కడం లేదు : మండలి చైర్మన్

పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాంతంలో ఒక్క సార్వా పంట కూడా రైతులకు సరిగ్గా దక్కడం లేదని మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి పారుదల వ్యవస్థలో లస్కర్ల వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఎమ్మెల్సీలు బీటీ నాయుడు, భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ప్రశ్నకు నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బదులిచ్చారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ.. డెల్టాలో లాకులు, తూములు, షట్టర్లు పాడైపోవడంతో సాగునీటి నిర్వహణ బాగోలేదన్నారు. వాటిపై దృష్టి పెట్టి శివారు భూములకు కూడా నీరందించాలని మంత్రిని కోరారు. గుంటూరు చానల్ ఆధునికీకరణ చేపట్టాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కోరారు. రాష్ట్రంలో అక్రమ వలసదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని జనసేన ఎమ్మెల్సీ కొణెదల నాగేంద్రరావు (నాగబాబు) కోరారు. రాష్ట్రంలో 125 మంది అక్రమ వలసదారులున్నారని, వారిలో 92 మంది సరైన పత్రాలతోనే రాష్ట్రంలోకి ప్రవేశించినా, గడువు తీరాక కూడా ఇక్కడే ఉండిపోయారని హోం మంత్రి అనిత బదులిచ్చారు. రాష్ట్రంలో లా ఉంది గానీ ఆర్డర్ లేదని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో జంగిల్‌రాజ్ పరిపాలన

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ పెడితే అరెస్ట్ చేస్తున్నారు
- 20 నెలల్లో 3 వేల మంది సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు
- శాంతిభద్రతలపై మండలిలో చర్చలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు భరత్, ఇజ్రాయిల్
- మేము రెడ్‌బుక్‌కు కట్టుబడే ఉన్నాం: హోం మంత్రి అనిత

కేఆర్‌జే భరత్

బొమ్మి ఇజ్రాయిల్

సాక్షి, అమరావతి: రాష్ట్రం జంగిల్‌రాజ్‌లా మారిపోయిందని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కితే రెడ్‌బుక్ రాజ్యాంగంలో ఫిర్యాదుదారునిపైనే కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు కేఆర్‌జే భరత్, బొమ్మి ఇజ్రాయిల్ ఆరోపించారు. హామీలు అమలు చేయమని అడిగినా, అభివృద్ధి జరగలేదని ప్రశ్నించినా, ప్రతిపక్షాన్ని మెచ్చుకుంటూ పోస్టు పెట్టినా కేసులతో భయపెడుతున్నారన్నారు. గత 20 నెలల్లో 3 వేల మంది సామాజిక కార్యకర్తలపై కేసులు పెట్టి 1,060 మందికిపైగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. మండలిలో శాంతిభద్రతలపై చర్చను మంగళవారం ప్రారంభిస్తూ భరత్ మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగానే ఏ పార్టీ అని ఫిర్యాదుదారుడిని అడుగుతున్నారని, సెక్షన్ 30 అన్నది కూటమి సర్కారులో సెలక్షన్ 30గా మారిపోయిందని విమర్శించారు. సీఎం సొంత నియోజకవర్గంలో కూడా శాంతిభద్రతలు లేవన్నారు. శాంతిభద్రతలపై కేంద్రం విడుదల చేసిన నివేదికలో ఏపీ 36వ స్థానంలో ఉందన్నారు.

రాష్ట్రంలో అధ్వానంగా శాంతిభద్రతలు

బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ ప్రతీ మద్యం షాపు నుంచి ఎమ్మెల్యేలతోపాటు చినబాబుకు, పెదబాబుకు నెలనెలా ముడుపులు అందుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పేకాట క్లబ్‌లు పెరిగిపోయాయని, ఈ విషయంలో భీమవరం డీఎస్పీపైనే డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. మదనపల్లిలో గంజాయి మత్తులో ఏడేళ్ల బాలిక దారుణ హత్యాచారానికి గురైందని హోంమంత్రి అనితనే ప్రకటించారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. మాజీ మంత్రుల ఇళ్లపై పెట్రోల్ బాంబులతో దాడులు చేస్తూ తిరిగి వారినే అరెస్ట్ చేసి జైళ్లకు పంపుతున్నారన్నారు. మహిళల రక్షణ కోసం ఒక విజన్‌తో వైఎస్ జగన్ తీసుకొచ్చిన దిశ యాప్‌ను ఇప్పుడు పేరు మార్చి వాడుతున్నారని విమర్శించారు. అనంతరం రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి నిరసనగా వైఎస్సార్‌సీపీ సభ్యులు వాకౌట్ చేశారు. ఈ చర్చపై హోంమంత్రి అనిత సమాధానమిస్తూ తాము రెడ్‌బుక్‌కు కట్టుబడి ఉన్నామని, దీన్ని నమ్మారు కాబట్టే మాకు 164 సీట్లు ఇచ్చారన్నారు. రెడ్ బుక్ ద్వారా రాష్ట్రంలో తప్పు చేసిన వారిని జైలుకు పంపుతున్నామన్నారు. మరోవైపు మండలిలో సభ్యులందరికీ ఒకే రకమైన హక్కులుంటాయని, దళితులు, అగ్రవర్ణాలకు హక్కులు వేరేగా ఉండవని చైర్మన్ మోషేన్ రాజు స్పష్టం చేశారు.

రూ.2.8 కోట్ల హైడ్రో గంజాయి సీజ్

బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో స్వాధీనం

దొడ్డబళ్లాపురం: బెంగళూరు కెంపెగౌడ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు రూ.2.8 కోట్ల విలువైన ఎనిమిది కేజీల హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడి బ్యాగ్ తనిఖీ చేయగా, 7.1 కేజీల గంజాయి పట్టుబడింది. అలాగే హాంకాంగ్ నుంచి వచ్చిన మరో ప్రయాణికుడి వద్ద 900 గ్రాముల గంజాయి లభించింది. ఇద్దరినీ అరెస్టు చేసి ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. విమానాశ్రయంలో ఇటీవలి కాలంలో గంజాయి భారీగా పట్టుబడుతోంది.

అండమాన్ సముద్రంలో కూలిన హెలికాప్టర్

ఏడుగురు సురక్షితం

తిరువొత్తియూరు: అండమాన్‌లోని శ్రీవిజయపురం నుంచి మంగళవారం బయలుదేరిన 45 నిమిషాల్లోనే హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తి సముద్రంలో కూలిపోయింది. ఆ సమయంలో హెలికాప్టర్‌లో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. సహాయక బృందాలు సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సముద్రంలో కొట్టుకుపోతున్న ఏడుగురిని రక్షించారు. ప్రాథమిక విచారణలో హెలికాప్టర్‌లో సాంకేతిక లోపాలున్నాయని ఓ సీనియర్ సివిల్ ఏవియేషన్ అధికారి తెలిపారు. ఈ ప్రమాదంపై విచారణ కొనసాగుతోంది.

కొత్త పెన్షన్ నిబంధనల్లో అనుమానాలను నివృత్తి చేయాలి

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఏపీ సివిల్ సర్వీసెస్ (పెన్షన్) నిబంధనలు–2026 ముసాయిదాను సవరించాలని అసోసియేషన్ ఫర్ ఏపీ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసినట్టు సంఘం ప్రధాన కార్యదర్శి టీఎంబీ బుచ్చిరాజు అన్నారు. ప్రతిపాదిత పెన్షన్ నిబంధనలు ఆందోళనకరంగా ఉన్నాయని, 'పదవీ విరమణ పెన్షన్' అనే పదం సూపర్‌యాన్యుయేషన్ పెన్షన్‌కు సమానమా అని ప్రశ్నించారు. కొత్త నిబంధనల ప్రకారం ప్రయోజనాల కోసం రెండింటినీ ఒకేలా పరిగణించాలని ప్రతిపాదించిందా లేదా అని స్పష్టం చేయాలన్నారు. ముసాయిదాలో 'ప్రజా ప్రయోజనం' అనే పదానికి అర్థం అస్పష్టంగా ఉందన్నారు. ఫండమెంటల్ రూల్స్ కింద పేర్కొన్న మెడికల్ ఇన్వాలిడేషన్‌కు సంబంధించి ఏవైనా మార్పులు ప్రతిపాదించారా? లేదా? అని కోరారు.

అప్పుల్లో బాబు సర్కారు రికార్డు

తన రికార్డును తానే అధిగమించిన వైనం

రూ.3,28,321 కోట్లకు చేరిన రాష్ట్ర అప్పులు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేయడంలో తన రికార్డులను తానే బద్దలు కొట్టారు. 2014–19 మధ్య ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు రూ.2,49,530 కోట్లు అప్పు చేసిన ఆయన.. ఇప్పుడు రెండేళ్లు కూడా పూర్తవకుండానే ఆ రికార్డును అధిగమించారు. 20 నెలల్లోనే ఏకంగా రూ.3,28,321 కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పులఊబిలో ముంచేశారు. మంగళవారం వస్తే చాలు అప్పుల పరంపరను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ మంగళవారం 7.70 శాతం వడ్డీతో చంద్రబాబు సర్కారు రూ.3,100 కోట్లు అప్పు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలను వేలం వేయడం ద్వారా ఆర్‌బీఐ ఈ అప్పును రాష్ట్ర ప్రభుత్వానికి సమీకరించి ఇచ్చింది. దీంతో బడ్జెట్ లోపల, బడ్జెట్ బయట చంద్రబాబు ప్రభుత్వం అప్పులు ఏకంగా రూ.3,28,321 కోట్లకు చేరాయి. ఇందులో మంగళవారం చేసిన అప్పుతో కలిపి బడ్జెట్ అప్పులు రూ.1,79,264 కోట్లకు, బడ్జెట్ బయట అప్పులు రూ.1,49,057 కోట్లకు చేరాయి. ఇందులో వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వ గ్యారెంటీతో చేస్తున్న అప్పులు రూ.1,01,670 కోట్లు ఉండగా, రాజధాని పేరుతో తీసుకున్న అప్పు రూ.47,387 కోట్లు. ఎక్కడ దొరికితే అక్కడ అప్పులు చేయడమే లక్ష్యంగా చంద్రబాబు పాలన కొనసాగుతోంది. కాగా, చంద్రబాబు ప్రభుత్వం నెలకు సగటున రూ.16,416 కోట్లు, రోజుకు రూ.547 కోట్లు అప్పు చేసినట్లయ్యింది. ఈ అప్పులతో సూపర్ సిక్స్‌తో పాటు ఇతర హామీలు అమలు చేయడం లేదు. అలాగే ఆస్తుల కల్పనకు కూడా వ్యయం చేయడం లేదు. మరి ఇన్ని అప్పులు దేని కోసం చేస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది.

సీఎస్ విజయానంద్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

- సుమోటోగా కోర్టుధిక్కార చర్యలకు ఉపక్రమణ
- వారిని నాన్ ఫోకల్ పోస్టులకు బదిలీ చేయాలన్న ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదు?
- అమలు నివేదికను కోర్టుకు ఎందుకు సమర్పించలేదు?
- ఇందుకు మీపై ఎందుకు ధిక్కార చర్యలు తీసుకోరాదు?
- సీఎస్‌ను ప్రశ్నించిన ధర్మాసనం
- స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశం
- విచారణ నేటికి వాయిదా

సాక్షి, అమరావతి: గ్రూప్–1 ప్రధాన పరీక్షలో ఉత్తీర్ణులై ప్రస్తుతం ప్రభుత్వంలో వివిధ పోస్టుల్లో కొనసాగుతున్న వారిని నాన్ ఫోకల్ పోస్టులకు బదిలీ చేయాలన్న తమ ఆదేశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ అమలు చేయకపోవడంపై మంగళవారం హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. ఆయనపై సుమోటోగా కోర్టుధిక్కార చర్యలకు ఉపక్రమించింది. ఈ చర్యలు చేపట్టే ముందు సీఎస్‌కు మరో అవకాశం ఇవ్వదలిచామంది. ఆ అధికారులను నాన్ ఫోకల్ పోస్టుల్లోకి ఎందుకు బదిలీ చేయలేదో స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని సీఎస్‌ను ఆదేశించింది. ఆ అధికారులను నాన్ ఫోకల్ పోస్టుల్లోకి బదిలీ చేసి, అందుకు సంబంధించిన వివరాలతో నివేదిక ఇవ్వాలన్న ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో కూడా చెప్పాలని ఆయనకు నిర్దేశించింది. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ అవధానం హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వుల కాపీని తక్షణమే స్పెషల్ మెసెంజర్ ద్వారా సీఎస్‌కు అందజేయాలని, వ్యక్తిగతంగా ఫోన్‌చేసి కూడా ఆయనకు చెప్పాలని రిజిస్ట్రార్ (జ్యుడిషియల్)ను ఆదేశించింది.

నాన్ ఫోకల్ పోస్టులకు బదిలీ చేయాలంటూ ఆదేశం

గ్రూప్–1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పలు వ్యాజ్యాలపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ దేవానంద్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 11న తీర్పు వెలువరించింది. మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో వాస్తవాలను నిగ్గుతేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్‌ను) ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇప్పటికే ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న వారందరినీ తక్షణమే తదుపరి ఉత్తర్వులు జారీచేసేంతవరకు నాన్ ఫోకల్ (ప్రాధాన్యత లేని) పోస్టులకు బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఒక వారంలో ఆ అధికారుల బదిలీలకు సంబంధించిన వివరాలతో ఓ నివేదికను హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడిషియల్)కు అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే.



అదానీ ఇన్‌ఫ్రా డేటా సెంటర్‌కు

రూ.601.4 ఎకరాలు

- పలు సంస్థలకు భూముల కేటాయింపు
- సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌శాఖ ఏర్పాటు
- సీఎం అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయాలు

సాక్షి, అమరావతి: అదానీ ఇన్‌ఫ్రా (ఇండియా) లిమిటెడ్‌కు విశాఖలో 1000 ఎండబ్ల్యు ఏ–1 డేటా సెంటర్ ఏర్పాటుకు 601.4 ఎకరాలను కేటాయించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అడవివరం, ముదసర్లోవలోని ఈ భూములను ఏపీఐఐసీ ద్వారా సంబంధిత ఎస్‌పీవీకి 30 సంవత్సరాల కాలానికి లీజుకు ఇస్తారు. కొల్లేరు వన్యప్రాణి అభయారణ్య సరిహద్దుల హేతుబద్ధీకరణపై 48వ నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ సమావేశం చేసిన సిఫార్సుల ప్రకారం చర్యలు తీసుకోవడానికి న్యూఢిల్లీలోని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీని సంప్రదించేందుకు చేసిన ప్రతిపాదనలకు, పలు సంస్థలకు భూముల కేటాయింపునకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇటీవల జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ)లో తీసుకున్న నిర్ణయాలకు పచ్చజెండా ఊపింది. జన్మభూమి–మా ఊరు కమిటీ సభ్యులుగా వ్యవహరించిన అటవీశాఖ అధికారులు, జలవనరుల అభివృద్ధిశాఖ ఇంజనీర్లు, 2014–19లో నీరు–చెట్టు పనులను చేపట్టిన ఏజెన్సీలకు వ్యతిరేకంగా చేపట్టిన క్రిమినల్ ప్రాసిక్యూషన్, క్రమశిక్షణ చర్యలను ఎత్తేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్తగా సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌శాఖ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖలో రూ.2,387 కోట్లతో నిర్మించే సెమీకండక్టర్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న పలు ముసాయిదా బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

సైబర్ ముఠా కాల్‌సెంటర్ గుట్టురట్టు

బెంగళూరులో భారీగా ల్యాప్‌టాప్‌లు, మొబైళ్లు సీజ్

కాల్ సెంటర్‌లో నిందితులు. సీజ్ చేసిన ల్యాప్‌టాప్స్, మొబైల్స్

బనశంకరి: స్టాక్ మార్కెట్ ద్వారా అధిక లాభాలిస్తామని నమ్మించి ప్రజల నుంచి డబ్బు కాజేస్తున్న హైటెక్ సైబర్ నేరగాళ్ల ముఠా గుట్టును బెంగళూరు పోలీసులు రట్టు చేశారు. జయనగరలో కాల్‌సెంటర్ రూపంలో పనిచేస్తున్న అడ్డాపై మంగళవారం దాడి చేసి ఇద్దరిని అరెస్ట్ చేశారు. అంజనాద్రి అవెన్యూలో మల్టీవేవ్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో ఈ కాల్ సెంటర్ నడుస్తోంది. బయటి రాష్ట్రాలకు చెందిన 15 మంది ఉద్యోగులు ఇందులో పనిచేస్తున్నారు. వీరు అమాయకులకు ఫోన్ చేసి షేర్ మార్కెట్‌లో పెట్టుబడిపెడితే దండిగా లాభాలు వస్తాయని ఆశచూపించేవారు. ఎవరైనా అమాయకులు నమ్మి డబ్బు జమ చేసిన వెంటనే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకునేవారు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన కుమావత్ యోగేశ్ అమరరామ్, ఢిల్లీ హాజరత్ నిజాముద్దీన్‌వాసి ఇమ్రాన్ పట్టుబడ్డారు.

ఇతర రాష్ట్రాల సిమ్‌లు, ఖాతాలు

ఇంటర్‌నెట్‌లో వెతికి జనం సమాచారాన్ని సేకరించేవారు. మురికివాడల నివాసం ఉన్నవారి పేరిట సిమ్ కార్డులను తీసుకుని బయటి రాష్ట్రాలకు చెందిన బ్యాంక్ అకౌంట్‌లకు నగదును బదిలీ చేయించేవారు. ఆ డబ్బును ఏటీఎంల ద్వారా డ్రా చేసుకుని పంచుకునేవారు. ఇక్కడి నుంచి వచ్చే కాల్స్‌ను డిజిటల్ ఫోరెన్సిక్స్ ద్వారా ఆచూకీ కనిపెట్టిన పోలీసులు వారి కార్యాలయాన్ని గుర్తించారు. 31 మొబైల్ ఫోన్లు, 13 ల్యాప్‌టాప్‌లు, 16 సిమ్‌కార్డులు, కంపెనీ లెటర్‌హెడ్స్ తదితరాలను స్వాధీనం చేసుకున్నారు.

చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు

- సీఐడీ చేత కేసులన్నింటినీ మూయించేస్తున్నారు
- ఇన్నర్ రింగ్ కుంభకోణం కేసులో కూడా ఇదే చేస్తున్నారు
- ముఖ్యమంత్రిగా అందరినీ ప్రభావితం చేస్తున్నారు
- అందువల్ల ఆయన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయండి
- హైకోర్టులో ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్
- తదుపరి విచారణ మార్చి 10కి వాయిదా

సాక్షి, అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు కుంభకోణం కేసులో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి గతంలో ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఆళ్ల తరపు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపిస్తూ, సీఎం చంద్రబాబు తనపై గతంలో సీఐడీ నమోదు చేసిన కేసులన్నింటినీ మూయించేసుకుంటున్నారని వివరించారు. సీఐడీని చెప్పుచేతల్లో పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కేసులతో సంబంధం ఉన్న వారందరినీ ప్రభావితం చేస్తున్నారని విన్నవించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు గతంలో ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరారు. ఇన్నర్‌రింగ్ రోడ్డు కుంభకోణంపై కేసు నమోదు చేసిన సీఐడీ గతంలో ఎన్నో కీలక ఆధారాలను సేకరించిందని, వాటన్నింటినీ కోర్టు ముందుంచిందని, అయితే ఇప్పుడు అదే సీఐడీ చంద్రబాబుపై పెట్టిన కేసును మూసివేయాలని కోరుతూ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిందని పేర్కొన్నారు. వాస్తవానికి ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకే సీఐడీ గతంలో చంద్రబాబుపై కేసు నమోదు చేసిందని, ఈ నేపథ్యంలో ఆళ్ల రామకృష్ణారెడ్డిని ఈ నెల 27న ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని ఏసీబీ కోర్టు స్పష్టం చేసిందని జడ శ్రావణ్ వివరించారు. న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప స్పందిస్తూ, ఇది తాజాగా దాఖలైన వ్యాజ్యమని, అందువల్ల దీన్ని పూర్తిస్థాయిలో పరిశీలించలేదని చెప్పారు. పూర్తిస్థాయిలో పరిశీలించి తదుపరి విచారణ సమయంలో వాదనలు వింటానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన మాధవ్ ఖురానా స్పందిస్తూ, అసలు ఈ వ్యాజ్యానికి విచారణార్హతే లేదని పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, తాను మొదట ఈ వ్యాజ్యం విచారణార్హతపై వాదనలు వింటానని స్పష్టం చేశారు. తదుపరి విచారణను మార్చి 10కి వాయిదా వేశారు.

తెలంగాణలో పుట్టుక.. తెలంగాణలోనే అంతం!

లొంగిపోయిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి

సెంట్రల్ కమిటీ సభ్యుడు మల్ల రాజిరెడ్డి, తెలంగాణ స్టేట్ కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు, స్టేట్ కమిటీ సభ్యుడు గంగన్న కూడా..

- మావోయిస్టుల్లో మిగిలిన తెలంగాణ వాళ్లు 11 మందే..: డీజీపీ శివధర్‌రెడ్డి
- వాళ్లు కూడా టచ్‌లో ఉన్నారు.. చర్చలు జరుగుతున్నాయి..
- వాళ్లు కూడా లొంగిపోతే తెలంగాణ వారంతా బయటికి వచ్చినట్టే..

తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయిన బడే చొక్కారావు, మల్ల రాజిరెడ్డి, తిప్పిరి తిరుపతి, నూనె నర్సింహారెడ్డి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో మొదలైన మావోయిస్టు ఉద్యమం..తెలంగాణలోనే అంతానికి వచ్చిందని డీజీపీ బి.శివధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మావోయిస్టు పార్టీలో ప్రస్తుతం తెలంగాణకు చెందిన 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని, అయితే దాదాపుగా వారంతా తమకు టచ్‌లోకి వచ్చినట్టు తెలిపారు. చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వారు కూడా జనజీవన స్రవంతిలోకి వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. ఈ 11 మంది లొంగిపోతే మావోయిస్టుల్లో ఉన్న తెలంగాణ వారంతా బయటికి వచ్చినట్టే అవుతుందన్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి (అప్రకటిత) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, కేంద్ర కమిటీ సభ్యుడు మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్నలు సాయుధ పోరాటాన్ని వదిలి మంగళవారం డీజీపీ ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో అదనపు డీజీలు మహేశ్ భగవత్, అనిల్‌కుమార్, విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్, ఐజీ సుమతితో కలిసి శివధర్‌రెడ్డి మాట్లాడారు.

కీలక నేతలు లొంగిపోతున్నారు..

'గత రెండేళ్లలో ఇప్పటివరకు నలుగురు సెంట్రల్ కమిటీ సభ్యులు సహా మొత్తం 544 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. మొత్తంగా చూస్తే ఇప్పటివరకు 5,865 మంది లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులపై కేసుల విషయంలో సానుభూతితో వ్యవహరిస్తాం. వారి హక్కులను కాపాడేందుకు ప్రయత్నిస్తాం. అవసరమైతే వారి ప్రాణాలకు మా ప్రాణాలు అడ్డువేస్తాం. మాకున్న సమాచారం ప్రకారం..మావోయిస్టు కేంద్ర కమిటీలో కీలకంగా ఉన్న ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి అడవుల బయట షెల్టర్‌లో ఉన్నారు. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీలో గణపతి, పుసునూరి నరహరి, బిష్రా అలియాస్ సాగర్ మాత్రమే మిగిలి ఉన్నారు..' అని డీజీపీ తెలిపారు. మావోయిస్టుల లొంగుబాటులో కీలకంగా వ్యవహరించిన ఎస్ఐబీ చీఫ్ సుమతి, ఆమె బృందాన్ని, ఇంటెలిజెన్స్ అదనపు డీజీ విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్నామన్నారు. కాగా లొంగిపోయిన మావోయిస్టులు తిప్పిరి తిరుపతి, మల్ల రాజిరెడ్డిలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున, బడే చొక్కారావు, నూనె నర్సింహారెడ్డిలకు ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ పునరావాస పథకం కింద డీజీపీ అందజేశారు.

తెలంగాణ నుంచి మిగిలిన 11 మంది వీళ్లే..

కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, ఈస్ట్ డివిజనల్ బ్యూరో సభ్యుడు, మావోయిస్టు టెక్నికల్ విభాగం ఇన్‌చార్జి పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ఒడిశా స్టేట్ కమిటీ సభ్యుడు ముప్పిడి సంబయ్య అలియాస్ సుదర్శన్, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ, కమ్యూనికేషన్ విభాగం ఇన్‌చార్జి వార్త శేఖర్ అలియాస్ మంగ్తు, గణపతి భార్య..మాడ్ డివిజన్ ఇన్‌చార్జి జోడే రత్నాబాయ్ అలియాస్ సుజాత, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో ఎడ్యుకేషన్ కమిటీ ఇన్‌చార్జి లక్కా సుశీల అలియాస్ రేల, దేవ్‌జీతో పాటు కంప్యూటర్ ఆపరేటర్ అనిల్‌కుమార్ అలియాస్ భగత్‌సింగ్, మాడ్ డివిజనల్ కమిటీ డీసీఎం రంగబోయిన భాగ్య అలియాస్ రూపీ, చర్లలో ఏసీఎం మడివి అడిమె అలియాస్ సంగీత, దేవ్‌జీ టీంలో పనిచేసే కాశపోగు భవానీ అలియాస్ సుగుణ, ఇల్లెందు నర్సంపేట ఏరియా కమాండర్ కుంజం ఇడామల్.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

మీడియా పాయింట్

హెరిటేజ్ లాభాల కోసం టీటీడీ పరువు తీస్తారా?

సీఎం చంద్రబాబు వ్యాపార ప్రయోజనాలే లక్ష్యం గా.. కేవలం హెరిటేజ్ సంస్థకు లాభం చేకూర్చడం కోసమే తిరుమల లడ్డూ ప్రసాదంపై అపవిత్ర ఆరో పణలు చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు హెరిటేజ్– ఇందాపూర్ డెయిరీ సంబంధాలపై చర్చ కోరగా ప్రభుత్వం ఐదు రోజులుగా తాత్సారం చేసింది. అసెం బ్లీలో మంగళవారం చర్చ సందర్భంగా వాస్తవాల కంటే రాజకీయ ఆరో పణలే ఎక్కువగా చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మాటలు మారుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆలయాలపై గతం లో జరిగిన ఘటనలను ప్రస్తావించి కూటమి ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది. దేవదేవుడి మీద రాజకీయ చర్యలు చేయడానికే ఉన్న ఆసక్తి.. వాళ్ల తప్పులను సరిదిద్దు కోవడంపై మాత్రం ఉండటం లేదు.

– రాజగొల్ల రమేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ

పాలనలో విఫలం.. శాంతి భద్రతలు శూన్యం

మీడియాతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం పాలనలో విఫలమయ్యిందని, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిం చాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంగళవారం ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడారు. కడప జిల్లా ఒంటిమిట్టలో ఉన్న కోదండ రామాలయాన్ని అభివృద్ధి చేస్తామని గతేడాది సీఎం చంద్రబాబు చెప్పి, మాట నిలుపుకోలేదని మండిపడ్డారు. వచ్చే శ్రీరామ నవమికి కనీసం రోడ్లయినా బాగుచేయాలని కోరారు. కూటమి నేతలంతా కుట్ర పన్ని శ్రీకాళహస్తిలో ఓ డ్రైవర్‌ని హత్యచేసి తమిళనాడు సరిహద్దుల్లో కాలువలో పడేశారని విచారణలో తేలినట్టు ఆరోపించారు. ప్రకాశం జిల్లాలో రేషన్ అక్రమాలపై అన్ని ఆధారాలున్నాయని, చర్యలు తీసుకునే దమ్ముందా అని నిలదీశారు. అంతా బాగుంటే అం గన్వాడీల చేత ధర్నాకు దిగుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

బాలికల సంరక్షణ బీమా మొత్తాలను చెల్లించాలి

శాసన మండలిలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్

తణుకు అర్బన్: బాలికల సంరక్షణ బీమా మొత్తాన్ని తల్లిదండ్రులకు చెల్లించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం మండలిలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. పేద వర్గాలకు చెం దిన ఆడ పిల్లల చదువు, వివాహం, సంక్షేమం కోసం ఉమ్మడి ఏపీలో సీఎంగా ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 2005లో 'బాలికా సంరక్షణ బీమా పథకం' ప్రారంభించారని గుర్తుచేశారు. బాలికకు 18 ఏళ్లు నిండితే, ఒకే కుమార్తె ఉన్న పక్షంలో రూ.1 లక్ష, ఇద్దరుంటే ఒక్కొక్కరికి రూ.60 వేలు చొప్పున వచ్చే విధంగా బీమా చేయించినట్టు చెప్పారు. ప్రస్తుతం సంబంధిత బాండ్లు మెచ్యూరిటీకి వచ్చిన పరిస్థితుల్లో ఐసీడీఎస్ కార్యాలయాల చుట్టూ నగదు కోసం తల్లిదండ్రులు కాళ్లరిగేలా తిరుగుతున్నారన్నారు.

సగటు జీవి వెలవెల

- భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు
- పట్టించుకోని పాలకులు

నిత్యావసరాల సరుకుల షాపు

కడప అగ్రికల్చర్: నిత్యావసర సరుకుల ధరలు బహిరంగ మార్కెట్‌లో జనాలకు దడ పుట్టిస్తు న్నాయి. ప్రతి నిత్యం వినియోగించే నిత్యావస రాల ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వాలు పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కిలో కొనుగోలు చేసే చోట అర కిలో కొనుగోలు చేసి సర్దుకుపోవాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఇలా ఎన్ని రోజులు కాలం వెళ్లతీయాలని వారు ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నారు.

ఆకాశాన్నంటిన వేరుశనగ విత్తనాలు

మొన్నటి వరకు కిలో రూ.120 ఉన్న వేరుశనగ విత్తనాల ధర అమాంతంగా పెరిగి అకాశాన్నం టింది. ప్రస్తుతం కిలో రూ.180 పలుకుతోంది. ఒక్క సారిగా కిలోపైన 60 పెరగడం చరిత్రలో ఎన్నడూ జరగలేదని ప్రజలు వాపోతున్నారు. జిల్లాలో ఈ ఏడాది వేరుశనగ సాగు గణనీయం గా తగ్గింది. రబీ సీజన్‌కు సంబంధించి వేరుశనగ సాధారణ సాగు 5079 హెక్టార్లు కాగా ఈ ఏడాది రబీలో 2192 హెక్టార్లలో మాత్రమే సాగైంది. సాగు సగానికి పైగా తగ్గడం కూడా ధర పెరగడా నికి ఒక కారణంగా చెప్పవచ్చు.

కంది బేడలు, మినుములు అంతే..

ఉమ్మడి కడప జిల్లాలో కంది బేడలు, మినుముల ధరలు భారీగా పెరిగాయి. దీంతో సామాన్యులు కందులు కొని పప్పు చేసుకునే పరిస్థితి కనిపిం చడం లేదు. చాలా మంది సామాన్యులు కూడా అన్ని కూరల కంటే పప్పును ఎక్కువగా చేసుకు నేందుకు ఇష్టపడతారు. కానీ కంది బేడల ధర పెరగడంతో.. పప్పు కూడా చేసుకునే పరిస్థితి కనిపించడం లేదు. అలాగే మినుముల ధర పెర గడంతో సామన్యులకు భారంగా మారింది. మొన్నటి వరకు కిలో రూ.120 ఉన్న కందిబేడలు ప్రస్తుతం 135కు చేరాయి. మినుములు కిలో 105 ఉండగా రూ.115కు చేరాయి.

సలసల కాగుతున్న నూనెలు

ప్రస్తుతం ఏ నూనె ధర చూసినా సలసల కాగు తోంది. మొన్నటి వరకు పామాయిల్ కిలో 115 ఉండగా ప్రస్తుతం కిలో 143కి చేరింది. చాలా మంది సామాన్యులు పామాయిల్‌నే ఎక్కువగా వాడతారు. అలాంటిది పామాయిల్ ధర కూడా పెరగడంతో అల్లాడుతున్నారు. ఇక వేరుశనగ నూనె గురించి చెప్పనవసరం లేదు. మొన్నటి వరకు కిలో 165 ఉండగా 180కి చేరింది. అలాగే సన్‌ఫ్లవర్ 165 నుంచి 185కి పెరిగింది. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ధరలు ఇప్పటికి ఇప్పుడు తగ్గే పరిస్థితి కనిపించడం లేదని పలువురు వ్యాపారులు తెలుపుతున్నారు. దీంతో ప్రజలు భయపడుతున్నారు.

ధరలు చూస్తే భయం వేస్తోంది

బజారులో నిత్యావసర సరుకుల ధరలు వింటే భయమేస్తోంది. సామాన్యుడి నుంచి ప్రతి ఒక్కరూ వాడు కునే కంది పప్పు ధర కిలో మీద 15 రుపాయలు పైన పెరిగింది. దీంతో సామాన్యుల నుంచి పెద్దవారి వరకు ఇబ్బందులు పడాల్సిం దే. ధరల నియంత్రణ విషయంలో ప్రభుత్వం కల్పించుకోవాల్సిన అవసరం ఉంది.

– కొండారెడ్డి, సుంకేసుల, ఖాజీపేట మండలం

సామాన్యులకు పెనుభారం

నూనె ధరలు అమాం తంగా పెరిగాయి. ఇది సామాన్యులకు కదు భారంగా మారింది. దీంతో పండుగలు పబ్బాలు కూడా చేసుకునే పరిస్థితి కని పించడం లేదు. ఒక విధంగా చెప్పాలంటే సామాన్యులు బతికే పరిస్థితి లేదు. పామాయిల్ నుంచి వేరశనగ నూనె, సన్‌ఫ్లవర్ నూనెలు భారీగా పెరిగాయి. దీంతో అందరూ ఇబ్బం దులు పడుతున్నారు. – శివరామిరెడ్డి,

ఆదినిమ్మాయపల్లె, వల్లూరు మండలం

కొటియా గ్రామాల సమస్యను పరిష్కరించాలి

సాక్షి, అమరావతి: ఆంధ్ర–ఒడిశా సరిహద్దుల్లోని కొటియా గ్రామాల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో అడవితల్లి బాట కార్యక్రమంపై మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో జియో సడక్ కార్యక్రమంలో మరిన్ని గిరిజన ప్రాంత రోడ్లు మిళితం చేయాలన్నారు. కొత్త గ్రామాలను కలుపుతూ రోడ్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఒడిశా సరిహద్దులోని 10 గ్రామాలను ఒడిశా–ఏపీ ప్రభుత్వాలు తమవి అంటే తమవని చెబుతున్నాయన్నారు. అక్కడ ప్రజలకు రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉందన్నారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నాయని, రెండుసార్లు ప్రజలు ఓట్లు వేస్తున్నట్టు చెప్పారు. ఏపీ అధికారులు కొటియా గ్రామాల్లోకి రానివ్వకుండా ఒడిశా ప్రభుత్వం పోలీసులను పెడుతోందని చెప్పారు. అంతకుముందు కొణతాల ప్రశ్నలకు పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తరపున పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బదులిస్తూ.. పీఎం జనమన్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, పీఆర్ఆర్ పథకాల కింద 466 గిరిజన గ్రామాలకు 1070.94 కిలోమీటర్లలో రూ.1077.26 కోట్లు నిధులు మంజూరైనట్టు చెప్పారు.

నిండు సభలో తప్పుడు సమాచారమా?

- ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

సాక్షి, అమరావతి: పెద్దల సభలో స్వాక్షాత్తూ మం త్రులే తప్పుడు సమాచారం ఇస్తూ సభను తప్పు దోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మం గళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'జమ్మలమడుగు ని యోజకవర్గంలో రాజోలి ప్రాజెక్టు నిర్మాణానికి వైఎస్ జగన్ ప్రభుత్వం టెండర్లు పిలిచింది. పట్టా ఉన్న ప్రతి రైతు దగ్గర నుంచి భూ సేకరణకు అగ్రిమెంట్ చేసుకుంది. ముంపునకు గురవుతున్న 8 వేల ఎకరాల్లో 4 వేల ఎకరాలకు అవార్డు పాస్ చేసింది. ఈ విషయం పై సభలో అడిగితే అవార్డ్ పాస్ చేయలేదని సమాధానం ఇచ్చారు. రైతులకు నష్టపరిహారం కింద ఎకరాకు రూ.12.50 లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు, లోకేశ్ చెప్పారు. స్థానికంగా పోటీ చేసి, గెలిచిన అభ్యర్థి అయితే రూ.24 లక్షలు ఇస్తామని ప్రచారం చేశారు. ఆ విధంగా పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా అంటే అదీ లేదన్నారు. రాజోలి ప్రాజెక్టు ముంపు ప్రాంత రైతులకు పరిహారం చెల్లిస్తున్నారా అని అడిగితే ఆ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. అవార్డు పాస్ కాలేదని సభకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. కానీ మూడేళ్ల క్రితమే పాస్ అయ్యింది. ప్రాజెక్టు విషయంలో పూర్తిగా చేతులెత్తేశారు. తప్పుడు సమాచారంతో సమాధానం ఇవ్వడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం' అని పేర్కొన్నారు.

మేకా శేషుబాబుపై సస్పెన్షన్ ఎత్తివేత

సాక్షి, అమరావతి: మాజీ ఎమ్మెల్సీ, పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మేకా శేషుబాబుపై సస్పెన్షన్ ఎత్తివేసినట్టు వైఎస్సార్‌సీపీ ప్రకటించింది. గతంలో ఈయనపై విధించిన సస్పె న్షన్‌ను పార్టీ క్రమశిక్షణ కమిటీ సిఫారసుల మేరకు ఎత్తివేస్తున్నట్టు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది.

సరెండర్ లీవ్ పెండింగ్ బిల్లులు చెల్లించండి: ఆప్టా

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సరెండర్ లీవ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయుల అసోసియేషన్ (ఆప్టా) ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది. 2022 నుం చి బిల్లులు ఇంత వరకూ చెల్లించలేదని, ఆ బిల్లులకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు టాక్స్ కూడా చెల్లించారని ఆప్టా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ప్రకాశ్‌రావు, ఎంజీ మెహదీ గుర్తు చేశారు.

లడ్డూ చుట్టూ బడ్జెట్ సమావేశాలు

సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

సాక్షి, న్యూఢిల్లీ: ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు కల్తీ లడ్డూ చుట్టూ తిరుగుతున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. రూ.3 లక్షల కోట్లకు పైగా ఉన్న బడ్జెట్‌పై సమగ్ర చర్చ జరిగేదిశగా అధికారపక్షం ముందుకెళ్లకపోవడం దురదృష్టకరమన్నారు. మంగళవారం ఢిల్లీలో రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. టీడీపీ, జనసేన, బీజేపీతో పాటు వైఎస్సార్‌సీపీ సభ్యులు కూడా లడ్డూ వివాదం పైనే గంటల తరబడి మాట్లాడుతున్నారని విమర్శించారు.

తిరుపతిలో డేటా రికవరీ సెంటర్

సాక్షి, అమరావతి: డేటా డిజాస్టర్ రికవరీ సెం టర్‌ను ప్రభుత్వం త్వరలో తిరుపతిలో ఏర్పాటు చేయనుంది. ఏపీ స్టేట్ డేటా సెంటర్ రూ.194 కోట్లతో బిల్డ్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో తిరుపతిలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీస్ క్యాంపస్‌లో ఏర్పాటు చేయడానికి అనుమతిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'విశాఖను పర్యాటక హబ్‌గా మారుస్తాం'

సాక్షి, అమరావతి: విశాఖను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిం చినట్టు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. మంగళవారం శాసనసభలో సభ్యు లు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఇటీ వల పెట్టుబడి సదస్సుల్లో రూ.8,650 కోట్లు విలువైన ప్రాజెక్టుల ఒప్పందాలు విశాఖలో పెట్టేందుకు చేసుకున్నామన్నారు. 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో సింహాచలం, బౌద్ధ, బీచ్, ఎకో టూరిజం, థీమ్ సర్క్యూట్లను అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖ–భువనేశ్వర్– కోల్ కత్తా, విశాఖపట్నం– చెన్నై– ట్యూటి కోరన్‌ను సీక్రూజ్ సర్క్యూట్‌గా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించామన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల ఆందోళన విరమణ

సాక్షి, అమరావతి: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఉద్యోగులు ఆందోళన విర మించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి కె.అచ్చెన్నాయుడు అధ్యక్షతన వ్యవ సాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, ఆర్సీఎస్ అహ్మద్‌బాబు, ఆప్కాబ్ ఎండీ రామకృ ష్ణతో కలిసి నిర్వహించిన ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో చర్చల అనంతరం ఉద్యోగులు ఆందోళన విరమిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో డిసెంబర్ 6 నుంచి కొనసాగుతున్న పీఏసీఎస్ ఉద్యోగుల ఆందోళనకు తెరపడినట్టయింది.

గనుల శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్‌కు పదోన్నతి

సాక్షి, అమరావతి : గనులు, భూగర్భ శాఖ ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా పని చేస్తున్న డబ్ల్యూబీ చంద్రశేఖర్‌కు ప్రభుత్వం డైరెక్టర్‌గా పదోన్నతి ఇచ్చింది. అదనపు డైరెక్టర్ హోదాలో ఆయన ఇప్పటివరకూ ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పుడు ఆయనకు డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ అదే పోస్టులో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నెలాఖరులో ఆయన రిటైర్ కానున్నారు. అనంతరం ఆయన్ను డైరెక్టర్‌గా కొనసాగించేందుకు వీలుగా ఈ పదోన్నతి ఇచ్చినట్లు తెలిసింది.

రాష్ట్రవ్యాప్తంగా 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు

ఎంవీపీకాలనీ: సర్క్యులర్ ఎకానమీ అభివృద్ధే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ వెల్లడించారు. విశాఖ వేదికగా సీఐఐ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్త సర్క్యులర్ ఎకాలనీ అండ్ గ్రీన్ కంపెనీస్ అంశంపై నిర్వహించిన కాన్ఫిరెన్స్‌ను ఆయన మం గళవారం ప్రారంభించారు. ఆయనమాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టి జరగాలనే లక్ష్యంతో సర్క్యులర్ ఎకానమీ పాలసీ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందన్నారు. దేశంలోనే తొలిసారి ఈ పాలసీ సమగ్ర విధానాలను అందు బాటులోకి తెచ్చిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 5 సర్క్యులర్ ఎకానమీ పార్కులు, 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు, గ్రామీణ ప్రాంతాల్లో 220 ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ యూనిట్స్, విజయవాడలో సెంటర్ ఫర్ ఎక్సలెస్ కార్యాలయాన్ని అందుబాటు లోకి తెస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని డంప్‌యార్డ్ రహితంగా తీర్చిదిద్దుతా మన్న ఆయన ఆయా యూనిట్లు ద్వారా లక్షల టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసి దాన్ని రీసైక్లింగ్ ఇండస్ట్రీలకు అందజేయనున్నట్లు తెలిపారు.

ఆశల వల.. చిక్కి విలవిల

యువతను ఊరిస్తున్న షేర్ మార్కెట్...బెట్టింగ్ యాప్స్

- తెలిసీ తెలియకుండానే యాప్స్ ద్వారా లావాదేవీలు
- షేర్ మార్కెట్‌లో ఎఫ్అండ్ఓ ఆడుతూ భారీగా నష్టపోతున్న వైనం
- లాభాల ఆశతో పెట్టుబడి కోసం దొరికిన చోటల్లా అప్పులు
- ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్‌లోనూ రూ.లక్షలు లాస్
- దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలు..తల్లిదండ్రులకు గర్భశోకం

పుట్టపర్తి: వాళ్లంతా చదువుకున్న వాళ్లే..అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ఆరితేరిన వారే. కానీ ఆశల వలకు చిక్కి విలవిల్లాడుతున్నారు. నిమిషాల్లో వేలు, లక్షలు సంపాదించాలని ఉన్నదంతా పోగొ ట్టుకుంటున్నారు. కొందరు షేర్ మార్కెట్‌పై అవగా హన లేక అత్యాశకు పోయి నష్టాలపాలవుతుం డగా... మరికొందరు మాత్రం తాహతుకు మించి బెట్టింగ్‌లు వేస్తూ జీవితాలను పందేలకు అప్పగిస్తు న్నారు. అంతిమంగా కుటుంబానికి అండగా ఉండా ల్సిన వారు.. భారంగా మారుతున్నారు. మరికొం దరు క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలతో తల్లిదండ్రులకు మానసిక్షోభ మిగులుస్తున్నారు.

అసలేమీ తెలియకుండానే...

చాలా మంది యువత ఇప్పుడు తమ స్నేహితులు, తెలిసిన వారు చెప్పిన మాటలను తలకెక్కించుకుం టున్నారు. ముఖ్యంగా షేర్ మార్కెట్ గురించి ఏ మాత్రం అవగాహన లేకుండానే సెల్ ఫోన్‌లో ఏదో ఒక బ్రోకరేజీ సంస్థ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని పెట్టుబడి పెడుతున్నారు. అయితే తెలియని తనంతో ఎఫ్అండ్ఓ (ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్) ఆడుతుండటంతో రోజుల వ్యవధిలోనే ఉన్నదంతా ఊడ్చుకుపోతుండగా...పోయినదాన్ని తిరిగిరాబట్టుకోవాలన్న లక్ష్యంతో అప్పులు చేస్తు న్నారు. ఇక బెట్టింగ్ యాప్స్ బారిన పడుతున్న వారి సం ఖ్య కోకొల్లలు. అబ్బే మేము బెట్టింగ్ జోలికే వెళ్లమంటూ బయటకు చెప్పినా యాప్స్ డౌన్ లోడ్ చేసి రోజూ వేలల్లో బెట్టింగ్ వేస్తు న్నారు. ఇలాంటి వారంతా ఎక్కువగా ఒంటరిగా గడుపుతూ స్నేహితులకు దూరంగా ఉంటుంటారు. ఈక్రమంలో ఏదైనా ఇబ్బంది తలెత్తినా కనీసం మాట సాయం చేసే వారే కనిపించని పరిస్థితుల్లో దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు.

స్నేహితులతో గడపాలి



నేటి యువత ఆన్‌లైన్ గేమ్స్, షేర్ మార్కెట్ లోనూ ఎక్కువగా విపరీతమైన పోకడలకు ఆక ర్షితులవుతున్నారు. దీంతో భారీగా డబ్బు లు పోగొట్టుకోవటంతో పాటుజీవితాలు నాశనం చేసుకుంటున్నారు. ఇలాంటి వారికి మొదట సెల్‌ఫోన్‌ను దూరం ఉంచాలి. ఒంటరిగా ఉండకుండా మనుషుల మధ్య ఉండే విధంగా చూడాలి. ఎక్కువగా వారి బాగుకోరే స్నేహితులతో గడిపేలా చూడాలి. తద్వారా డబ్బు పోగొట్టుకుని డిప్రెషన్‌కు గురైనా వెంటనే తేరుకుంటారు.

– ఎండ్లూరి ప్రభాకర్,
మానసిక వైద్యుడు, అనంతపురం

యువతను చైతన్యవంతం చేస్తున్నాం

నేటి యువత సాంకేతికతను అందిపుచ్చుకుంటోంది. కొందరు మంచి మార్గంలో పయనిస్తుండగా.. మరి కొందరు ఈజీ మనీ కోసం ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ బారిన పడుతున్నారు. దీనివల్ల వారు నష్టపోవడమే కాకుండా కుటుం బాలను వీధిన పడేస్తున్నారు. బెట్టింగ్, ఇతర యాప్స్‌ల వినియోగం లేకుండా తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు యువతకు హిత బోధ చేయాలి. పోలీసు శాఖ తరపున ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఏది మంచి... ఏది కాదో తెలియజెపుతూ యువ తను చైతన్యవంతం చేస్తున్నాం. – సతీష్ కుమార్, ఎస్పీ

- అజ్ఞాత వ్యక్తుల సమాచారంతో 2024 డిసెంబర్ 2న కొట్టక్కి వద్ద 833 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
- జూన్ 14, 2025న రామభద్రపురంలో 26 కిలోల గంజాయి నిల్వలు బహిర్గతం
- గత నెలలో కొట్టక్కి వద్ద 56 కిలోల గంజాయిని పోలీసులు సీజ్ చేశారు.
- ఈనెల 19న బొబ్బిలి మండలం కోమటిపల్లిలో విద్యాసంస్థల సమీపంలోని తోటల్లో గంజాయి సేవిస్తున్న 11 మంది యువత, విద్యార్థులను పట్టుకుని వారి వద్ద నుంచి 4.774 కిలోల గంజాయి, 8 సెల్‌ఫోన్లు, ఒక మోటారు బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
- అదేరోజు కోమటిపల్లిలో పట్టపగలు కళాశాలకు వెళ్తున్న విద్యార్థినులను అటకాయించి వేధింపులకు పాల్పడుతున్న యువతను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అమ్మ నాయనో..!

బొబ్బిలిలో.. గంజాయి రాజ్యం..!

- గంజాయిమత్తులో వేధింపులు
- భయంతో విద్యార్థులు, తల్లిదండ్రులు
- మన్యం జిల్లాలో నిఘా పెంచిన పోలీసులు

బొబ్బిలిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

బొబ్బిలి:

బొబ్బిలి నియోజకవర్గంలో గంజాయి వాస నలు గుప్పుమంటున్నాయి. చరిత్రకు, ప్రశాం తతకు, చక్కని చదువులకు నిలయమైన బొబ్బిలి... ఇటీవల కాలంలో గంజాయి వినియోగం, అమ్మ కాల కేంద్రంగా మారింది. ఇది సామాన్యులను కల వరపెడుతోంది. రాజుల పాలనలో గంజాయి రాజ్యం రాజ్యమేలుతోందన్న అపవాదు ఉంది. విచ్చలవిడిగా, విద్యాసంస్థలకు సమీపంలో గం జాయి అమ్మకాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆం దోళనకు గురిచేస్తున్నాయి.

గంజాయి అమ్మకం, సేవించడంలో మైనర్లు సైతం ఉండడం పోలీస్ వర్గాలను సైతం విస్మయప రుస్తోంది. గంజాయి మత్తులో యువత చేస్తున్న వికృతచేష్టలు, దొంగతనాలు, లైంగిక వేధింపులు పోలీసులకు సవాల్ విసురుతున్నాయి. పాలకుల అసమర్థతను ఎత్తిచూపుతున్నాయి. అర్ధరాత్రి వేళ మహిళ ఒంటరిగా రోడ్డుపై నడచివెళ్లే రోజులు రావాలని మహాత్మా గాంధీ కలలుగన్న చోట పట్ట పగలు కూడా బాలికలు రోడ్డుపై వెళ్లేందుకు భయపడతున్న పరిస్థితులు దాపురించడం సభ్యస మాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. బొబ్బిలి ప్రాంత తల్లిదండ్రులు, ప్రజలను భయకంపి తులను చేస్తోంది. ఇటీవల కాలంలో గంజాయి, మద్యం వినియోగం ఎక్కువైంది. బెల్టు షాపులు విచ్చలవిడిగా ఉండడంతో మద్యం ఏరులై పారు తోంది. యువత చెడువ్యసనాలకు అలవాటుప డుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారన్న వాదన బొబ్బిలితో పాటు మన్యం జిల్లా ప్రజల నుంచి వినిపిస్తోంది.

గంజాయిని తూకం వేస్తున్న పోలీసులు (ఫైల్)

విద్యార్థులైనా ఉపేక్షించేదే లేదు



గంజాయి సేవించిన విద్యా ర్థులను వారి భవిష్యత్తు పోతుందని ఇన్నాళ్లూ కేసులు నమోదు చేయకుం డా కౌన్సెలింగ్ ఇచ్చి ఉపే క్షించాం. ఇక ఆ ప్రసక్తే లేదు. నేరుగా కేసులు బనాయిస్తాం. ప్రతీవారం ఏదో ఒక ప్రాంతం లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తాం. డ్రగ్స్‌రహిత బొ బ్బిలే లక్ష్యంగా పనిచేస్తాం.

– కె.నారాయణరావు, సీఐ, బొబ్బిలి

ఎందులో నైపుణ్యం...!

బొబ్బిలి నియోజకవర్గంలోని నాలుగు మండ లాలు, మున్సిపాలిటీలో యువత, నిరుద్యోగులు, విద్యార్థుల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రాలు తెరు స్తానని ఎమ్మెల్యే బేబీనాయన తన ఎన్నికల ప్రచారంలో ఊదర గొట్టారు. 20 నెలల పాలనలో నైపుణ్య శిక్షణ కేంద్రాల మాటే మరిచిపోయారు. కనీసం విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడి పించే మార్గాలు, ఉద్యోగకల్పన దారులు చూపక పోవడంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

గంజాయి వినియోగం అనర్థదాయకం

గంజాయి వినియోగం వల్ల యువత విపరీత పోకడలకు పాల్పడతారు. రన్‌ఎమాక్ అనే రుగ్మత వల్ల ఇది సంభవిస్తుంది. డెలీడెడ్రమామ్స్, పొకై న్‌బగ్స్ వల్ల ఒంటిపై ఏవో పాకుతున్నట్టు వివిధ రకాల మానసిక సమస్యలు తలెత్తి వారి భవిష్యత్తుకు అవ రోధాలు ఏర్పడతాయి. పిల్లల నడతపై తల్లిదం డ్రులు నిఘా ఉంచాలి.

– డాక్టర్ రామ్‌నరేష్, ఎంఎస్, బొబ్బిలి

నిరుద్యోగం దారులు చూపిస్తోంది



యువతకు నిరుద్యోగం, కోరికలు ఎక్కువవుతున్నాయి. వ్యవస్థలో లోపాలు సరిది ద్దాల్సిన పాలకులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారు. యువతకు పనిలేదు. ఆర్థిక వ్యవస్థ పాడయింది. గంజాయితో పాటు దోపిడీలను అలవాటు చేసుకునే పరిస్థితు లున్నాయి. 90 రోజులు బెయిలబుల్ ఇవ్వని కేసుల్లో విశాఖ జైలులో ఉన్న సామర్థ్యాన్ని మించి ఖైదీ లుంటే.. అందులో గంజాయి బ్యాచ్ అత్యధికంగా ఉన్నారు. గంజాయి జోలికి వెళ్లకుండా ఉండాలం టే యువతకు మంచి మార్గం చూపాలి.

– పొట్నూరు శంకరరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు

ముమ్మాటికీ పాలకుల వైఫల్యమే!

యువతకు ఉద్యోగ కల్పన, నైపుణ్య శిక్షణ, ఉపాధి బాటలు వేయడంలో పాలకులు విఫలమ వుతున్నారు. ఏవో హామీలు గుప్పించేయడం, ఆ తరువాత వదిలేయడం చేస్తున్నారు. దీనివల్ల యువత చెడు మార్గాన పయనిస్తున్నారు. పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప ఆచరణ శుద్ధి కనిపిం చడంలేదు. విద్యార్థుల భవిష్యత్తుపై మాటలు కాకుండా అచరణ చూపాలి. – బి రవికుమార్,

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్

టాలీవుడ్‌లో ప్రెజెంట్ కథానాయికల కోసం సెర్చ్ జరుగుతోంది. అనౌన్స్ చేసిన సినిమాలు చాలానే ఉన్నాయి. కానీ ఈ కథానాయకుల సరసన నటించే కథానాయికలు ఎవరు? అనే విషయాలపై స్పష్టత రావడం లేదు. కానీ ఫలానా హీరో సినిమాలో ఫలానా హీరోయిన్ 'ఇన్' అయ్యారనే వార్తలు గట్టిగానే వినిపిస్తు న్నాయి. ఆ వివరాలపై ఓ లుక్ వేయండి.

చిరంజీవి
వెంకటేశ్
రామ్‌చరణ్
బాలకృష్ణ
ప్రభాస్

కార్తీ
నాని
శర్వానంద్
కీర్తి సురేష్
ప్రియమణి
నయనతార

హీరోయిన్ ఎవరు?

● టాలీవుడ్‌లో కొత్త జోడీలు షురూ

తండ్రీ కూతుళ్ల అనుబంధం

అన్నదమ్ముల అనుబంధం కథాంశంగా చిరంజీవి హీరోగా నటించి, బాబీ దర్శకత్వం వహించిన 'వాల్తేరు వీరయ్య' సినిమా 2023 సంక్రాంతికి విడుదలై, హిట్‌గా నిలిచింది. మళ్లీ చిరంజీవి హీరోగా బాబీ డైరెక్షన్‌లో ఓ సినిమా రానుంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ ఈ సినిమాను నిర్మించనున్నారు. మార్చి మొదటి వారంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరుగుతుందని, ఈ ఏడాది మేలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని ఫిల్మ్‌నగర్ సమాచారం. అలాగే ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ అయ్యేలా షూట్ ప్లాన్ చేస్తున్నారట దర్శకుడు బాబీ. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. అలాగే నటీనటుల ఎంపికపై కూడా దృష్టి పెట్టారట బాబీ. ఈ సినిమా కథాంశం ప్రధానంగా తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో సాగుతుందని తెలిసింది. కాగా ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు ప్రియమణిని ఎంపిక చేశారట మేకర్స్. అలాగే చిరంజీవి కుమార్తె పాత్ర కోసం సారా అర్జున్, కృతీశెట్టి, అనస్వరా రాజన్, ప్రీతీ ముకుందన్ వంటి యువ హీరోయిన్ల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ ప్రీతీ ముకుందన్ ముందు వరసలో ఉన్నారట. మరి... ఈ చిత్రంలో చిరంజీవి భార్యామణిగా ప్రియమణి, ఆయన కుమార్తెగా ప్రీతీ ముకుందన్ పేర్లు ఖరారు అవుతాయా? లెట్స్ వెయిట్ అండ్ సీ.

నాలుగోసారి...

'వీరసింహారెడ్డి' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేనిల కాంబినేషన్‌లో మరో సినిమా రానుంది. బాలకృష్ణ కెరీర్‌లోని 111వ సినిమా ఇది. తొలుత ఈ సినిమాకు ఓ భారీ హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ కథ అనుకున్నారు. ఇందులో నయనతారను హీరోయిన్‌గా అనుకున్నారు. అధికారిక ప్రకటన కూడా వచ్చింది. అయితే కొన్ని కారణాల వల్ల ఈ హిస్టారికల్ కథను కాస్త పక్కన పెట్టి, ఓ పక్కా మాస్ కమర్షియల్ సినిమా కథను ఫైనలైజ్ చేశారట. త్వరలోనే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుంది. అయితే ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు మాత్రం నయనతారనే ఫిక్స్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. ఈ విషయంపై త్వరలోనే ప్రకటన రానుందనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. 'సింహా, శ్రీరామరాజ్యం, జై సింహా' వంటి చిత్రాల తర్వాత బాలకృష్ణ–నయనతార జోడీ నాలుగోసారి రిపీట్ అవుతుందా? వేచి చూడాలి.

వెంకీ సరసన కీర్తి ?

సంక్రాంతి పండక్కి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలను ప్రేక్షకుల ముందుకు తెచ్చి, బ్లాక్‌బస్టర్ హిట్స్ అందుకుంటున్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ ఏడాది సంక్రాంతికి చిరంజీవితో అనిల్ రావిపూడి చేసిన 'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమా విడుదలై, బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ సక్సెస్ జోష్‌లో తన తర్వాతి సినిమా రిలీజ్‌ను సంక్రాంతికే ఫిక్స్ చేశారు అనిల్ రావిపూడి. వరుస హిట్స్ సాధిస్తుండటంతో అనిల్ రావిపూడి తర్వాతి సినిమాపై అంచనాలు మరింత ఎక్కువయ్యాయి. 'ఎఫ్ 2, ఎఫ్ 3, సంక్రాంతికి వస్తున్నాం' వంటి సినిమాల తర్వాత వెంకటేశ్‌తో అనిల్ రావిపూడి మరో సినిమా చేయనున్నారని, ఈ సినిమాయే 2027 సంక్రాంతికి రిలీజ్ అవుతుందనే టాక్ వినిపిస్తోంది. అలాగే ఈ సినిమాకు 'బామ్మర్ది బాల్‌రెడ్డి' అనే టైటిల్ కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరుగుతోంది. వీటితో పాటు ఈ చిత్రంలో కీర్తి సురేష్, పూజా హెగ్డే హీరోయిన్స్‌గా నటించనున్నారనే టాక్ వినిపించింది. మరి... వెంకటేశ్ సరసన కీర్తి సురేష్ తొలిసారి హీరోయిన్‌గా కనిపిస్తారా? వేచి చూడాలి.

దీపిక ప్లేస్‌లో సాయి పల్లవి?

హీరో ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సైంటిఫిక్ అండ్ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచరస్ సినిమా 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ 'కల్కి సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా వచ్చిన తొలి భాగం 'కల్కి 2898 ఏడీ' సినిమాలో ప్రభాస్ హీరోగా నటించగా, అమితాబ్ బచ్చన్, దీపికా పదుకోన్, కమల్‌హాసన్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. 2024 జూన్ 27న విడుదలైన ఈ సినిమా దాదాపు రూ.1200 కోట్లు కలెక్ట్ చేసి, బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. 'కల్కి సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా 'కల్కి 2' (కల్కి 2898 ఏడీ 2) సినిమా రానుంది. ఈ మూవీ చిత్రీకరణ మొదలైంది. అమితాబ్ బచ్చన్–కమల్ హాసన్ పాల్గొంటుండగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. వచ్చే నెల ప్రభాస్ కూడా ఈ షూట్‌లో పాల్గొంటారు. అయితే దీపికా పదుకోన్ మాత్రం ఇక ఈ 'కల్కి2898 ఏడీ' సినిమా ఫ్రాంచైజీలో కనిపించరు. కొన్ని కారణాల వల్ల ఈ సినిమాలో దీపిక నటించడం లేదని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో 'కల్కి2898 ఏడీ' సినిమాలో దీపిక పోషించిన సుమతి పాత్రను ఎవరు చేస్తారనే చర్చ టాలీవుడ్‌లో జరుగుతోంది. దీపిక ప్లేస్‌లో సాయిపల్లవి ఫైనలైజ్ అయ్యారని సమాచారం. త్వరలోనే ఈ విషయంపై అధికారిక ప్రకటన రానుందని టాక్.

మీనాక్షీ చౌదరి
ఆషికా రంగనాథ్
సాయిపల్లవి

కృతీ సనన్

రామ్‌చరణ్‌కు జోడీగా...

'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ సినిమా తర్వాత హీరో రామ్‌చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో మరో సినిమా రానుంది. ఆల్రెడీ ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. సుకుమార్ అండ్ టీమ్ స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా కథ గురించి హీరో రామ్‌చరణ్, దర్శకుడు సుకుమార్‌ల మధ్య ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిగాయి. ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. కాగా, ఈ సినిమా చిత్రీకరణను ఈ ఏడాదే ప్రారంభించాలని సుకుమార్ అండ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రలో నటించనున్నారంటూ సమంత, రష్మికా మందన్నా వంటి తారల పేర్లు తెరపైకి వచ్చాయి. తాజాగా హీరోయిన్ కృతీ సనన్ పేరు ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. మహేశ్ బాబు 'వన్: నేనొక్కడినే' తో తెలుగుకి పరిచయం అయిన కృతీ సనన్, ఆ తర్వాత నాగచైతన్య 'దోచెయ్', ప్రభాస్ 'ఆదిపురుష్' వంటి సినిమాల్లో నటించారు. మరి... రామ్‌చరణ్ సరసన కూడా ఈ బ్యూటీ కనిపిస్తారా? అన్న ప్రశ్నకు సమాధానం దొరకాలంటే మరికొంత సమయం వేచి ఉండక తప్పదు. సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ పతాకాలపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ సినిమాను నిర్మించనున్నారు.

రోమియో కోసం యానిమల్ బ్యూటీ

నాని హీరోగా సుజిత్ డైరెక్షన్‌లో రానున్న లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా 'బ్లడీ రోమియో'. 'శ్యామ్ సింగరాయ్' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత నానీతో వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న సినిమా ఇది. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుంది. కాగా ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రలో ఇంకా ఎవరూ అఫీషియల్‌గా కన్ఫార్మ్ కాలేదు. జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్ వంటి హీరోయిన్ల పేర్లు ఇటీవల వినిపించాయి. కానీ తాజాగా 'యానిమల్' మూవీ ఫేమ్ త్రిప్తి దిమ్రి పేరు తెరపైకి వచ్చింది. 'బ్లడీ రోమియో' టీమ్ త్రిప్తితో సంప్రదింపులు జరుపుతోందని, ఈ సినిమాలో ఆమె హీరోయిన్‌గా కన్ఫార్మ్ కావొచ్చని తెలిసింది. నాని–త్రిప్తి జోడీగా ఇప్పటివరకు కలిసి నటించలేదనే విషయం తెలిసిందే. మరోవైపు ప్రస్తుతం నాని 'ది ప్యారడైజ్' సినిమా చేస్తున్నారు. బ్లాక్‌బస్టర్ మూవీ 'దసరా' తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో ఈ సినిమా రూపొందుతోంది. మోహన్‌బాబు, సంపూర్ణేష్ బాబు, రాఘవ్ జూయల్ ఈ సినిమాలోని ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కాగా, ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రలో కయాదు లోహర్ నటిస్తున్నారని తెలిసింది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ మూవీ ఆగస్టు 21న రిలీజ్ కానుంది.

త్రిప్తి దిమ్రి
కయాదు లోహర్

శర్వా సరసన..

ఇటీవలే 'నారీ నారీ నడుమ మురారీ'తో సూపర్ హిట్ అందుకున్నారు శర్వానంద్. ప్రస్తుతం 'భోగి' సినిమా చిత్రీకరణతో బిజీగా ఉన్నారు శర్వా. అలాగే దర్శకుడు శ్రీను వైట్లతో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ చేయనున్నారు శర్వా. 'నారీ నారీ నడుమ మురారీ' సినిమా సక్సెస్ మీట్‌లో ఈ సినిమాను ప్రకటించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ సినిమాను నిర్మించనున్నారు. కాగా, ఈ చిత్రంలోని హీరోయిన్ పాత్రకు ఆషికా రంగనాథ్‌ను ఎంపిక చేశారట మేకర్స్. ఈ సినిమా వచ్చే సంక్రాంతికి విడుదల కానుంది.

గ్రీన్ సిగ్నల్?

హీరోగా కార్తీ తెలుగులో ఓ స్ట్రయిట్ ఫిల్మ్ చేయనున్నారని తెలిసింది. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో నాగవంశీ నిర్మించనున్నారట. 'మ్యాడ్, మ్యాడ్ 2' చిత్రాల తర్వాత దర్శకుడు కల్యాణ్ శంకర్ ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ స్టోరీని రెడీ చేశారట. ఈ కథ కార్తీకి నచ్చిందని, దీంతో సినిమా చేసేందుకు ఒప్పుకున్నారని టాక్. అంతేకాదు... ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు మేకర్స్ మీనాక్షీ చౌదరిని సంప్రదించారని భోగట్టా. సితార సంస్థ నుంచి వచ్చిన 'లక్కీ భాస్కర్, అనగనగ ఒకరాజు' వంటి హిట్ సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు మీనాక్షీ చౌదరి. ఇప్పుడు ఈ సంస్థ కార్తీతో నిర్మించాలనుకుంటున్న సినిమాలో మీనాక్షి భాగమవుతారా? వేచి చూడాల్సిందే.

ఇలా ఫలానా హీరో సినిమాలో ఫలానా హీరోయిన్ నటించనున్నారంటూ వార్తల్లో ఉన్న కాంబినేషన్స్ మరికొన్ని ఉన్నాయి.

ఫలానా సినిమాలో ఫలానా హీరోయిన్ చేయనున్నారనే వార్తలు కోలీవుడ్‌లోనూ గట్టిగానే వినిపిస్తున్నాయి. రజనీకాంత్ హీరోగా సిబి చక్రవర్తి దర్శకత్వంలో కమల్‌హాసన్ ఓ సినిమా నిర్మించనున్నారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభం కానుంది. ఈ సినిమాలోని హీరోయిన్ పాత్ర కోసం మేకర్స్ పూజా హెగ్డే, ప్రియాంకా అరుల్ మోహన్ వంటి తారల పేర్లను పరిశీలిస్తున్నారనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. ఇక 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వంటి బ్లాక్ బస్టర్ మూవీ అనంతరం హీరో అజిత్– దర్శకుడు రవి కె. చంద్రన్ కాంబినేషన్‌లో మరో సినిమా రానుంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా శ్రీలీల పేరు వినిపిస్తోంది. శింబు కొత్త సినిమా 'అరసన్'లో హీరోయిన్‌గా సమంత, కయాదు లోహర్ వంటి హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. ఇంకా దర్శక–నటుడు ప్రదీప్ రంగనాథన్ ఓ సైన్స్ ఫిక్షన్ కథను రెడీ చేశారు. ఈ సినిమాలో ఇద్దరు కథనాయికలకు చోటు ఉందట. శ్రీలీల, మీనాక్షీ చౌదరి ఈ సినిమాలో నటించనున్నారనే పుకార్లు కోలీవుడ్‌లో వినిపిస్తున్నాయి. అయితే ఈ వివరాలపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది.

- ముసిమి శివాంజనేయులు

బిజినెస్ రీల్

హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ముథూట్ ఫిన్‌కార్ప్ జట్టు

ముంబై: ముథూట్ ఫిన్‌కార్ప్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ వెల్లడించింది. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్‌కి చెందిన బీమా, దీర్ఘకాలిక సేవింగ్స్ పథకాలను ముథూట్‌కి చెందిన 3,750 శాఖలవ్యాప్తంగా అందించేందుకు ఇది ఉపయోగపడనుంది. 2047 నాటికి అందరికీ బీమా కల్పించాలన్న పరిశ్రమ లక్ష్య సాధనకు ఈ ఒప్పందం తోడ్పడుతుందని హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఎండీ విభా పడాల్కర్ తెలిపారు.

కోవసెంట్‌కి ఐఎస్‌వో సర్టిఫికేషన్

హైదరాబాద్: ఏజెంటిక్ ఏఐ, సాస్ సేవల సంస్థ కోవసెంట్ టెక్నాలజీస్‌కి తాజాగా ఐఎస్‌వో/ఐఈసీ42001:2023 అక్రెడిటెడ్ సర్టిఫికేషన్ లభించింది. దీనితో ఐబీఎం, మైక్రోసాఫ్ట్, ఏడబ్ల్యూఎస్ తదితర టెక్ దిగ్గజాల సరసన చోటు దక్కించుకున్నట్లు సంస్థ తెలిపింది. బ్యాంకింగ్, హెల్త్‌కేర్, తయారీ తదితర రంగాల్లోని క్లయింట్లు తమ ఏఐ కార్యకలాపాలను ప్రయోగ దశ నుంచి సురక్షితంగా పూర్తి స్థాయి వినియోగంలోకి తెచ్చుకోవడంలో తమ ఏజెంట్ మేనేజ్‌మెంట్ ఉత్పత్తుల విశ్వసనీయతకు ఇది ధృవీకరణగా ఉంటుందని వివరించింది.

యాక్సిస్, ఇండిగో కో-బ్రాండెడ్ కార్డు

ముంబై: ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం యాక్సిస్ బ్యాంక్, విమానయాన దిగ్గజం ఇండిగో కలిసి కో–బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఆవిష్కరించాయి. ఇది రెండు వేరియంట్లలో లభిస్తుంది. ఇండిగోకి చెందిన లాయల్టీ ప్రోగ్రాం బ్లూచిప్ ద్వారా ఖర్చు చేసే వినియోగదారులకు మరిన్ని ప్రయోజనాలు చేకూర్చేలా ఈ కార్డులు ఉంటాయి. రిటైల్ సెగ్మెంట్ కోసం ఉద్దేశించిన ఇండిగో యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఫీజు రూ. 799గా, సంపన్న కస్టమర్లకు సంబంధించిన ప్రీమియం క్రెడిట్ కార్డు ఫీజు రూ. 5,000గా ఉంటుంది. కార్డు వేరియంట్‌ని బట్టి రివార్డులు, ఫారెక్స్ రేట్లు, ఎయిర్‌పోర్ట్‌లలో లాంజ్ యాక్సెస్ మొదలైన ప్రయోజనాలు ఉంటాయి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

25-2-2026

విశాఖ	485-00
చిత్తూరు	533-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	480-00
విజయవాడ	500-00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	470-00
వరంగల్	472-00
రిటైల్ ధర	5.30

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
NTPC	384.5	2.41
COALINDIA	431.45	1.28
JSWSTEEL	1,256.20	1.27
HINDALCO	925.3	0.99
HINDUNILVR	2,364.80	0.83

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TECHM	1,352.00	-6.17
HCLTECH	1,343.00	-5.83
ETERNAL	254.4	-5.07
TCS	2,581.00	-3.56
INFY	1,280.20	-3.56

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్‌ఈ	7,307
ఎన్‌ఎస్‌ఈ	1,13,005
ఎన్‌ఎస్‌ఈ(డెరివేటివ్స్)	4,00,790
ఎఫ్‌ఐఐ	- 103
డీఐఐ	+ 3,161

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	66.02 (రాత్రి 11.30కు)	$ 63.31 (క్రితం ముగింపు)
బ్రెంట్	70.80 (రాత్రి 11.30కు)	$ 71.11 (క్రితం ముగింపు)

సవాళ్లున్నా సాఫ్ట్‌వేర్‌దే హవా

- టెక్ ఆదాయాలు @ 315 బిలియన్ డాలర్లు
- ఒడిదుడుకులున్నా 2025–26లో 6.1 శాతం వృద్ధి
- 1.35 లక్షల ఉద్యోగాల కల్పన
- నాస్కామ్ అంచనా

ముంబై: భౌగోళిక–రాజకీయ అంశాల కారణంగా ఒడిదుడుకులు నెలకొని, కృత్రిమ మేధతో (ఏఐ) పరిస్థితుల్లో పెను మార్పులు వచ్చినప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2025–26) దేశీ టెక్నాలజీ రంగం ఆదాయం 315 బిలియన్ డాలర్లకు చేరనుంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 6.1 శాతం వృద్ధి చెందనుంది. దేశీ ఐటీ సంస్థల సమాఖ్య నాస్కామ్ వార్షిక నివేదికలో ఈ విషయాలు తెలిపింది. 2026 ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమలో కొత్తగా 1.35 లక్షల ఉద్యోగాలు జత కావడం ద్వారా ప్రత్యక్ష ఉద్యోగుల సంఖ్య 58.15 లక్షల నుంచి పెరిగి 59.5 లక్షలకు చేరుతుందని పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో 1.33 లక్షల కొత్త కొలువులు జత కాగా, ఈసారి 2,000 మాత్రమే పెరగడమనేది ఇటీవలి కాలంలో అత్యంత తక్కువ స్థాయి వృద్ధిగా నమోదు కానుంది. ఆదాయం వృద్ధి చెందినంత స్థాయిలో కొలువులు పెరగకపోయినప్పటికీ, నికరంగా ఉద్యోగాలు పెరుగుతుండటమనేది సానుకూలాంశమని నాస్కామ్ ప్రెసిడెంట్ రాజేశ్ నంబియార్ తెలిపారు. టెక్నాలజీలో పరిస్థితులు మారే కొద్దీ రాబోయే రోజుల్లోనూ ఉద్యోగాలు పెరుగుతాయని అంచనా వేస్తుననట్లు వివరించారు. 59.5 లక్షల మంది ఉద్యోగుల్లో 20 లక్షల మంది ఏఐ శిక్షణ పొందగా, వీరిలో 3 లక్షల మంది అడ్వాన్స్‌డ్ ఏఐ నైపుణ్యాలను నేర్చుకున్నట్లు పేర్కొన్నారు. పరిశ్రమకు సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, వాస్తవంగా చూస్తే కొత్త విభాగాల్లో టెక్నాలజీపై ఖర్చు చేయడం పెరుగుతుండటం సానుకూలమైన విషయమన్నారు.

నివేదిక ప్రకారం..

- ప్రధాన ఐటీ సర్వీసుల ఆదాయం 143 బిలియన్ డాలర్ల నుంచి 149 బిలియన్ డాలర్లకు, బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ రెవెన్యూ 55 బిలియన్ డాలర్ల నుంచి 59 బిలియన్ డాలర్లకు, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల ఆదాయం 21 బిలియన్ డాలర్ల నుంచి 23 బిలియన్ డాలర్లకు పెరగనుంది.
- ఇంజినీరింగ్, రీసెర్చ్, డెవలప్‌మెంట్ ఆదాయాలు 59 బిలియన్ డాలర్ల నుంచి 63 బిలియన్ డాలర్లకు, హార్డ్‌వేర్ కంపెనీల ఆదాయాలు 19 బిలియన్ డాలర్ల నుంచి 21 బిలియన్ డాలర్లకు పెరగనున్నాయి.
- గతంలో అమెరికా, ఉత్తర అమెరికా మార్కెట్లలో ఆదాయ వృద్ధి అత్యధికంగా ఉండగా, ప్రస్తుతం ఆసియా–పసిఫిక్, మధ్యప్రాచ్య ప్రాంతాల్లో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ప్రపంచ సగటుతో పోలిస్తే దేశీ మార్కెట్లో ఆదాయాలు అత్యధికంగా 7.9 శాతం మేర వృద్ధి చెందనుండటం ఆసక్తికరమైన అంశం.
- విభాగాలవారీగా చూస్తే ఆరోగ్య సంరక్షణ, ట్రావెల్, రవాణా సెగ్మెంట్ల ఆదాయాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్నాయి.
- చాలా మటుకు కంపెనీలు ఏఐ ఆదాయాలను వెల్లడించవు, కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం కృత్రిమ మేధపరమైన ఆదాయాలు 10–12 బిలియన్ డాలర్లుగా ఉంటాయని అంచనా.

కెనరా బ్యాంక్ నిధుల సమీకరణ

బాండ్ల జారీతో రూ. 5,000 కోట్లకు రెడీ

బెంగళూరు: ప్రభుత్వ రంగ దిగ్గజం కెనరా బ్యాంక్ నిధుల సమీకరణ ప్రణాళికలు ప్రకటించింది. టైర్–2 బాండ్ల జారీ ద్వారా రూ. 5,000 కోట్లు సమకూర్చుకోవాలని ఆశిస్తోంది. తద్వారా మూలధన పటిష్టతకు, భవిష్యత్ వృద్ధి ప్రణాళికలకు అనుగుణంగా నిధులను సమీకరించనుంది. ఇందుకు ఈ నెల 26న స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్‌ఎస్‌ఈ.. ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా తెరతీయనుంది. బాసెల్–3 నిబంధనలకు అనుగుణమైన టైర్–2 బాండ్ల జారీని చేపట్టనున్నట్లు కెనరా బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనిలో భాగంగా తొలుత రూ. 2,000 కోట్ల విలువైన బాండ్లను విక్రయించనుంది. తదుపరి డిమాండ్ ఆధారంగా(గ్రీన్ షూ ఆప్షన్) మరో రూ. 3,000 కోట్ల విలువైన బాండ్లను జారీ చేయనుంది. వెరసి రూ. 5,000 కోట్లను అందుకోనున్నట్లు తెలియజేసింది.

బీఎస్‌ఈలో కెనరా బ్యాంక్ షేరు 0.4 శాతం బలపడి రూ. 157 వద్ద ముగిసింది.

రిటైల్ రుణాలు రూ.162 లక్షల కోట్లు

- అత్యధికం గృహ రుణాలే
- ఆటో రుణాల్లో ఎక్కువ వృద్ధి
- క్రిఫ్ హై మార్క్ నివేదిక

ముంబై: రిటైల్ రుణాలు గణనీయమైన వృద్ధిని చూస్తున్నాయి. 2025 డిసెంబర్ త్రైమాసికంలో 18 శాతం పెరిగి రూ.162 లక్షల కోట్లకు చేరాయి. ముఖ్యంగా బంగారం ధరలు పెరగడంతో, వాటిపై రుణాలకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తుండడం.. అలాగే, పండగల సీజన్, జీఎస్‌టీ రేట్ల తగ్గింపు రుణ వితరణ పెరిగేందుకు దారితీసింది. ఈ వివరాలను క్రెడిట్ సమాచార సంస్థ క్రిఫ్ హై మార్క్ విడుదల చేసింది.

- రిటైల్ రుణాల్లో అతిపెద్ద విభాగమైన గృహ రుణాలు 10.5 శాతం పెరిగి రూ.43 లక్షల కోట్లకు చేరాయి. ఈ విభాగంలో యాక్టివ్ రుణాలు నికరంగా 3.3 లక్షలు పెరిగాయి.
- వ్యక్తిగత రుణాలు సైతం 11.6 శాతం వృద్ధితో రూ.15.9 లక్షల కోట్లుగా ఉన్నాయి.
- ఆటో రుణాలు 14.6 శాతం, ద్విచక్ర వాహన రుణాలు 12.3 శాతం, కన్స్యూమర్ డ్యురబుల్ రుణాలు 14.3 శాతం చొప్పున పెరిగాయి.
- సోల్ ప్రొప్రైటర్ సంస్థలు (ఒక్కరే యజమానిగా ఉన్న) తీసుకున్న రుణాలు 26.2 శాతం పెరిగాయి.
- రిటైల్ రుణాల వసూలు కూడా మెరుగుపడింది. 30 నుంచి 180 రోజుల వరకు చెల్లింపుల్లేనివి (మొండి బకాయిలు) డిసెంబర్ చివరికి 2.8 శాతానికి తగ్గాయి. సరిగ్గా అంతక్రితం ఏడాది డిసెంబర్ చివరికి ఇవి 3.2 శాతంగా ఉన్నాయి.
- తెలంగాణ, కర్ణాటక, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో గృహ రుణాలు ఎక్కువ వృద్ధిని చూడగా, ఢిల్లీ మార్కెట్లో వృద్ధి తగ్గుముఖం పట్టింది.
- డిసెంబర్ త్రైమాసికంలో నికరంగా జారీ అయిన మొత్తం రుణాల్లో సగం ప్రభుత్వరంగ బ్యాంకుల నుంచే ఉన్నాయి.

చంద్రశేఖరన్ ఎంపిక వాయిదా

- మూడోసారికి చైర్మన్‌గా కుదరని ఏకాభిప్రాయం
- ఎటూ తేల్చని టాటా సన్స్ బోర్డ్

ముంబై: దేశీ కార్పొరేట్ దిగ్గజ గ్రూప్ టాటా సన్స్ బోర్డ్ తాజాగా నిర్వహించిన సమావేశంలో 62 ఏళ్ల నజరాజన్ చంద్రశేఖరన్ ఎంపికపై నిర్ణయాన్ని వాయిదా వేసింది. గ్రూప్ చైర్మన్‌గా మూడోసారి పదవీ బాధ్యతలు అప్పగించే ప్రతిపాదనపై ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇందుకు హోల్డింగ్ కంపెనీలో విభేదాలు కారణమని తెలుస్తోంది. 2027 ఫిబ్రవరితో చంద్రశేఖరన్ పదవీ కాలం ముగియనుంది. టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న నోయెల్ టాటా గ్రూప్‌లోని కొన్ని కంపెనీలకు వాటిల్లుతున్న నష్టాలపై ఆందోళన వ్యక్తం చేసినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా టాటా సన్స్ లిస్టింగ్ పట్ల విముఖత వ్యక్తం చేసినట్లు చెబుతున్నాయి. వెరసి చంద్రశేఖరన్ బాధ్యతల పొడిగింపుపై నిర్ణయం వాయిదాపడినట్లు తెలియజేశాయి. టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కు 66 శాతం వాటా ఉంది. అయితే సమావేశంపై అధికారికంగా ఎలాంటి ప్రకటనలూ వెలువడకపోవడం గమనార్హం! కాగా.. గ్రూప్‌లోని ఒక కంపెనీ నష్టాలు నమోదు చేస్తున్నంతమాత్రాన మొత్తం గ్రూప్‌తోపాటు.. కొన్నేళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న చైర్మన్ పనితీరును తప్పుపట్టడం సరికాదని బోర్డు సభ్యులు పలువురు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. కొంతమంది డైరెక్టర్లు ఈ అంశంపై ఓటింగ్‌కు ప్రతిపాదించినప్పటికీ చంద్రశేఖరన్ వాయిదాకు ప్రతిపాదించినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

2017 నుంచి

1987లో టాటా గ్రూప్‌లో చేరిన చంద్రశేఖరన్ తదుపరి కాలంలో ఐటీ సేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)కు సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఆపై 2017 ఫిబ్రవరిలో టాటా సన్స్ చైర్మన్‌గా ఎంపికయ్యారు. విభిన్న బిజినెస్‌లు గల కార్పొరేట్ దిగ్గజం టాటా గ్రూప్ పునర్వ్యవస్థీకరణ, కన్సాలిడేషన్ సమయంలో మార్గదర్శకత్వం వహించడం ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో గ్రూప్‌లోని 15 భారీ లిస్టెడ్ కంపెనీల ఆదాయం, నికర లాభాలు రెట్టింపయ్యాయి.

క్యూ3లోనూ జీడీపీ జోరు

- డిసెంబర్ క్వార్టర్‌లో వృద్ధి 8.1 శాతంగా అంచనా
- ఎస్‌బీఐ పరిశోధన విభాగం రిపోర్ట్

న్యూఢిల్లీ: జీడీపీ వృద్ధి డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 8.1 శాతంగా నమోదు కావొచ్చని ఎస్‌బీఐ ఎకనమిక్ రీసెర్చ్ విభాగం అంచనా వేసింది. 2022–23ను కొత్త బేస్ (ఆధారం) సంవత్సరంగా సవరించనుండడంతో ఈ అంచనాకు వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో (ఏప్రిల్–సెప్టెంబర్) జీడీపీ వృద్ధి 8 శాతంగా ఉండడం గమనార్హం. 2025–26 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి 7.4 శాతంగా ఉండొచ్చంటూ జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) గత నెలలో తొలి ముందస్తు అంచనాలు విడుదల చేయడం తెలిసిందే. క్రితం ఆర్థిక సంవత్సరంలో (2024–25) జీడీపీ 6.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. అదనపు డేటా, సవరణలతో 2025–26 సంవత్సరం రెండో ముందస్తు అంచనాలను ఎన్‌ఎస్‌వో ఈ నెల 27న విడుదల చేయనుంది. 2022–23ను కొత్త బేస్ సంవత్సరంగా పరిగణిస్తున్నందున ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల జీడీపీ అంచనాలు సైతం మారిపోయే అవకాశాలున్నాయి.

''2025–26 క్యూ3లో ఆర్థిక కార్యకలాపాలు బలంగా ఉన్నట్టు ముఖ్యమైన సంకేతాలు సూచిస్తున్నాయి. వ్యవసాయ, వ్యవసాయేతర కార్యకలాపాలతో గ్రామీణ వినియోగం బలంగా ఉంది. ఆర్థిక ఉద్దీపనలతో (పన్నుల తగ్గింపులు) పట్టణ వినియోగం పండుగల సమయంలో పుంజుకుంది. దీంతో క్యూ3 రియల్ జీడీపీ వృద్ధి 8.1 శాతంగా ఉండొచ్చు'' అని ఈ నివేదిక వెల్లడించింది. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల రుణ వితరణలో ఉన్నంత వృద్ధి డిపాజిట్లలో లేదని తెలిపింది. ఆర్‌బీఐ తాజా డేటా ప్రకారం రుణాల్లో 14.6 శాతం పెరుగుదల ఉంటే, డిపాజిట్లలో వృద్ధి 12.5 శాతంగానే ఉన్నట్టు పేర్కొంది. బ్యాంకుల డిపాజిట్లు–రుణాల మధ్య అంతరం (సీడీ రేషియో) పెరిగిందని.. ఈ తరహా అంతరాలు బ్యాంకింగ్ రంగంలో సాధారణమేనని వివరించింది.

వినియోగంలో లేని పీఎఫ్ ఖాతాల్లో డిపాజిట్ల రిఫండ్

న్యూఢిల్లీ: వినియోగంలో లేని (ఇనాపరేటివ్) దాదాపు ఏడు లక్షల ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) ఖాతాల్లోని సుమారు రూ. 30.52 కోట్ల మొత్తాన్ని రిఫండ్ చేయడంపై ఈపీఎఫ్‌వో దృష్టి పెడుతోంది. సదరు ఖాతాదారులు లేదా వారి లీగల్ వారసులకు త్వరలో బదిలీ చేయనున్నట్లు కార్మిక శాఖ వర్గాలు తెలిపాయి. రూ. 1,000 వరకు బ్యాలెన్స్ ఉన్న 7.11 లక్షల ఖాతాలను సెటిల్ చేయాలని కార్మిక, ఉపాధి శాఖ ఒక సమీక్షలో నిర్ణయం తీసుకున్నట్లు వివరించాయి. ఉద్యోగి లేదా కంపెనీ నుంచి 36 నెలలకు పైగా ఎలాంటి జమ లేని పీఎఫ్ ఖాతాలను ఇనాపరేటివ్‌గా పరిగణిస్తారు. సంబంధిత వర్గాల ప్రకారం 31.86 లక్షల ఇనాపరేటివ్ ఖాతాల్లో మొత్తం రూ. 10,903 కోట్లు ఉన్నాయి. వాటిలో రూ. 1,000 లేదా అంతకన్నా తక్కువ బ్యాలెన్స్ ఉన్న అకౌంట్లు ఏడు లక్షలు ఉన్నాయి. ఆధార్‌తో అనుసంధానమైన ఈపీఎఫ్ ఖాతాలున్న వారి బ్యాంకు ఖాతాలకు ఈ మొత్తాలను తక్షణం బదిలీ చేయనున్నారు. ఒకవేళ ఖాతాదారు మరణించిన పక్షంలో నామినీ లేదా చట్టబద్ధ వారసులకు చెల్లిస్తారు. అటు, సభ్యులు, సంస్థలకు మెరుగైన సర్వీసులు అందించేందుకు ఈపీఎఫ్‌వో 3.0 ప్రాజెక్టుపై కేంద్రం కసరత్తు చేస్తోంది.

ఫోన్‌పే పనితీరు ఓకే..

- ఆదాయం, లాభదాయకతల్లో వృద్ధి
- ముసాయిదా ప్రాస్పెక్టస్‌లో వెల్లడి

న్యూఢిల్లీ: ఐపీవో బాటలో సాగుతున్న ఫిన్‌టెక్ దిగ్గజం ఫోన్‌పే పనితీరు మెరుగుపడుతున్నట్లు తాజా వివరాలు వెల్లడిస్తున్నాయి. క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి దాఖలు చేసిన ముసాయిదా ప్రాస్పెక్టస్ ప్రకారం చూస్తే.. గత మూడేళ్లలో ఆదాయం, లాభదాయకత, నగదు ఆర్జన పుంజుకున్నట్లు తెలుస్తోంది. నిర్వహణ ఆదాయం గతేడాది(2024–25) రూ. 7,115 కోట్లకు చేరింది. 2022–23లో నమోదైన రూ. 2,914 కోట్లతో పోలిస్తే వార్షిక ప్రాతిపదికన 56 శాతం జంప్‌చేసింది. వివిధ బిజినెస్ విభాగాల మానిటైజేషన్ సైతం ఇందుకు సహకరించింది. వీటిలో మర్చంట్ చెల్లింపులు, రుణాలు, బీమా పంపిణీ కలగలసి ఉన్నాయి. ఆదాయంలో మర్చంట్ పేమెంట్ల బిజినెస్ 15 శాతం నుంచి 2025కల్లా 28 శాతానికి బలపడగా.. 2025 సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల్లో 31 శాతానికి ఎగసింది. రుణాలు, బీమా పంపిణీ విభాగం సైతం 2023లో నామమాత్ర వృద్ధి కనబరచగా.. 2025కల్లా 8 శాతానికి, తదుపరి ఆరు నెలల్లో 12 శాతానికి పుంజుకుంది. ఇది కంపెనీకి కీలకమైన చెల్లింపుల బిజినెస్ నుంచి డైవర్సిఫికేషన్‌ను సూచిస్తోంది.

నష్టాలకు చెక్

పలు అంశాలలో నిర్వహణా పనితీరు మెరుగుపడిన నేపథ్యంలో ఫిన్‌టెక్ కంపెనీ ఫోన్‌పే నష్టాలు సైతం తగ్గుతూ వస్తున్నాయి. గతేడాది రూ. 1,727 కోట్ల నష్టాలు నమోదయ్యాయి. 2023తో పోలిస్తే రూ. 1,069 కోట్లమేర రికవర్ అయ్యాయి. ఇదే కాలంలో నష్టాల మార్జిన్ 90.68 శాతం నుంచి 22.64 శాతానికి మెరుగుపడ్డాయి. గత రెండేళ్ల(2024, 2025)లో సర్దుబాటు తదుపరి నిర్వహణ లాభం(ఇబిటా) సానుకూలస్థాయికి చేరింది. నిర్వహణ సామర్థ్యం, కఠిన వ్యయ నియంత్రణలు ఇందుకు సహకరించాయి. ఇక 2024–25లో రూ. 190 కోట్లకుపైగా ఫ్రీ క్యాష్‌ఫ్లో సాధించగా.. తదుపరి 6 నెలల్లో రూ. 250 కోట్లు అందుకుంది. ప్రధానంగా కార్యకలాపాల ద్వారానే నగదు ఆర్జన సాధించడం ప్రస్తావించదగ్గ అంశం! కంపెనీ దేశీ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యేందుకు 2025 సెప్టెంబర్‌లో సెబీకి ప్రాస్పెక్టస్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

దేశీయ మార్కెట్లోకి వోక్స్ వ్యాగన్ టేరాన్ ఆర్-లైన్

ముంబై: ప్రముఖ ఆటో మొబైల్ దిగ్గజం వోక్స్ వ్యాగన్ సరికొత్త కారును మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. ముందుభాగంలో ఐక్యూ లైట్‌తో కూడిన హెడ్ మ్యాట్రిక్స్ ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్‌లున్నాయి.ఈ టేరాన్ ఆర్–లైన్‌లో 2.0–లీటర్ టీఎస్ఐ ఈఏ888 ఈవో4 పెట్రోల్ ఇంజిన్ అందించబడింది. ఈ శక్తివంతమైన ఇంజిన్ గరిష్టంగా 204 పీఎస్ పవర్, 320 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనికి 7–స్పీడ్ డీఎస్‌జీ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ జతచేయబడింది. 4మోషన్ ఆల్–వీల్ డ్రైవ్(ఏడబ్ల్యూడీ) సిస్టమ్ వాహనానికి మెరుగైన గ్రిప్, స్థిరత్వాన్ని అందిస్తుంది. టెక్నాలజీ విషయానికి వస్తే, రెండు హై–పవర్ యూఎస్‌బీ–సీ (45డబ్ల్యూ) పోర్ట్‌లు, రెండు మొబైల్ ఫోన్‌ల కోసం వైర్‌లెస్ ఛార్జింగ్ సదుపాయం ఇవ్వడం ద్వారా కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అదనంగా, ఆగ్మెంటెడ్ రియాలిటీ(ఏఆర్) హెడ్–అప్ డిస్‌ప్లే ద్వారా నావిగేషన్, వేగం వంటి ముఖ్యమైన సమాచారం డ్రైవర్‌కు నేరుగా విండ్‌స్క్రీన్‌పై ప్రొజెక్ట్ అవుతుంది.

ఆవాస్ ఫైనాన్షియర్స్‌కు ఏడీబీ సాయం

రూ.983 కోట్ల రుణం

న్యూఢిల్లీ: అందుబాటు ధరల్లో ఇళ్లు, ఎంఎస్ఎంఈలకు మరింత రుణ వితరణకు వీలుగా ఆవాస్ ఫైనాన్షియర్స్‌తో ఆసియా అభివృద్ధి బ్యాంక్ చేతులు కలిపింది. 108 మిలియన్ డాలర్ల (సుమారు రూ.983 కోట్లు) సీనియర్ సెక్యూర్డ్ డెట్ ఫైనాన్సింగ్ ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. తక్కువ ఆదాయ వర్గాలు కొనుగోలు చేసే ఇళ్లు, రుణ సాయం అంతగా విస్తరించని రాష్ట్రాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎంఎస్ఎంఈలు) సంస్థలకు రుణ వితరణ కోసం ఈ నిధులను ఆవాస్ ఫైనాన్షియర్స్ వినియోగించనుందని ఏడీబీ ప్రకటించింది. సొంతంగా నిర్మించుకునే ఇళ్లు, పర్యావరణ అనుకూల ఆమోదిత ఇళ్లు, ఇంధన ఆదా పరిష్కారాలతో నిర్మించిన ఇళ్ల కోసం రుణాలను అందించనుంది. గృహ రుణాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. ముఖ్యంగా ఏడీబీ అందించే సాయంలో 70 శాతం మేర తక్కువ ఆదాయ వర్గాల ఇళ్ల కొనుగోళ్లకు రుణాలుగా అందించనున్నారు. 50 శాతం మేర రుణాలను మహిళలకే ఇవ్వనున్నారు. మిగిలిన 30 శాతం నిధులను ఎంఎస్ఎంఈలకు అందించనున్నారు. 8 మిలియన్ డాలర్లను రాయితీ రేటుపై అందించడం కూడా ఈ ప్యాకేజీలో భాగంగా ఉంది.

సబ్‌మెరైన్ కేబుల్ నెట్‌వర్క్ భద్రతకు ప్రాధాన్యం

- డిజిటల్ లక్ష్యాల సాధనకు ఇదే కీలకం
- ట్రాయ్ చైర్మన్ అనిల్ కుమార్ లాహోటి

న్యూఢిల్లీ: ఏఐ యుగంలో డిజిటల్ లక్ష్యాల సాధనకు సముద్ర అంతర్భాగంలో (సబ్ సీ) వేసే కేబుల్ నెట్‌వర్క్ కీలకమైందని టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ చైర్మన్ అనిల్ కుమార్ లాహోటి తెలిపారు. అయితే, ప్రకృతి విపత్తులు, భౌగోళిక–రాజకీయ ఉద్రిక్తతలు, డేటాకి డిమాండ్ మొదలైన వాటి వల్ల తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న సబ్‌మెరైన్ కేబుల్ వ్యవస్థల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందుకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించేందుకు సాంకేతిక ఆవిష్కరణలు, నిర్వహణపరమైన సామర్థ్యాలను మెరుగుపర్చుకోవడం, విధానాలపరమైన చర్యల్లాంటి బహుముఖ వ్యూహం అవసరమని పేర్కొన్నారు. కేబుల్స్ వేసే మార్గాల ప్లానింగ్, రిస్కులు తక్కువగా ఉండే ప్రాంతాలను ఎంచుకోవడం, రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను వినియోగించడంలాంటి అంశాలతో నష్టాలను నివారించవచ్చని బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం నిర్వహించిన సదస్సులో పాల్గొన్న సందర్భంగా లాహోటి చెప్పారు.

సబ్‌మెరీన్ కేబుల్ వ్యవస్థ భద్రతను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సహకారం, పటిష్టమైన నియంత్రణ విధానాలు అవసరమన్నారు. సబ్ సీ కేబుల్, డిజిటల్ క్లౌడ్ మౌలిక సదుపాయాలు డిజిటల్ ప్రపంచానికి, ఏఐ యుగానికి కీలకమైన ఇన్‌ఫ్రాగా మారాయని చెప్పారు. ఈ నేపథ్యంలో క్లౌడ్ మౌలిక సదుపాయాలకు సంబంధించి పటిష్టమైన సైబర్ సెక్యూరిటీ చర్యలు, నిరంతరం పొంచి ఉన్న ముప్పులను పర్యవేక్షించడం కీలకమని ఆయన పేర్కొన్నారు.

రికార్డు స్థాయిలో డేటా వినియోగం..

దేశీయంగా డిజిటల్ వినియోగం చాలా వేగంగా వృద్ధి చెందుతోందని, గత దశాబ్దకాలంలో బ్రాడ్‌బ్యాండ్ యూజర్ల సంఖ్య ఆరు రెట్లు ఎగిసిందని లాహోటి చెప్పారు. 2025 నవంబర్ నాటికి ఇది 100 కోట్ల మైలురాయిని అధిగమించిందని వివరించారు. కనెక్టివిటీ వల్ల డేటా వినియోగం రికార్డు స్థాయిలో పెరిగిందని, ప్రపంచంలోనే అత్యధికంగా మొబైల్ యూజర్లు నెలకు సగటున 27 జీబీ మేర వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. 'డేటా వినియోగం, డిజిటలీకరణ, ఏఐ వృద్ధి మొదలైన వాటి వల్ల గ్లోబల్ డేటా సెంటర్ల మౌలిక సదుపాయాలకు, సబ్‌మెరైన్ కేబుల్ వ్యవస్థలకు డిమాండ్ పెరుగుతోంది' అని లాహోటి చెప్పారు.

‘శుభమ్’ ఆరంభం

శుభమ్

శుభమ్ పుండిర్ అజేయ సెంచరీ

- జమ్మూకశ్మీర్ 284/2
- మెరిసిన అబ్దుల్ సమద్, యావర్
- కర్ణాటకతో రంజీ ట్రోఫీ ఫైనల్

యావర్

హుబ్లీ: సమష్టి ప్రదర్శనతో సత్తా చాటి ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో తొలిసారి ఫైనల్‌కు చేరుకున్న జమ్మూకశ్మీర్ జట్టు... తుదిపోరులోనూ అదే జోరు కనబరుస్తోంది. ఎనిమిది సార్లు రంజీ ట్రోఫీ టైటిల్ గెలిచిన కర్ణాటకపై ఏమాత్రం అదురు బెదురు లేకుండా సాధికారికంగా ఆడుతోంది. మంగళవారం ప్రారంభమైన రంజీ ఫైనల్లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న జమ్మూకశ్మీర్ జట్టు... తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 87 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. శుభమ్ పుండిర్ (221 బంతుల్లో 117 బ్యాటింగ్; 12 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీతో విజృంభించగా... యావర్ హసన్ (150 బంతుల్లో 88; 13 ఫోర్లు), అబ్దుల్ సమద్ (67 బంతుల్లో 52 బ్యాటింగ్; 5 ఫోర్లు, 1 సిక్స్) అర్ధశతకాలతో మెరిశారు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ 2 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ ఆరంభం నుంచి చక్కటి ఆటతీరు కనబరుస్తున్న జమ్మూకశ్మీర్ జట్టు... స్టార్‌లతో నిండి ఉన్న కర్ణాటకపై అదే దూకుడు కనబర్చింది. ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్ (6) విఫలం కాగా... మరో ఓపెనర్ యావర్ హసన్‌తో కలిసి శుభమ్ రెండో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం నమోదు చేశాడు. ఈ క్రమంలో యావర్ 77 బంతుల్లో శుభమ్ 100 బంతుల్లో హాఫ్‌సెంచరీలు పూర్తి చేసుకున్నారు. శుభమ్ ఆరంభం నుంచి ఆచితూచి ఆడితే... యావర్ మాత్రం ఎడాపెడా బౌండరీలు బాదాడు. **కర్ణాటక బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఈ ద్వయం 244 బంతుల్లో 139 పరుగులు జోడించింది. ప్రసిధ్ బౌన్సర్‌కు గాయపడిన కెప్టెన్** పారస్ డోగ్రా (9) రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా... ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన అబ్దుల్ సమద్... శుభమ్‌కు చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ అబేధ్యమైన మూడో వికెట్‌కు 144 బంతుల్లో 105 పరుగులు జోడించారు. ఈ క్రమంలో శుభమ్ భారీ సిక్స్ సాయంతో 186 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. క్వార్టర్ ఫైనల్లో మధ్యప్రదేశ్, సెమీఫైనల్లో బెంగాల్‌పై విజయాలు సాధించిన జమ్మూకశ్మీర్ జట్టు... కర్ణాటకపై సైతం చక్కటి బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చింది. కర్ణాటక జట్టు తరపున ఈ సీజన్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన లెగ్ స్పిన్నర్ శ్రేయస్ గోపాల్ బౌలింగ్‌లో జమ్మూకశ్మీర్ ప్లేయర్లు పరుగుల వరద పారించడం విశేషం. చేతిలో ఎనిమిది వికెట్లు ఉన్న జమ్మూకశ్మీర్ జట్టు రెండో రోజు మరెన్ని పరుగులు జోడిస్తుందనేది కీలకం.

స్కోరు వివరాలు

జమ్మూకశ్మీర్ తొలి ఇన్నింగ్స్: కమ్రాన్ ఇక్బాల్ (సి) కేఎల్ రాహుల్ (బి) ప్రసిధ్ 6; యావర్ హసన్ (సి) కేఎల్ రాహుల్ (బి) ప్రసిధ్ 88; శుభమ్ (బ్యాటింగ్) 117; పారస్ డోగ్రా (రిటైర్డ్ హర్ట్) 9; అబ్దుల్ సమద్ (బ్యాటింగ్) 52; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (87 ఓవర్లలో 2 వికెట్లకు) 284. వికెట్ల పతనం:** 1–18, 2–157, 2–179. **బౌలింగ్:** విద్యాధర్ పాటిల్ 16–0–66–0; విజయ్ కుమార్ వైశాఖ్ 18–6–25–0; ప్రసిధ్ కృష్ణ 16–5–36–2; శ్రేయస్ గోపాల్ 17–1–79–0; శిఖర్ షెట్టి 20–0–68–0.

సచిన్‌ను ఎల్బీగా ప్రకటించడం తప్పే

22 ఏళ్ల తర్వాత అంగీకరించిన దిగ్గజ అంపైర్ స్టీవ్ బక్నర్

న్యూఢిల్లీ: భారత బ్యాటింగ్ లెజెండ్ సచిన్ టెండూల్కర్‌ను ఎల్బీడబ్ల్యూగా అవుటివ్వడం ముమ్మాటికీ తప్పేనని వెస్టిండీస్ దిగ్గజ అంపైర్ స్టీవ్ బక్నర్ అంగీకరించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో విశేషానుభవం కలిగిన ఆయన 2009లో అంపైరింగ్ కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. 1989 నుంచి 2009 వరకు వరుసగా జరిగిన ఐదు వన్డే ప్రపంచకప్‌లకు ఫీల్డ్ అంపైర్‌గా పనిచేశారు. తాజాగా 79 ఏళ్ల బక్నర్ రెండు దశాబ్దాల తర్వాత విండీస్ క్రికెట్ అంపైర్స్ అసోసియేషన్ ఇంటర్వ్యూలో తన పొరపాటును అంగీకరించారు. అంపైరింగ్ కెరీర్‌లోనే అది అత్యంత పేలవమైన నిర్ణయంగా చెప్పుకొచ్చారు. 2003–04లో ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఆడిన టెస్టు సిరీస్‌లో సచిన్‌ను వికెట్ల ముందు దొరికిపోయినట్లు (ఎల్బీడబ్ల్యూ)గా బక్నర్ ప్రకటించారు. కానీ రిప్లేలో బంతి వికెట్లకు దూరంగా పైనుంచి వెళుతున్నట్లు స్పష్టమైంది. దీనిపై అప్పటి మేటి టీవీ వ్యాఖ్యాత టోనీ గ్రెగ్ అంపైరింగ్‌లోనే అత్యంత చెత్త నిర్ణయమని ఘాటుగా వ్యాఖ్యానించారు.

అసలు ఏమైందంటే...

ఇది 22 ఏళ్ల క్రితం సంగతి. బ్రిస్బేన్‌లో భారత్, ఆసీస్ జట్ల మధ్య జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో జాసన్ గిలెస్పీ వేసిన బంతిని సచిన్ డిఫెండ్ చేయబోగా అది అతని ప్యాడ్లను తగిలింది. వెంటనే బౌలర్, జట్టు సహచరులంతా ఎల్బీడబ్ల్యూ కోసం గట్టిగా అరుస్తూ అప్పీల్ చేశారు. ఫీల్డ్ అంపైర్ బక్నర్ అప్పీలుకు బదులుగా తన చేతి వేలు పైకెత్తాడు. ఎంతో అనుభవజ్ఞుడైన సచిన్‌కు బంతి గమనం బాగా గుర్తు. అది ఎల్బీడబ్ల్యూ కానేకాదని అతని గట్టి నమ్మకం అందుకే నిరాశగా వెనుదిరిగాడు. మరుసటి ఏడాది (2005) పాక్‌తో కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లోనూ సచిన్‌ను తప్పుడు నిర్ణయంతో బక్నర్ పెవిలియన్‌కు పంపించారు. రజాక్ సంధించిన బంతి టెండూల్కర్ బ్యాట్ తగలకుండా ఫీల్డర్ చేతుల్లో పడింది. అప్పుడు క్యాచ్ అవుట్‌గా ప్రకటించారు.

మరోసారి ‘షూటౌట్’లో...

భారత పురుషుల హాకీ జట్టుకు వరుసగా ఏడో పరాజయం

హోబర్ట్: ప్రొ హాకీ లీగ్‌లో భారత పురుషుల హాకీ జట్టు పరాజయాల పరంపర కొనసాగుతోంది. మొదటి ఐదు మ్యాచ్‌ల్లో నిర్ణీత సమయంలో ఓటమి పాలైన టీమిండియా... తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ‘షూటౌట్’లో ఓడిపోయింది. రెండో అంచె పోటీల్లో భాగంగా మంగళవారం స్పెయిన్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ సింగ్ బృందం ‘షూటౌట్’లో 3–4 గోల్స్ తేడాతో ఓటమి చవిచూసింది. స్పెయిన్‌కు రెండు పాయింట్లు, భారత్‌కు ఒక పాయింట్ లభించింది. నిర్ణీత సమయంలో 59 నిమిషాల వరకు 1–0తో ఆధిక్యంలో నిలిచిన భారత జట్టు... 59వ నిమిషంలో గోల్ సమర్పించుకుంది. దాంతో స్పెయిన్ 1–1తో స్కోరును సమం చేసింది. ఆట 19వ నిమిషంలో మణీందర్ సింగ్ గోల్‌తో భారత్ ఖాతా తెరిచింది. అనంతరం ఈ ఆధిక్యాన్ని కాపాడుకొని తొలి విజయం దిశగా సాగింది. మరో రెండు నిమిషాలు పూర్తయితే భారత్‌కు తొలి గెలుపు ఖాయమయ్యే స్థితిలో స్పెయిన్ ప్లేయర్ బ్రూనో ఫాంట్ గోల్ చేశాడు. చివరి 13 సెకన్లలో స్పెయిన్‌కు ఏకంగా మూడు పెనాల్టీ కార్నర్‌లను సమర్పించుకున్న భారత్ వాటిని నిలువరించింది. దాంతో విజేతను నిర్ణయించేందుకు ‘షూటౌట్’ను నిర్వహించారు. ‘షూటౌట్’లో స్పెయిన్ ఆటగాళ్లు తొలి నాలుగు అవకాశాలను సద్వినియోగం చేసుకోగా... భారత్ తరఫున అభిషేక్, కెప్టెన్ హార్దిక్ సింగ్ గురి తప్పడంతో టీమిండియా మూల్యం చెల్లించుకుంది. మ్యాచ్‌లో స్పెయిన్‌కు ఎనిమిది పెనాల్టీ కార్నర్‌లు, భారత్‌కు నాలుగు పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. అయితే రెండు జట్లు అన్నింటిని వృథా చేశాయి. నేడు జరిగే రెండో అంచె చివరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ ఆడుతుంది. తొమ్మిది జట్లు పోటీపడుతున్న ప్రొ లీగ్‌లో ఏడు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న భారత జట్టు రెండు పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉంది.

‘షూటౌట్’ సాగిందిలా...

స్పెయిన్	స్కోరు	భారత్
జోర్డి బొనాస్త్రి ✔	1-1	✔ శిలానంద్ లాక్రా
మార్క్ రికేసెన్స్ ✔	2-2	✔ మణీందర్ సింగ్
వెర్డీల్ క్యాబెర్ ✔	3-2	✗ అభిషేక్
బ్రూనో ఫాంట్ ✔	4-3	✔ రాజ్‌కుమార్
----	4-3	✗ హార్దిక్ సింగ్

నోట్: స్పెయిన్ గెలుపు ఖాయం కావడంతో ఐదో షాట్ తీసుకోలేదు

ఫహమీనా, ముదస్సిర్‌లకు స్వర్ణాలు

సాక్షి, హైదరాబాద్: సీఎం కప్ క్రీడల్లో భాగంగా జరిగిన షూటింగ్ టోర్నమెంట్‌లో హైదరాబాద్‌కు చెందిన సయ్యదా ఫహమీనా నాజ్నీన్, సయ్యద్ ముదస్సిర్ హుస్సేన్ స్వర్ణ పతకాలు సొంతం చేసుకున్నారు. హైదరాబాద్ యూనివర్సిటీ షూటింగ్ రేంజ్‌లో ఈ పోటీలు జరిగాయి. మహిళల ఓపెన్ సైట్ 10 మీటర్ల విభాగంలో ముదస్సిర్ మొత్తం 289 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచాడు. పల్లేటి వెంకటేశ్ (నల్లగొండ; 281 పాయింట్లు) రజతం... పృథ్వీ గౌడ్ (రంగారెడ్డి; 271 పాయింట్లు) కాంస్య పతకం సాధించారు. మహిళల ఓపెన్ సైట్ 10 మీటర్ల విభాగంలో ఫహమీనా 295 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానాన్ని సంపాదించింది. పుప్పాల స్వాతి (నిర్మల్; 153 పాయింట్లు) రజతం, రొమానా సయ్యద్ అబ్రార్ (హైదరాబాద్; 123 పాయింట్లు) కాంస్య పతకం నెగ్గారు.

నగాల్ ముందంజ

పుణే: మహా ఓపెన్ ఏటీపీ చాలెంజర్–75 టెన్నిస్ టోర్నీలో భారత నంబర్‌వన్ సుమిత్ నగాల్ శుభారంభం చేశాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో నగల్ 6–1, 6–2తో ఏడో సీడ్ రియో నొగుచి (జపాన్)పై గెలుపొందాడు. 69 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో నగాల్ ఎనిమిది ఏస్‌లు సంధించాడు. ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశాడు. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్‌కే చెందిన మానస్ 6–4, 7–6 (7/4)తో స్టెఫనోస్ (గ్రీస్)పై గెలిచాడు.

మెయిన్ ‘డ్రా’కు ఆకర్షి కశ్యప్

ముల్హీమ్ అన్ డెర్ రుర్: జర్మన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్ ఆకర్షి కశ్యప్ మెయిన్ ‘డ్రా’కు అర్హత సాధించింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో ప్రపంచ 62వ ర్యాంకర్ ఆకర్షి 21–10, 21–15తో లీ యు సువాన్ (చైనీస్ తైపీ)పై గెలిచింది. మెయిన్ ‘డ్రా’ తొలి రౌండ్‌లో చైనీస్ తైపీకే చెందిన హువాంగ్ యు సున్‌తో ఆకర్షి ఆడుతుంది. మహిళల సింగిల్స్ మెయిన్ ‘డ్రా’లో భారత్‌కే చెందిన తస్నిమ్ మీర్, మాళవిక బన్సోద్, రక్షిత శ్రీ, తన్వీ శర్మ, ఇషారాణి బారువా ఉన్నారు. మహిళల డబుల్స్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో నిషు మలిక్–ముస్కాన్ సాంగ్వాన్ (భారత్) జోడీ 12–21, 10–21తో కిర్‌స్టెన్ డివిట్–మీర్టె లూస్ (నెదర్లాండ్స్) జంట చేతిలో ఓడిపోయింది. పురుషుల సింగిల్స్ మెయిన్ ‘డ్రా’లో ప్రపంచ మాజీ నంబర్‌వన్ కిడాంబి శ్రీకాంత్, తరుణ్ మన్నేపల్లి, కిరణ్ జార్జి బరిలో ఉన్నారు.

అఫ్గానిస్తాన్ హెడ్ కోచ్‌గా ఫైబస్

కాబుల్: అఫ్గానిస్తాన్ క్రికెట్ జట్టు కొత్త హెడ్ కోచ్‌గా రిచర్డ్ ఫైబస్ నియమితుడయ్యాడు. తాజా టి20 ప్రపంచకప్ వరకు అఫ్గాన్ జట్టుకు ఇంగ్లండ్ మాజీ ప్లేయర్ జొనాథన్ ట్రాట్ కోచ్‌గా వ్యవహరించగా... ఇప్పుడు అతడి స్థానంలో ఫైబస్‌ను నియమించినట్లు అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) తెలిపింది. వచ్చే నెలలో శ్రీలంకతో జరగనున్న పరిమిత ఓవర్ల సిరీస్ నుంచి ఫైబస్ బాధ్యతలు చేపట్టనున్నట్లు వెల్లడించింది. ‘అఫ్గానిస్తాన్ జాతీయ జట్టుకు రిచర్డ్ ఫైబస్‌ను కొత్త హెడ్ కోచ్‌గా నియమించాం. శ్రీలంకతో సిరీస్ నుంచి అతడు జట్టుతో చేరతాడు’ అని ఏసీబీ పేర్కొంది. ఒకే ఒక్క లిస్ట్ ‘ఎ’ మ్యాచ్ ఆడిన ఫైబస్‌కు... ఆటగాడిగా పెద్దగా అనుభవం లేకపోయినా... కోచ్‌గా మంచి రికార్డు ఉంది. ఫైబస్ 2013 నుంచి 2019 వరకు వెస్టిండీస్ జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరించాడు. అతడు విండీస్ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా ఉన్న సమయంలోనే కరీబియన్ జట్లు పురుషుల, మహిళల, అండర్–19 వరల్డ్‌కప్ ట్రోఫీలు సాధించాయి.

ఎంతటి వారైనా సరే...

- జట్టులో స్థానం కోసం పోరాడాల్సిందే
- ఉన్నపళంగా ఏదీ మారదు
- జూనియర్ల స్పందన బాగుంది
- భారత మహిళల హాకీ హెడ్ కోచ్ మరీన్

న్యూఢిల్లీ: భారత మహిళల హాకీ జట్టులో స్థానం కోసం ఎంతటి వారైనా సరే పోరాడక తప్పదని కొత్త హెడ్ కోచ్ జోయెర్డ్ మరీన్ తెలిపారు. గత ప్రదర్శనలు లేదంటే ఘనతలతో ప్రస్తుత జట్టులో చోటు ఖాయమనుకుంటే పొరపాటేనని ఆయన స్పష్టం చేశారు. గతంలో కోచ్‌గా సేవలందించిన ఆయన మార్గదర్శనంలోనే టోక్యో ఒలింపిక్స్ (2020) అర్హత సాధించడమే కాదు... త్రుటిలో కాంస్యం కోల్పోయి నాలుగో స్థానంతో సంతృప్తికర ప్రదర్శన చేసింది. తీరా నాలుగేళ్లు గడిచేసరికి పారిస్ ఒలింపిక్స్ (2024)కు అర్హతే సాధించలేకపోయింది. గతేడాది అంతర్జాతీ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్ హాకీలోనూ అథమ స్థానంలో నిలిచింది. ఆసియా కప్ (విజేత జట్టుకు నేరుగా అర్హత) ద్వారా ప్రపంచకప్ బెర్త్‌ను దక్కించుకోలేదు. దీంతో హాకీ ఇండియా (హెచ్ఐ) హరేంద్ర సింగ్‌ను తప్పించి మరోసారి జోయెర్డ్ మరీన్‌కే పూర్తిస్థాయి కోచింగ్ బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం సంధి దశలో ఉన్న అమ్మాయిల జట్టును మళ్లీ గాడిన పెట్టేందుకు ఈ డచ్ కోచ్ సిద్ధమయ్యారు. ముందుగా ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో భారత జట్టు ముందంజ వేసేందుకు ఎత్తుగడలు రచిస్తున్నారు. వచ్చేనెల 8 నుంచి 14 వరకు హైదరాబాద్‌లో మెగా ఈవెంట్ కోసం క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో మీడియాతో ఆయన ఏమన్నారంటే...

జూనియర్ల కలబోత బాగుంది

నేను బాధ్యతలు చేపట్టగానే ముందుగా జూనియర్ క్రీడాకారిణుల ఆటతీరుపై దృష్టి పెట్టాను. హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్)లో వారి ప్రదర్శనను గమనించాను. వీరిలోంచి ఆరుగురు జూనియర్ ప్లేయర్లను భారత సీనియర్ జట్టులోకి తీసుకున్నాం. శిబిరాల్లో, ప్రాక్టీస్ సెషన్స్‌లో జూనియర్లు ఎలా కలిసిపోతారోననే బెంగ ఉన్నప్పటికీ వారి ఆటతీరు... సీనియర్లతో కలిసిమెలిసే తీరు నన్ను ఆశ్చర్యపరిచింది. జట్టుకు కావాల్సిన సత్తా, సామర్థ్యం వున్నవారే మనకు అందుబాటులో ఉన్నారనే ధీమా కూడా వచ్చింది నాకు.

ఎవరైతే ఏంటి? అందరు ఒక్కటే

నా కోచింగ్‌లో టోక్యో ఒలింపిక్స్‌లో ఆడిన వారు కొందరు ప్రస్తుత జట్టులో ఉన్నారు. అయితే తుది జట్టుకు కోసం అందరిని సమానంగా చూస్తాం. గత ఆటతీరు ఇప్పుడు ప్రామాణికం కానేకాదు. మరీ ముఖ్యంగా చెబుతున్నా... ప్రస్తుత జట్టుకు ఎవరు ఎలా ఉపయోగపడతారోనన్న ఆధారంగానే తుది జట్టు ఎంపిక ఉంటుంది. మేటి ప్లేయర్లయినా... సీనియర్లయినా... జూనియర్లయినా జట్టులో స్థానం కోసం శ్రమించక తప్పని పరిస్థితి ఉంటుంది.

ఒక్కరాత్రికే ఏదీ మారదు

నేనొచ్చినా... ఎవరొచ్చినా... ఒక్కరాత్రికే అన్ని మారిపోవు. ఏదైనా సరే దశల వారీగానే జరుగుతుంది. ఒక్కో అడుగు వేసుకుంటూ, ఎప్పటికప్పుడు సమీక్షిస్తేనే ఏదైనా కుదుటపడుతుంది. ముందుగా ప్లేయర్ల ఫిట్‌నెస్‌పై ప్రధానంగా దృష్టి సారించాం. ఫిజియో, కండిషనింగ్ కోచ్ వేన్ లాంబర్డ్‌తో కలిసి గాయాలు, గాయపడే పరిస్థితుల్ని కనిష్టస్థాయికి తేవాలని చూస్తున్నాం. కొందరు ప్లేయర్లు చెప్పగానే అందిపుచ్చుకుంటారు. ఇంకొందరి కాస్త సమయం పడుతుంది. ఇలా వ్యక్తిగత శ్రద్ధ కూడా అవసరమవుతుంది. ప్రతికూల ఆలోచనల్ని దూరం పెట్టాలి.

మెగా ఈవెంట్లున్నా నాకే బెంగ లేదు

ఈ ఏడాది రెండు మెగా ఈవెంట్లున్నాయి. ఆగస్టులో మహిళల ప్రపంచకప్ హాకీ, సెప్టెంబర్–అక్టోబర్ నెలల్లో ఆసియా క్రీడలు జరగబోతున్నాయి. తక్కువ వ్యవధిలోనే మేజర్ టోర్నీలున్నప్పటికీ నాకు ఎలాంటి కంగారూ లేదు. ఎందుకంటే నేను 2018లో కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నాను. నా దృష్టంతా జట్టు నిర్మాణంపైనే ఉంది. పాత వారిపై (కోచ్, సిబ్బంది) విమర్శలు, స్పందించడం నా పని కాదు. నా శైలి కోచింగ్ జట్టును నడిపించడంపైనే నేను ఫోకస్ చేస్తాను. జట్టు ఐక్యత, జట్టు బలం, జట్టు సమష్టితత్వంతో ఫలితాలెలా ఉంటాయో నాకు బాగా తెలుసు. దాని ఆధారంగానే నా కోచింగ్ ఉంటుంది.

37 రాజ్యసభ సీట్లలో 21 టార్గెట్!

- ఎన్నికలు జరిగే స్థానాల్లో 19 గ్యారంటీగా ఎన్డీఏ పక్షాలకు
- బిహార్, అస్సాం, హరియాణాలో మరో 2 సీట్లు గెలిచేందుకు వ్యూహం
- కేంద్రమంత్రులు అథవాలే, ఠాకూర్‌లకు అవకాశం
- రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌కు కొనసాగింపు

సాక్షి, న్యూఢిల్లీ: వచ్చే నెలలో జరుగనున్న రాజ్యసభ ఎన్నికల్లో అధిక స్థానాలను గెలుచుకునేలా బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. 10 రాష్ట్రాల్లో ఖాళీకానున్న 37 స్థానాల్లో కనీసంగా 21 స్థానాలను తన ఖాతాలో వేసుకునే దిశగా కసరత్తులు మొదలుపెట్టింది. మొత్తం సీట్లలో 19 స్థానాలు కచ్చితంగా ఎన్డీఏ పక్షాలకు దక్కుతాయని రాజకీయ పక్షాలు అంచనా వేస్తున్నాయి. మరో రెండు సీట్లను కొద్దిపాటి సర్దుబాట్లతో దక్కించుకోవచ్చన్న అంచనాతో ఆ దిశగా రాష్ట్రాల నేతలతో బీజేపీ అగ్రనాయకత్వం చర్చలు మొదలుపెట్టింది.

మెజార్టీ సీట్లే లక్ష్యంగా కసరత్తు

ప్రస్తుతం 245 సభ్యులున్న రాజ్యసభలో ఎన్డీయేకు 133 మంది సభ్యుల బలం ఉంది. బీజేపీకి సొంతంగా 103 సీట్లున్నాయి. మెజారిటీకి అవసరమైన 123 సీట్లకు ఇంకా కొంత దూరంలోనే ఉన్న నేపథ్యంలో ఈ ఎన్నికలు అధికార బీజేపీకి కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో 10 రాష్ట్రాల ముఖ్య నేతలతో ఇప్పటికే బీజేపీ నూతన అధ్యక్షుడు నితిన్ నబిన్, అగ్ర నేతలు చర్చలు మొదలుపెట్టారు. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. 288 మంది ఎమ్మెల్యేలున్న మహారాష్ట్రలో ఎన్డీయేకు 235 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఖాళీ అయిన 7 స్థానాల్లో కనీసం 6 స్థానాలు ఎన్డీఏ గెలుచుకునే అవకాశం ఉంది. బిహార్‌లో ఎన్డీఏ పక్షాలకు ఉన్న బలం ఆధారంగా 5 స్థానాలకుగాను 4 స్థానాలు గెలుచుకోవడం ఖాయంగా కన్పిస్తోంది. ఐదో స్థానంపై ఎన్డీఏ కూటమి ఆశలు పెట్టుకుంది. ఐదో స్థానం గెలిచేందుకు ప్రతిపక్ష శిబిరం నుంచి ముగ్గురు శాసనసభ్యుల మద్దతు అవసరం ఉంది. ఆ ముగ్గురు ఎమ్మెల్యేల బలం ఎన్డీఏకు దొరకడం అంత కష్టమేమీ కాదనేది పార్టీ వర్గాల అంచనా. ఒడిశాలో 4 స్థానాలకు గానూ రెండింటిలో ఎన్డీఏ, మరొక సీటును ప్రతిపక్ష పార్టీలు గెలుచుకునే అవకాశం ఉంది. మరో సీటును ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ భావిస్తోంది. దీని కోసం ఇప్పటికే బీజేడీ ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకునే ప్రయత్నాలు మొదలెట్టినట్లు సమాచారం. హరియాణాలో రెండు సీట్లకుగాను ఒక సీటు బీజేపీ ఖాతాలో పడగా మరో సీటుకు ఏ పార్టీకి తగినంత బలం లేదు. దీంతో ఆ సీటుపైనా బీజేపీ కన్నేసింది. వరుసగా రెండు పర్యాయాలు పూర్తిచేసిన వారిని పక్కనపెట్టడం, పార్టీ జాతీయస్థాయి పదవుల్లో ఉన్న నేతలకు ప్రాధాన్యం ఇవ్వడం, వయోపరిమితి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ మార్చినెల తొలివారంలో అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తోంది. ఇందుకోసం ఇప్పటికే కసరత్తు ఆరంభించింది.

బిహార్ నుంచి నితిన్ నబిన్..

ప్రస్తుతం బీజేపీ వర్గాల నుంచి వస్తున్న సమాచారం మేరకు బిహార్ నుంచి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న జేడీయూకి చెందిన కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్‌సింగ్‌లకు తిరిగి అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను బిహార్ రాష్ట్రం నుంచే రాజ్యసభకు పంపుతారనే ప్రచారం జరుగుతోంది. కొత్తగా పార్టీ తీర్థం పుచ్చుకున్న భోజ్‌పురి నటుడు పవన్ సింగ్‌కు ఇదే రాష్ట్రం నుంచి సభ్యత్వం దక్కే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మహారాష్ట్ర నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రామ్‌దాస్ అథావాలేకు తిరిగి రాజ్యసభకు పంపే అవకాశాలున్నాయి. ఒడిశా లేదా హరియాణా రాష్ట్రం నుంచి మాజీ కేంద్ర మహిళా మంత్రి స్మృతీ ఇరానీని రాజ్యసభకు పంపే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

మెరుపుల సోయగం
ఉరుగ్వే రాజధాని మాంటెవెడియోలో తీర రేఖ మీదుగా మంగళవారం కనువిందు చేసి మెరుపుల మాలిక

యుద్ధనౌకలో టాయిలెట్ కష్టాలు

జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ విమాన వాహననౌకలో పనిచేయని టాయిలెట్లు

5,000 నావికులను పట్టిపీడిస్తున్న కొత్త సమస్య

- రోజూ రిపేర్లతోనే గడిపేస్తున్న మెయింటెనెన్స్ సిబ్బంది
- 8 నెలలుగా సముద్రంలోనే ఉండటంతో మానసికంగా కుంగిపోయిన సెయిలర్లు

వాషింగ్టన్: యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్. ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన యుద్ధవిమాన వాహననౌక. అమెరికా అమ్ములపొదిలోని శక్తివంతమైన సముద్ర ఆయుధంగా దీనికి పేరుంది. గత 8 నెలలుగా సముద్రజలాల్లో విధుల్లో పాల్గొంటూ వెనెజువెలాలో మదురోపై మెరుపుదాడి చేసిన యుద్ధవిమానాల ల్యాండింగ్, టేకాఫ్ బాధ్యతలను నిర్వర్తించిన ఘనత జెరాల్డ్ యుద్ధనౌకదే. వెనెజువెలా మొదలు ఇరాన్ దాకా పలు దేశాల వెన్నులో వణుకు పుట్టిస్తున్న ఈ నౌక ఇప్పుడు సొంత సిబ్బందికీ సమస్యలు తెచ్చిపెడుతోంది. 8 నెలలుగా సముద్రంలో ఎలాంటి పూర్తిస్థాయి మెయింటెనెన్స్‌లేకపోవడంతో ఇందులోని టాయిలెట్, మురుగునీటి పారుదల వ్యవస్థలు దాదాపు పూర్తిగా విఫలమయ్యాయి. దీంతో నౌకలోని 650 టాయిలెట్లు పనిచేయకుండా పోయాయి. ఫ్లష్ విధానంలో పనిచేసే అధునాతన టాయిలెట్లు తరచూ మొరాయిస్తుండటంతో నిర్వహణ సిబ్బంది రోజుకు దాదాపు 19 గంటలు వీటిని మరమత్తుచేయడంలో మునిగిపోతున్నారు. దీంతో నౌకలోని దాదాపు 5,000 మంది సిబ్బంది కాలకృత్యాల కోసం క్యూ వరసల్లో నిలబడి అవస్థలు పడుతున్నారు. యుద్ధరంగంలో శత్రువుకు ఎదురు నిలబడాల్సిన సెయిలర్లు ఇలా టాయిలెట్ల వద్ద నిలబడి తమ వంతు కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నారని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇందులో విధులు నిర్వర్తించలేక తిరుగుపయనమైన కొందరు నావికులను ఇంటర్వ్యూచేసి ప్రఖ్యాత వాల్‌స్ట్రీట్ జర్నల్ సంస్థ ఒక సమగ్ర కథనాన్ని వెలువర్చింది. అణువిద్యుత్‌తో పనిచేసే ఈ యుద్ధనౌక అమెరికా విదేశాల్లో సముద్రజలాల వేదికగా జరిపే దాడులకు గుండెకాయగా ఉంటోంది.

బ్లాకేజీలు.. లీకేజీలు..

గత షెడ్యూల్‌కు మించి ఏకంగా ఎనిమిది నెలలుగా నౌకాశ్రయానికి రాకుండా అంతర్జాతీయ సముద్రజలాల్లోనే ఉండిపోవడంతో మెయింటెనెన్స్ అనేది లేకుండా పోయింది. దీంతో నౌకలోని మురుగునీటి పారుదల వ్యవస్థ దాదాపు విఫలమైంది. నౌకలోని అత్యధిక స్థలాన్ని యుద్ధ ఆయుధాలు, అనుబంధ వ్యవస్థల కోసం కేటాయించి టాయిలెట్లను ఇరుకైన ప్రాంతాల్లో చిన్నగా నిర్మించారు. ఇది కూడా సీవేజ్ వ్యవస్థ వైఫల్యానికి మరో కారణమని చెబుతున్నారు. ఇది నావికుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తోందని, పలువురు ఉద్యోగాలకు రాజీనామా చేసి అమెరికాకు తిరిగొచ్చేయాలని భావిస్తున్నారని తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొండిగా మరి కొన్ని నెలలపాటు నౌకను సముద్రంలోనే కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధం ఇంకా మొదలుకాలేదు. యుద్ధం ఆరంభమైతే ఈ నౌక నుంచే ఎఫ్–18 యుద్ధవిమానాలు రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. కీలకమైన మిషన్ కావడంతో నౌకను ఇప్పట్లో వెనక్కి తీసుకొచ్చే ఆలోచన లేదని తెలుస్తోంది. దీంతో ఇంకెంతకాలం నౌకలో ఉండిపోవాలనే బాధ నావికుల్లో గూడుకట్టుకుపోయిందని వాల్‌స్ట్రీట్ జర్నల్ తన కథనంలో పేర్కొంది. పశ్చిమాసియాలో పాగా వేసిన యుద్ధనౌకలోని టాయిలెట్ వ్యవస్థను సరిచేసేందుకు సాంకేతిక నిపుణులు రోజుకు 19 గంటలు నిరాటంకంగా పనిచేయాల్సివస్తోంది. కొన్ని చోట్ల బ్లాకేజీలు ఉంటే మరికొన్ని చోట్ల లీకేజీలు ఇబ్బంది పెడుతున్నాయి. టీ–షర్టులు మొదలు నాలుగు అడుగుల తాడుసహా ప్రతిదానితో లీకేజీలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

గతంలోనూ ఇదే తీరు

నౌకలో టాయిలెట్ సమస్య గతంలోనూ వెలుగు చూసింది. గత ఏడాది మార్చిలో నాలుగు రోజుల వ్యవధిలోనే 205 టాయిలెట్లు పనిచేయకుండా చేతులెత్తేశాయి. వాక్యూమ్ ఆధారిత వ్యవస్థపై ఈ టాయిలెట్లు పనిచేస్తున్నాయి. అంటే ఒక వాల్వ్‌లో ఏదైనా సమస్య వస్తే దానితో అనుసంధానమైన టాయిలెట్లు అన్నీ పనిచేయకుండా పోతాయి. దీంతో సమస్య శృంఖల చర్యల పెరుగుతూపోయి మరింత పెద్దదవుతుంది. వాల్వ్‌లోపల కాల్షియం పేరుకుపోవడంతో ఈ సమస్య దాపురించిందని టెక్నీషియన్లు చెప్పారు. సన్నటి పైపులు ఈ సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. సమస్యకు చెక్‌పెట్టేందుకు ప్రతిసారి యాసిడ్ ద్రావకాలను ఉపయోగిస్తున్నారు. దీంతో ఖర్చు తడిసిమోపెడవుతోంది. ప్రతిసారీ యాసిడ్ కోసం ఏకంగా రూ.3.63 కోట్లు ఖర్చుచేస్తున్నారు. సెయిలర్లలో అత్యధికులు 20 ఏళ్లలోపు వాళ్లే. శాంతికాలంలో ఇలాంటి యుద్ధనౌకలో గరిష్ఠంగా ఐదారు నెలలకుమించి సముద్రజలాల్లో ఉండవు. కానీ ఇప్పుడు ఎలాంటి యుద్ధం లేకపోయినా ఎనిమిది నెలలుగా పశ్చిమాసియా సముద్రజలాల్లో కుటుంబసభ్యులకు దూరంగా ఉండటంతో నావికుల మనోధైర్యం దెబ్బతింటోంది. పుట్టినరోజులు, పెళ్లిరోజులు, చివరకు బంధువుల అంత్యక్రియలకు సైతం వెళ్లలేకపోతున్నామని పలువురు మీడియా ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత జరుగుతున్నా ట్రంప్ మాత్రం తనదైన శైలిలో స్పందించినట్లు తెలుస్తోంది. ''ఇంతకంటే పెద్ద సమస్యలు దేశానికి ఉన్నాయి. వాటి సంగతి చూడాలి''అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ నౌకను ఏకంగా రూ.1.18 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ నౌకతోపాటు మరో యుద్ధవిమాన వాహకనౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌నూ అమెరికా రంగంలోకి దింపింది. వీటితోపాటు తొమ్మిది డిస్ట్రాయర్ నౌకలు, మూడు లిట్టోరల్ యుద్ధనౌకలు పశ్చిమాసియాలో మోహరించాయి. ఇన్నేసి నౌకలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించడం అత్యంత అరుదైన విషయమని యుద్ధరంగ నిపుణులు చెబుతున్నారు.



జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ విమాన వాహననౌక

బోయింగ్ విమానంలో సాంకేతిక సమస్య

టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఢిల్లీకి తిరిగొచ్చిన విమానం

న్యూఢిల్లీ: సాంకేతిక సమస్యతో లేహ్‌కు వెళ్తున్న స్పైస్ జెట్ విమానంలో ఢిల్లీకి తిరిగొచ్చింది. స్పైస్ జెట్‌కు చెందిన బోయింగ్ 737 సుమారు 150 మంది ప్రయాణికులతో మంగళవారం ఉదయం ఢిల్లీ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. అది గుర్తించిన సిబ్బంది విమానాన్ని మళ్లీ ఢిల్లీ విమానాశ్రయానికి తరలించారు. ప్రయాణికులందరినీ సురక్షితంగా దింపారు. కాక్‌పిట్‌లో ఎటువంటి అగ్నిప్రమాద హెచ్చరిక లేదని, విమానం ఇంజన్‌లో సమస్య తలెత్తిందని స్పైస్‌జెట్ ప్రతినిధి తెలిపారు. నవంబర్‌లో, ముంబై నుంచి కోల్‌కతాకు వెళ్లే స్పైస్‌జెట్ విమానం ఇంజిన్ వైఫల్యం కారణంగా అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. సెప్టెంబర్ 12న, గుజరాత్‌లోని కాండ్లా విమానాశ్రయం నుంచి ముంబైకి వెళ్తున్న స్పైస్ జెట్ క్యూ400 విమానం ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై వీల్ బయటికి వచ్చింది. అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణీకులు, సిబ్బందికి ఎలాటి హానీ జరగలేదు. అక్టోబర్‌లో పాట్నాకు వెళ్తున్న మరో స్పైస్‌జెట్ విమానం సాంకేతిక సమస్య కారణంగా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఢిల్లీకి తిరిగొచ్చింది.

పండ్ల మార్కెట్‌పై పడిన హెలికాప్టర్

నలుగురు మృతి

టెహ్రాన్: ఇరాన్‌లోని దోర్చియా పట్టణంలో కూరగాయలు, పండ్ల మార్కెట్‌పై సైనిక హెలికాప్టర్ కూలిన ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఇస్ఫహాన్ ప్రావిన్సులో ఈ ఘటన జరిగింది. గత జూన్‌లో ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపినప్పుడు ఇదే ఇస్ఫహాన్ ప్రావిన్సులోని వైమానిక స్థావరం, అణుకేంద్రంపై దాడులు జరిగిన విషయం విదితమే. ప్రమాదానికి గురైన హెలికాప్టర్ సైనిక శిక్షణ విధుల్లో ఉందని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ తన కథనంలో పేర్కొంది. ఇరాన్‌లో ఇలాంటి ఘటన జరగడం గత వారం రోజుల్లో ఇది రెండోసారి. పశ్చిమ ఇరాన్‌లోని హమేదాన్ నగరంలో ఎఫ్–4 ఫైటర్‌జెట్ కూలిన ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెల్సిందే. ఇరాన్‌లో గత కొంతకాలంగా సైనిక విమానాలు విఫలమవడం ఎక్కువైంది. అంతర్జాతీయ ఆంక్షల కారణంగా విమానాలు, హెలికాప్టర్ల విడిభాగాల సరఫరాలో తీవ్ర జాప్యంకారణంగా అవి సవ్యంగా పనిచేయక చేతులెత్తేస్తున్నాయి. దీంతో చేసేదిలేక ప్రభుత్వ, పౌర విమానయ సంస్థలు పాతతరం విమానాలతోనే కాలం వెళ్లదీస్తున్నాయి.

డార్ఫూర్‌లో సుడాన్ పారామిలటరీ దాడి

28 మంది దుర్మరణం

కైరో: సూడాన్‌లో గిరిజన నేత అధీనంలోని ప్రాంతంపై దేశ పారా మిలటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్(ఆర్ఎస్ఎఫ్) బలగాలు విచక్షణారహితంగా దాడిచేశాయి. నార్త్ డార్ఫూర్ ప్రావిన్స్‌లోని మిస్టేరిహా పట్టణంపై దాడి చేసి 28 మంది పౌరులను చంపేశారు. ఈ ప్రాంతం గిరిజన నేత అరబ్ గిరిజన నేత మూసా హిలాల్ అధీనంలో ఉంది. 10 మంది మహిళలు సహా 39 మంది గాయపడ్డారు. సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దెల్ ఫతాహ్ అల్–బుర్హాన్, తిరుగుబాటు ఆర్ఎస్ఎఫ్ కమాండర్ ముహమ్మద్ హమ్దాన్ దగాలో మూసాల మధ్య దాదాపు మూడేళ్లుగా జరుగుతున్న అధికార ఆధిపత్య పోరు, పరస్పర దాడులు, అంతర్యుద్ధం, ఘర్షణల కారణంగా ఇప్పటికే వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది పొరుగుదేశాలకు శరణార్థులుగా తరలిపోయారు. ఖర్టూమ్ నగరంలో మొదలైన ఈ దాడులు తర్వాత నెమ్మదిగా దేశమంతటా విస్తరించి సూడాన్‌లో మానవ, ఆహార సంక్షోభాన్ని రాజేశాయి.

బెయిల్‌పై బయటికొచ్చిన మండేల్సన్

లండన్: అంతర్జాతీయ లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ఆర్థిక లావాదేవీలు జరిపాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న అమెరికాలో బ్రిటన్ మాజీ రాయబారి పీటర్ మండేల్సన్ అరెస్టయిన మరుసటి రోజే మంగళవారం బెయిల్‌పై బయటికొచ్చారు. రాయబారి, బ్రిటన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతల్లో ఉంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై సోమవారమే లండన్ పోలీసులు మండేల్సన్‌ను అరెస్ట్ చేయడం తెల్సిందే. దాదాపు పదిహేనేళ్ల క్రితం బ్రిటన్ ప్రభుత్వానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఆయన ఎప్‌స్టీన్‌కు చేరవేశారన్న అభియోగాలపై దర్యాప్తు కొనసాగుతోంది. మండేల్సన్‌పై లైంగిక దుష్ప్రవర్తన వంటి ఆరోపణలేమీ కేసులో పోలీసులు పేర్కొనలేదు. గతంలో బ్రిటన్‌లో లేబర్ పార్టీ ప్రభుత్వంలో వాణిజ్య సలహాదారుగా ఉన్నప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను గుట్టుగా ఎప్‌స్టీన్‌కు మండేల్సన్ చేరవేశాడని ఆరోపణలున్నాయి. 2008 మహాసంక్షోభం తర్వాత ప్రభుత్వ ఆస్తులను విక్రయించి నగదును సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్నీ ఎప్‌స్టీన్‌కు మండేల్సన్ లీక్‌చేశారు.

ఉక్రెయిన్‌కు అణ్వాయుధాలు

బ్రిటన్, ఫ్రాన్స్‌పై రష్యా ఆరోపణలు

మాస్కో: ఉక్రెయిన్‌కు గుట్టుచప్పుడు కాకుండా అణ్వాయుధాలను బదలాయించేందుకు బ్రిటన్, ఫ్రాన్స్ ప్రయత్నిస్తున్నాయని రష్యా తీవ్ర ఆరోపణలు చేసింది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మంగళవారంతో ఐదో ఏడాదిలోకి అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో రష్యా విదేశీ నిఘా విభాగం (ఎస్‌వీఆర్) తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు పేర్కొంది. ఇది చాలా ప్రమాదకర పరిణామమంటూ క్రెమ్లిన్ అధికార ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్ ఆందోళన వెలిబుచ్చారు. యుద్ధానికి తెర దించేందుకు జరుగుతున్న చర్చల్లో తాము విధించిన ప్రధాన షరతుల్లో ఉక్రెయిన్ అణ్వస్త్రరహిత దేశంగా ఉండటం అతి ముఖ్యమైనదని గుర్తు చేశారు.

మరో చమురు నౌక జప్తు

వాషింగ్టన్: వెనెజువెలా లింకులున్న మరో నిషేధిత చమురు నౌకను హిందూ మహాసముద్రంలో అమెరికా సైనిక బలగాలు దిగ్బంధించాయి. పెంటగాన్ వర్గాలు మంగళవారం ఈ మేరకు తెలిపాయి. బెర్తా అనే సదరు నౌక కదలికలను తమ బలగాలు కరీబియన్ సముద్రం నుంచీ గమనిస్తూ వస్తున్నట్టు యూఎస్ సదరన్ కమాండ్ పేర్కొంది. అమెరికా సైనిక హెలికాప్టర్లు దానివైపుగా దూసుకెళ్తున్న వీడియోను కూడా ఎక్స్‌లో పోస్టు చేసింది. ''వెనెజువెలా నియంత నికోలస్ మదురో నిర్బంధం నేపథ్యంలో 16 చమురు నౌకలు ఆ దేశ తీరం నుంచి పలాయనం చిత్తగించాయి. వాటిలో ఇప్పటిదాకా దొరక్కుండా తిరుగుతున్నది బెర్తా ఒక్కటే''అని వివరించింది.

చిరుత నుంచి యజమానిని కాపాడిన శునకాలు..

సిర్మౌర్: యజమాని పట్ల శునకం ఎంత విశ్వాసం చూపిస్తుందో అందరికీ తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లోని కుక్కలు చిరుత బారి నుంచి యజమానిని కాపాడి తమ విశ్వాసాన్ని మరోసారి నిరూపించుకున్నాయి. రాష్ట్రంలోని సిర్మౌర్ జిల్లాలో ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం జరిగిన సంఘటన వీడియో వైరల్ కావడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నహాన్ సమీపంలోని జోగివాన్‌లో సాగర్‌కుమార్ అనే వ్యక్తికి ఒక ఫామ్ ఉంది. ఆదివారం రాత్రి ఫామ్‌లోకి చిరుత ప్రవేశించింది. అక్కడే ఉన్న గడ్డి క్కల గుంపు చిరుతను అడ్డుకుంది. ప్రాంగణంలోని ఓ మూలకు నెట్టి మేకల వైపు వెళ్లకుండా కాపుకాచాయి. మరునాడు ఉదయం 8 గంటల ప్రాంతంలో యజమానులు ఫామ్ వద్దకు రాగానే చిరుత వారిపై దాడి చేసింది. ఇది గమనించిన గడ్డి కుక్కలు ధైర్యంగా చిరుతపులి దృష్టిని మళ్లించాయి. ఇద్దరూ చిరుత పట్టు నుంచి తప్పించుకోవడానికి సాయం చేశాయి. కుక్కల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో చిరుత అక్కడే ఉన్న కాలువలో పడిపోయింది. చివరకు కుక్కల నుంచి తప్పించుకునేందుకు చిరుత వెళ్లి నది కల్వర్ట్ పైపులో దాక్కుంది. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డార్ట్‌గన్ ఉపయోగించి చిరుతను శాంతింపజేశారు. తరువాత మత్తుమందు ఇచ్చి ప్రాథమిక వైద్య సంరక్షణ కోసం శంభువాలాలోని అటవీ రేంజ్ కార్యాలయానికి తీసుకెళ్లారు. గడ్డి కుక్కలు భారతదేశంలోని పశ్చిమ హిమాలయాలకు, ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, కశ్మీర్‌కు చెందిన పర్వత కుక్క జాతి. టిబెటన్ మాస్టిఫ్ నుంచి అభివృద్ధి చెందిన జాతి. బలమైన ఈ కుక్కలను క్రూర మృగాల నుంచి రక్షించుకోవడానికి స్థానిక గొర్రెల కాపరులు పెంచుతుంటారు.

ఇమ్రాన్ ఖాన్‌కు అత్యవసర కంటి చికిత్స

ఇస్లామాబాద్: పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు మంగళవారం కంటికి వైద్య చికిత్స జరిగింది. మంగళవారం అసాధారణ భద్రత మధ్య ఆయనను రావల్పిండిలోని అడియాలా జైలు నుంచి ఇస్లామాబాద్‌లోని పాకిస్తాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పీఐఎమ్ఎస్)కు తరలించారు. రెటీనా సమస్యతో బాధపడుతున్న ఆయనకు అక్కడ వైద్య నిపుణుల బృందం 20 నిమిషాల పాటు చికిత్స నిర్వహించింది. తదుపరి చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు సలహాలు ఇచ్చింది. అలాగే గుండె సంబంధిత నిపుణుల బృందం ఆయనకు ఎకోకార్డియోగ్రఫీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించింది. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని తెలిపింది. చికిత్స అనంతరం ఇమ్రాన్ ఖాన్‌ను మళ్లీ జైలుకు తరలించారు. అవినీతి సంబంధిత కేసుల్లో దోషిగా తేలిన 73 ఏళ్ల ఆయన ఆగస్టు 2023 నుంచి జైలులో ఉన్నారు. ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళనల నేపథ్యంలో, ఆయన పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ ఆందోళనలు చేపట్టింది. సుదీర్ఘమైన ఏకాంత నిర్బంధం, వైద్య నిర్లక్ష్యం కారణంగా ఆయన కుడి కన్ను చూపు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన కుమారుడు కాసిం ఖాన్ ఈ నెల ప్రారంభంలో ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఆయనకు సరైన వైద్యం అందించాలని మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, సౌరవ్ గంగూలీ సహా 14 మంది అంతర్జాతీయ క్రికెట్ మాజీ కెప్టెన్లు పాక్ ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఖాన్ కస్టడీలో తగిన వైద్య సంరక్షణ పొందుతున్నాడని చెబుతూ వచ్చిన ప్రభుత్వం ఎట్టకేలకు చికిత్స చేయించింది.

సముద్రంలో కూలిన హెలికాప్టర్

ప్రయాణికులు సురక్షితం

శ్రీ విజయపురం: సాంకేతిక లోపం కారణంగా 'పవన్ హన్స్'హెలికాప్టర్ అండమాన్‌లోని మాయాబందర్ సమీపంలో సముద్రంలో కూలిపోయింది. ఇద్దరు పైలట్లు, ఐదుగురు ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారు. హెలికాప్టర్ పోర్ట్ బ్లెయిర్ నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే మంగళవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. 'హెలికాప్టర్ ఉదయం 8.45 గంటల ప్రాంతంలో శ్రీ విజయ పురం నుంచి బయలుదేరింది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో రన్‌వేకి 300 మీటర్ల దూరంలో సముద్రంలో కూలిపోయింది. ఏడుగురిని సముద్రం మధ్యలో నుంచి రక్షించి ఆసుపత్రిలో చేర్చాం. సాంకేతిక లోపం వల్లే జరిగిందని ప్రాథమిక విచారణలో తేలింది. దీనిపై విచారణ ప్రారంభించాం'అని సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ నితేష్ రావత్ తెలిపారు. పవన్ హన్స్ లిమిటెడ్ నోయిడా కేంద్రంగా భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆధీనంలో పనిచేసే భారతీయ హెలికాప్టర్ సేవా సంస్థ.

బెంగాల్ 'సర్' ప్రక్రియలో... ఇతర రాష్ట్రాల న్యాయాధికారులు

సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో ఇతర రాష్ట్రాలకు చెందిన న్యాయాధికారులను కూడా భాగస్వాములను చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీ ధర్మాసనం మంగళవారం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం జార్ఖండ్, ఒడిశా నుంచి సివిల్, జిల్లా జడ్జిలను నియమించనున్నారు. బెంగాల్లో సర్ ప్రక్రియపై ఇప్పటిదాకా దాఖలైన 80 లక్షల క్లెయింలు, అభ్యంతరాల పరిష్కారంలో వీరు సహాయ సహకారాలు అందిస్తారు. ఇందుకోసం ఇప్పటికే 250 మంది జిల్లా జడ్జిలను నియమించడం తెలిసిందే. కానీ అభ్యంతరాలన్నింటినీ వారే పరిష్కరించాలంటే కనీసం 80 రోజులకు పైగా పట్టవచ్చంటూ కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ రాసిన లేఖను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. బెంగాల్లో సర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఫిబ్రవరి 28 డెడ్‌లైన్ కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో జార్ఖండ్, ఒడిశా నుంచి కనీసం మూడేళ్ల అనుభవమున్న వారితో పాటు రిటైరైన సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలను కూడా బెంగాల్ సర్ ప్రక్రియలో భాగస్వాములను చేసేందుకు ధర్మాసనం అనుమతించింది. వారికోసం ఆయా హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు అభ్యర్థనలు పంపాల్సిందిగా జస్టిస్ పాల్‌కు సూచించింది. వాటిని సదరు న్యాయమూర్తులు అత్యవసర ప్రాతిపదికన పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. ఆ రెండు రాష్ట్రాలు ఒకప్పుడు బెంగాల్లో భాగమే అయినందున వారికి పెద్దగా భాషాపరమైన ఇబ్బందులు కూడా ఉండబోవని ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయమూర్తుల ప్రయాణ తదితర ఖర్చులు, గౌరవ భృతి తదితరాలను కేంద్ర ఎన్నికల సంఘమే భరించాల్సి ఉంటుందని పేర్కొంది. బెంగాల్లో తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 28న ప్రచురించేందుకు ఈసీని అనుమతించింది. వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా అవసరమైతే ఆ తర్వాత అనుబంధ జాబితాలు వెల్లడించవచ్చని పేర్కొంది. ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీంకోర్టుకు దఖలుపడ్డ అసాధారణ అధికారాలను ఉపయోగించుకుంటూ ఈ మేరకు నిర్దేశాలు జారీ చేసింది.

మీరట్‌లో అగ్నిప్రమాదం.. ఐదుగురు పిల్లలు సహా 6గురు మృతి

మీరట్ (యూపీ): ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. లిసాడి గేట్ ప్రాంతంలోని ఒక ఇంట్లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఐదుగురు పిల్లలు సహా ఆరుగురు మరణించారు. ఒక మహిళ గాయపడింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయని అనుమానిస్తున్నారు. మృతదేహాలకు పోస్ట్‌మార్టం చేయకూడదని కుటుంబ సభ్యులు కోరారు. గాయపడిన మహిళ 55 ఏళ్ల అమీర్ బానో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కిద్వాయ్‌నగర్‌లోని ఇక్బాల్ అహ్మద్ ఇంట్లో సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిన నిమిషాల్లోనే సహాయక సిబ్బంది, నాలుగు అగ్నిమాపక దళాలు రంగంలోకి దిగాయి. ఆ ప్రాంతంలో ఇరుకైన దారులు అగ్నిమాపక సిబ్బందికి పెద్ద సవాలుగా మారాయి. చివరకు మోటారు సైకిళ్లపై చేరుకోవాల్సి వచ్చింది. స్థానికుల సహాయంతో ఇంట్లో చిక్కుకున్న మరో ఐదుగురిని రక్షించారు. ఆన్‌లైన్ వ్యాపారం కోసం ఇంట్లో పెద్ద మొత్తంలో నిల్వ చేసిన బట్టలు మంటలను మరింత తీవ్రతరం చేశాయని పోలీసులు తెలిపారు. ప్రాథమికంగా షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని పోలీసులు అనుమానిస్తున్నారు. తాను నమాజుకు వెళ్లినప్పుడు అగ్నిప్రమాదం గురించి కాల్ వచ్చిందని మహ్మద్ ఫరూఖ్ చెప్పారు. 'నేను తిరిగి వచ్చేసరికి, ఇంటి బయట పెద్ద సంఖ్యలో జనం గుమిగూడారు. మంటల్లో నా కూతురు, నా కొడుకు, నా తమ్ముడి కవల కుమార్తెలు, అతని కొడుకు మరణించారు. మా కుటుంబానికి ఎవరిపైనా ఫిర్యాదులు లేవు.'అని ఆయన తెలిపారు.

కవిబాంధవ అనే బిరుదు ఉన్న రాజు?

మధ్యయుగ భారతదేశ చరిత్ర
(8వ శతాబ్దం - 18వ శతాబ్దం)

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ

సోలంకీలు

అనిల్‌వారా రాజధానిగా గుజరాత్, కథియవార్ ప్రాంతాలను దాదాపు నాలుగు శతాబ్దాల పాటు సోలంకీలు పాలించారు. వీరిని అనిల్‌వారా చాళుక్యులు అని కూడా అంటారు.

మూలరాజు
అనిల్‌వారా కేంద్రంగా సోలంకీ రాజ్యాన్ని స్థాపించిన రాజు మూలరాజు. రాజధానిలో రెండు శైవాలయాలను నిర్మించాడు.

మొదటి భీమ
ఇతడి పాలనా కాలంలో గజనీ మహ్మద్ సోమనాథ్‌లోని దేవాలయాన్ని ముట్టడించాడు. భీముడు ఈ దాడిని ఎదుర్కోలేక కచ్‌కు పారిపోయాడు. ఇతడు తన కుమారుడు కర్ణ కోసం సింహాసనాన్ని త్యాగం చేశాడు.

కర్ణ
ఇతడు తన రాజ్యంలో అనేక నిర్మాణాలు చేపట్టాడు. పలు దేవాలయాలతోపాటు తన పేరుతో ఒక నగరాన్ని కూడా నిర్మించాడు. అదే నేటి అహ్మదాబాద్.

జయసింహ సిద్ధరాజు
సిద్ధరాజ అనే బిరుదుతో ఇతడు సింహాసనాన్ని అధిష్ఠించాడు. సోలంకీలందరిలో అగ్రగణ్యుడిగా పేరుగాంచాడు. అనేక యుద్ధాలు చేసి పరమారులు, చాందేలులు, చౌహాన్‌లు, కల్యాణి చాళుక్యలను ఓడించాడు. మరోవైపు భాషా సాహిత్యాలను ప్రోత్సహించాడు. ఇతడి ఆస్థానంలోని ప్రముఖ కవి హేమచంద్రుడు. జయసింహుడు సిద్ధపురలో రుద్ర మహాకాల దేవాలయాన్ని నిర్మించాడు.

కుమారపాల
హేమచంద్రుడు ఇతడి ఆస్థాన కవిగానూ కొనసాగాడు. కుమారపాల చరిత్ర, త్రిశష్టి శలక పురుష, పరిశిష్ట పర్వన్ అనే గ్రంథాలను రచించాడు. ఇతడి ప్రభావంతో కుమారపాలుడు జైనమతాన్ని పోషించడమే కాకుండా తన రాజ్యంలో జంతువధను, జూదాన్ని నిషేధించాడు.

అజయపాల
ఇతడు జైన దేవాలయాలను ధ్వంసం చేసి, జైన మత గురువు రామచంద్రను వధించాడు.

రెండో మూలరాజు
ఇతడు బాలుడు కావడంతో తల్లి నాయికీదేవి సంరక్షకురాలిగా ఉండి రాజ్య పాలనను చేపట్టింది. వీరి ఆధ్వర్యంలోనే 1178 మౌంట్ అబూ యుద్ధంలో సోలంకీ సేనలు ఘోరీ మహ్మద్‌ను ఓడించాయి.

రెండో భీమ
ఇతడి వద్ద తేజపాల, వస్తుపాల అనే సోదరులు మంత్రులుగా ఉండేవారు. రెండో భీముడి పాలనా కాలంలో క్రీ.శ. 1197లో కుతుబుద్దీన్ ఐబక్ ఇతడి రాజ్యంపై దాడి చేశాడు. ఇల్‌టుట్‌మిష్ దాడిని వస్తుపాలుడు తిప్పికొట్టాడు. భీముడి తర్వాత ఈ రాజ్యాన్ని వాఘేలా వంశస్థులు ఆక్రమించారు. చివరికి అల్లావుద్దీన్ ఖిల్జీ మొత్తం గుజరాత్‌ను ఆక్రమించాడు.

చౌహాన్‌లు

ప్రతీహారుల తరహాలో చౌహాన్‌ల్లోనూ అనేక శాఖలున్నాయి. శాకంబరిని(అజ్మీర్) కేంద్రంగా చేసుకొని పాలించిన చౌహాన్ రాజ్యం వాటన్నింటిలోకి అతి ముఖ్యమైంది. వీరు మొదట ప్రతీహారులకు సామంతులుగా ఉండి తర్వాత స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు.

వాసుదేవుడు
క్రీ.శ. 6వ శతాబ్దంలో చౌహాన్ వంశాన్ని స్థాపించిన రాజు వాసుదేవుడు.

వాక్పతి రాజు
వాసుదేవుడి అనంతరం పలువురు రాజులు పాలించిన తర్వాత వాక్పతి రాజు రాజ్యానికొచ్చాడు. ఇతడు పుష్కరలో ఒక శైవాలయాన్ని నిర్మించాడు.దీన్ని విమర్శకులు శివుడి కైలాసంతో పోల్చారు.

సింహరాజు
చౌహాన్ వంశంలోని తొలి స్వతంత్ర పాలకుడు సింహరాజు. ఇతడు మహారాజాధిరాజ అనే బిరుదును పొందాడు.

రెండో విగ్రహరాజు
ఇతడు చౌహాన్ రాజ్య వాస్తవ స్థాపకుడు. గుజరాత్‌పై దాడి చేసి మూలరాజును ఓడించాడు.

మొదటి పృథ్వీరాజు
రెండో విగ్రహరాజు తర్వాత పాలకుల్లో ముఖ్యమైన రాజు మొదటి పృథ్వీరాజు. పుష్కర్‌పై జరిగిన చాళుక్యుల దాడిని తిప్పికొట్టాడు. 700 మందిని అంతం చేశాడు.

రెండో అజయరాజు
శాకంబరికి గజ్నవీ రాజుల నుంచి పొంచి ఉన్న ముప్పును దృష్టిలో ఉంచుకొని ఇతడు అజయ యేరు(అజ్మీర్) అనే నూతన నగరాన్ని, కోటను నిర్మించాడు. తన రాజధానిని శాకంబరి నుంచి అజ్మీర్‌కు మార్చాడు.

ఇతడు తన చివరికాలంలో రాజ్యాన్ని తన కుమారుడు అర్న రాజుకు అప్పగించి సన్యాసాన్ని స్వీకరించాడు.

నాలుగో విగ్రహరాజు
ఇతడు గొప్ప విజేత. అనేక ప్రాంతాలను జయించి తన రాజ్యంలో కలుపుకున్నాడు. తోమారులను ఓడించి వారి నుంచి ఢిల్లీని ఆక్రమించాడు. ఇతడు స్వయంగా కవి, సాహిత్య పోషకుడు. హరికేళి అనే నాటకాన్ని రచించాడు. మహాకవి సోమదేవుడు ఇతడి గురించి లలిత విగ్రహ రాజనాటకం అనే గ్రంథాన్ని రచించాడు. భోజుడు ధారలో నిర్మించిన సరస్వతి కంఠాభరణ విద్యాలయ నమూనాలో ఇతడు అజ్మీర్‌లో సంస్కృత కళాశాలను నిర్మించాడు. విశాల్‌పూర్ అనే నూతన నగరాన్ని కూడా నిర్మించాడు.

మూడో పృథ్వీరాజు
మూడో పృథ్వీరాజుకు ముందు అపరాంగగేయ, రెండో పృథ్వీరాజు, సోమేశ్వర అనే రాజులు పాలించారు. చౌహాన్ రాజుల్లో అగ్రగణ్యుడు మూడో పృథ్వీరాజు. ఇతడు తన సమకాలీన రాజులైన గహద్వాలులు, చాందేలులు, సోలంకీలతో అనేక యుద్ధాలు చేశాడు. ఘోరీ మహ్మద్‌తో రెండు యుద్ధాలు చేశాడు. 1191లో మొదటి తరైన్ (స్థానేశ్వర్) యుద్ధంలో ఘోరీని ఓడించాడు. 1192లో జరిగిన రెండో తరైన్ యుద్ధంలో ఘోరీ మహ్మద్, పృథ్వీరాజును ఓడించి అంతమొందించాడు. అనంతరం పృథ్వీరాజు వారసులు రణతంభోర్ కేంద్రంగా కొంతకాలం పాటు పాలించారు. చివరికి అల్లావుద్దీన్ ఖిల్జీ ఈ రాజ్యాన్ని జయించి ఢిల్లీ సామ్రాజ్యంలో కలిపివేశాడు.

మాదిరి ప్రశ్నలు

1. మహ్మద్ ఘోరీని మౌంట్ అబూ యుద్ధంలో ఓడించిన రాజు?
   1) మొదటి భీమ 2) రెండో మూలరాజ
   3) నాలుగో విగ్రహరాజు
   4) మూడో పృథ్వీరాజు
2. గుజరాత్‌పై జరిగిన ఇల్‌టుట్‌మిష్ దాడిని తిప్పికొట్టిన రాజు?
   1) రెండో భీమ 2) మొదటి భీమ
   3) మొదటి నాగభట
   4) రెండో నాగభట
3. మౌంట్ అబూలోని విమల దేవాలయ నిర్మాతలు?
   1) చౌహాన్‌లు 2) సోలంకీలు
   3) పరమారులు 4) గహద్వాలులు
4. సోలంకీలు నిర్మించిన సూర్య దేవాలయం ఎక్కడ ఉంది?
   1) మార్తాండ్ 2) కోణార్క్
   3) మధుర 4) బరోడా
5. గజనీ మహ్మద్ ధ్వంసం చేసిన సోమనాథ్ దేవాలయాన్ని పునర్నిర్మించినవారు?
   1) రెండో భీమ
   2) రెండో మూలరాజు
   3) విగ్రహరాజు
   4) సామంతరాజు
6. అజ్మీర్ నగర నిర్మాత?
   1) నాలుగో విగ్రహరాజు
   2) మొదటి అజయరాజు
   3) రెండో అజయరాజు
   4) మూడో పృథ్వీరాజు
7. హరికేళి నాటకం అనే గ్రంథంలోని వ్యాఖ్యలు గోడలపై కలిగి ఉన్న కట్టడం?
   1) అరై దిన్‌కా జోప్రామసీద్
   2) కువ్వాతుల్ ఇస్లామ్ మసీద్
   3) అజ్మీర్‌లోని సరస్వతి మందిరం
   4) చిత్తోర్ కీర్తి స్తంభం
8. కవిబాంధవ అనే బిరుదు ఉన్న రాజు?
   1) మూడో పృథ్వీరాజు
   2) నాలుగో విగ్రహరాజు
   3) కుమార పాల
   4) జయసింహ సిద్ధరాజు
9. ముస్లిం చరిత్రకారులు రామ్‌పితూర అని ఎవరిని పిలిచారు?
   1) రాణా ప్రతాప్‌సింగ్
   2) రాణా సంగ్రామ్‌సింగ్
   3) మూడో పృథ్వీరాజు
   4) గహద్వాల జయచంద్ర
10. మూడో పృథ్వీరాజు ఆస్థానంలోని ప్రముఖ కవులు?
    1) విద్యాపతి, జనార్దన
    2) జనార్దన, విశ్వరూప
    3) విశ్వరూప, జయనాక, పద్మనాభ
    4) పై వారందరూ
11. రాణీ సంయుక్తతో మూడో పృథ్వీరాజు ప్రేమాయణం గురించి రాసిన 'పృథ్వీ రాజ రాసో'' అనే గ్రంథ రచయిత?
    1) చాంద్ బర్దాయ్
    2) మాలిక్ మహ్మద్ జయసీ
    3) జయనాక
    4) అల్ బెరూనీ
12. ఢిల్లీని నిర్మించిన తోమార్ రాజు?
    1) వజ్రపాలుడు
    2) అనంగపాలుడు
    3) వస్తుపాలుడు
    4) తేజపాలుడు
13. 'నవ సాహసాంక చరితం' అనే గ్రంథాన్ని రచించిన సంస్కృత కవి?
    1) పద్మగుప్త 2) పద్మసాంభవ
    3) ధనంజయ 4) జోనరాజ
14. చౌహాన్‌ల ఆగర్భ శత్రువులు?
    1) చాందేలులు
    2) గహద్వాలులు
    3) సోలంకీలు
    4) ప్రతీహారులు
15. జ్ఞానపీఠ్ అవార్డులోని వాగ్దేవి ప్రతిమతో సంబంధం ఉన్న రాజు?
    1) పరమార భోజుడు
    2) చాందేల విద్యాధరుడు
    3) చాళుక్య జయసింహుడు
    4) మూడో పృథ్వీరాజు
16. సోమనాథ్ దేవాలయాన్ని ఏ దేవుడికి అంకితమిచ్చారు?
    1) సూర్యుడు 2) గణేశుడు
    3) కార్తికేయుడు 4) శివుడు
17. శపథ లక్ష దేశమని ఎవరి రాజ్యానికి పేరు?
    1) చాందేలు 2) గహద్వాలు
    3) పరమారు 4) చౌహాన్
18. గజనీ మహ్మద్ దాడితో రాజధాని కనౌజ్‌ను వదిలి పారిపోయిన ప్రతీహార రాజు?
    1) యశ పాలుడు
    2) రాజ్య పాలుడు
    3) రెండో భోజుడు
    4) విజయ పాలుడు
19. దాసరూప గ్రంథాన్ని రచించిన పరమారుల ఆస్థాన కవి?
    1) హలాయుధుడు
    2) ధనిక 3) ధనంజయ
    4) పద్మగుప్త
20. కవి రాజు అనే బిరుదు ఉన్న రాజులు?
    1) హాలుడు
    2) సముద్ర గుప్తుడు
    3) భోజుడు
    4) పై వారందరూ
21. పతంజలి యోగ సూత్రాలపై వ్యాఖ్యానం రాసిన రాజు?
    1) ముంజ 2) భోజ
    3) మొదటి భీమ 4) కర్ణ
22. ఏ రాజు పాలనా కాలంలో గజనీ మహ్మద్ సోమనాథ్ దేవాలయంపై దాడి చేశాడు?
    1) మొదటి భీమ
    2) మొదటి నాగభటుడు
    3) మొదటి భోజ
    4) జయసింహ సిద్ధరాజ
23. సిద్ధ హేమచంద్ర అనే ప్రముఖ వ్యాకరణ గ్రంథ రచయిత?
    1) సోమదేవుడు
    2) హేమచంద్రుడు
    3) మహావీరాచార్యుడు
    4) శ్రీహర్షుడు
24. తన రాజ్యంలో జంతువధను నిషేధించిన జైనరాజు?
    1) జయసింహ సిద్ధరాజ
    2) అమోఘవర్ష
    3) కుమారపాల
    4) వాక్పతి ముంజ
25. కలికాల సర్వజ్ఞ అనే బిరుదు కలిగిన జైనకవి?
    1) సోమదేవసూరి
    2) హరి విజయసూరి
    3) కాలకాచార్యుడు
    4) హేమ చంద్రుడు

సమాధానాలు

1) 2; 2) 1; 3) 2; 4) 3; 5) 1;
6) 3; 7) 1; 8) 2; 9) 3; 10) 4;
11) 1; 12) 2; 13) 1; 14) 2; 15) 1;
16) 4; 17) 4; 18) 2; 19) 3; 20) 4;
21) 2; 22) 1; 23) 2; 24) 3; 25) 4.

'సిద్ధాపూర్'గా ప్రసిద్ధి చెందిన జిల్లా ఏది?

తెలంగాణ భావన (1948-70)
'చారిత్రక నేపథ్యం'

1. నిజాం రాజ్యంలో 'సతీసహగమనం' ఎప్పుడు రద్దు చేశారు?
   1) 1888 2) 1889
   3) 1898 4) 1908
2. 'చుక్క సత్తయ్య' కింది వాటిలో ఏ జానపద రూపాల్లో ప్రసిద్ధి చెందినవారు?
   1) ఒగ్గుకథ 2) జముకుల కథ
   3) శారదకథ 4) బుర్రకథ
3. తెలంగాణలోని ఏ జిల్లా 'చిరతల భజన'కు ప్రసిద్ధి చెందింది?
   1) వరంగల్ 2) నల్లగొండ
   3) నిజామాబాద్ 4) కరీంనగర్
4. కింది వాటిలో ఖమ్మం జిల్లాలో లేని ప్రాజెక్టు ఏది?
   1) లంకసాగర్ 2) కిన్నెరసాని
   3) పెద్దవాగు 4) ముకమామిడి
5. 'ఘంటాడి కృష్ణ' సంగీత విద్వాంసులు ఏ జిల్లాకు చెందినవారు?
   1) రంగారెడ్డి 2) ఖమ్మం
   3) వరంగల్ 4) నల్లగొండ
6. 1857 తిరుగుబాటులో పాల్గొని బ్రిటిషర్ల శిక్షకు గురైన రాజ్‌దీప్‌సింగ్ తెలంగాణలోని ఏ జిల్లాకు చెందినవారు?
   1) ఆదిలాబాద్ 2) ఖమ్మం
   3) మహబూబ్‌నగర్ 4) నిజామాబాద్
7. 'లింబాద్రి' గుట్టలు ఏ జిల్లాలో ఉన్నాయి?
   1) ఖమ్మం 2) నిజామాబాద్
   3) ఆదిలాబాద్ 4) కరీంనగర్
8. 'భైరవ తంత్రం' రచించిన మంథాన భైరవుడు ఏ ప్రాంతానికి చెందినవారు?
   1) మంథని 2) ములుగు
   3) ఆలంపూర్ 4) పానగల్లు
9. 'నియోగ' పద్ధతి (సంప్రదాయం) ఏ తెగలో కనిపిస్తుంది?
   1) గోండులు 2) చెంచులు
   3) లంబాడీలు 4) 2, 3
10. 'దీవికొండ' ఏ జిల్లాలో ఉంది?
    1) ఆదిలాబాద్ 2) కరీంనగర్
    3) మహబూబ్‌నగర్ 4) నల్లగొండ
11. 'అక్షలి నగరం' అని దేనికి పేరు?
    1) ఓరుగల్లు 2) నిజామాబాద్
    3) ఫణిగిరి 4) నాగార్జునకొండ
12. 'స్తంభాద్రి' అనే పేరున్న జిల్లా ఏది?
    1) నిజామాబాద్ 2) ఖమ్మం
    3) నల్లగొండ 4) ఆదిలాబాద్
13. భారత్ గుణవర్ధక్ సంస్థ లైబ్రరీని ఎప్పుడు స్థాపించారు?
    1) 1896 2) 1872
    3) 1901 4) 1913
14. వైద్యశాలలు, వాటి స్థాపనకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
    1) ఆయుర్వేదం - 1890
    2) ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రి - 1879
    3) జజ్జిఖానా - 1905
    4) నిలోఫర్ - 1945
15. కింది వాటిలో 'విక్టోరియా మెమోరియల్' దవాఖానా ఏది?
    1) జజ్జిఖానా 2) హోమియోపతి
    3) యునానీ 4) ఆయుర్వేదం
16. 'నవకాశీ' చిత్రకళ ఎవరి కాలంలో ప్రసిద్ధి?
    1) తూర్పు చాళుక్యులు
    2) కాకతీయులు
    3) రేచెర్ల వెలమవంశం
    4) గోల్కొండ కుతుబ్‌షాహీలు
17. నల్లగొండ జిల్లా రాష్ట్రంలోని ఎన్ని జిల్లాలతో సరిహద్దు కలిగి ఉంది?
    1) 7 2) 5
    3) 8 4) 6
18. తెలంగాణలోని నిర్మల్ పట్టణం చెక్కబొమ్మలకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నవారు?
    1) సర్ జార్జివాట్
    2) హెన్రీ రస్సెల్
    3) టి.యన్.ముఖర్జీ
    4) జె.కె. కిప్లింగ్
19. 1903లో హస్తకళా వస్తువుల ప్రదర్శనను ఎక్కడ నిర్వహించారు?
    1) హైదరాబాద్ 2) న్యూఢిల్లీ
    3) బెంగళూరు 4) జైపూర్
20. కింది వాటిలో కృష్ణానదికి ఉపనది కానిది?
    1) ఘటప్రభ 2) దూప్‌గంగా
    3) పంచగంగా 4) తెన్‌గంగా
21. తెలంగాణలో గోదావరి నదికి తొలి ఉపనది ఏది?
    1) కడెం 2) ప్రాణహిత
    3) మంజీర 4) వార్ధా
22. మహబూబ్‌నగర్ జిల్లాలోని 'షాబాద్ గుట్టల్లో' జన్మిస్తున్న నది?
    1) మూసీ 2) దిండి
    3) మంజీర 4) పాలేరు
23. 'ఇందిరాసాగర్' ఎత్తిపోతల పథకం ఏ జిల్లాలో ఉంది?
    1) మహబూబ్‌నగర్
    2) కరీంనగర్ 3) ఖమ్మం
    4) ఆదిలాబాద్
24. కింది వాటిలో ఎస్.ఆర్.ఎస్.పి.-2 ప్రాజెక్టుతో లబ్ధి పొందని జిల్లా?
    1) వరంగల్ 2) ఖమ్మం
    3) నల్లగొండ 4) కరీంనగర్
25. 'చేటుపల్లి హన్మంతరెడ్డి' ఎత్తిపోతల పథకం ఏ జిల్లాలో ఉంది?
    1) ఆదిలాబాద్ 2) నిజామాబాద్
    3) ఖమ్మం 4) కరీంనగర్
26. 'నవారు' కుటీర పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన జిల్లా?
    1) వరంగల్ 2) నల్లగొండ
    3) నిజామాబాద్ 4) ఖమ్మం
27. చార్మినార్ పేపర్ మిల్లు ఎక్కడ ఉంది?
    1) హైదరాబాద్ 2) మెదక్
    3) ఖమ్మం 4) ఆదిలాబాద్
28. 'తెలంగాణ పేపర్ మిల్స్' ఎక్కడ ఉంది?
    1) నిజామాబాద్ 2) నల్లగొండ
    3) ఆదిలాబాద్ 4) ఖమ్మం
29. 'శ్రీరామ స్ట్రా బోర్డ్ లిమిటెడ్' పరిశ్రమ నెలకొని ఉన్న ప్రాంతం?
    1) నేరేడుచర్ల (నల్లగొండ)
    2) పటాన్ చెరువు (మెదక్)
    3) నాచారం (హైదరాబాద్)
    4) నాచంగూడెం (ఖమ్మం)
30. కొమ్ములు, దంత వస్తువులకు సంబంధించిన కుటీర పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం?
    1) సికింద్రాబాద్ 2) నిర్మల్
    3) ఆసిఫాబాద్ 4) పెంబర్తి
31. గాజుల పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన 'గాజులపేట' ఎక్కడ ఉంది?
    1) చార్మినార్ ప్రాంతంలో (హైదరాబాద్)
    2) రంగారెడ్డి
    3) మహబూబ్‌నగర్
    4) నల్లగొండ
32. 'సారంగపూర్' ఏ పరిశ్రమకు ప్రసిద్ధి?
    1) పొగాకు 2) వస్త్రాలు
    3) చక్కెర 4) సిమెంట్
33. సీతాఫలాలకు ప్రసిద్ధి చెందిన జిల్లా?
    1) హైదరాబాద్ 2) మహబూబ్‌నగర్
    3) నల్లగొండ 4) ఖమ్మం
34. అడవుల విస్తరణ పరంగా తెలంగాణలో ఖమ్మం జిల్లా ప్రథమస్థానంలో ఉంది. ఈ జిల్లాలో అడవుల శాతం ఎంత?
    1) 57.05 2) 47.05
    3) 37.05 4) 52.5
35. కేశోరాం సిమెంట్ పరిశ్రమ ఎక్కడ ఉంది?
    1) బసంత్‌నగర్ 2) కట్టపల్లి
    3) వాడపల్లి 4) హుజూరానగర్
36. జోస్యం చెప్పడం, తాయెత్తులు కట్టడం ఎవరి వృత్తి?
    1) బుడబుక్కలు 2) బిక్షుకుంట్లు
    3) అసాదులు 4) దాసర్లు
37. 'పేరం బోయరాజు' కథను ఎవరు ఎక్కువగా చెబుతారు?
    1) బిక్షుకుంట్లు 2) పిచ్చుకుంట్లు
    3) జోలి కళాకారులు
    4) బండారు కళాకారులు
38. 'పెరికజాతి పురాణం' ఏ కళాకారులు చెబుతారు?
    1) బండారు కళాకారులు
    2) తోటి కళాకారులు
    3) పర్దాన్ కళాకారులు
    4) మందెచ్చు కళాకారులు
39. నిజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన 'పండగ సాయన్న' వీరగాథను గానం చేస్తూ ఎవరు ప్రదర్శన చేస్తారు?
    1) బుడబుక్కలు
    2) పెద్దమ్మలోళ్లు
    3) మందెచ్చు కళాకారులు
    4) జోగువారు
40. శ్రీరాముడి జననం నుంచి పట్టాభిషేకం వరకు రామాయణ కథను వివరించే నృత్య రూపకం ఏది?
    1) గంటె భాగవతుల కథ
    2) యానాది భాగవతుల కథ
    3) హరికథ
    4) చిరతల భజన
41. 'సిద్ధాపూర్'గా ప్రసిద్ధి చెందిన జిల్లా ఏది?
    1) రంగారెడ్డి 2) మెదక్
    3) మహబూబ్‌నగర్
    4) నల్లగొండ
42. పురాతన దేశీయ వేషాన్ని ధరించి తళతళ మెరిసే కత్తులు ధరించి ఉద్రేక పూరిత అడుగుల కదలికలతో చేసే నృత్యం?
    1) సిద్ధినృత్యం 2) వీరనాట్యం
    3) రేలాట నృత్యం
    4) 2, 3
43. 'మహావీర్ హరిణ వనస్థలి' సంరక్షణ కేంద్రం ఏ జిల్లాలో ఉంది?
    1) ఆదిలాబాద్ 2) ఖమ్మం
    3) హైదరాబాద్ 4) వరంగల్
44. తెలంగాణలో 'పాలరాయి' ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన ప్రాంతం ఏది?
    1) ఆదిలాబాద్ 2) ఖమ్మం
    3) నల్లగొండ 4) రంగారెడ్డి
45. 'సింగూర్ జల విద్యుత్ కేంద్రం' ఏ జిల్లాలో ఉంది?
    1) నిజామాబాద్ 2) వరంగల్
    3) ఆదిలాబాద్ 4) మెదక్
46. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఈఎల్) పరిశ్రమ ఏ జిల్లాలో ఉంది?
    1) హైదరాబాద్
    2) రంగారెడ్డి 3) మెదక్
    4) నల్లగొండ
47. ఆదిలాబాద్ జనసాంద్రత ఎంత?
    1) 270 2) 70
    3) 170 4) 370
48. స్త్రీ, పురుష నిష్పత్తిలో నిజామాబాద్ జిల్లా తొలి స్థానంలో ఉంది. ఇక్కడ వేయి మంది పురుషులకు ఎంత మంది స్త్రీలున్నారు?
    1) 1020 2) 1040
    3) 1050 4) 1060
49. కింది వాటిలో హైదరాబాద్‌లో లేని విశ్వ విద్యాలయం ఏది?
    1) నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా
    2) మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ
    3) ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ
    4) మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయం
50. తెలంగాణలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) ఎక్కడ ఉంది?
    1) హైదరాబాద్ 2) బాసర
    3) నిజామాబాద్
    4) వరంగల్
51. 'ఖుషీమహల్' చారిత్రక ప్రదేశం ఉన్న ప్రాంతం ఏది?
    1) నిజామాబాద్ 2) హైదరాబాద్
    3) వరంగల్ 4) మెదక్
52. శైవ, బౌద్ధ, జైన మందిరాలకు ప్రసిద్ధి కేంద్రంగా విరాజిల్లుతున్న ప్రాంతం?
    1) కురవి 2) కాళేశ్వరం
    3) ధర్మపురి 4) కొలనుపాక
53. 'తెలంగాణ సర్ ఆర్థర్ కాటన్'గా ప్రసిద్ధి చెందిన వారు?
    1) నవాబ్ సాదర్‌యార్ జంగ్
    2) నవాబ్ అలీ నవాజ్ జంగ్
    3) నవాబ్ బహుదూర్ యార్ జంగ్
    4) అలీయావర్ జంగ్
54. కింది వాటిలో 'ఏనుగులు తిరిగిన నగరం'గా ప్రసిద్ధి చెందింది ఏది?
    1) ఎలుగొందల
    2) రుక్మమ్మపేట
    3) హైదరాబాద్
    4) సిద్ధాపూర్
55. 'రక్తచందనం' వృక్షాలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం ఏది?
    ఎ. శేషాచల ప్రాంతం
    బి. నల్లమల అడవులు
    సి. సత్య మంగళం పర్వత ప్రాంతం
    1) ఎ మాత్రమే
    2) ఎ, బి మాత్రమే
    3) బి, సి మాత్రమే
    4) ఎ, సి మాత్రమే

సమాధానాలు

1) 2; 2) 1; 3) 4; 4) 3; 5) 2;
6) 4; 7) 2; 8) 3; 9) 3; 10) 4;
11) 1; 12) 2; 13) 1; 14) 2; 15) 1;
16) 2; 17) 2; 18) 1; 19) 2; 20) 4;
21) 1; 22) 2; 23) 3; 24) 4; 25) 2;
26) 1; 27) 2; 28) 4; 29) 1; 30) 1;
31) 3; 32) 3; 33) 2; 34) 2; 35) 1;
36) 1; 37) 3; 38) 1; 39) 2; 40) 4;
41) 2; 42) 1; 43) 3; 44) 2; 45) 4;
46) 3; 47) 3; 48) 2; 49) 4; 50) 4;
51) 3; 52) 4; 53) 2; 54) 1; 55) 1.

1945లో ప్రజా ప్రణాళికను రూపొందించింది ఎవరు?

దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రణాళికా సంఘం పాత్ర కీలకమైంది. వలసవాదుల దోపిడీ నుంచి విముక్తి పొంది స్వపరిపాలన దిశగా బుడిబుడి అడుగులు ప్రారంభించిన భారత్.. ఆర్థిక, పారిశ్రామిక, సామాజిక అభివృద్ధి సాధించడానికి మార్గదర్శనం చేసే గురుతర బాధ్యతను ప్రణాళికా సంఘం భుజాలనెత్తుకుంది. ఈ ప్రస్థానం నల్లేరుపై నడకేం కాలేదు. లక్ష్యాల సాధనలో అడుగడుగునా అనేక సవాళ్లు, ఎన్నో ఒడుదొడుకులు.. ఎన్ని అవాంతరాలెదురైనా దృఢ నిర్ణయాలతో అయిదేళ్ల కాలానికి ప్రణాళికలు రచిస్తూ, రాష్ట్రాలకు దిశానిర్దేశం చేస్తూ సుస్థిర, సమ్మిళిత అభివృద్ధి సాధన దిశగా పురోగమించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం తలెత్తినా ఆ ప్రభావం భారత్‌పై నామమాత్రంగానే ఉందంటే.. దానికి కారణం ప్రణాళిక సంఘం అందించిన సుస్థిర ఆర్థిక విధానాలేనని చెప్పడం అతిశయోక్తి కాదు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఎకానమీ

భారత ఆర్థిక ప్రణాళికా వ్యవస్థ లక్ష్యాలు, వ్యూహాలు

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత దేశ ఆర్థిక, సామాజిక పురోగతి కోసం ప్రణాళికా వ్యవస్థను రూపొందించుకోవాలని భావించారు. భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వివిధ దేశాల్లో అనుసరిస్తున్న కేంద్రీకృత ప్రణాళికా విధానానికి ప్రభావితులై మన దేశంలోనూ వీటిని అమలు చేయడానికి కృషి చేశారు. నిర్ణీత వ్యవధిలో నిర్దిష్ట లక్ష్యాలను సాధించే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా 1950లో పి.సి. మహలనోబిస్ ఆధ్వర్యంలో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

భారత ఆర్థిక వ్యవస్థ 65 ఏళ్ల అభివృద్ధి ప్రస్థానంలో అనేక ఒడుదొడుకులను ఎదుర్కొంది. మౌలిక లక్ష్య సాధనలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా కాలానుగుణ నిర్ణయాలతో సుస్థిర, సమ్మిళిత అభివృద్ధి సాధన దిశగా పురోగమించింది. ప్రపంచపటంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకోగలిగింది. ఈ దిశగా ప్రణాళికా వ్యవస్థ నిర్మాణాత్మక పాత్ర పోషించిందని చెప్పడం ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించుకున్నా గమ్యం చేరుకోవడంలో కొన్ని కష్టాలు, నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రణాళికాబద్ధ అభివృద్ధి దిశగా సాగించిన సుదీర్ఘ ప్రయాణంలోనూ ఇలాంటి ఇబ్బందులు అనేకం ఎదురయ్యాయి. వీటన్నింటినీ సమర్థంగా ఎదుర్కొని విధాన నిర్ణయాలతో ముందడుగేశారు.

మన దేశంలో 1950 నుంచి 2012 వరకు 11 పంచవర్ష ప్రణాళికలను అమలు చేశారు. 2012లో 12వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైంది. ఇది 2017 వరకు కొనసాగుతుంది.ప్రణాళికా వ్యవస్థ ప్రారంభ దశలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, వ్యూహాలు కాలానుగుణంగా ఏ విధమైన మార్పులకు గురయ్యాయి? ఏ మేరకు లక్ష్యాలను సాధించగలిగాం తదితర అంశాలను ముందుగా పరిశీలిద్దాం..

వలసపాలన సంకెళ్లు తెంచుకుని స్వతంత్ర భారతంగా ఆవిర్భవించే నాటికి దేశంలో 70 శాతం కంటే అధిక జనాభా వ్యవసాయమే ప్రధాన ఆధారంగా జీవనం సాగిస్తోంది. పేదరికం, నిరుద్యోగ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. పరిశ్రమలు చాలా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల ఉపాధి అవకాశాల కొరత ఏర్పడింది. ఇలాంటి సమస్యలతో సతమతమవుతున్న భారత ఆర్థిక వ్యవస్థకు ప్రణాళికాభివృద్ధి విధానం, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో స్పష్టమైన లక్ష్యాలను నిర్వచించుకోవడం అనివార్యమయ్యాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికల రచయితలు అభివృద్ధి, ఆదాయ వనరులను సృష్టించుకోవడంతోపాటు సామాజిక న్యాయం, అన్ని వర్గాలవారికీ సముచిత అవకాశాలు కల్పించడం, ఆదాయ వనరుల కేటాయింపు మొదలైన అంశాలను ప్రాధాన్యాలుగా ఎంచుకున్నారు.

మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56)

రెండో ప్రపంచ యుద్ధ ప్రభావంతో కకావికలమైన దేశాల్లో భారత్ కూడా ఒకటి. ఈ సమయంలో భారత ఆర్థిక వ్యవస్థ అసమతౌల్యంతో కొట్టుమిట్టాడుతోంది. బ్రిటిషర్లు మనదేశంలోని సంపదను కొల్లగొట్టడం వల్ల ఏర్పడిన పరిస్థితులకు క్షామం కూడా తోడవటంతో.. తీవ్ర ఆహార కొరత, ద్రవ్యోల్బణం, దుర్భిక్ష సమస్యలతోపాటు కాందిశీకుల చొరబాటు మన ఆర్థిక వ్యవస్థను కుదిపేశాయి. ఇలాంటి సంధికాలంలో ప్రణాళికా సంఘం ద్వారా 1951 జూలైలో మొదటి పంచవర్ష ప్రణాళికను ప్రారంభించారు. దీన్ని 1952 డిసెంబర్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.

ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు

1. ఆహారోత్పత్తిని పెంచడం.
2. ఉత్పత్తి వనరులను సంపూర్ణంగా వినియోగించుకునేలా అందుబాటులోకి తేవడం.
3. దేశ విభజన, రెండో ప్రపంచ యుద్ధం ద్వారా ఏర్పడిన ఆర్థిక అసమతౌల్యాన్ని తగ్గించడం.
4. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం.
5. రైలు మార్గాలు, విద్యుచ్ఛక్తి, రహదారులు, నీటి పారుదల (డ్యామ్‌ల నిర్మాణం) లాంటి మౌలిక వసతుల (అవస్థాపన సౌకర్యాలు, లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) కల్పనకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం.
6. ఆస్తి, సంపద, ఆదాయ వ్యత్యాసాల్లో అసమానతలను క్రమంగా తగ్గించి, వాటిని పూర్తిగా రూపుమాపడానికి చర్యలు తీసుకోవడం.

- మొత్తం ప్రణాళికా వ్యయం రూ. 3870 కోట్లు. ఇందులో రూ. 2378 కోట్లు పబ్లిక్ రంగం పెట్టుబడి. మరో రూ.1800 కోట్లు ప్రైవేట్ రంగం నుంచి సమకూరాయి.
- ప్రణాళికా వ్యయం మొత్తాన్ని వ్యవసాయ, పారిశ్రామిక, శక్తి, నీటిపారుదల, రవాణా, సమాచార, సాంఘిక సేవా రంగాలకు కేటాయించారు.
- మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో చాలా లక్ష్యాలనే సాధించగలిగారు. స్థూల దేశీయోత్పత్తి సగటు వృద్ధి లక్ష్యాన్ని 2.1 శాతంగా నిర్ణయించారు. సాధించిన వాస్తవ వృద్ధిరేటు 3.6 శాతం.
- మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలోనే దేశంలోని ప్రధాన నదులపై మెట్టూర్, హిరాకుడ్, భాక్రానంగల్ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ప్రారంభించారు.

రెండో పంచవర్ష ప్రణాళిక (1956-61)

పి.సి. మహలనోబిస్ స్ఫూర్తితో రెండో పంచవర్ష ప్రణాళికకు రూపకల్పన చేశారు. ఇందులో పారిశ్రామిక రంగం అభివృద్ధికి పునాదులు వేశారు. 1948లో ప్రతిపాదించిన మొదటి పారిశ్రామిక విధాన తీర్మానాన్ని సమీక్షించి 1956లో రెండో పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ప్రకటించారు. పబ్లిక్ రంగ పరిశ్రమలకు పెద్దపీట వేశారు. సత్వర పారిశ్రామికీకరణ కోసం భారీ పరిశ్రమలను స్థాపించారు.

- భారత్ అల్యూమినియం, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్, బొగ్గు, రాగి, మాంగనీస్ లాంటి భారీ పరిశ్రమలతోపాటు.. విద్యా, శిక్షణ, శాస్త్ర, సాంకేతిక సంస్థలను పెద్ద ఎత్తున ప్రారంభించారు.

ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు

1. జాతీయ ఆదాయస్థాయిని పెంపొందించుకోవడం రెండో ప్రణాళిక బృహత్తర లక్ష్యం. స్థూల దేశీయోత్పత్తి సగటు వృద్ధి లక్ష్యాన్ని 4.5 శాతంగా నిర్ణయించారు. ప్రణాళికాంతానికి ఈ వృద్ధి రేటును దాదాపు అందుకున్నారు.
2. సత్వర పారిశ్రామికీకరణ కోసం ముఖ్య ఆధారభూతమైన పరిశ్రమలను దశలవారీగా నెలకొల్పడం మరో లక్ష్యంగా ఎంచుకున్నారు.
3. శ్రమ సాంద్రత ఆధారిత పరిశ్రమల స్థాపన ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించడం మరో లక్ష్యం.
4. అభివృద్ధి సాధిస్తూనే, ఆదాయ అసమానతలను తగ్గించడానికి ప్రయత్నం చేయాలని నిర్ణయించారు.

- రెండో ప్రణాళికా కాలం నాటికి దేశంలో ఆదాయ వనరులు పెరిగాయి. వివిధ దేశాల సహకారంతో ప్రభుత్వ రంగంలో అనేక పరిశ్రమలను స్థాపించారు. దుర్గాపూర్, భిలాయ్, రూర్కేలా స్టీల్ పరిశ్రమలను ఈ విధంగానే ఏర్పాటు చేశారు. వీటితోపాటు భారీ యంత్ర పరిశ్రమలు, యంత్ర పనిముట్లకు సంబంధించిన యూనిట్లను నెలకొల్పారు.
- 1957లో అటామిక్ ఎనర్జీ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.
- ఈ ప్రణాళికా కాలంలో మౌలిక రంగ ఉత్పాదనల్లో పటిష్టమైన సమర్థత, వైవిధ్యం సాధించగలిగారు. రైల్వేకోచ్ ఫ్యాక్టరీలు, రసాయన, ఔషధ పరిశ్రమల విషయంలో సాధికారత సాధ్యమైంది.

మూడో పంచవర్ష ప్రణాళిక (1961-66)

మూడో పంచవర్ష ప్రణాళికలో దీర్ఘ కాలిక అభివృద్ధి స్థిరీకరణ, అయిదేళ్లకాలంలో సమర్థమైన స్వయం నిర్భరత, స్వయం సమృద్ధి సాధన, స్వతహాగా ప్రగతి మార్గంలో వృద్ధిరేటు సాధన తదితరాలను లక్ష్యాలుగా నిర్దేశించారు.

ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు

1. ఆహార, వ్యవసాయోత్పత్తులను అధికం చేసుకుంటూ ఆహార స్వయం సమృద్ధి సాధించడం.
2. మౌలిక పరిశ్రమలను విస్తరించడం, అందుబాటులో ఉన్న వనరుల వినియోగాన్ని ఒక దశాబ్ద కాలంలో ద్విగుణీకృతం చేసుకోవడం.
3. స్థూల జాతీయోత్పత్తి రేటును 5 శాతం సాధించడానికి కృషి చేయడం.
4. మానవ వనరుల సమగ్ర వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా ప్రగతి సాధించడం.
5. ఉద్యోగావకాశాలు, ఆదాయ వనరుల పంపిణీలో ఆర్థిక అసమానతలను తొలగించి అందరికీ సమాన అవకాశాలు కల్పించడం.

- మొత్తం ప్రణాళికా వ్యయం రూ. 11,600 కోట్లు. ఇందులో రూ. 7500 కోట్లు పబ్లిక్ రంగానికి కేటాయించారు.
- నిర్దేశించిన లక్ష్యాలు, అన్ని రంగాల అభివృద్ధిని సాధించడంలో మూడో పంచవర్ష ప్రణాళిక విఫలమైందనే చెప్పవచ్చు.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య 1934లో రచించిన 'ప్లాన్డ్ ఎకానమీ ఫర్ ఇండియా' గ్రంథంలో భారతదేశానికి ప్రణాళికలు అవసర మని పేర్కొన్నారు.
- 1938లో భారత్‌లో ప్రణాళిక కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షుడిగా వ్యవహరించారు.
- 1943లో బాంబేకు చెందిన కొంత మంది పారిశ్రామికవేత్తలు ఒక ప్రణాళికను రూపొందించారు. దీన్ని 'బాంబే ప్రణాళిక'గా వ్యవహరిస్తారు.
- గాంధీ సిద్ధాంతాల ఆధారంగా శ్రీమన్నారాయణ అగర్వాల్ 1944లో 'గాంధీ ప్రణాళిక'ను రూపొందించారు.
- ఎంఎన్ రాయ్ 1945లో 'ప్రజా ప్రణాళిక'ను రూపొందించారు.
- 1950 మార్చి 15న ప్రణాళిక సంఘం ఆవిర్భవించింది. ఇది ప్రణాళికలను రూపొందించి వాటి అమలుకు కృషి చేస్తుంది.ప్రధానమంత్రి దీనికి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. మొదటి అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ. ఉపాధ్యక్షుడు గుల్జారీ లాల్ నందా.
- నిరంతర ప్రణాళికల భావనను గున్నార్ మిర్దాల్ ప్రవేశపెట్టారు.
- నాలుగో పంచవర్ష ప్రణాళిక వరకు ఆర్థికవృద్ధికి అధిక ప్రాధాన్యమివ్వగా అయిదు, ఆరో ప్రణాళికల్లో స్వయం సమృద్ధి, ఉద్యోగ కల్పన, పేదరిక నిర్మూలనకు ప్రాముఖ్యం ఇచ్చారు.
- 1991 జూన్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థూల-ఆర్థిక స్థిరీకరణ సాధనకు పెద్దపీట వేయడంతో భారత ఆర్థిక వ్యవస్థ 'మార్కెట్ ఆధారిత వ్యవస్థ'గా రూపుదిద్దుకుంది.
- 2015 ఫిబ్రవరిలో ప్రణాళికా సంఘం స్థానంలో 'నీతి ఆయోగ్'ను ఏర్పాటు చేశారు. దీనికి 'అరవింద్ పనగరియా'ను ఉపాధ్యక్షుడిగా నియమించారు.

What is core inflation?

BANK EXAMS

BANKING AWARENESS

Model Questions

1. Insurance Repository is formed and registered under:
a) Companies Act 1956
b) IRDA Act 1999
c) Partnership Act 1932
d) Shops and Establishments Act of respective States
e) None of these

2. Which type of banking that shuns the very idea of interest rates and is founded on the principles of profit sharing:
a) Islamic Banking
b) Land Development Banking
c) Consumer Banking
d) Exchange Banking
e) Personal Banking

3. Which of the following banks has issued Multi Currency World Travel Card?
a) Karur Vysya Bank
b) Union Bank of India
c) Kotak Mahindra Bank
d) Bank of Baroda
e) State Bank of India

4. The Gold Monetisation Scheme, 2015 will replace the existing ________. However, the deposits outstanding under the Gold Deposit Scheme will be allowed to run till maturity unless the depositors prematurely withdraw them.
a) Gold Deposit Scheme, 1995
b) Gold Deposit Scheme, 1999
c) Sovereign Gold Bond Scheme.
d) Gold Deposit Scheme, 1991
e) None of the above

5. Which of the following is not correct regarding the Rajiv Gandhi Equity Savings Scheme.
a) Those investors whose annual taxable income is below Rs. 10 lacs are eligible under the scheme.
b) The maximum investment permissible under the scheme is Rs.50,000.
c) It is a tax savings scheme which gives tax benefit for new investors.
d) The scheme aims to promote debt culture in India.
e) None of the above

6. Which of the following banking system is generally referred to involvement of financial intermediaries in aiding credit creation without regulatory oversight.
a) Tiered Banking
b) Shadow Banking
c) Multiple Banking
d) Universal Banking
e) Night Banking

7. Which one of the following entity is not authorised to open insurance accounts?
a) Central Insurance Repository Limited
b) SHCIL Projects Limited
c) NSDL Database Management Limited
d) Kotak Insurance Repository Limited
e) None of the above

8. The scheme "Aapka paisa aapke haath", refers to the
a) Direct Transfer Scheme
b) Direct Benefit Transfer Scheme
c) Direct Bank Transfer Scheme
d) Direct Bank Transfer Mode
e) Direct handing over of cash benefit by hand through postal services

9. Interest rate payable on saving bank account is:
a) Regulated by RBI
b) Regulated by State Govt
c)Regulated by Finance Ministry
d) Deregulated e) None

10. Which of the following are eligible to make deposits under Gold Monetisation Scheme?
a) Resident Indians & HUF
b) Trusts including Mutual Funds / Exchange Traded Funds
c) Registered under SEBI (Mutual Fund) Regulations
d) Companies
e) All of these

11. The Union Finance Minister has launched the IRDA's Insurance Repository System (IRS). Which of the following is not correct about IRS service record of all insurance policies?
a) Insurance Repository is authorised only to maintain the policies in physical form
b) Insurance Repository provide a Insurance
c) The Repository acts as a single stop for several policy service requirements.
d) The Repository will issue a unique code number to all policy holders
e) None of the above

12. The drawee of a cheque can be:
a) One person
b) Two person
c) Any legal or juristic person
d) A Bank
e) None of these

13. Which of the following organization was established as a subsidiary of the Reserve Bank of India with the purpose of providing long term industrial finance and later took over business of Refinance Corporation of India in September, 1964?
a) ICICI Ltd
b) IDBI Ltd
c) IFCI Ltd
d) Development Credit Bank of India(DCB)
e) None of the above

14. Which of the following is/are called Bretton Woods institution?
a) International Monetary Fund
b) World Trade Organization
c) United Nations
d) Asian Development Bank
e) Multilateral Development Bank

15. The minimum deposit at any one time shall be raw gold (bars, coins, jewellery excluding stones and other metals) equivalent to ____ grams of gold of 995 fineness.
a) 10 gm b) 20 gm
c) 30 gm d) 40 gm e) 50 gm

16. The new RTGS System operationalised is based on which standard messaging formats?
a) ISO 2002 b) ISO 20022
c) ISO 2022 d) ISO 22200
e) ISO 22220

17. The forensic audit of which bank ordered by the Reserve Bank of India is a first in the country's banking history?
a) United Bank of India
b) Allahabad Bank
c) State Bank of India
d) Union Bank of India
e) Dena Bank

18. RBI has mandated that the banks intending to enter insurance broking:
a) NPAs should not exceed 3% of their loans.
b) Should have a minimum net worth of Rs. 500 crore
c) Should have capital adequacy ratio of 10%
d) Only a & b e) All a, b, and c

19. Which State Govt. in India will introduce a cash compensation policy for housewives with less than Rs. 3 laks annual income:
a) Karnataka
b) Goa
c) Maharashtra
d) Delhi
e) Andhra Pradesh

20. The maximum limit for deposit under the Gold Monetisation Scheme is _______:
a) Rs. 1 lak b) Rs. 5 lak
c) Rs. 10 lak d) Rs 20 lak
e) No limit

21. No margin is required to bought in by the borrower for the education loans to special courses up to ________:
a) Rs. 2 lak b) Rs. 4 lak
c) Rs. 3 lak d) Rs. 5 lak
e) None of the above

22. What is core inflation?
a) It is the inflation rate of a particular basket of commodities
b) It is the sudden increase in prices of certain amount of food grains
c) It is caused by supply shocks in certain essential commodities.
d) It is the sudden decrease in supply of all goods and services.
e) Only a & b

23. Which of the following regulatory authority has been introduced by the Central Govt. with wide powers to recommend, enforce and monitor the compliance of accounting and auditing standards?
a) Financial Reporting Authority of India
b) National Financial Reporting Authority
c) National Financial Stabilization Authority
d) Audit Departments of Respective States
e) None of the above

24. Japan will promote ________, a theory which asserts that the advancement of women in the society is directly correlated with its growth rate.
a) womenomics
b) womenpowerment
c) women Empowerment
d) women Employment
e) None of the above.

25. The Reserve Bank is issuing Banknotes in Mahatma Gandhi Series 2005 with a new numbering pattern and special features for the visually impaired in ____, ____ and _____ denominations.
a) Rs.10, Rs. 50, Rs.100
b) Rs.100, Rs.500 and Rs.1000
c) Rs.50, Rs.100 and Rs.500
d) Rs.10, Rs.500 and Rs.1000
e) Rs.5, Rs.10, and Rs.20

26. To provide better security for debit card holders, payment services provider, National Payment Corporation of India has introduced a chip based card that provide protection to banks and their customers against card skimming and counterfeiting frauds. Such cards falls under which brand?
a) Rupay Brand
b) Rupaiya Brand
c) Rupee Brand
d) Rupiah Brand
e) Rupai Branch

27. As per Govt. guidelines, banks having total business of Rs. 300000 cr are to have how many EDs?
a) Minimum 2 b) 2
c) 3 d) Maximum 3
e) Only one irrespective of total business

28. According to Pension Fund Regulatory and Development Authority which Bank has been appointed as the new National Pension System Trustee Bank ?
a) State Bank of India
b) Axis Bank c) ICICI Bank
d) Punjab National Bank
e) Bank of India

29. Which of the following banks is the first Indian bank to introduce Display Debit cards?
a) HDFC Bank
b) Axis Bank
c) ICICI Bank
d) State Bank of India
e) HSBC Bank

30. The Reserve Bank has reviewed and enhanced the limit or cash withdrawal at Point of Sale (POS - for debit cards and open system prepaid cards issued by banks in India) from Rs.1000 to ________ per day in Tier III to VI centres.
a) Rs. 1500 b) Rs. 2000
c) Rs. 2,500 d) Rs.3000
e) Rs. 3,500

KEY

1) a	2) a	3) c	4) b	5) d
6) b	7) d	8) b	9) d	10) e
11) a	12) d	13) b	14) a	15) c
16) b	17) a	18) e	19) b	20) e
21) b	22) a	23) b	24) a	25) b
26) a	27) c	28) b	29) b	30) b